## పండిత శ్రీరామశర్మ ఆచార్య

# ఆత్మకథ

(నా వీలునామా మరియు నా వారసత్వము)



పండిత శ్రీరామశర్మ ఆచార్య   మాతా భగవతీదేవి

# పండిత శ్రీరామశర్మ ఆచార్య ఆత్మకథ

ఎడిటర్: గురు సీతారామ్

శ్రీ జయ నామ సంవత్సరం,
మాఘ బహుళ చతుర్దశి, మంగళవారం
17.2.15

వెల : రూ. 240.00

ప్రతులకు:
గురు సీతారామ్
కోమటిగుంట,
సీసలి (పోస్టు), కాళ్ళ మండలం,
ప.గో. జిల్లా - 534 237.
ఫోన్ నెం. : 90106 47325
78421 33860

ఆంధ్రా బ్యాంక్ ఆన్‌లైన్ ఎకౌంట్ :
పి. సీతారాముడు
00461 00110 20050
IFSC Code : ANDB 0000046

డి.టి.పి. :
ఇంద్ర, కోమటిగుంట

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, కోమటిగుంట

ప్రింటర్స్ :
అఖండ గురుసత్తా ప్రింటర్స్, కోమటిగుంట

# పండిత శ్రీరామశర్మ ఆచార్య
# ఆత్మకథ
(నా వీలునామా మరియు నా వారసత్వము)

రచన

వేదమూర్తి తపోనిష్ఠ యుగద్రష్ఠ

**పండిత శ్రీరామశర్మ ఆచార్య**

గాయత్రీ తీర్థ్, సప్త సరోవర్, హరిద్వార్

అనువాదము

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.



ఈ దిగువ పరిజనుల సౌజన్యముతో
ఈ పుస్తకము పునర్ముద్రించబడినది

| | |
|---|---|
| శ్రీమతి కె. తేజా జగన్నాథరావు | హైదరాబాద్ |
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |
| శ్రీ వి. శ్రీనివాసరాజు | హైదరాబాద్ |
| శ్రీమతి జి. జయప్రద | హైదరాబాద్ |
| శ్రీ డి. చంద్రారావు | ముంబాయి |
| శ్రీ జి. సూర్య గురూజి | తాడేపల్లిగూడెం |
| శ్రీమతి పి. శైలజ | హైదరాబాద్ |
| శ్రీ ఎస్. సత్యనారాయణరాజు | భీమవరం |
| శ్రీమతి ఏ. శారద | హైదరాబాద్ |
| శ్రీ జి. చెన్నకేశవరావు | ఉండవల్లి సెంటరు |

పై పరిజనులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

గురు సీతారామ్

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | సౌభాగ్య సూర్యోదయము | 12 |
| 2. | మూడు జన్మల సంబంధము - ఈ జన్మలో సమర్పణ | 21 |
| 3. | మార్గదర్శకుని ఆదేశము - 4 సార్లు హిమాలయ యాత్రలు | 26 |
| 4. | మూడు కార్యక్రమాల నిర్వహణము | 32 |
| 5. | సాఫల్యము కొరకు రహస్య సూత్రాలు | 38 |
| 6. | మొదటి పిలుపు - అడుగు అడుగునా ప్రమాదాలు | 43 |
| 7. | హిమాలయ గుహలలో ఋషుల సాక్షాత్కారము | 53 |
| 8. | నా భావి కార్యక్రమాల స్పష్టీకరణ | 58 |
| 9. | రెండు మనసుల మల్లయుద్ధంలో ఉత్కృష్ట విజయము | 65 |
| 10. | దేవాత్మ హిమాలయాలు ఆధ్యాత్మిక ధృవ కేంద్రము | 71 |
| 11. | రెండవ హిమాలయ యాత్ర - మధురకు ప్రస్థానము | 78 |
| 12. | మధురలో కొన్ని రహస్యమయ ప్రసంగాలు | 89 |
| 13. | విచార క్రాంతి అభియానము | 93 |
| 14. | మూడవ హిమాలయ యాత్ర - ఋషి పరంపర బీజారోపణము | 98 |

15. శాంతికుంజ్ - గాయత్రీ తీర్థము 103

16. ఋషుల పురాతన ప్రణాళికల శుభారంభం - క్రియాన్వయనము 111

17. నేను జీవితమంతా విత్తినాను - కోశాను 122

18. నాల్గవ యాత్ర - అంతిమ ఆదేశము 129

19. వీరభద్రులు చేయు పనులు 136

20. ఈ భయానక పరిస్థితులు అంతరిస్తాయి 141

21. నా జీవిత ఉత్తరార్థంలో కొన్ని మహత్వపూర్ణ నిర్ణయాలు 146

22. నవయుగ ఆరంభం చాలా దగ్గరలో ఉన్నది 154

23. ఈ జీవనయాత్ర యొక్క గంభీరతా పూర్వక అధ్యయనం అవసరం 158

24. ఆత్మీయులకు ముఖ్యమైన విజ్ఞప్తి, వారికి నా వాగ్దానము 164

**అనుబంధము**

పూజ్య గురుదేవుల నామావళితో కుండలినీ జాగరణ విధానము 171




# భూమిని స్వర్గంగా మార్చడానికి అవతరించిన
# నిష్కళంక ప్రజ్ఞావతారము
# పండిత శ్రీరామశర్మ ఆచార్య

అవతార ప్రక్రియలలో మూడు ముఖ్యమైన అవతారాలు ఉన్నాయి. అవి,

రామావతారము

కృష్ణావతారము

కల్కి అవతారము

రామావతారంలో రావణుడు అనే రాక్షసుడ్ని సంహరించిన దైవీ చేతనత్వము, సమాజంలో ఉన్న రావణత్వము అనే అసురీ లక్షణాలను కూడా రూపుమాపింది.

- ప్రకృతిలోని సంపద అంతటినీ నేను అనుభవించాలి అనే ఇంద్రియలోలత్వమే మానవీయ మనస్సులో ఉండే రావణత్వము అనే అసురీ లక్షణము.
- రావణ సంహారం తరవాత రాముడు అనే దైవీ చేతనత్వము ఆనాటి సమాజంలో పేరుకు పోయిన రావణత్వము అనే ఈ అసురీ లక్షణాన్ని రూపుమాపి, "రామరాజ్యము" అనే అద్భుతమైన సమాజాన్ని నిర్మాణం కావించింది.

ఈనాటికీ మన పాలకులకు ఆదర్శంగా ఉన్న ఈ రామరాజ్య నిర్మాణము ఒక్క రోజుతో జరుగలేదు.

రావణ సంహారం తరువాత రామరాజ్య నిర్మాణానికి సుమారు 11 వేల సంవత్సరాలు పట్టింది.

వివిధ అవతారాలు యొక్క స్థాయిని చెప్పడానికి, వాటిని కళలు రూపంలో చెబుతారు.

రామావతారము యొక్క కళలు 12 అయితే, కృష్ణావతారము యొక్క కళలు 16.
కల్కి అవతారము యొక్క కళలు 24.

❋ అందుచేత 12 కళల రామావతారంలో జరిగిన దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కార్యక్రమాలు కంటే, 16 కళలతో అవతరించిన శ్రీకృష్ణావతారంలో ఆ కార్యక్రమాలు ఇంకా ఎక్కువ జరిగివుండాలి.

కానీ కృష్ణావతారంలో "కౌరవ సంహారం" రూపంలో జరిగిన దుష్ట శిక్షణ మనకు కనిపిస్తోంది కాని, రామరాజ్య నిర్మాణంలాంటి శిష్ట రక్షణ కార్యక్రమం మనకు ఎక్కడా కనిపించడం లేదు.

***కృష్ణావతారం యొక్క ఆ శిష్ట రక్షణ కార్యక్రమం ఏమిటంటే,***

భూమిని స్వర్గంగా మార్చడం

అని మాస్టరుగారు (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు) చెప్పేవారు.

రామరాజ్య నిర్మాణానికి కొన్ని వేల సంవత్సరాలు పట్టినట్లే,
ఈ భూమిని స్వర్గంగా మార్చడానికి సహజంగానే కొన్ని వేల సంవత్సరాలు పడుతుంది.

❋ తన నిర్యాణ సమయంలో శ్రీకృష్ణుడు, భూమిని స్వర్గంగా మార్చివేసే 5000 సంవత్సరాల దైవీ ప్రణాళికను హిమాలయాలలోని ఋషికూటమికి అందజేసి,
ఇప్పటికీ సూక్ష్మశరీరంతో ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నాడు అని మాస్టరుగారు పేర్కొన్నారు.

శ్రీకృష్ణ నిర్యాణం తరువాత అవతరించిన బుద్ధుడు, శంకరాచార్యులు, జీసస్ క్రైస్ట్, మహమ్మద్ ప్రవక్త, కబీరు, రామకృష్ణ పరమహంస, శిరిడీసాయి మొదలైన మహాత్ములు అందరూ భూమిని స్వర్గంగా మార్చడం అనే దైవీ ప్రణాళికలో భాగంగా అవతరించిన వారే అని మాస్టరుగారు చెప్పేవారు.

❋ 5000 సంవత్సరాల ఆ దైవీ ప్రణాళిక 2011 నాటికి సూక్ష్మజగత్తులో పూర్తి అయింది
అని మాస్టరుగారు పేర్కొన్నారు.

ఈ ప్రణాళిక పరిసమాప్తికి సరిగ్గా 100 సంవత్సరాల ముందు 1911 లో జన్మించిన దివ్య చేతనత్వమే పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య.

❋ శ్రీకృష్ణ నిర్యాణం తరువాత అవతరించిన మహాత్ములు అందరికీ నాయకుడు (లీడర్) "పూజ్య గురుదేవులు" అని మాస్టరుగారు అభివర్ణించేవారు.

***ఇంకా కరెక్ట్‌గా చెప్పాలి అంటే,***

24 కళలతో అవతరంచిన నిష్కళంక ప్రజ్ఞావతారము,

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య.

గురు సీతారామ్



# ముందు మాట

భారతదేశము మానవజాతికి అందించే అమూల్య బహుమతులు -
ఋషులు, అవతార మూర్తులు.

అటువంటి పరంపరతో ప్రపంచానికే మకుటాయమానంగా వెలిగిన భారతదేశము యొక్క ఈనాటి స్థితి అతి శోచనీయంగా ఉంది.

ఇరవై సంవత్సరాలకు పైగా కాశీలో వుండి,
చాలా మంది గురువుల వద్ద అధ్యాత్మికతను నేర్చుకోవడానికి ప్రయత్నించాను.

❋ ఆధ్యాత్మికత అంటే భౌతిక జీవనానికి పూర్తిగా వ్యతిరేకంగా వుంటూ,
రకరకాల మంత్రాలను అనుష్ఠిస్తూ,
వీటన్నిటికీ అతీతంగా వెళ్ళిపోవడమే ముక్తి అని నేను అనుకుంటూ వుండేవాడిని.

❋ జీవిత సత్యాన్వేషణలో చాలా మంది గురువులతో సంబంధమేకాక,

-- రామకృష్ణ పరమహంస, వివేకానంద ప్రచనలు,

-- యోగి అరవిందుల అతిమానస అవతరణ గురించిన వివరణ,

-- శ్రీరామచంద్రజీ రాజయోగ మార్గము, స్వామి చిన్మయానంద గీత,

-- ఉపనిషత్తుల వ్యాఖ్యానాలు, పురాణేతి హాసాలు, ఉపనిషత్తులు మొదలైన వానిని నేటి విశ్లేషణాత్మక మనస్సు గల వ్యక్తులకు తెలియజేయడానికి అనువుగా వ్రాసిన మేడమ్ బ్లావట్స్కీ, అనీ బిసెంట్, లెడ్‌బీటర్, జాఫ్రెహడ్సన్ వంటి థియాసఫిస్టుల వివేచన,

-- ఎడ్గర్‌కేసీలాంటి వ్యక్తుల రచనల్లోని కర్మ సిద్ధాంతము,

-- నోస్టర్ డామస్ లాంటి వ్యక్తుల భవిష్య ద్వాణులు,

-- ప్రాచీన ఇతిహాసాల్లో గల విజ్ఞానము, ప్రస్తుత విజ్ఞానము కన్న అత్యున్నత స్థాయిలో ఏ విధంగా ఉన్నదీ నిరూపించే "ఎరిక్ వాన్‌డానికన్" లాంటి అనుసంధాన కర్తల రచనలు,

-- 'జ్వాలాకూల్' మహర్షి ఎలిస్.ఎ. బెయిలీ రచనల ద్వారా అందించిన అంతర్ గ్రహ వ్యవస్థను పాలించే మహా పురుషుల పరిపాలనా విధానము,

-- సనాతనత్వాన్ని సాంప్రదాయాలకు విరుద్ధంగా విప్లవం తీసుకువచ్చే ఆచార్య రజనీష్ రచనలు - చదివిన తర్వాత నేను వీరందరి రచనల్లోను ఆధారంగా ఉన్న సత్యాన్ని సూత్రప్రాయంగా గమనించినట్లు అన్పించినా, నా అవగాహనలో స్పష్టతలేదు.
సాధనా విధానము ఒక నిర్దేశిత లక్ష్యాన్ని ఏర్పరచుకోలేదు.

❋ జూన్ 18, 1971 న మధురలో పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యుల దర్శనము తరువాత

-- మానవ జన్మ పరమావధి,

-- యుగ పురుషులను గుర్తించడము,

-- జన్మ పునర్జన్మల రహస్యము,

-- ఋషుల కార్యక్రమాల వివరణ,

-- నేడు నెలకొనివున్న ప్రపంచ పరిస్థితి, దానికి గల కారణాలు,

-- రాబోయే (ప్రస్తుత) సంవత్సరాలలో మానవజాతి ఎదుర్కొననున్న పరిణామాలు, ముఖ్యంగా ఈ విషయంలో భారతదేశపు పాత్ర ఇవన్నీ స్పష్టంగా అవగతమైనాయి.

శ్రీ పూజ్య గురుదేవుల ఆత్మకథను చదివినప్పుడు, ఇది ఒక వ్యక్తి ఆత్మకథగా భావించవద్దు.

-- ప్రతి అధ్యాయంలోనూ చెప్పబడిన అతి సరళమైన ఆచరణయోగ్యమైనట్టివీ,
సత్యానికి సూటిగా తీసుకుని వెళ్ళగలిగే సూత్రాలను గుర్తించగలిగితే,
ప్రతి సాధకుని జీవితములోను కలగాపులగంగా వున్న లక్ష్య హీనస్థితి సర్దుకుని,
ఏ రోజుకారోజు సాధన ఎలా చేయాలో బోధపడుతుందని నా ఉద్దేశ్యము.

ఈ గ్రంథములో సాధకుని యొక్క నిత్యసాధనకు చేయూత ఇవ్వటమే పూజ్య గురుదేవుల ఉద్దేశ్యమని తెలుస్తుంది. ఏ విధమైన సిద్ధాంతీకరణ లేకుండా, అధ్యాత్మికత అంటే ఏమిటో అవగాహనలేని ఈ అంధకార పరిస్థితిలో, ప్రతి వ్యక్తిని లేపి నిలబెట్టి మహాకాలుని ఆదేశాల మేరకు ఒక అర్జునుడిగా, ఒక హనుమంతునిగా తీర్చిదిద్దుతుంది.

పూర్వాగ్రహము (ప్రీకన్సీవ్డ్ నోషన్స్) లేకుండా ఈ పుస్తకములోని ప్రతి పంక్తిని మననం చేసిన సాధకునికి గాయత్రీ మాత సర్వసిద్ధులను ప్రసాదించటమేకాక,

అనేక మంది ఋషులు, గురువుల ఆశీర్వాదామృతము తప్పక లభిస్తుంది.

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ

# వందనీయ మాతాజీ శుభ సందేశము



పరమ పూజ్య గురుదేవులు అనేక గ్రంథములను రచించినారు. వారి తూకము కంటె వారు రచించిన ఒక్కొక్క గ్రంథము యొక్క తూకము అత్యధికముగా నున్నది.

- మానవ జీవితములోని ప్రతి అంశమును దర్శించగల్గిన ఈ సాహిత్య క్రాంతిని "రూసో", "రస్కిన్" మరియు "కారల్‌మార్క్స్" వంటి మహనీయుల రచనలలో మాత్రమే చూడగలము.

వీరి సాహిత్యములోని కొన్ని గ్రంథములు మానవాళి మనస్సులను అత్యధికముగా ఆకట్టుకొన్నవి. అట్టి వానిలో "గాయత్రీ మహావిజ్ఞాన్" మూడు భాగాలు, 'షట్ దర్శనములు', "108 ఉపనిషత్తులు" మరియు గురుదేవుల "స్వీయ చరిత్ర" "యుగ పరివర్తన" అనునవి కొన్ని మచ్చుతునకలు.

ప్రజలలో ఈ గ్రంథములు అత్యధిక ప్రాముఖ్యతను పొందినవి. కనుకనే వానిని మరల మరల ముద్రించుట జరిగినది. గురుదేవుల ఆత్మకథను తెల్పే "హమారీ వసీయత్ ఔర్ విరాసత్" "గుజరాతీ" "మరాఠీ" భాషలలోనికి అనువదింపబడి ఇదే ప్రాముఖ్యతను సంతరించుకొనినది.

ప్రస్తుతము ఈ తెలుగు అనువాదము ప్రజల కోర్కెకు ప్రతీకగా నున్నది. ఈ పుస్తకము మా తెలుగు బిడ్డలకు పరమ పూజ్య గురుదేవులను గూర్చి మరియు "యుగ నిర్మాణ యోజనను" గూర్చి కూడా విశేష పరిచయమును కలిగించుచున్నది.

దీనిని అచ్చు వేయించుటకు తీవ్రకృషి సల్పిన పరిజనులు విశేషముగా అభినందనీయులు. దీని అఖండ విజయమునకు సర్వశక్తిమయి గాయత్రీ మాతను హృదయ పూర్వకముగా ప్రార్థించుచున్నాను.


మంగళ కామన

భగవతీ దేవి శర్మ

శ్రీ రామ శర్మ

1 వ అధ్యాయము

# సౌభాగ్య సూర్యోదయము




☆✡☆✡☆

- సిద్ధపురుషుల అనుగ్రహం లోకకళ్యాణార్థం, సత్ప్రవృత్తుల అభివృద్ధి కొరకు మాత్రమే లభిస్తుంది.
-- వాళ్ళకు ఆత్మీయులు లేరు, విరోధులును లేరు.
-- ఒకే ఒక వ్యక్తికి కీర్తి సంపదలు ఇవ్వటానికి వాళ్ళ అనుగ్రహాన్ని ఉపయోగించరు.
-- సంపూర్ణ విశ్వమానవోన్నతి కొరకు మాత్రమే వాళ్ళ ప్రయత్నాలన్నీ ఉంటాయి.
-- వారు స్వజనులు అనే వాళ్ళని విశ్వకళ్యాణార్థమే ఉపయోగించుకుంటారు.

- ఎచటనైతే చమత్కారం చూపించుట, నేర్పుట గానీ జరుగుతూ ఉంటాయో,
అచట నిజమైన గురుశిష్య సంబంధం లేకుండా,
అతి నిమ్నస్థితిలో ఉన్న, ఎవరికీ పనికిరాని ఆటలాగే తీసుకొనవలెను.

☆ నిజమైన సిద్ధపురుషుడు - శిష్యుడు ప్రాచీన ఋషి సంప్రదాయము ప్రకారము లోకకళ్యాణార్థం తమ జీవితాలను ధారపోస్తారు.

వివేకానంద, దయానంద, కబీర్, చైతన్య మహాప్రభు, సమర్థ రామదాస్ వీరందరూ ఆ ఋషి సంప్రదాయములను అనుసరించినవారే.

☆✡☆✡☆

ఓం ........... ఓం ........... ఓం ...........

జీవితములో మొదటి 15 సంవత్సరాలు ఆడుతూ పాడుతూ గడిచినవి.

ఈ కాలంలో జరిగిన సంఘటనల్లో ముఖ్యమైనది మా నాన్నగారు తన సహాధ్యాయి అయిన మహనీయ శ్రీ మాలవ్యాగారి ద్వారా నాకు ఉపనయన సంస్కారము జరిపించుట.

దీనినే "గాయత్రీ దీక్ష" అని అంటారు.

మా ఊరిలోనే ఉన్న బడిలో విద్యను అభ్యసించాను.

మా నాన్నగారే నాకు లఘుకౌముది, సిద్ధాంతకౌముది ఆధారముగా సంస్కృత వ్యాకరణము నేర్పినారు. ఆయన-రాజులు, మహారాజులవద్ద శ్రీమద్భాగవతము చెబుతూ ఉండేవారు. ఆయనతో పాటు నేను కూడా వెళ్ళుట వలన భాగవతకథలు నాకు బాగుగా కంఠస్థమైనవి.

ఆ మధ్యకాలములోనే నాకు వివాహమైనది. భార్య అన్ని విధములా అనుకూలవతిగా ఉంటూ, నేను తీసుకున్న నిర్ణయాలకు చేతనైనంత సాయము చేస్తూ ఉండేది.

సంధ్యావందనము నా నియమిత కార్యక్రమము.

మదన మోహన మాలవ్యా గారు గాయత్రీమంత్రదీక్ష నిస్తూ ఇది బ్రాహ్మణులకు "కామధేనువు" వంటిదని అన్నారు. ప్రతి నిత్యమూ ఆపకుండా జపము చేసికొనమని చెప్పినారు. కనీసము 5 మాలలు (500 సార్లు జపించుట) ఆ తర్వాత ఎంత ఎక్కువ చేసిన అంత మంచిదని చెప్పినారు.

ఈ ఆదేశమును నేను తు చ తప్పకుండా పాటించాను.

ఈ విధముగా నా జీవితములోని 15 సంవత్సరాలు గడిచినవి.

ఆ రోజు వసంత పంచమి. బ్రాహ్మీ ముహూర్తములో నా గదికి ఎదురుగుండా ఒక ప్రకాశ పుంజము సాక్షాత్కరించినది. భ్రమయేమోనని కళ్ళు నులుముకుని మరల చూచాను. భ్రమ కాదని, నిజమేనని ధ్రువీకరించుకున్నాను. సంభ్రమాశ్చర్యములతో చూచుచున్నాను.

క్రమక్రమముగా ఆ తేజోవలయము నుండి ఒక యోగి యొక్క సూక్ష్మశరీరము బహిర్గతమైనది. ఆ సూక్ష్మశరీరము (తేజో వలయము), ఆకాశములోనూ భూమిపైన తేలియాడు చున్నది.

ఆ సూక్ష్మశరీరము నుండి కొన్ని మాటలు ఈ క్రింది విధముగా వినపడినవి.

"క్రిందటి మూడు జన్మల నుండి మనము కలిసియే యున్నాము. నేను నీకు మార్గదర్శనము చేయుచునే యున్నాను. నీకు యుక్త వయసు వచ్చినది కనుక అవసరమైన మార్గము తెలుపుటకు వచ్చినాను.

నీకు నీ పూర్వజన్మల స్మృతి లేదు కావున కొంత ఆశ్చర్యము, సంభ్రమము కలుగవచ్చును. ఇప్పుడు నీవు నీ పూర్వ జన్మల వివరములు తెలుసుకొని నీ సందేహములను నివారించుకొనుము."

గురుదేవుల అనుగ్రహము వలన యోగనిద్రను పొందినాను.

జాగ్రదావస్థలో సమాధి ఎలా ఉంటుందో ఈ జీవితములో మొదటిసారిగా అనుభూతి కలిగింది.

నా క్రిందటి మూడు జన్మల వృత్తాంతము కన్నుల ముందు క్రమముగా ఒకదాని తర్వాత మరియొకటి వాస్తవముగా తిరిగి జరుగుచున్నట్లు గోచరించినది. ఆ మూడు జన్మలు మూడు సినిమా రీళ్ళువలె నా మనో నేత్రమునందు ప్రదర్శింపబడినవి.

① మొదట కబీరుదాసుగా భార్యతోపాటు కాశీ నివాసం.

-- ఆజన్మాంతము ధర్మము పేరుతో జరిగే ఆడంబరములను నివారించుట,

-- సరళమైన, అర్థవంతమైన జీవన మార్గమును ఆధ్యాత్మిక పంథాలో గడుపుట.

② రెండవది సమర్థ రామదాసుగా శివాజీ ద్వారా భారతదేశమును సంఘటిత మొనర్చుట,

-- దేశ స్వాతంత్ర్యము కొరకు తగిన వాతావరణమును కల్పించుట,

-- వ్యాయామశాలలు, సత్సంగ భవనాలు నిర్మించుట.

③ మూడవది రామకృష్ణ పరమహంసగా భార్యతో పాటు కలకత్తాలో నివాసము,

-- గృహస్థాశ్రమములో ఉంటూనే వివేకానందలాంటి అనేక మంది మహా పురుషులను తయారుచేసి,

-- వారి ద్వారా సాంస్కృతిక నవ నిర్మాణాత్మక కార్యక్రమములు చేపట్టుట.

ఈ రోజున నా 15 వ యేట జరిగిన సంఘటన గుర్తు వస్తే,
ఆ రోజు నా మనస్సులో ఉత్పన్నమైన అనేక ప్రశ్నలు గుర్తుకు వస్తున్నాయి.

అనేకమంది జిజ్ఞాసువులు సద్గురువు కొరకు ఎక్కడెక్కడో వెతుకుతూ వారినీ, వీరినీ అడుగుతూ ఉంటారు. ఎవరినైనా దర్శనము చేసుకొనగలిగినచో తమ సౌభాగ్యానికి తామే మురిసిపోతూ ఉంటారు. ఏదైనా కోరిక ఉంటే దానిని పూర్తి చేయమని కోరుకుంటారు.

☆ కానీ నాకు జరిగినది వీటికి అతీతముగా నున్నది.

మానాన్నగారు నా ఎనిమిదవ యేటనే మలవ్యాగారి ద్వారా గాయత్రీ మంత్రదీక్ష ఇచ్చినారు. దీనినే ప్రాణదీక్ష అంటారు. అందుచేత వేరొక గురువును వెతకవలసిన అవసరము నాకు కలుగలేదు.

అందువలన ఏ ప్రయత్నం లేకుండా సద్గురు దర్శన కృప నాకు ఎలా లభ్యమైనది?

శిష్యులు గురువును వెతుకుతూ ఉంటారు. గురువు అనుగ్రహము వలన ఎప్పుడైనా అతని

దర్శనం అయితే తమ జీవితమే ధన్యమైనదని భావిస్తారు. గురువు నుంచి ఏదో పొందాలని ఆకాంక్షిస్తూ ఉంటారు.

☆ అలాంటప్పుడు అప్రయత్నంగా ఇటు వంటి సిద్ధపురుషుని అనుగ్రహము నాకు ఎలా లభ్యమైనది!

-- కాకున్నచో ఇది కలఏమో! లేక భూత ప్రేత పిశాచముల కలయిక యేయో?

-- లేక ఏదైనా వంచనలో నున్నానేమో?

-- లేక భావావేశమేమో!

ఇలాంటి సందేహములు నా మనస్సులో మెదలినవి.

నా యీ అనిశ్చతస్థితిని ఆయన గ్రహించి కోపగించు కోలేదు. అంతేకాక, పరిస్థితిని పూర్తిగా అర్థము చేసుకుని అన్ని విధములా ఆలోచించి నిర్ణయానికి వచ్చే నా లక్షణములను అభినందించారు కూడా. ఇది ప్రసన్నమైన వారి ముఖముద్రలో స్పష్టముగా కనపడినది.

ప్రశ్న జవాబు రూపంలో కాలయాపన చేయుట కంటె తన పరిచయము, తన ఆగమనమునకు గల కారణము, నా పూర్వ జన్మల స్మృతి ఇచ్చి, ఈ జన్మలో నన్ను ఒక విశిష్ట ప్రయోజనం కొరకు ఎందుకు ఎన్నుకున్నారో తెలుపుటయే మంచిది అనుకున్నారు కాబోలు.



దాదా గురుదేవులు
(స్వామి సర్వేశ్వరానంద)

నా పూజా గృహములో ప్రత్యక్షమైన తేజోవలయములో ఉన్న గురుదేవులు ఇలా అన్నారు,

☆ "నీవు ఆలోచించే విధానము సవ్యమైనదే.

-- దివ్యాత్మలు ఎవరితోనైనా సంబంధము పెట్టుకునే ముందు వాళ్ళను జాగ్రత్తగా పరీక్షించెదరు.

-- తమ శక్తి, కాలము ఇంకొకరికి వెచ్చించే ముందు ఆ వ్యక్తిని పూర్తిగా పరీక్షించెదరు.

-- అంతే కాని ఎవరి ముందు పడితే వారి ముందు ప్రత్యక్షమగుట, వారి వారి కోర్కెల్ని తీర్చుట వారి ఉద్దేశ్యం కాదు.

☆ "పాత్రతను గుర్తించకుండ ఎవరితోనూ సంబంధము పెట్టుకోరు.

-- దివ్యాత్మలు శక్తివంతులైన మనుష్యులతో సంబంధము కల్గియుండుట మంచిదని తలుస్తారు.

☆ "మేము మా సూక్ష్మదృష్టితో దేశకాల పరిస్థితులను బట్టి లోకకళ్యాణ నిమి త్తము భౌతికజగత్తులో పనిచేయగలిగే వ్యక్తులను వెతుకుతూ ఉంటాము.

-- మేము సూక్ష్మ శరీరధారులము కనుక సూక్ష్మశరీరముతో స్థూల జగత్తులో పని చేయలేము.

-- అందువల్లనే స్థూల శరీరధారిని శస్త్రమువలె ఉపయోగించెదము.

☆ "ఇది చాలా కష్టకాలము.

-- సంపూర్ణ మానవాళి అంతా నష్టపోయే పరిస్థితులు ఎక్కువగా ఉన్నవి.

-- వాటిని నివారించుటకు నీ ద్వారా ప్రయత్నము చేయదలచాము.

-- ప్రజలలో వున్న లోటుపాట్లను దూరము చేసి వాళ్ళ సాయముతో అనేక మందికి మార్గము చూపించాలి.

-- అందువల్లనే నేను నీ కొరకు వచ్చాను.

ఇంత వరకు నీకు సామాన్య జీవితముతోనే పరిచయము ఉన్నది. నిన్ను నీవు ఒక సాధారణ వ్యక్తిగానే భావించుకునే వాడివి. అందువల్ల నీ యోగ్యతను ఎంత వర్ణించినా నీ సందేహ నివారణ కాదు. అందుకే నీకు గత మూడు జన్మలు చూపించవలసి వచ్చినది!

గత మూడు జన్మల వృత్తాంతము పుట్టుక నుండీ మృతి నొందు వరకు చూచిన తర్వాత ఆ జన్మలలో ఆయన నాకు ఏ విధంగా మార్గదర్శకులుగా ఉన్నారో అర్థమైనది.

ఆ తరువాత ఇలా అన్నారు, "ఇది నీ నాల్గవ జన్మ. ఈ జన్మలో కూడా నేను నీకు సహాయకుడిగా ఉంటాను. నీ శరీరముతో ఈ కాలానికి కావలసిన పనిని చేయిస్తాను.

☆ సూక్ష్మ శరీరధారులు ప్రత్యక్షంగా జనంతో సంబంధం ఏర్పరచుకొనలేరు.
అది స్థూల శరీరధారులకే సంభవము.

-- అందు వలన యోగులకు వాళ్ళ సాయము చాలా అవసరము.

"నీకు వివాహము అగుట చాలా మంచిదే అయినది. ఈ కాలములో ఒంటరిగావుంటే లాభము తక్కువ, కష్టము లెక్కువ. సప్తఋషులు వివాహితులేకదా! దీనికి కారణము గురుకులములో తండ్రి ప్రేమ, తల్లి ప్రేమ శిష్యులకు లభించాలి.

☆ "భోజనము, నివాస స్థలము, బట్టలు, ప్రేమను పంచుట తల్లి నుండియు,

-- క్రమశిక్షణ, అధ్యయనము, అనుగ్రహము తండ్రి నుండియు లభించును.

-- గురువు తండ్రి పాత్రను, గురుపత్ని తల్లి పాత్రను పోషించెదరు.

-- ఆ ఋషి పరంపర మరల పునరావృత్తము అగుటకు నీవు వివాహితుడవు అగుట మంచిదే.

"మధ్యలో కొంత అవరోధము ఏర్పడినను నీకు తిరిగి నీ పూర్వజన్మలలోని సహ ధర్మచారిణియే ఇప్పుడు కూడ లభించి నీ పనికి పూర్తిగా సహకారిణి అగును."

అది వసంత పర్వపు పవిత్రదినం. బ్రాహ్మీ ముహూర్త కాలం.

రోజూలాగానే సంధ్యావందన నియమం పాటిస్తున్నప్పుడు ప్రకాశపుంజ రూపంలో దివ్యాత్మ దర్శనం, ఒకదాని తరవాత ఒకటి 3 జన్మలు చూశాను.

★ ఆ 3 జన్మలలోను తీవ్రసాధన చేసి ప్రతి నిమిషం నూతన సమాజ నిర్మాణానికే వెచ్చించాను.

ప్రతి జన్మలోనూ అవసరమైనప్పుడు ఈనాడు ప్రత్యక్షమైన దివ్యాత్మ యొక్క మార్గ దర్శనం నాకు లభిస్తూనే ఉంది.

అందువలన మొదట అపరిచితుడుగా ఉన్న ఆ వ్యక్తి మీద అత్యంత సన్నిహిత సంబంధము, ప్రేమ ఏర్పడినవి. ప్రతి సంఘటనలోను ఆయన నా మీద కురిపించిన అనుగ్రహము, అందుకు నా కృతజ్ఞత నాకు స్పష్టంగా కనపడినది. ఈ స్థితిలో నా మనస్సు పూర్తిగా మారిపోయింది.

నిన్నటి వరకు ఏ కుటుంబాన్ని అయితే నాది అనుకున్నానో, వారందరూ పరాయి వాళ్ళలాగాను, నా ముందు ప్రత్యక్షమైన ఈ ప్రకాశపుంజం యొక్క నిర్దేశానుసారమే నాకు మిగిలిన శేషజీవితమంతా జరుగుతుంది అనీ అర్థమైంది.

★ నా వైపు నుండి నేను ఏమీ కోరను.

-- ఆ చైతన్య పురుషుడు ఏ ఆజ్ఞను ఇస్తాడో,
దానికి ప్రాణమిచ్చి అయినా సరే చేసి తీరాలని నిర్ణయించుకున్నాను.

-- దీనినే "సమర్పణ" అంటారు.

☝ ఆ రోజున నా మార్గదర్శకునికి నేను చేసిన సమర్పణ 60 సంవత్సరాలు పూర్తి అయిన ఈ రోజుకు కూడా అలాగే ఉంది.

-- తర్కించకుండా, ఔను, కాదు అని అనకుండా ఒకే మార్గంలో పయనిస్తూ వచ్చాను.

-- అది సంభవమా, కాదా? నేను ఆ పనిని చేయగలనా, లేదా? దీని పరిణామాలు ఎలా ఉంటాయి? అనే ప్రశ్నలు ఈ రోజు వరకూ కూడా నా మనస్సులోకి రానీయలేదు.

ఆ రోజున నేను ఇంకొక రహస్యం తెలుసుకున్నాను.

☝ సిద్ధపురుషుల అనుగ్రహం లోకకళ్యాణార్థం, సత్ప్రవృత్తుల అభివృద్ధి కొరకు మాత్రమే లభిస్తుంది.

-- వాళ్ళకు ఆత్మీయులు లేరు, విరోధులును లేరు.

-- ఒకే ఒక వ్యక్తికి కీర్తి సంపదలు ఇవ్వటానికి వాళ్ళ అనుగ్రహాన్ని ఉపయోగించరు.

-- సంపూర్ణ విశ్వమానవోన్నతి కొరకు మాత్రమే వాళ్ళ ప్రయత్నాలన్నీ ఉంటాయి.

-- వారు స్వజనులు అనే వాళ్ళని విశ్వకళ్యాణార్థమే ఉపయోగించుకుంటారు.

రామకృష్ణ పరమహంస - వివేకానంద, సమర్థగురు రామదాసు - శివాజీ, చాణుక్యుడు - చంద్రగుప్తుడు, బుద్ధుడు - అశోకుడు మున్నగు గురుశిష్య సంబంధాలన్నీ ఈ సత్యాన్నే ఋజువు చేస్తున్నాయి.

శ్రీ ఎచటనైతే చమత్కారం చూపించుట, నేర్పుట గానీ జరుగుతూ ఉంటాయో,
అచట నిజమైన గురుశిష్య సంబంధం లేకుండా,
అతి నిమ్నస్థితిలో ఉన్న, ఎవరికీ పనికిరాని ఆటలాగే తీసుకొనవలెను.

గంధబాబాఅనే ఆయన ఏ పుష్ప వాసన కావాలంటే దానిని తెప్పించేవాడు. సిద్ధబాబా వచ్చిన వారి కోర్కెలను తీర్చేవాడు. సమాధిబాబా అనే ఆయన అనేక రోజులు భూమిలో స్థాపితమై ఉండేవారు.

☆ ఈ చమత్కారములు అన్నింటి లోపల పెద్ద విశేషాలు ఏమీ లేవు.

మౌనముగా ఉండుట, ఒక చేయి పైకి ఎల్లప్పుడూ ఉంచుట, చేతిలోనే పెట్టుకొని భోజనము చేయుట, ముళ్ళకంపల మీద పడుకునియుండుటలాంటి అనేక ఆశ్చర్యము కలిగించే పనులు అన్నీ గారడీ కంటే ఎక్కువ కాదు.

☆ నిజమైన సిద్ధపురుషుడు - శిష్యుడు ప్రాచీన ఋషి సంప్రదాయము ప్రకారము
లోకకళ్యాణార్థం తమ జీవితాలను ధారపోస్తారు.

వివేకానంద, దయానంద, కబీర్, చైతన్య మహాప్రభు, సమర్థ రామదాస్ వీరందరూ ఆ ఋషి సంప్రదాయములను అనుసరించినవారే.

శ్రీ భగవంతుడు తన పేరును జపము చేస్తేనే ప్రసన్నుడు కాడు.

-- ఆయనకు పూజలు అవసరం లేదు.

-- భగవంతుడు సృష్టించిన ఈ విశ్వోద్యానవనంలోగల ముళ్ళను పీకివేసి,
దానిని వికసింపజేసే ప్రయత్నాలు చేయగలిగిన వారి జపమే సార్థకమైనది.

ఆ వసంత పర్వదినం నాడు ఈ విధమైన ఆలోచనలే నాలో చెలరేగుచున్నవి.

ఎందుకంటే, ఆయన స్పష్టంగా చెప్పారు, ''నీ పాత్రతను అభివృద్ధి చేసుకోవటమేగాక, లోక కళ్యాణకరమైన పనులు చేయాలి'' అంటూ 24 సంవత్సరముల ఉపాసనా పద్ధతిని వివరించారు. గాయత్రీ పురశ్చరణ పద్ధతిని తెల్పినారు. పాటించవలసిన నియమాలు కూడా వివరించారు.

☆ అంతేకాక స్వతంత్ర సమరంలో ఆదర్శ స్వయంసేవకుడుగా పనిచేయమని ఆదేశించారు.

ఆ రోజు ఆయన నా సంపూర్ణ జీవన క్రమాన్ని నిర్ధారించటమేగాక,
కళ్ళెం తన చేతిలో పట్టుకుని ప్రతీ ప్రయత్నాన్ని సఫలం కావించారు.

ఆ రోజు నేను మనస్ఫూర్తిగా ఆయనకు సమర్పణ గావించుకున్నాను!

"నేను దేవుని చూడలేదు. కానీ పరమాత్మ చేసే మంగళకరమైన మార్పు నా జీవితములో మీరు తీసుకొని వచ్చారు. నాకు మీరే దైవము. నేను నా శక్తి, నా దగ్గరవున్న ఆస్థి అంతయు మీకు సమర్పించుకున్నాను. ఈ రోజునుండి నా జీవిత విధానము మీరు నిర్ణయించిన మార్గాన్నే తు. చ. తప్పకుండా పాటించబడుతుంది" అన్నాను.

అదే రోజున ఆయన నా జీవితాన్ని సూత్రప్రాయంగా తెలిపారు.

① 24 సంవత్సరములలో గాయత్రీ మహాశక్తి యొక్క 24 మహాపురశ్చరణలు పూర్తి చేయుట.

② ఆవునేతితో అఖండదీప స్థాపన.

③ నా జీవితకాలములో క్రమబద్ధమైన సూచనలు ఇవ్వడానికి 6 నెలల నుండి ఒక సంవత్సరకాలము పాటు నాలుగు సార్లు హిమాలయములలో తన వద్ద ఉంచుకొనుట.

ఆయన ఇంకా విస్తృతమైన వివరణ ఇచ్చినా పాఠకులకు పైన చెప్పిన విషయాలు చాలు.

గురుదేవులు నిర్దేశించిన ప్రతి పనిని సక్రమంగా నిర్వరిస్తూ వచ్చాను.

☆ రాత్రికాలము నందు పాత్రతను పెంపొందించుకోవటానికి ఉపాసన, సాధన చేస్తే,

-- పగలు పరమార్థ ప్రయోజనం కొరకు ఆరాధన కార్యక్రమాలు చేపట్టేవాడిని.

☆ ఆహారంగా జొన్నరొట్టెలు, వీలులేకపోతే వడ్డించిన వాటిలో సాత్విక పదార్థాలు మాత్రమే తీసుకునే వాడిని.

☆ మనఃస్థితి ఎల్లప్పుడు ఆనందంగా, అన్ని పరిస్థితులలోనూ ఉంచుకునే వాడిని.

☆ నాలుగు గంటలు నిద్రపోయేవాడిని. అన్ని పనులు మనస్సు లగ్నం చేసి చేయటం అలవాటు చేసుకోవటం వలన చాలా గాఢంగా నిద్రపట్టేది.

*ఎంత గాఢంగా పట్టేదంటే,*

ఒక రోజు పడుకుని ఉన్నప్పుడు కుంభవృష్టిగా వర్షం పడింది. కానీ నియమిత కాలానికి నిద్రలేచి పక్క బట్టలు పూర్తిగా తడిసి ఉండటం చూస్తేకాని నాకు వర్షం పడిన సంగతే తెలియలేదు.

☆ నిద్రవలె జిహ్వ (నాలుక) కూడా పూర్తి గా నా వశంలో ఉండేది.
నన్ను అది ఎప్పుడూ బాధపెట్టలేదు.

ఎన్నో రోజులు పాలకూర, మెంతి కూర, బధువా లాంటి ఆకుకూరలుతోనే గడిపేవాడిని.
అనేక సార్లు ఉప్పు లేని సత్తు పిండితోనే కడుపు నింపుకునేవాడిని.

☆ రుచి అనేది నేను ఎరుగనే ఎరుగను.

-- విచక్షణతో బాగా నమిలి ఆహారం తీసుకోవటం వలన కడుపు ఎప్పుడూ నన్ను బాధించలేదు.

☆ స్వాధ్యాయము నాకు వ్యసనము.

-- నాకు నడుస్తూ చదవటం అలవాటు.
కాళ్ళు నడుస్తూ వుంటే, కళ్ళు పేజీల వెంట నడుస్తూవుండేవి.
ఈ విధంగా ప్రాతఃభ్రమణంతో పాటు స్వాధ్యాయ కార్యక్రమం కూడా నిర్వహించుకోగలిగేవాడిని.

-- ఈ విధంగా నడుస్తూ చదివే అలవాటు వల్లే నేను ఆశ్చర్యకరమైన సత్ఫలితాలు పొందగలిగాను.

***కాలము సరిపోవుటలేదు అనే వారికి నేను ఇచ్చే సలహా,***

☆ నా దినచర్యలాగానే రోజును అనేక భాగాలుగా విభజించుకుని,
చేయవలసిన కార్యాలను వివేకంతో పద్ధతి ప్రకారం పాటిస్తే,
24 గంటల్లో ఎంతో సాధించవచ్చును.

-- కానీ ఏమరిపాటుగా ఆలసిస్తే సాధించలేము.
క్రమశిక్షణతో నడుం బిగించి ప్రతీ నిమిషాన్నీ ఉపయోగించాలి.

శ్రీ నా 15 వ ఏట నుండి 39 వ సంవత్సరం వరకు నేను పాటించిన ఉపాసన, సాధన, ఆరాధన, అనే త్రివిధ పద్ధతిని జాగరూకుడైన ప్రతీ వ్యక్తీ పాటించగలడు.

-- ఈ పద్ధతిని అవలంభించిన ప్రతీ సాధకుడు నాకు కాలము సరిపోవుట లేదు అని అననే అనడు.

నా జీవితంలో "సౌభాగ్య సూర్యోదయం" సుమారు 60 సంవత్సరాల క్రిందట జరిగింది.
దానిని జన్మ జన్మాంతరాల వరకు మరువలేను.

ఆ పరమేశ్వరుడు అందరకు ఈ విధమైన స్థితిని అందించాలి అని ఆశిస్తున్నాను.



2 వ అధ్యాయము

# మూడు జన్మల సంబంధము ఈ జన్మలో సమర్పణ



✡❀✡❀✡

పెద్ద పెద్ద కార్యక్రమముల బరువు తీసుకున్నప్పుడు చాలా సార్లు అనేక రకముల కష్టాలను ఎదుర్కొనవలసి వస్తుంది. అనేక రకాలుగా అసాధారణమైన పరాక్రమములు చూపించవలసి వస్తుంది.

నా జీవితములో కూడ అలాగే జరిగింది.

ప్రతిసారి గురుదేవులు పరుగు పరుగున వచ్చి నన్ను ఆదుకున్నారు.

✡ నా స్వల్ప సామర్థ్యమునకు తన అనంత సామర్థ్యము కలిపి కష్టములను నివారిస్తూ, తడబడుతూ ఉన్న నా అడుగులను స్థిరపరచినారు.

ఈ మూడు జన్మల వివరణలో జరిగిన సంఘటనలను బట్టి
ఆయన మీద నాకు పూర్తి విశ్వాసము కలిగినది.

అందువలన ఆ రోజు నుండి నా సంపూర్ణ జీవితాన్ని గురు చరణములకు అర్పించినాను.

✡❀✡❀✡

ఓం .......... ఓం .......... ఓం ..........

గురుదేవులు చూపించిన మూడు జన్మల దృశ్యములలో మొదటిది కబీర్‌దాస్.
రెండవది సమర్థ రామదాస్.
మూడవది రామకృష్ణ పరమహంస.

వాళ్ళ జీవిత అవధులు ఈ విధముగా ఉన్నవి.

① కబీర్‌దాస్ 1398 - 1518

② సమర్థ రామదాస్ 1608 - 1682

③ రామకృష్ణ పరమహంస 1836 - 1886

వీరు ముగ్గురు భారతదేశ ఆధ్యాత్మిక సంస్కర్తలలో చెప్పుకోదగినవారు. వీరి ద్వారా జరపబడిన కార్యక్రమాల వలన దేశము, సమాజము, సంస్కృతులకు ఎంతో మేలు జరిగినది.

వీరు ముగ్గురూ భగవద్భక్తులే.

✡ ఆత్మ బలము లేకుండా, కషాయ కల్మషాల నివారణ కష్టము.

-- ఆత్మసాధనతో పాటు విశ్వ ఉద్యానవనమును బాగుగా వికసింపజేసే ప్రక్రియ కూడా జరుగుతూ ఉండాలి.

పై ముగ్గురి జీవితాలలో ఈ సాధనా విధానము స్పష్టంగా ప్రతిబింబించుచున్నది.

కబీరు ఒక ముస్లిం సాలెవానికి చెరువు గట్టున లభించెను. ఒక బ్రాహ్మణ కన్యతో అక్రమ సంతానముగా కబీర్ కలిగెను. ముస్లిం దంపతులు ఆయనను పెంచినారు.

✡ జీవితాంతము సాధువుగా ఉన్నప్పటికినీ జీవించుట కొరకు మగ్గము నేస్తూనే ఉండేవాడు.

✡ కబీర్ ప్రయత్నాలన్నీ కూడా ఆనాటి హిందూ సమాజములో ఉన్న దుష్ట ప్రవృత్తులను దూరము చేసి, హిందూ ధర్మ పునఃస్థాపనము చేయుటయే.

ఆయనను ముస్లిం ధర్మ విరోధిగా భావించి చేతులకు, కాళ్ళకు ఇనుప సంకెళ్లు వేసి నదిలో పారవేశారు. కాని ఈశ్వర కృప వలన సంకెళ్లు తెగిపోయి బ్రతుక గలిగినాడు.

వంశము పేరిట ఆనాటి సమాజము ఆయనను చిన్న చూపు చూచినను ఆయన తన ప్రతిపాదనలను మార్చుకొనలేదు.

✡ ఆ రోజులలో కాశీలో చనిపోయిన వారికి స్వర్గము వస్తుందనే నమ్మకాన్ని ఖండించుటకు "మగహర్" అనే ఊరు వెళ్ళి శరీరమును పరిత్యజించినాడు.

కబీరు వివాహితుడు. అతని భార్య పేరు లోయి.

✡ తన జీవితములోని ఏ రోజున కూడ ఆనాటి భ్రాంతులను నివారించుట, సత్సంప్రదాయాలను ప్రతి పాదన చేయకుండా వదలలేదు.

చనిపోయిన తరువాత హిందువులు ఆయన శరీరమును దహించెదమనీ,
ముసల్మానులు పూడ్చిపెడతామనీ తగవులాడుకున్నారు.

**కానీ ఆశ్చర్యము ఏమంటే,**

శరీరము మీద బట్ట తీసి చూచినప్పుడు శవము మాయమైపోయి,
అచ్చట పూలు మాత్రమే మిగిలినవి.

☺ వాటిలో సగం పూలు తీసుకుని ముస్లింలు భూస్థాపితము చేస్తే,
సగం పూలు హిందువులు దహనం చేశారు.

ఇరువురును ఆయన స్మృతిచిహ్నముగా భవ్య భవనాలను నిర్మించినారు.
కబీరు అనుయాయులు ఈనాటికి దేశములో లక్షల సంఖ్యలో ఉన్నారు.

సమర్థ రామదాస్ మహారాష్ట్రములోని ప్రఖ్యాతి చెందిన సత్ పురుషుడు.

✡ ఈయన శివాజీని స్వాతంత్ర్య సంగ్రామము చేయుటకు తయారు చేశారు.

-- భవానీమాత నుండి అత్యంత శక్తివంతమైన ఖడ్గమును ఇప్పించారు.

-- ఊరూరా తిరిగి 7 వందల మహావీర్ (హనుమత్) మందిరములను కట్టించినారు.
ప్రతి మందిరములోను హనుమంతుని విగ్రహముతో పాటు ఒక వ్యాయామశాల, సత్సంగ భవనము కూడా నెలకొల్పినారు.

✡ ఈ దేవాలయాల ద్వారా శివాజీకి ధనము, సైనికులు, శస్త్రాలు లభించేవి.

✡ శివాజీ తను స్థాపించిన రాజ్యాన్ని తన గురువైన రామదాస్‌కు దానము చేసినాడు.
శివాజీ తను స్థాపించిన రాజ్యమునకు ధర్మకర్తగా మాత్రమే వ్యవహరించినాడు.

ఆనాటి శివాజీ ఆందోళన పెరిగి పెద్దదై
గాంధీజీ నేతృత్వములో భారతదేశమునకు స్వాతంత్ర్యము సంపాదించినది.

రామకృష్ణ పరమహంస కలకత్తా సమీపములో ఒక కుగ్రామములో పుట్టినారు.
వారు కలకత్తాలోని దక్షిణేశ్వర మందిరములో పూజ చేస్తూ ఉండేవారు.

వేల మంది జిజ్ఞాసువులు ఆయన వద్దకు వచ్చి తమ జ్ఞానతృష్ణను తీర్చుకొనెడివారు. ఆయన ఆశీర్వాద బలము వలన లాభము పొందుచుండేవారు.

ఆయన ధర్మపత్ని శారదామణి.



నరేంద్రుని రూపములో ఒక యోగ్యుని పొంది సన్యాస దీక్షను ఇచ్చి దేశదేశాంతరములలో భారతీయ సంస్కృతి గరిమను తెలుపుటకు పంపించారు.

ఆ రోజులలో విద్యావంతులు అందరు క్రైస్తవులుగా మారి నాస్తికులు అయ్యేవారు. వివేకానందుని ప్రయత్నాల వలన లక్షల మంది మారినారు.

ఆయన ప్రపంచమంతటా రామకృష్ణ మిషన్ స్థాపించి,
అనేకుల బాధను నివారించుటకు కారకులైనారు.

కన్యాకుమారీ వద్ద నిర్మించబడిన వివేకానంద స్మారకము ఈనాటికీ గురువు ద్వారా లభించిన ఆయన నవజాగృతి సందేశమును చాటి చెప్పుచున్నది.

ఇది ఒక ఆత్మ యొక్క వేరు వేరు శరీరముల వర్ణన.

✡ ఇంతేకాక అనేక ఆత్మలలో చైతన్యము నింపి,
ఈ ఆత్మ అనేక పెద్ద పెద్ద పనులు వారి చేత చేయించింది.

-- బెంగాల్‌లోని చైతన్య మహాప్రభువు,

-- గుజరాత్‌లోని బాబా జాలారామ్, ఈ ఆత్మ యొక్క సంరక్షణలోనే అంత ఎత్తుకు ఎదిగి భగవత్ భక్తి యొక్క వాస్తవ సేవారూపాన్ని ఆ కాలములో ప్రజలకు చాటి చెప్పినారు.

ఈ మూడు ప్రధాన జన్మల వివరణ మాత్రమే నాకు ఇవ్వబడినది.

✡ ఈ మధ్య కాలములో నేను అనేక జన్మలు తీసుకున్నా,
అవి ఈ మూడింటి యంత ప్రాముఖ్యతను పొందలేదు.

పై మూడు జన్మల సమగ్ర వివరణలో గురుదేవులు అడుగడుగునా నాకు సాయమునిస్తూ, నన్ను ఇంత ఎత్తుకు ఎదగనిచ్చి నా జీవితమును ఎలా సఫలము చేసినారో తెలుసుకున్నాను.

ఇంతకన్నా ఎక్కువ తెలుసుకోవాలనే కోర్కె నాకు కలగలేదు.

అంతటి మహాపురుషుడు స్వయముగా వచ్చి మూడు జన్మల వృత్తాంతమును చూపించి, ఈ జన్మలో కూడా నీకు మార్గదర్శకునిగా ఉంటానని చెప్పినప్పుడు, నా మిగిలిన జన్మల వివరణ అడుగుట, ఆయన మీద అవిశ్వాసము వ్యక్తము చేయుటయే అవుతుంది.

పెద్ద పెద్ద కార్యక్రమముల బరువు తీసుకున్నప్పుడు చాలా సార్లు అనేక రకముల కష్టాలను

ఎదుర్కొనవలసి వస్తుంది. అనేక రకాలుగా అసాధారణమైన పరాక్రమములు చూపించవలసి వస్తుంది.

నా జీవితములో కూడ అలాగే జరిగింది.


ప్రతిసారి గురుదేవులు పరుగు పరుగున వచ్చి నన్ను ఆదుకున్నారు.

✡ నా స్వల్ప సామర్థ్యమునకు తన అనంత సామర్థ్యము కలిపి కష్టములను నివారిస్తూ, తడబడుతూ ఉన్న నా అడుగులను స్థిరపరచినారు.

ఈ మూడు జన్మల వివరణలో జరిగిన సంఘటనలను బట్టి ఆయన మీద నాకు పూర్తి విశ్వాసము కలిగినది.

అందువలన ఆ రోజు నుండి నా సంపూర్ణ జీవితాన్ని గురు చరణములకు అర్పించినాను.

ఆనాటి నుండి ఈనాటి వరకు నేను చేసిన ప్రతి పనిని
ఆయన ఆదేశానుసారమే నిర్వహించాను.



3 వ అధ్యాయము

# మార్గదర్శకుని ఆదేశము
# 4 సార్లు హిమాలయ యాత్రలు



మేడమ్ బ్లావెట్స్కీ

❀✻❀✻❀

❀ దివ్యజ్ఞాన సంస్థాపకురాలైన బ్లావెట్స్కీ ఒక సిద్ధయోగి అని నాకు చెప్పినారు.

-- స్థూల శరీరములో ఉంటూ కూడా ఆమె సూక్ష్మ శరీరధారులతో సంబంధము కలిగియుండేది.

-- ఆమె తన గ్రంథాలలో హిమాలయ అంతర్ భాగాలలో అదృశ్య సిద్ధ పురుషుల పార్లమెంట్ ఉంది అని వ్రాసినది.

-- అట్లే ఈ క్షేత్రవాసులను అదృశ్య సహాయకులుగా పేర్కొన్నది.

గురుదేవులు అమె చెప్పినదంతా సత్యమేననీ,
హిమాలయాల్లో నీ దివ్య చక్షువులతో వారిని దర్శించగలవని అన్నారు.

టిబెట్టు ఆ కాలములో హిమాలయ పరిధిలోనే ఉండేది.

శ్రీ ఇప్పుడు ఆ పరిధి తగ్గినా బ్లావటస్కీ చెప్పినవన్నీ సత్యాలే.

❀✻❀✻❀

ఓం ........... ఓం ........... ఓం ...........

మానవులు తమ ఆధ్యాత్మిక మార్గసాధనకు సాయము చేయగలిగే సిద్ధ పురుషులను, మహాత్ములను సర్వదా వెతకుతూ ఉంటారు. ఈ అన్వేషణలో వారు ఒకరి వద్ద నుండి ఇంకొకరి వద్దకు, అచ్చటి నుండి వేరొక చోటకు తిరుగుతూ ఉంటారు.

ఇంత చేసినా చివరకు వారికి మిగిలేది నిరాశ తప్ప మరేమియు లభ్యము కాదు.
వేరొకరు వారి నుండి లబ్ధి పొందినామంటారే కానీ, వీరికి మాత్రము ఫలితము శూన్యము.

కానీ నా స్వానుభవము దీనికి సర్వదా భిన్నముగా ఉన్నది.

శ్రీ సాధకులకు సిద్ధపురుషులను దర్శించుకొనుటకు ఎంత ఉత్సాహముగా ఉంటుందో,
దానికి ఎన్నో రెట్లు తపన, కోరిక, మహాత్ములకు పాత్రులైన సాధకుల కొరకు ఉంటుంది.

❀ తన ఆలోచనా సరళి, తన వ్యవహారము,
తన నడవడికను పూర్తిగా పరిష్కరించుకున్నవాడే నిజమైన సాధకుడు.

శ్రీ వీరు గురువుల కొరకు వెతుక నవసరము లేదు.

-- మహాత్ములే వీరి వద్దకు పరుగు పరుగున వచ్చి మార్గమును సూచించుటయే గాక,
వ్రేలు పట్టుకుని నడిపిస్తారు.

-- అడుగులు తడబడితే ఎత్తుకొని తమ భుజముల మీద మోసుకొని ముందుకు తీసుకొని వెళతారు.

నా విషయంలో అదే జరిగింది.

ఇంటి వద్దనే నన్ను అధిక సమర్థవంతునిగా చేయుటకు గాయత్రీ మంత్ర మహాపురశ్చరణలు 24 సంవత్సరముల పాటు ఆయన సంరక్షణలో చేయించారు.

దాని పూర్ణాహుతిగా సహస్రకుండి గాయత్రీ యజ్ఞము చేయించారు.

❀ ధర్మవేదిక ద్వారా లోకశిక్షణ నిర్వహించుటకుగాను ఈ యజ్ఞము ద్వారా లక్ష మంది అపరిచితులను, అత్యంత ఆత్మీయులుగా చేసి, కలసి మెలసి పనిచేయగలిగే స్నేహితులుగా దగ్గరకు తీసుకొని వచ్చారు.

గురుదేవులు మొదటి దర్శన సమయములోనే 24 గాయత్రీ మహాపురశ్చరణలు పూర్తి అయిన తరువాత 4 సార్లు ఒక్కొక్క సంవత్సర కాలము పాటు హిమాలయాలకు రావలసి వస్తుందని సూచన ప్రాయముగా తెల్పినారు.

నన్ను హిమాలయాలకు పిలవడానికి అనేక కారణాలు ఉన్నాయి.

① ఇతర సుఖసాధనాలు లేకుండా ఆత్మ సాన్నిధ్యంలో ఒంటరిగా ఉండగలుగుట

② అక్కడ ఉన్న క్రూరజంతువులతో ఆత్మీయంగా ఉండగలిగే ప్రేమ మనస్సులో వికసించినదా లేదా తెలుసుకొనుట

③ ఆ క్షేత్రములో దేవాత్మల నివాసము ఉన్నది.
ఇక్కడ ఉండే ఋషులు మానవ శరీరములోనే దేవత్వమును వికసింప చేసుకున్నారు.

-- అంతేకాక దేవమానవులుగా సాధన సహకారములు లేకుండా మహత్తరమైన కార్యాలు సాధించ గలిగినారు.

③ అట్టి వారి సాన్నిధ్యమును పొందుట

గురుదేవుల నిర్దేశానుసారము నాలో వికసింపబడిన ఆత్మబలాన్ని ప్రస్తుతపు రకరకాల పరిస్థితు లలో మార్పు ఒకేసారి సాధించుటకు ఉపయోగించాలి.

❀ ఋషులు వేరువేరుగా అప్పుడప్పుడు తెచ్చిన మార్పుల కన్నా
నేను అన్ని కోణాల నుండీ అనేక రకములగు ఆపత్తులను తొలగించాలి.

అన్ని వైపుల నుండీ క్రమ్ముకొని వస్తున్న విపత్కర పరిస్థితులను ఎదుర్కొనవలసి యున్నది.

ఈ రెండు రకాల పనులు ఉత్తర ఖండములో కురుక్షేత్రము వద్ద పూర్వ కాలములో చేయబడి నది. ఆ కాలమున దేవతలు, ఋషులు కొంత వరకు సఫలమైనారు. కానీ పూర్తి సఫలత చెందలేదు.

❀ ఈసారి ఒంటరిగా నేను ఆ ప్రయత్నములన్నీ చేసి కాలపురుషుని కోర్కె తీర్చాలి.

అందుకొరకు చేయవలసిన కార్యక్రమము, సమయము ఉండగానే భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాల వివరణ ముందుగానే తెలుసుకొని, వాటిని మన పూర్వీకులు ఎట్లా ఎదుర్కొన్నారో తెలుసు కొని ఆయా అనుభవముల నుండి లాభము పొందుట కూడా నా హిమాలయయాత్రల ముఖ్య ఉద్దేశ్యము.

ఆ తరువాత ఆయన ఇలా అన్నారు, "నీవు కూడా మాలాగ సూక్ష్మశరీరముతో అనేక మహత్వ పూర్ణ కార్యక్రమములను నెరవేర్చవలసి యున్నది. దానికి పూర్వాభ్యాసముగా స్థూలశరీరముతో హిమాల యాలలో ఎంత కాలము పాటు నిర్ధారిత లక్ష్యసిద్ధి కొరకు ఉండాలో తెలుసుకోవాలి.

మామూలు శీతోష్ణములలో ఋతువుల ప్రభావము శరీరము మీద పెద్దగా ఉండదు. కాని హిమాలయ వాతావరణంలో అనేక చికాకులు, బాధలు తప్పవు.

ఇటువంటి చోట కూడ లక్ష్యమును మరువరాదు.

సర్కస్‌లో అనేక రకాలైన వ్యాయామ ప్రదర్శనలు ఈయడానికి వారు అవయవ సంయమనాన్ని ఎంత గొప్పగా కలిగి ఉంటారో, అదే విధముగా క్రూరజంతువులు, విపరీత వాతావరణ పరిస్థితులలో

ఏకాకిగా ఉండవలసి వచ్చే పరిస్థితులలో సంయమముతో నిలబడవలెను.

స్థూల శరీరము ఉన్నంత వరకు ఈ సమస్యలు.

- సూక్ష్మ శరీరధారికి స్థూల ఉపాధికి కావలసిన రక్షణ ఏదీ అక్కరలేదు.
- -- ఆకలి దప్పులు, నిద్ర, అలసట ఈ స్థితిలో ఉండవు.
- -- కాలినడకన మనిషి కొన్ని మైళ్ళునడిస్తే అలసిపోతాడు. కానీ సూక్ష్మశరీరములో ఉన్న వ్యక్తి కొన్ని వందల యోజనములను అలసట లేకుండా ప్రయాణించగలడు.
- -- ఒకేసారి సూక్ష్మవాణి ద్వారా వేలాది వ్యక్తుల అంతఃకరణములో తన సందేశాన్ని వినిపించగలడు.
- -- స్థూలశరీరంతో చేయలేని అనేక సాయములను
  సూక్ష్మశరీరముతో అనేకులకు అందజేయవచ్చును.
- -- అందువల్లనే సిద్ధపురుషులు సూక్ష్మ శరీరముతో పనిచేస్తారు.
  వారి సాధనలు కూడా స్థూల శరీర సాధనలకు భిన్నంగా ఉంటాయి.

స్థూల శరీరధారులు పనిచేయగలిగే అవధులు చాలా తక్కువ. వారి శక్తిలో చాలా భాగము శరీరమునకు అవసరమయ్యే సాధనలను సమకూర్చుకోడానికి, జబ్బులు, నీరసము, ముసలితనము లాంటి అడ్డంకులు అధిగమించుటకు ఖర్చు ఔతుంది.

***కానీ స్థూల శరీరముతో లాభము ఏమిటంటే,***

అందరికి కనిపించగల పనులను చేయగలము.

స్థూలజగత్తులో ఉన్న వ్యక్తులతో కలసి చేయవలసిన పనులకు స్థూల శరీరము అవసరము. కానీ అది వృద్ధాప్యము వలన నీరసించి పోతుంది. త్యజించవలసి వస్తుంది.

అప్పుడు ఆ శరీరము ద్వారా మొదలుపెట్టిన పనులు అసంపూర్ణముగా మిగిలిపోతాయి.

- అందువలన దీర్ఘకాల ప్రణాళికలను చేపట్టాలంటే,
  సూక్ష్మశరీరములో ఉండి అనేకుల అంతఃకరణములను ప్రేరేపించి లక్ష్యాన్ని సాధించాలి.

"నీ స్థూలశరీరం అవసరము ఎంత వరకు ఉన్నదో అంతవరకు స్థూలజగత్తులో పనిచేయుము. తరవాత సూక్ష్మజగత్తులోనికి రమ్ము. అప్పుడు సాధనా విధులు మార్చుకొని అనేక రెట్లు అధిక ఫలితాలను పొంది, సత్పురుషుల, విశిష్ట వ్యక్తుల సామీప్యము లోనికి వచ్చెదవు. కార్యభారము పెరుగును."

ప్రథమ దర్శన సమయంలోనే అనగా 60 సంవత్సరముల క్రిందట గురుదేవులు ఇలా అన్నారు. "సమయము వచ్చినప్పుడు నీకు హిమాలయములలో నివశిస్తున్న దేవతలను పరిచయము చేస్తాను.

❀ "గోముఖ క్షేత్రముపై ఇప్పటికీ మహా పురుషులు స్థూలశరీరముతో ఉన్నారు.

కానీ ఈ క్షేత్రము చాలా దుర్గమము. ఇచ్చట పరిస్థితులతో జీవించుట అలవాటు అగుటకు ఒక్క సంవత్సరము పట్టును. ఇక్కడ అప్పుడప్పుడు నిన్ను ఉంచే కార్యక్రమము రూపొందిస్తాను.

"అంతేకాక హిమాలయాల హృదయ స్థానం, దేన్నయితే విశ్వ ఆధ్యాత్మిక ధ్రువ కేంద్రము అంటారో, అక్కడ నాతో కలిసి నాలుగు-నాలుగు దినములు ఉండవలసి ఉన్నది. సూక్ష్మ స్థూల శరీరములు పరిష్కరింపబడతాయి. అక్కడ ఎవరు ఉంటారు? ఏ స్థితిలో ఉంటారు? నీవు ఎలా ఉండాలి? అన్నీ వివరించబడతాయి.

"రెండు క్షేత్రాలలో రెండు శరీరాలను ఉపయోగించుకునే నేర్పు వచ్చినప్పుడు వెనుకటి ఋషులవలె నీవు నీ నిర్ధారిత సంకల్పములను పూర్తి చేయగలుగుదువు. ఇదియే నిన్ను 4 సార్లు హిమాలయములలోకి రప్పించవలసి వచ్చే కారణము.

❀ ఈ పిలుపులే నీకు పరీక్షలు కూడా.

వీటివల్ల నీ గాయత్రీ పురశ్చరణ సాధనకుగానీ, స్వాతంత్ర్య సమర ఆందోళనకు గానీ, స్వయం సేవక కార్యక్రమాలకుగానీ అడ్డురాదు."

"చివరి హిమయుగము తరువాత భూమి మీద పరిస్థితులు పూర్తిగా మారినవి.

❀ ఇక్కడ వాతావరణము దేవతలకు అనుకూలముగా లేక వారు ఇప్పుడు అంతరిక్షములో ఉంటున్నారు. సూక్ష్మ శరీరంతో ఈ క్షేత్రంలోనే ఉంటున్నారు.

❀ పూర్వకాలంలో ఋషులు తమ వీలుని బట్టి గోముఖం నుండి ఋషీకేష్ వరకు ఏ ప్రాంతంలోనైనా ఉండేవారు.

కానీ ఇప్పుడు ఈ క్షేత్రము పర్యాటకులు, వ్యాపారస్తులు, తీర్థయాత్రలకు వచ్చే వారి వలన కలుషితమైనది.

అందువలన ఈ స్థానములో అనేక దేవ మందిరాలు యాత్రికుల కుతూహలాన్ని శాంతింప జేయుటకు నిర్మించి, సంప్రదాయములను మరచిపోకుండా ఉంచి, ఋషులు ఇంకా పై క్షేత్రములకు వెళ్ళారు.

❀ దివ్యజ్ఞాన సంస్థాపకురాలైన బ్లావెట్స్కీ, ఒక సిద్ధయోగి అని నాకు చెప్పినారు.

-- స్థూల శరీరములో ఉంటూ కూడా ఆమె సూక్ష్మ శరీరధారులతో సంబంధము కలిగియుండేది.

-- ఆమె తన గ్రంథాలలో హిమాలయ అంతర్ భాగాలలో అదృశ్య సిద్ధ పురుషుల పార్లమెంట్ ఉంది అని వ్రాసినది.

-- అట్లే ఈ క్షేత్రవాసులను అదృశ్య సహాయకులుగా పేర్కొన్నది.

గురుదేవులు అమె చెప్పినదంతా సత్యమేననీ,
హిమాలయాల్లో నీ దివ్య చక్షువులతో వారిని దర్శించగలవని అన్నారు.

టిబెట్టు ఆ కాలములో హిమాలయ పరిధిలోనే ఉండేది.

☝ ఇప్పుడు ఆ పరిధి తగ్గినా బ్లావట్స్కీ చెప్పినవన్నీ సత్యాలే.

స్థూల శరీరధారులు వారిని చూడలేక పోయినా,
నా గురుదేవుల కృప వలన వారిని చూడగలననే విశ్వాసం నాలో ఏర్పడినది.

గురుదేవులు తిరిగి ఇలా అన్నారు, "నీవు నా పిలుపు కొరకు నిరీక్షిస్తూ ఉండు. నీవు పరీక్షకు నిలబడగలవు అని నాకు అనిపించినప్పుడు, అవసరము అయినప్పుడు నేనే నిన్ను పిలిపించుకుంటాను.

☝ "నీవు కోరుకొనవద్దు. నిరీక్షించవద్దు.

-- నీ కుతూహలమును శాంతింప చేసుకొనుటకు అటు వైపు రావద్దు.

-- అది నిరర్థకమే అవుతుంది.

-- నీ సమర్పణాంతరము అది అంతా నా బాధ్యతే!"

నా జవాబు కొరకు చూడకుండా గురుదేవులు అంతర్ధానమైనారు.



4 వ అధ్యాయము

# మూడు కార్యక్రమముల నిర్వహణ



❀✳❀✳❀

స్వాతంత్ర్యము వచ్చే వరకు కాంగ్రెస్ కార్యకర్తగా,
స్వయం సేవకుడుగా నా సాధనను ప్రాణ ప్రదముగా చేశాను.

❀ స్వరాజ్యం వచ్చాక అన్ని రంగాలలో వాస్తవిక స్వరాజ్యం నా లక్ష్యమైనది.

రాజనీతిలో ఉన్న వాళ్ళు రాజకీయ, ఆర్థిక స్థితులను పటిష్టం చేయాలి.

❀ కానీ సామాజిక, భౌతిక, ఆచరణాత్మక స్థాయిని సమున్నతము చేయగలిగేది ఋషులు మాత్రమే.

-- ఇది ధర్మవేదిక బాధ్యత.

ఈ నూతన కార్యక్రమ బాధ్యత గురుదేవుల ఆదేశానుసారము తీసుకొన్నప్పుడు,

❀ కాంగ్రెస్ ఉన్నప్పుడు తీసుకున్న ఖద్దరు ధారణ నియమాన్ని మాత్రమే జీవితాంతము కొనసాగిస్తూ, ఇతర క్రియాత్మక కాంగ్రెస్ కార్యకలాపాల నుండి స్వాతంత్ర్యము లభించిన వెంటనే తప్పుకున్నాను.

-- దీనికి బాపూజీ ఆశీర్వాదమే కాక దైవీ ఆజ్ఞ కూడా కారణము.

❀✳❀✳❀

ఓం ........... ఓం ........... ఓం ...........

గురుదేవులు తమ ప్రథమ సాక్షాత్కార సమయములో మూడు కార్యక్రమాలు చేపట్టమన్నారు.

① అఖండదీప సమ్ముఖములో 24 సంవత్సరాల పాటు 24 గాయత్రీ మహా మంత్ర పురశ్చరణలు పూర్తి చేయటం

② ఆధునిక మానవాళిలో పాతుకుపోయిన దుష్ట, స్వార్థపూరిత మనోభావాల నిర్మూలనకు తగిన సాహిత్య సృజనం

దీనికి మొదట అత్యంత ఏకాగ్రతతో కూడిన స్వాధ్యాయము అవసరము.

అంతేకాక నా భవిష్యత్ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని సమాజములోని సమకాలీనులతో మంచి సంబంధాలను ఏర్పరచుకొనవలసి యున్నది. దీని వలన సంఘటనాత్మక శక్తి పెరుగుతుంది.

③ స్వతంత్ర సంగ్రామంలో ఒక స్వయం సేవకునిగా పనిచేయుట.

కార్యక్రమాలు అన్నీ పరస్పర విరోధ స్వభావము కలవే.
ఒక దానికీ వేరొక దానికి పొంతన కుదుర్చుట కష్టము.
కానీ నా సాధనకు, స్వాధ్యాయమునకు అడ్డురాలేదు.

ఈ 24 సంవత్సరాల కాలములోనే వాటంతట అవే సహజముగా నాకు కూడా ఆశ్చర్యం కలిగించే విధంగా పూర్తి అయినవి.

❀ ఇలా సక్రమంగా అన్ని కార్యక్రమాలు పూర్తి కావడానికి కారణం నా సామర్థ్యము ఏ మాత్రముకాదు. అంతా మొదటి నుండి నాకు మార్గదర్శకులైన గురుదేవుల ఆశ్చర్యకరమైన క్రీడయే.

మహాపురశ్చరణ కార్యక్రమము నిర్విఘ్నముగా కొనసాగుతూ ఉండేది.

❀ గురుదేవుని ఆదేశానుసారం ఏ రోజున సాధన మొదలుపెట్టినానో,
ఆ రోజుననే అవునేతి అఖండ దీపాన్ని స్థాపించాను.

-- దీని బాధ్యత నా భార్య తీసుకున్నది.

❀ ఆమెను నేను కూడా మాతాజీ (అమ్మ) అని సంబోధిస్తాను.

పసివాడిని చూచుకునేంత జాగ్రత్తగా అఖండ దీపాన్ని చూచుకొనవలసి వచ్చింది. ఏ మాత్రం అజాగ్రత్తగా వున్నా అది ఆరిపోయే ప్రమాదం వున్నది. ఏ రకమైన వ్యవధానము కలుగకుండా ఇన్నాళ్లు అఖండంగా వెలుగుతూనే ఉంది. దాని కాంతిలో కూర్చుని సాధన అరంభించినచో మనస్సులో వాటంతటవే దివ్యభావాలు ప్రస్ఫుటించడం జరిగేది.

- ఏ సమస్య అయినా సామాన్య బుద్ధితో పరిష్కరించబడనప్పుడు ఈ అఖండ జ్యోతి ప్రకాశకిరణాలతో అతి సులభంగా వాటిని పరిష్కరించడం జరిగేది.
- పురశ్చరణకాలములో నేను పాటించే విధి విధానం రోజూ 66 మాలల జపం,

-- గాయత్రీ మాత చిత్రము వద్ద ధూప దీప, నైవేద్య, అక్షత, పుష్ప, జలముతో పూజనము,

-- జపముతో పాటు ఉదయిస్తున్న సవితృ దేవతా ధ్యానము,

-- జపానంతరము సూర్య అర్ఘ్యప్రధానము.

- గాయత్రీ మంత్రంతో ఏ విధమైన బీజమంత్రము కలిపే తాంత్రిక విధానము అవలంబించలేదు.
- గాయత్రీ మాత పటము మీద అనంతమైన శ్రద్ధ ఉండేది. ఆమె సాక్షాత్తు నా ముందు కూర్చున్నట్లే ఉండేది.

-- అప్పుడప్పుడు కంటి నుండి ప్రేమాశ్రువులు వర్షించుచుండేవి.

- మనస్సు నిలబడక పోవుట అనేది ఎప్పుడూ జరిగేది కాదు. అనుకున్న కాలము పూర్తి అయినదని గడియారపు అలారం వల్ల తెలిసేది. లేకపోతే ఆసనము నుండి లేవాలని అనిపించేది కాదు.

-- ఉపాసనా క్రమమునకు ఒక రోజు కూడా విఘ్నము రాలేదు.

ఇదే స్వాధ్యాయమునకు కూడా వర్తింప చేశాను. దీని కొరకు వేరుగా కాలము కేటాయించవలసిన అవసరము రాలేదు.

కాంగ్రెస్ కార్యక్రమాల్లో చాలా దూరం నడిచి వెళ్ళవలసి వచ్చేది. కార్యక్రమాల సమయంలో కానీ, లేక పరామర్శ కాలములో కానీ చదువుట ఆపేవాణ్ణి.

సాధారణముగా గంటకు 40 పేజీలు చదివేవాణ్ణి. మామూలుగా ప్రతి రోజు 2 గంటలు చదువుటకు వీలయ్యేది. ఒక్కొక్క సారి ఇంకా ఎక్కువ వీలయ్యేది.

- ఈ విధంగా 2 గంటల్లో 80 పేజీలు, సంవత్సరంలో 29,000 పేజీలు, ఈ విధంగా 60 సంవత్సరాలలో నేను నా అభిరుచికి అనుగుణంగా ఉండే 1,75,000 పేజీలు చదివాను.

-- విహంగ దృష్టిలో (బర్డ్ ఐ వ్యూ) రోజుకు 13,000 పేజీలు చదువుట చాలా సులభంగా ఉండేది.

ఈ విధముగా 60 సంవత్సరాలలో నాకు అవసరమనిపించే అనేక పుస్తకాలను అనేక విషయాల మీద చదివాను. మహాపురశ్చరణ, పూర్ణాహుతి తరువాత చదువుటకు కాలము బాగా దొరికేది.

అప్పుడు మన దేశంలోని అనేక గ్రంథాలయాలకు వెళ్ళి లభ్యమైన అనేక అమూల్యమైన గ్రంథాల్ని, అముద్రిత ప్రతుల్ని చదివాను.

కాలక్షేపము కొరకు ఒక పేజీ కూడా చదవలేదు.

ఏది చదివినా ఆ విషయములో ప్రావీణ్యత పొందాలనే తపనతో చదివేవాడిని.

❀ అందువలన చదివిన ప్రతీ విషయము గుర్తుండేది.

ఒక వ్యాసము వ్రాయాలన్నా, చర్చలలో పాల్గొన్నా, చదివిన విషయము తేలికగా గుర్తుకు వచ్చేది.

❀ అనేకులు నన్ను మూర్తీభవించిన విజ్ఞాన సర్వస్వము అని అనేవారు.

అఖండజ్యోతిలో నేను వ్రాసిన వ్యాసములను చూసి అనేకులు ఒక వ్యాసము వ్రాయుటకు ఎన్ని పుస్తకముల నుండి సమాచారము సేకరించవలసి వచ్చేదో అని ఆశ్చర్యపోయేవారు.

ఇదే యుగనిర్మాణ యోజన, యుగశక్తి పత్రికలకు కూడా వర్తిస్తుంది.

కానీ ఇందులో ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు. నేను ఏమి చదివినా పనికి వచ్చేది మాత్రమే మనస్ఫూర్తిగా చదివేవాడిని. అందువల్ల సమయం, సందర్భం వచ్చినపుడు వాటంతటవే గుర్తుకు వచ్చేవి.

❀ పూర్తి తన్మయత్వంతో చదివినచో, ప్రతీ ఒక్కరూ దానిని సాధించగలరు.

నా జన్మభూమియైన పల్లెటూరిలో ప్రాథమిక పాఠశాల మాత్రమే ఉండేది.

అందువలన స్కూలు విద్య ప్రమాణాలతో పోల్చి చూస్తే అంతే చదివాను.

సంస్కృతము మా వంశంలోనే కలసి మెలసి పోయినది. నాన్నగారు సంస్కృతంలో అసాధారణ విద్వత్తు కలవారు. మా అన్నదమ్ములు కూడా తరతరాల నుండీ పురాణ కథా కాలక్షేపము, పౌరోహిత్యము చేయుట వలన వాటి వివరాలు కూడా తెలిసినవి.

❀ అందువలన నాకు స్వయంగా డిగ్రీలు లేకపోయిననూ సంస్కృతములోను, హిందీలోను ఎమ్.ఏ. పరీక్షలకు వెళ్ళే వాళ్ళకు పాఠాలు చెప్పేవాడిని.

ఇతర భాషలు నేర్చుకునే విధానము ఇంకా ఆశ్చర్యము కలిగిస్తుంది.

జైలులో ఉన్నప్పుడే మెత్తని రాళ్ళతో ఇంగ్లీషు వ్రాయుట మొదలు పెట్టినాను. అలాగే లీడరు అనే ఆంగ్ల వార్తాపత్రిక జైలులో దొరికితే దానిని మెల్లగా ఇతర ఖైదీల సాయంతో చదువుట నేర్చుకున్నాను.

ఈ విధంగా ఒక సంవత్సరములోనే జైలు నుండి విడుదల అయ్యేసరికి ఆంగ్ల జ్ఞానము వచ్చినది. మిత్రులతో చర్చించుకొనుటవల్ల జైలుకి వెళ్ళినప్పుడల్లా నా ఆంగ్లపద పరిజ్ఞానం చాలా ఎక్కువైనది. అప్పుడే వ్యాకరణము కూడా నేర్చుకున్నాను. దీనికి బదులు వాళ్ళకు సంస్కృతము, హిందీ నేర్పినాను.

❀ అదే విధంగా నడుస్తూ అన్ని భాషలు నేర్చాను.

❀ గాయత్రిని "బుద్ధిప్రదాయని" అంటారు. ఇతరులకు ఆ లాభం వచ్చిందో లేదో నాకు తెలియదు. కానీ నేను మాత్రం ఈ లాభాన్ని ప్రత్యక్షంగా చూశాను.

అఖండజ్యోతిలో వాడబడిన సంస్కృతము కలిసిన హిందీ భాష అనేక హిందీ ఆచార్యులకు మార్గము చూపినది. ఇదంతా ఆ మహాప్రజ్ఞ యొక్క ఆశీర్వాదమే.

గురుదేవులు చెప్పిన మూడవ పని కాంగ్రెస్‌లో పనిచేయుట.

దీని వలన అనేక మంది ప్రతిభా సంపన్నులతో సంబంధాలు ఏర్పడినవి.

ఎల్లప్పుడూ నేను క్రమశిక్షణతో కూడిన వినమ్ర స్వయం సేవకుడుగానే ఉంటూ ఉండేవాడిని. అందువలన పెద్ద పెద్ద నాయకులు వచ్చినప్పుడు వారి సేవకు నన్నే వినియోగించేవారు. నా వయస్సు కూడా చాలా తక్కువే అగుట వలన అనేక లాభములు కలిగినవి.

సబర్మతీ ఆశ్రమము వద్ద గాంధీగారితోను, పవనార్ ఆశ్రమములో వినోబాభావేతోను ఉండే భాగ్యము కలిగినది. అనేకులు వారి దగ్గరకు వెళ్ళి దర్శనము చేసుకుని వచ్చేస్తారు. నేను వాళ్ళ సంబంధము వలన అనేక విషయాలు తెలిసుకోగలిగాను. ఆ స్మృతులన్నీ ఇచ్చట వ్రాయుట అప్రస్తుతములు.

కానీ కొన్ని సంఘటనలు నా భవిష్యత్ కార్యక్రమాలకు చాలా సాయం చేశాయి.

అది 1933 సం॥లో కలకత్తాలో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలు జరుగుతున్న రోజులు. ఆ రోజుల్లో కాంగ్రెస్ సంస్థ నిషేధించబడినది. సమావేశాలకు వెళ్ళిన వారంతా పట్టుబడ్డారు. కొన్ని చోట్ల కాల్పులు జరిగినవి. బరద్వాన్ స్టేషన్‌లో అరెస్టు చేసి అసన్‌సోల్ జైలుకి పంపించారు.

ఆ పట్టుబడిన వారిలో నేను, ఆగ్రా జిల్లాకు సంబంధించిన ముగ్గురు కార్యకర్త లు ఉన్నాము. మాతో పాటు అరెస్టయిన వారిలో శ్రీ మదన్ మోహన మాలవ్యాగారు, స్వరూపరాణి నెహ్రూ (జవహర్ లాల్ నెహ్రూ తల్లి) దేవదాస్ గాంధీ (గాంధీజీ కుమారుడు) రఫీ అహమ్మద్ కిద్వాయ్ మొదలగు విశిష్ట కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

మాలవ్యాజీ, స్వరూపరాణి మమ్ములను స్వంత పిల్లలవలె చూసుకునేవారు. జైలులో ఉన్న న్నాళ్ళు మదన్ మోహన్ మాలవ్యాగారు ప్రతీరోజు సాయంత్రము మమ్ములను ఉద్దేశించి ప్రసంగించేవారు.

- ఆ రోజు ప్రసంగములో కాంగ్రెస్ అందరిదీ అనే భావన పటిష్టము చేయుట కొరకు ప్రతి పురుషుడు రోజుకి ఒక కానీ, ప్రతీ స్త్రీ ఒక పిడికెడు బియ్యం ఇవ్వాలి అని తీర్మానించారు.
- ఈ విధముగా కాంగ్రెస్ ఆర్థికముగా బలము పుంజుకొనుటయే కాక ఈ సంస్థ మనదే అనిపించింది.

ఈ ఆధారంగానే ఋషులు పెద్ద పెద్ద గురుకులములు నడిపేవారు.

గురుదేవులు నా భవిష్యత్ కార్యక్రమాల గురించి సూచనప్రాయంగా ఒక పెద్ద సంస్థను స్థాపించవలసి ఉంటుంది అని అన్నారు. అప్పటి నుండీ దానికి కావలసిన ధనము ఎలా వస్తుందా అని మథనపడే వాడిని. ఈ జైలు యాత్రలో దానికి కావలసిన సూత్రము లభించినది.

❀ విడుదల అయిన తర్వాత నేను స్వయముగా సంస్థను స్థాపించవలసి వచ్చినప్పుడు ఈ సూత్రాన్నే పాటించాను.

-- ప్రతీ సాధకుడు నిత్యము 10 పై॥ లేక పిడికెడు బియ్యం సంస్థకు అంశదానముగా ఇవ్వాలి అని నిర్ణయించాను. ఈ విధముగా ఇప్పటికి కొన్ని కోట్ల రూపాయల వ్యయముతో ఆశ్రమమును, ఇతర ఖర్చులను భరించగలిగాను.

స్వాతంత్ర్యము వచ్చే వరకు కాంగ్రెస్ కార్యకర్తగా స్వయం సేవకుడుగా నా సాధనను ప్రాణ ప్రదముగా చేశాను. స్వరాజ్యం వచ్చాక అన్ని రంగాలలో వాస్తవిక స్వరాజ్యం నా లక్ష్యమైనది.

రాజనీతిలో ఉన్న వాళ్ళు రాజకీయ, ఆర్థిక స్థితులను పటిష్టం చేయాలి.

❀ కానీ సామాజిక, భౌతిక, ఆచరణాత్మక స్థాయిని సమున్నతము చేయగలిగేది ఋషులు మాత్రమే.

-- ఇది ధర్మవేదిక బాధ్యత.

ఈ నూతన కార్యక్రమ బాధ్యత గురుదేవుల ఆదేశానుసారము తీసుకొన్నప్పుడు,

❀ కాంగ్రెస్ ఉన్నప్పుడు తీసుకున్న ఖద్దరు ధారణ నియమాన్ని మాత్రమే జీవితాంతము కొనసాగిస్తూ, ఇతర క్రియాత్మక కాంగ్రెస్ కార్యకలాపాల నుండి స్వాతంత్ర్యము లభించిన వెంటనే తప్పుకున్నాను.

-- దీనికి బాపూజీ ఆశీర్వాదమే కాక దైవీ ఆజ్ఞ కూడా కారణము.

❀ 20 సంవత్సరములు స్వాతంత్ర సంగ్రామములో పాలు పంచుకున్నందున పెన్షన్ కొరకు నాకు కాగితము పంపినప్పుడు నేను వద్దు అన్నాను.

కాంగ్రెస్ అనుయాయులు నన్ను శ్రీ రామయత్ (లేక) యత్‌జీ అని పిలచేవారు. ఆనాటి వృద్ధులకు పనికి అందరికన్న ముందు, కీర్తికి అందరికన్నా వెనుక ఉండేవాడిగా నేను సుపరిచితుడనే.

❀ ఈ మూడు పనులు గురుదేవుల ఆదేశానుసారము పూర్తి తన్మయత్వముతో, తత్పరతతో చేశాను.

మధ్యలో 2 సార్లు ఆరు, ఆరు నెలలు హిమాలయాల్లో ఉండేటట్లుగా గురుదేవులు పిల్చినారు. స్వాతంత్ర్యము కోసము కాంగ్రెస్ పని చాలా అవసరం. అందువలన నీవు 6 నెలలు ఉంటే చాలు అన్నారు. గురుదేవులు ఆరు నెలల్లో ఏమి చెప్పినారో, నాచే ఏమి చేయించినారో పాఠకులకు తెలియనవసరము లేదు.

అందరకు తెలిసిన నా జీవితములోనే లెక్కలేనన్ని సంఘటనలలో ఆ దైవ శక్తి యొక్క
అనంతకృపను అనేక సార్లు అనుభవించి కృతకృత్యుడను అయ్యాను.

5 వ అధ్యాయము

# సాఫల్యము కొరకు రహస్య సూత్రాలు



*****

❋ నీవు చేసే పని ఎంత చిన్నది అయినా,
దాన్ని పూర్తి బాధ్యత, అభిరుచితో చేస్తే, నీవు చేసే ప్రతీ పనిలోనూ విజయం సాధిస్తావు.

-- అది ధార్మిక క్షేత్రమైనా, రాజనీతి క్షేత్రమైనా, కుటుంబ సమస్యలైనా
విజయము సాధించటానికి రాజమార్గం.

నిజమైన యోగసాధనకు, విజయ సాధనకు మార్గము ఈ విధముగా నాకు లభ్యమైనది.

❋ మనిషి ఎల్లప్పుడూ ఆదర్శాన్ని లక్ష్యముగా పెట్టుకుని,
నిష్ఠతో చేసుకుంటూ పోవాలి.

-- ప్రతీ పనిని బాధ్యతతో, ఇష్టంతో చెయ్యాలి.

3 నెలలు సబర్మతీ ఆశ్రమంలో ప్రతీ చిన్న పనినీ బాధ్యతతో, క్రమం తప్పకుండా, చక్కగా ఇష్టత కలిగి చేయటం నేర్చుకున్నాను. నిరీక్షకులు తప్పులు సరిదిద్దేవారు.

*****

ఓం ........... ఓం ........... ఓం ...........

అవి స్వాతంత్ర్య సంగ్రామపు తొలి రోజులు. అప్పటికి ఇంకా గురుదేవుల దర్శన భాగ్యం కలుగలేదు. గ్రామంలో ఒక కాంగ్రెస్ కార్యకర్తగా ఉంటూవుండేవాడిని.

గ్రామములోని వారందరూ గాంధీగారిని అలౌకిక శక్తులు గలవానిగా పూజిస్తూ ఉండేవారు. ఆంగ్లేయులు గాంధీజీని జైలులో పెట్టినప్పుడు ఆయన తన శక్తితోనే జైలు నుండి బయటకు వచ్చేవారు అని అందరూ చెప్పుకునేవారు.

❋ మేమందరము ఆయన్ని భారతదేశానికి స్వాతంత్ర్యము ఇప్పించటానికి అవతరించిన దేవదూతగా భావించేవాళ్ళం.

గాంధీగారి వద్ద యోగాభ్యాసం నేర్చుకోవాలనే కోరిక నాకు కలిగింది. సబర్మతీ ఆశ్రమానికి ఉత్తరం వ్రాసి కొన్ని నెలలు ఉండే అనుమతిని పొందాను. వెంటనే అక్కడికి చేరుకున్నాను. రెండవరోజు నుండే నాకు పని అప్పగించారు.

✧ అది పాయిఖానాలు (లెట్రిన్స్) కడగటం,
ఆశ్రమపు ముంగిలిని శుభ్రంగా ఉంచటం.

❋ ఆశ్రమవాసులకు మొదట ఇవ్వబడే నియమం,
చెత్తాచెదారం తీసివేసి తను ఉన్న స్థలాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవటం.

లెట్రిన్‌లను నేను చాలా జాగ్రత్తగా కడిగాను.
కానీ నిరీక్షకునకు నా పని నచ్చ లేదు. తప్పులు చూపించి నా చేత మరల కడిగించారు.

❋ శరీరాన్ని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో,
అంత శుభ్రంగా పాకీదొడ్డిని కూడా ఉంచాలి అన్నారు.

అప్పటి నుండి నిరీక్షకుని తృప్తి మేరకు నేను పని చేశాను.
దీనితో పాటు ప్రత్తి వడుకుట కూడా నా దినచర్యలో ఒక భాగముగా ఉండేది.

ఒకరోజు కట్టెలు కొట్టే పని ఇవ్వబడింది. చేశాను. నిరీక్షకుడు వచ్చి,

❋ "కట్టెలు బాగానే కొట్టావు. కానీ అక్కడ పడివున్న చిన్న చిన్న చితుకులు ఎవరికైనా గుచ్చుకోవచ్చును. వాటిని జాగ్రత్తగా ఏరి వంట ఇంట్లోకి తీసుకొని వెళ్ళు, ఇంధనమునకు పనికి వస్తాయి" అన్నారు.

అలానే చేశాను. ఇదే పనిని చాలా రోజులు నా చేత చేయించారు.

ఒక రోజున వేపచెట్టు నుంచి పళ్ళు తోముకోవటానికి వేపపుల్ల తుంచి దంత ధావనము

చేసుకుంటూ ఉంటే, ఆ రోజు నిరీక్షకురాలైన మీరాబహన్ చూసి,

* "అనవసరముగా అంత పెద్ద పుల్ల ఎందుకు విరిచావు?
ఒకవేళ విరిస్తే ఒక ముక్క ఇతరులకు ఇవ్వవచ్చునుకదా!" అన్నది.

-- అంతేకాక "ఉమ్మిని ఎక్కడ పడితే అక్కడ కాక, కాలువలోనే ఉమ్మాలి" అన్నది.

-- "పుల్ల నుండి తుంచిన ఆకులను చెత్త కుండీలో వేయడం,
దంతధావనము అనంతరము పుల్లను కూడా జాగ్రత్తగా కసుపుడబ్బాలో వేయడం మరువకూడదు.

-- నీళ్ళను ఎక్కువ ఖర్చు పెట్టకూడదు" అని అన్నది.

పై సూచనలన్నింటినీ నేను తు.చ. తప్పకుండా పాటించాను.

* ప్రతీ రోజూ డైరీ వ్రాసేవాడిని.
అది గాంధీగారు చూసేవారు.

ఈ విధంగా 3 నెలలు గడిచాయి.

ఇచ్చటకు యోగము ద్వారా చమత్కారాలు నేర్చుకోవటానికి వచ్చాను.
వేరొక గాంధీ అవ్వాలని వస్తే దానికి అవసరమయ్యే సాధన నేర్చుకునే వీలు దొరకలేదు.

తిరిగి వెళ్ళిపోయే రోజు దగ్గర పడుతున్న కొద్దీ నా ఆతురత పెరిగినది. ఒక రోజు ధైర్యం చేసి గాంధీజీ సెక్రటరీ అయిన మహదేవ్ భాయి దేశాయ్ ఆఫీసుకు వెళ్ళి నేను ఆశ్రమానికి వచ్చిన కారణాన్ని వివరించాను.

ఆయన విని నవ్వి ఇలా అన్నారు, "నేను యోగ సిద్ధుడను కాను. గాంధీగారు కావచ్చును. నీవు రేపు ఉదయము ఆయన ప్రాతఃభ్రమణానికి వెళ్ళే సమయములో ఆయనతో కలిసి వెళ్ళి యోగి అయ్యే మార్గాన్ని తెలుసుకో!" అన్నారు.

నేను సరే అన్నాను.

గాంధీగారితో ప్రాతఃభ్రమణానికి వెళ్ళేవారి సందేహాలు తీరేవి,
గాంధీగారి షికారు పూర్తి అయ్యేది.

ప్రొద్దున్న 5 గంటలకు నేను ఆయన తలుపు వద్ద నిలుచున్నాను. గాంధీగారు ఇవతలకు రాగానే ఆయన్ని అనుసరించాను. మహదేవభాయి గాంధీగార్కి నా గురించి చెప్పారు. "నీవు గాంధీ అయ్యే యోగవిద్య నేర్చుకొనుటకు వచ్చావా?" అని అడిగారు.

నేను నా మూడు నెలల కార్యక్రమ వివరణను ఆయనకు వివరించి చెప్పాను.

శ్రీ "ఇదే గాంధీ అగుటకు కావలసిన యోగసాధన" అని అన్నారు ఆయన.

నాకు అర్థము కాలేదు. అందువల్ల ఆయన ఒక సంఘటన తెలిపారు. అది అత్యంత ప్రతిభా సంపన్నుడు, శాస్త్రవేత్త అయిన "థామస్ డేవీ" జీవితంలో జరిగింది.

చిన్నతనంలో ఆయన చాలా బీదతనంలో ఉన్నారు. ఆయనకు శాస్త్రవేత్త అవ్వాలనే కోరిక ప్రబలంగా ఉండేది. కానీ విశ్వవిద్యాలయంలో చేరి చదువుకోవటానికి తగిన ఆర్థిక స్తోమత లేదు.

అప్పుడు డేవీ తన తల్లితో తనని ఒక శాస్త్రజ్ఞుని వద్దకు తీసుకొని వెళ్ళి వదిలేస్తే వారికి ఇంటి పని చేసిపెట్టి వారి వద్ద శాస్త్రాభ్యాసం చేస్తాను అన్నాడు.

అతని తల్లి అనేకుల వద్దకు తీసుకొని వెళ్ళింది. అందరూ మాకొద్దు అంటే మాకొద్దు అన్నారు.

ఒక శాస్త్రజ్ఞుడు "మీ అబ్బాయిని రేపు తీసుకొనిరా! పనికొస్తే నేను తప్పని సరిగా శాస్త్రజ్ఞుడ్ని చేస్తాను" అన్నాడు.

ఆమె డేవీని తీసుకొని రెండవ రోజు ఆయన వద్దకు వెళ్ళింది.

ఆ శాస్త్రజ్ఞుడు డేవీకి చీపురు కట్ట ఇచ్చి శుభ్రపరచు అన్నాడు.

*డేవీ ఎంత శుభ్రముగా తుడిచాడంటే,*

✳ ఎక్కడా, ఏ మూలా, ఏ వస్తువు మీదా ఒక్క ధూళికణం కూడా లేదు.
ఇల్లు అంతా అద్దముగా తళతళలాడుతోంది.

శాస్త్రజ్ఞుడు డేవీ తుడిచే విధానంతో అతనిలో పనిలో శ్రద్ధ, తన్మయత్వము, వస్తువులను ఒక వ్యవస్థలో ఉంచే గుణము ఉంది అని అర్థం చేసుకున్నాడు. అందువల్ల ఇతనికి నేర్పిన విద్య పూర్తిగా నేర్చుకొనగలడని నిర్ధారించుకున్నాడు.

డేవీ ఇంటి పని చేస్తూ అతని వద్ద చదువుకున్నాడు.

చివరకు ప్రఖ్యాత శాస్త్రవేత్తగా పేరొందినాడు.

*గాంధీగారు పై సంఘటన్ని చెప్తూ ఇలా అన్నారు,*

✳ "ఇక్కడ నీతో చేయించబడిన ప్రతీ పనీ నీలో ఇష్టతను, బాధ్యతను పెంపొందిస్తుంది.

-- నాలో ఉన్న యోగశక్తి ఇదే! అదే నిన్ను ఇక్కడకు తీసుకొని వచ్చింది.
నా కార్యసాఫల్యం యొక్క రహస్యం ఇదే!"

✳ నీవు చేసే పని ఎంత చిన్నది అయినా,
దాన్ని పూర్తి బాధ్యత, అభిరుచితో చేస్తే, నీవు చేసే ప్రతీ పనిలోనూ విజయం సాధిస్తావు.

-- అది ధార్మిక క్షేత్రమైనా, రాజనీతి క్షేత్రమైనా, కుటుంబ సమస్యలైనా
విజయము సాధించటానికి రాజమార్గం.

నిజమైన యోగసాధనకు, విజయ సాధనకు మార్గము ఈ విధముగా నాకు లభ్యమైనది.

❋ మనిషి ఎల్లప్పుడూ ఆదర్శాన్ని లక్ష్యముగా పెట్టుకుని,
నిష్ఠతో చేసుకుంటూ పోవాలి.


-- ప్రతీ పనిని బాధ్యతతో, ఇష్టంతో చెయ్యాలి.

3 నెలలు సబర్మతీ ఆశ్రమంలో ప్రతీ చిన్న పనినీ బాధ్యతతో, క్రమం తప్పకుండా, చక్కగా ఇష్టత కలిగి చేయటం నేర్చుకున్నాను. నిరీక్షకులు తప్పులు సరిదిద్దేవారు.

నేను చమత్కారాలు చూపించే యోగిని అవ్వాలనే బాల్య చాపల్యాన్ని వదిలేశాను.

3 నెలల సమయం అయిన తరవాత అందరి వద్ద వీడ్కోలు తీసుకొని ఇంటికి తిరిగి వచ్చాను. గాంధీజీ చెప్పిన విషయాలను నా హృదయములో పదిలంగా ఉంచుకున్నాను.

ఇదే నా అన్ని విజయాలకు మూల కారణం.



6 వ అధ్యాయము

# మొదటి పిలుపు
# అడుగు అడుగునా ప్రమాదాలు



*****

ఈ యాత్రలో నాకు పెట్టిన మూడు పరీక్షలలోను -

① ఒంటరిగా ఎవరి తోడూ లేకుండా వుండడము.

② ఋతువుల తీక్ష్ణతను సహించుట.

③ క్రూర జంతువులతో మైత్రి స్థాపించుకొనుట.

నేను ఈ పరీక్షలలో కృతార్థుడనైనానని గురుదేవులు చెప్పినారు.

* "ఋషిత్వం సిద్ధించడానికీ, ఆధ్యాత్మిక శక్తి ప్రాప్తికీ,

-- ప్రచండమైన మనో నిబ్బరము,
ప్రతికూల పరిస్థితులను అనుకూలముగా మార్చుకొనగల్గడము,
క్రూర జంతువులతోనే కాక మృత్యువు అన్న భయపడకపోవుట చాలా అవసరము.

*****

ఓం .......... ఓం .......... ఓం ..........

నా అధ్యాత్మిక జీవనములో గురుదేవులు పరోక్షముగా శ్రీ మదన మోహన మాలవీయగారి ద్వారా యజ్ఞోపవీతము ఇచ్చి గాయత్రీ మంత్ర నిత్య ఉపాసనా విధివిధానము తెలిపినారు.

వయస్సు తక్కువైనా చెప్పిన విధానాన్ని తు. చ. తప్పకుండా పాటించాను.
ఒక రోజు కూడా విఘ్నము కలుగలేదు.

❋ సాధన చేయని రోజు భోజనము లేదు. అదే నియమాన్ని పాటించాను.
అది ఈ రోజు వరకు భంగము కాలేదు.

జీవితాంతము ఈ నియమము నిర్విఘ్నముగ కొనసాగుతుంది అని నా నమ్మకము.

ఆ తరువాత గురుదేవులు ప్రకాశ రూపములో సాక్షాత్కరించారు. నా ఆత్మ బ్రహ్మతేజం పొందటానికి 24 సంవత్సరాలు గాయత్రీ పురశ్చరణ సాధన చేయమని అన్నారు. అది కూడా సకాలములో నిర్ధారించిన అవధిలో పూర్తి అయినది.

ఈ మధ్యకాలములో బ్యాటరీ చార్జి చేసుకొనుటకు, పరీక్షింపబడుటకు హిమాలయములకు రమ్మని ఆదేశము వచ్చినది. అక్కడ ఉండే కాల పరిమితి ఒక సంవత్సరము లేక అంత కన్న తక్కువ.

ఈ యాత్ర కూడా అనుకున్న విధముగానే ఆజ్ఞ ప్రకారము పూర్తి అయినది. పరీక్షలలో ఉత్తీర్ణుడను అయ్యాను. అనేక క్రొత్త బాధ్యతలు ఇవ్వబడినాయి. అంతేగాక వాటిని సక్రమంగా నిర్వర్తించుటకు గురుదేవుల అనుగ్రహము కూడా లభించినది.

❋ అడుగులు తడబడుచున్నప్పుడల్లా గురుదేవులు నన్ను ఆదుకొన్నారు.

ఒక సంవత్సరము పూర్తి అయినదో లేదో నా అంతరంగములో హిమాలయాలకు రమ్మని పిలుపు అందినది. నాకూ కుతూహలము ఉన్నది.

చూడనిది చూడాలనే ఆకాంక్ష, క్రొత్త అనుభవాలను పొందాలనే ఉత్కంఠ ఉన్నది.

సాధారణముగా ఎవ్వరూ అటువైపు వెళ్ళడానికి సాహసించని కాలములో, ఆహారము కూడా దొరకని చోట్లల్లో ఒంటరిగా ప్రయాణించాలంటే మనస్సులో భయము కలుగకమానదు.

చివరకు సాహసమే జయించింది.

❋ సంకుచిత సంస్కారాల భయము ఒక వైపు,
ఇంటివద్ద లభించే సుఖ ఆనందమయ సంరక్షిత వాతావరణము మరియొక వైపు,
కురుపాండవులు మధ్య జరిగిన మహాసంగ్రామములాంటిది 24 గంటలు జరిగింది.

రెండవ రోజు నేను హిమాలయ యాత్రకు బయలుదేరాను.

కుటుంబానికి ముందుగానే నా ప్రయాణం వార్త తెలియజేశాను.

అడ్డుపుల్లలు వేసి ఆపడానికి ప్రయత్నించే వాళ్ళు కూడా మౌనంగానే ఉన్నారు.

✳ నేను తీసుకున్న నిర్ణయాలు మారవని వాళ్ళకు తెలుసును.

కష్టమైన పరీక్షలు ఎదుర్కొనుట, వాటికి తగిన ప్రోత్సాహమును పొందుట నా జీవితంలో అనేక సార్లు జరిగిన సంఘటనలే. బహుమతి పొందుటతో పాటు ఇంతకు ముందుకన్న కష్టమైన పరీక్షలు ఎదుర్కొనుటకు తగిన ప్రోత్సాహము కూడా లభించేది.

మొదటి సత్సంగము మొదటి హిమాలయ యాత్రలో జరిగినది.

హిమాలయాలను దూరము నుండే చూచాను. కానీ అచ్చట నివసించుటకు ఏ విధమైన పరిస్థితులను ఎదుర్కొనాలో నాకు తెలియదు. ఆదేశం రాగానే యాత్రకు బయలుదేరినాను.

ఆ రోజులలో దేవప్రయాగ నుండి ఉత్తర కాశీ వరకే రోడ్డు ఉండేది.

మిగతా మార్గం అంతా కాలి నడకన వెళ్ళవలసి వచ్చేది.

ఋషీకేశ్ నుండి దేవప్రయాగ వెళ్ళాలంటే అది కూడా కాలినడక మార్గమే.

ఎంత సామగ్రి వీపు మీద మోసుకెళ్ళగలమో ఆ అనుభవము కూడా నాకు లేదు. అందువల్ల కొంచెము ఎక్కువ తీసుకెళ్ళినాను. మోసుకెళ్లుతుంటే ఆ సామగ్రి బరువు అనిపించింది. కావున వాటిలో అత్యంత అవసరమైనవి తప్ప మిగిలిన వాటిని దారిలో కొందరికి పంచేశాను.

✳ నా మొదటి యాత్రలో గురుదేవులు
విపరీత పరిస్థితులలో కూడా చెక్కు చెదరని నా మనోధైర్యాన్ని పరీక్షించదలిచారు.

-- అందువలన యాత్ర ముందుకు సాగుతున్న కొద్దీ కష్టతరమవుతూ వచ్చింది.

శ్రీ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని వాటిని మనకు అనుకూలముగా మార్చుకొనవచ్చునని
అనుభవపూర్వకముగా చెప్పదల్చుకున్నారు.

✳ గురుదేవులు నుండి అతి ముఖ్యమైన నిర్ణయాలను పొందుటకు మనిషి చాలా దీక్షగా వుండాలి.

ఇది వరకు భూతల స్వర్గమనబడే ఈ ప్రదేశములో
ఋషీకేశ్‌కు పైన గోముఖము వరకు దేవతలు ఉండేవారు అని ప్రతీతి.

✳ కానీ హిమయుగము తర్వాత పరిస్థితులు మారిపోయినవి.

-- దేవతలు కారణ శరీరము ధరించి అంతరిక్షములో ఉండుట మొదలు పెట్టినారు.
పూర్వకాలపు ఋషులు గోముఖము ఆ పై ప్రదేశాలకు వెళ్ళినారు.

హిమాలయాల క్రింది ప్రదేశాలలో అచ్చటచ్చట బాబాల ఆశ్రమాలు కనిపించును.
కానీ ఋషి కుటీరాలు లేవు.

హిమాలయాలకు వెళ్లే మార్గంలో గుహలలో సిద్ధ పురుషులు వుంటారు అని విన్నాను. కానీ అలాంటిది ఏదీ కనిపించలేదు. ఉండటానికి జీవించడానికి కావలసిన పరిస్థితులు అచ్చట లేవు. అందు వల్ల భ్రమతో అచ్చటకు వచ్చినా, ఎవరూ ఉండరు.

దారిలో కనిపించిన సాధువులను అడిగితే వారు కూడా ఏదో పొందుదాము అని ఆశతో అచ్చటకు వచ్చినవారే తప్ప తపస్వులు కారు. వారికి తత్త్వజ్ఞానము లేదు.

* ఇలాంటివారు ఇంకొకరికి ఏమి సాయము చేయగలుగుతారు అని అనుకుంటూ ముందుకు సాగాను.

శ్రీ వీరికంటే మార్గములో అచ్చటచ్చట దుకాణాలు పెట్టుకొని వ్యాపారము చేసుకొనేవారు ఎన్నో రెట్లు నయం అనిపించారు.

-- బియ్యము, పప్పు మొదలైనవి వారివద్ద కొంటే,
అద్దె లేకుండా వంట పాత్రలు, వంట చేసుకొని తిరిగి ఇచ్చేయడానికి ఒప్పుకొనేవారు.

అచ్చట తయారైన కంబళీలు రాత్రిళ్ళు అద్దెకు ఇచ్చేవారు.

నడచి వెళ్ళుట, చలికాలము ఇవి రెండూ చాలా కఠోరపరీక్షలు.

ఆ క్షేత్రాలలో నివసించే సాధువులు, సన్యాసులు కూడా వెచ్చగా ఉండే క్రింది ప్రాంతాలకు దిగివస్తారు. ఎక్కువ చలి ఉంటే గ్రామవాసులు పశువులను మేపుకొనుటకు క్రింది ప్రాంతాలకు దిగివస్తారు. గ్రామాలు, గుడిశెలు అన్ని నిర్మానుష్యంగా ఉంటాయి.

అలాంటి స్థితిలో నేను ఉత్తరకాశీ నుండి నందనవనం వరకు కాలినడకన వెళ్ళవలసి వచ్చింది.

ఉండడానికీ తినడానికి ఏ వీలు లేకుండా ఒంటరిగా వన్య జంతువులు తిరిగే ప్రాంతములలో నుండే వెళ్ళాను. యాత్ర చాలా సులభంగా జరిగింది.

అతి చల్లని గాలి వీస్తూ వుండేది.

చుట్టూ చాలా ఎత్తైన పర్వతాలు వుండుట వలన ప్రొద్దున్న 10 గంటలకు సూర్యుడు కనిపిస్తే మధ్యాహ్నము 2 గంటలకే కొండ చాటుకు వెళ్ళిపోయేవాడు.

కొండశిఖరాలపైన సూర్యుని వెలుగు కనిపించినా నేను నడిచే దారి అంతా మసక మసకగా కనిపించేది.

దారిలో ఎప్పుడో తప్ప మనిషి కనిపించేవాడే కాదు.

అంత నిశ్శబ్ద ఏకాంతమునకు తోడుగా నా శరీరంలో లబ్-డబ్ అనే హృదయం, శిరస్సులో ఆలోచించే మనస్సు మాత్రమే ఉన్నవి. ఇటువంటి పరిస్థితులలో దూర ప్రయాణము చేయగలనా అనే పరీక్ష నాకు తీసుకొనబడుచున్నది.

* హృదయము, ఊపిరి ఉన్నంత వరకు శ్వాస ఎన్నాళ్ళు తీసుకోవాలో అన్నాళ్ళు తీసుకుంటుంది కదా! అనే ధైర్యం చెప్పింది.

 చెట్లలో ప్రాణము ఉన్నదికదా!
 చెట్లమీద పక్షులు నివసిస్తున్నాయికదా!
 నీళ్ళలో జలచరములు ఉన్నాయి.
 అడవిలో జంతువులున్నాయి.
 ఇవన్నీ ఒంటరిగా నగ్నంగానే ఉంటున్నాయి.

* ఇన్ని ప్రాణులు ఉన్న ప్రదేశము ఏకాంత ప్రదేశము ఎలా అవుతుంది?
 "వసుధైక కుటుంబం" అనే నీవు ఈ ప్రాంతంలో ఒంటరివాడివి ఎలా అవుతావు?

-- మనిషినే ప్రాణి అని ఎలా అనగలం?
 ఈ జీవకోటి నీ సహచరులుకారా?

-- కావున ఒంటరితనము ఏమున్నది?

ఇలా నా యాత్ర కొనసాగుతూనే ఉంది. ఆలోచనలు అలా నిరంతరము కొనసాగుతూనే వున్నాయి. మనస్సు ఒంటరిగా ఉండే అలవాటు లేక పరిపరి విధాల పోతున్నది.

చీకటిలో భయానికి కూడా ఇదే కారణము. మనిషి పగలల్లా వెలుతురులోనే ఉంటాడు. రాత్రి పూట దీపాలు వెలిగించుకుంటాడు. నిద్ర వచ్చినప్పుడు చీకటిలో ఉన్నా, చీకటిలో ఉండటానికి భయపడతాడు.

శ్రీ యోగికి ఈ విధమైన భయాలు ఉండకూడదు.
 ఆధ్యాత్మిక ప్రగతికి అభయము మొదటి సోపానము.

* అది లేకపోతే గృహస్థులుగా ఉండి అన్ని రకాల వ్యవస్థలు చేసుకొనవలసి వస్తుంది.
 మనస్సు అపరిపక్వంగా ఉండిపోతుంది.

ఒంటరితనము తరువాత ఆ హిమాలయ క్షేత్రాలలో భయానికి రెండవ కారణము, క్రూర జంతువులు. అవి పగటి పూట కన్నా రాత్రిళ్ళు ఆహారాన్ని వెతుకుకుంటాయి.

రాత్రి పూట ఒంటరిగా వెళుతున్న బాటసారులు క్రూరజంతువుల బారి నుండి తప్పించుకొనుట చాలా కష్టము.

ఇటువంటి స్థితిలో కూడా నేను చాలా దూరము ప్రయాణించాను.

యాత్రలో నేను ఏ చోట విశ్రమించినా పాములు, కొండ చిలువలు నా చుట్టూ బుసలు కొడుతూ తిరుగుతూ ఉండేవి. చిన్న జాతి సింహముల ఆధిక్యత ఇక్కడ ఎక్కువ. వీటికి పెద్ద పులులు కంటే చురుకుతనం ఎక్కువ. కానీ చిన్న ఆకృతిని కలవి కనుక బలము తక్కువ. కావున చిన్న చిన్న జంతువుల మీద ఆక్రమణ చేస్తూవుండేవి.

శాఖాహారి అయినా ఎలుగుబంటి కూడా ప్రమాదకరమైనదే.

శివాలక కొండలు, ఆ దరిదాపులలో ఏనుగులు కూడా సంచరిస్తూ వుంటాయి.

*ఈ జంతువుల స్వభావము ఏమిటంటే,*

* మన మనస్సులో ఏ మాత్రము భయము, కోపము ఉన్నా అవి మన మీద ఎగిరిపడతాయి.

కొండ చిలువలు, పాములు, ఎలుగుబంట్లు, చిరుత పులులు, ఏనుగులు రోజుకు ఎన్నోసార్లు యాత్రికుల మార్గములో వస్తూవుంటాయి. యాత్రికులు చాలా మంది ఉంటే, అవి తప్పించుకొని దారి మార్చి వేసుకుంటాయి.

* కానీ ఒంటరి యాత్రికుడు వాటికి దారి ఇవ్వాలి.
  లేనిచో వాటిని ఎదుర్కొనాలి.

ఈ విధమైన పరిస్థితులకు రోజుకు రాత్రి పగలు కలిపి 10 నుండి 20 సార్లు వచ్చేవి.

* ఒంటరిగా ఉన్న నన్ను చూచి అవి నిర్భయంగా మీదకు వచ్చేవి.
  నేనే వాటికి దారి ఇవ్వవలసి వచ్చేది.

* ఈ సంఘటనలు వ్రాసేటప్పుడు ఎంతో సహజంగా అనిపించినా,
  వాస్తవానికి చాలా భయము కలిగించేవి.

-- ఒక్కొక్కప్పుడు అవి వెనుకా ముందు నాతో పాటే వచ్చేవి.
ఏ క్షణాన అవి మీద పడతాయో అని ఎల్లప్పుడు మృత్యుముఖంతో ఉన్నట్లే ఉండేది.

ఎప్పుడో ఒక్కసారి ఇలాంటి పరిస్థితి వస్తే ఏదోలా తప్పుకోవచ్చును. కానీ ఈ పరిస్థితి ప్రతీ గంటకూ నాకు ఎదురవుతూనే ఉన్నది. ఒక్కొక్కసారి అవి గుంపులుగా ఎదురయ్యేవి.

* ఇచ్చట కూడా వివేకాన్ని ఉపయోగించాను.

-- మనలో అభయం, మైత్రి స్వభావము ఉంటే, క్రూర జంతువుల స్వభావము కూడా మారిపోతుంది.

అందువలన దిగజారిపోతున్న సాహసాన్ని బలపర్చుకుంటూ,
ముఖం మీద నిశ్చింత, మైత్రీ, ప్రేమ ముద్రలు వచ్చేటట్టు చేసుకొనేవాడిని.

✻ అలాగే చావు గురించి కూడా ఆలోచించేవాడిని.

-- చావు మనిషికి ఒకేసారి వస్తుందికదా!
అనుక్షణం దీని గురించి భయపడడం దేనికి?
ఆ క్షణం వచ్చినప్పుడు ఎవ్వరూ ఏమీ చేయలేరు.

-- ఈ విధముగానే నాకు మృత్యువు రాసి పెట్టి ఉంటే భయము దేనికి?
నవ్వుతూనే ఆహ్వానిద్దాం!

ఈ ఆలోచనలు సహజంగా రాలేదు.

నాకు నేనే బలవంతంగా తెచ్చుకొని ధైర్యం తెచ్చుకునేవాడిని.

ශ්‍රී ఒంటరితనము, చీకటి, మృత్యుభయము నన్ను వెనక్కు మరలి పొమ్మని సలహా ఇస్తే, సంకల్పశక్తితో ముందుకు వెళుతూనే ఉన్నాను.

### నా పరీక్షలో ఉన్న మొదటి ప్రశ్న

ఒంటరితనం భయపెడుతుందా?

కొన్ని రోజులలోనే నా మనస్సు గట్టిపడింది.

✻ ఆ క్షేత్రములో ఉన్న ప్రాణులందరూ నా వాళ్ళే అనిపించుట మొదలైనది.
ఒంటరితనంలోనే ఆనందం కనిపించింది.

### రెండవ ప్రశ్న

శీతాకాలములో ముక్కు, చెవి, కన్ను, చేతులు బయట ఉన్నా అభ్యాసవశాన అవి చలిని తట్టుకోగలిగినప్పుడు,

✻ మిగతా శరీరానికి మట్టుకు చలి ఎందుకు బాధాకరం అవుతున్నది?

ధృవక్షేత్రాలలో, నార్వే, ఫిన్‌లాండ్ లాంటి దేశాలలో ఉష్ణోగ్రత ఎప్పుడూ 0 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువ వుంటుంది. అక్కడే మనుష్యులు వుండగలిగినప్పుడు ఇక్కడి వాతావరణం అక్కడి కంటే మేలేకదా!

చలి నుండి రక్షించుకొనడానికి అక్కడ నివసించే ఒక వ్యక్తి వలన కొన్ని మార్గాలు కూడా తెలుసుకున్నాను.

✻ కొండలపైన చాలా చలివున్నా కొన్ని గుహలు వెచ్చగా ఉంటాయి.

-- కొన్ని రకాల పొదలు పచ్చగా వున్నా మండుతాయి.

-- "లాంగడా", "మార్చీ" లాంటి కొన్ని ఆకులను పచ్చిగానే తినవచ్చును.

-- భోజపత్ర చెట్టు మీద వుండే ములుకులు మరగపెట్టిన కషాయము చలిని నివారిస్తాయి.

-- కాళ్ళు ముడుచుకొని, మోకాళ్ళకు శిరస్సు ఆనించి కూర్చుంటే చలి తగ్గుతుంది.

-- చలిని గుర్తిస్తే అది ఇంకా ఎక్కువ అవుతుంది.

ముసలివాళ్ళు, రోగులు సంగతి నేను చెప్పలేను కానీ యువకులు మాత్రము ఆ చలిని చాలా సులభంగా తట్టుకొనగలుగుతారు. చలి చలి అని బాధపడకుండా పైన పేర్కొన్న విధంగా ఎదుర్కొనవచ్చును.

ఇంక క్రూర జంతువుల బాధ!

సాధారణంగా అవి రాత్రి పూటే వస్తాయి. వాటి కన్నులు మెరుస్తూ ఉంటాయి.
కావున దూరము నుండే మార్గము మార్చుకొనవచ్చును.

✱ అంతేగాక మనం వాటికి భయపడకుండా అనవసరంగా కదిలించకపోతే,
అవి కూడా మన మిత్రులుగానే వుంటాయి.

మొదట్లో నాకు భయంగానే వుండేది. తరువాత సర్కస్‌వాళ్ళు గుర్తుకు వచ్చారు. వాళ్ల క్రూర జంతువులకు ఎన్నో రకాల శిక్షణలు ఇస్తారు కదా!

టాంజీనియాలో ఒక యూరోపియను వనిత వృత్తాంతము బోర్న్ ఫ్రీ గుర్తుకు వచ్చింది. ఆమె భర్త వన్య ప్రాంతాలలో అధికారి. ఆ స్త్రీకి ఒకరోజు రెండు చిన్న పులి పిల్లలను తెచ్చి ఇచ్చాడు. అవి పెద్దవైనా కూడా ఆమె ఒడిలోనే పండుకొనేవి.

✱ మన మనస్సులో నిర్భీత ప్రేమ పుష్కలముగా వుంటే,
ఎంతటి అడవిలోనైనా ఆనందంగా ఉండవచ్చును.

అడవిలో వుండే కోయజాతి వాళ్ళు క్రూరమృగాలతో కలిసి జీవించుచున్నారు కదా!
ఈ విధమైన ఆలోచనలతో నా భయము పూర్తిగా పోయినది.

శ్రీ నా జీవితములో ఒక రోజున ఆవు, సింహము ఒక చోట నిర్భయంగా సంచరించగలిగే ఆశ్రమము నిర్మిస్తాను అని అనుకున్నాను.

✱ మనస్సు చాలా బలహీనమైనది.
దానిని మలచుకోగలిగితే చాలా బలమైనది కూడా!

మనస్సులోని అన్ని భయాలను తొలగించి నా యాత్రను కొనసాగించాను.

✱ మొట్టమొదట చాలా భయంగా కనిపించే ప్రతికూల పరిస్థితులు
చాలా సహజంగా స్వాభావిక పరిస్థితులుగా కనిపించడం మొదలైనది.

20 రోజుల నా యాత్రలో మనస్సును పూర్తిగా నా వశము చేసుకొనుట వలన నేను జన్మతః ఇక్కడ ఉన్నానా! అన్నట్లుగా అచ్చట పరిస్థితులకు అలవాటు పడిపోయాను.

✻ గంగోత్రి వరకూ యాత్రికుల వలన ఏర్పడిన మార్గము వున్నది.

-- గోముఖం వరకూ చిన్న కాలి బాట వున్నది. దాని తరువాత కష్టము.

-- 'తపోవనం' చాలా ఎత్తులో వుంటుంది. వెళ్లుటకు మార్గము కూడా లేదు.
దైవము మీద భారము వేసి అంతః ప్రేరణ వల్ల వెళ్ళవలసినదే.
"తపోవనం" ఒక వర్గాకార పీఠభూమి.

-- దాని తరువాత కొండల శ్రేణులు,
ఆ పైన నందనవనము వున్నది.

నన్ను అక్కడకు రమ్మన్నారు. సకాలములో చేరుకొన్నాను.

గురుదేవులు అక్కడ నిలుచునేవున్నారు.
నా ఆనందమునకు అవధులు లేవు.
ఆయన చాలా ప్రసన్నత వ్యక్తం చేశారు.

✻ మొదటిసారి ఆయన నా ఇంటికి వస్తే, ఇప్పుడు నేను ఆయన వద్దకు వచ్చాను.
జీవితాంతము ఇలాగ సాగగలిగినచో, అదే గురుశిష్య సంబంధానికి సార్థకత.

ఈ యాత్రలో నాకు పెట్టిన మూడు పరీక్షలలోను -

① ఒంటరిగా ఎవరి తోడూ లేకుండా వుండడము.

② ఋతువుల తీక్ష్ణతను సహించుట.

③ క్రూర జంతువులతో మైత్రి స్థాపించుకొనుట.

నేను ఈ పరీక్షలలో కృతార్థుడనైనానని గురుదేవులు చెప్పినారు.

✻ "ఋషిత్వం సిద్ధించడానికీ, ఆధ్యాత్మిక శక్తి ప్రాప్తికీ,

-- ప్రచండమైన మనో నిబ్బరము,
ప్రతికూల పరిస్థితులను అనుకూలముగా మార్చుకొనగల్గడము,
క్రూర జంతువులతోనే కాక మృత్యువు అన్న భయపడకపోవుట చాలా అవసరము.

-- నీవు అలాంటి పరిస్థితులను నీ జీవితములో అనేక సార్లు ఎదుర్కొనవలసి వస్తుంది" అన్నారు గురుదేవులు.

తను నివసించే గుహ వద్దకు తీసుకువెళ్ళి ఒక చోట పడుకొనమని నిర్దేశించారు.

నిత్యం కంటే 2, 3 రెట్లు అధికంగా గాఢ నిద్ర పట్టినది.
దారిలో పడిన అలసట ఎటు పోయిందో తెలియలేదు.

దగ్గరలో వున్న సెలయేటిలో స్నానము చేసి, అచ్చటే సంధ్యావందనము చేసుకున్నాను.
నా జీవితంలో మొట్టమొదటి సారిగా బ్రహ్మ కమలము, దేవకంద చూశాను.

❋ బ్రహ్మ కమలము నుండి వచ్చే సుగంధము వల్ల యోగనిద్ర సహజముగా అలవడుతుంది.

-- 'దేవకంద' వల్ల సుమారు ఒక వారము వరకు ఆకలి వేయదు.


గురుదేవుల నాకు ఇచ్చిన మొదటి బహుమతులు ఇవే.

❋ ఒకటి మానసిక ఉల్లాసమును ఇస్తే,
రెండవది అలసటను నివారిస్తుంది.

తపోవనం అంతా కలయచూచాను.
ఆ ప్రదేశము అంతా ఆకుపచ్చని ముఖమల్ తివాచీ పరచినట్లుగా వున్నది.
అప్పటికి ఇంకా ఎక్కువగా హిమపాతము జరుగలేదు.
అది జరిగినప్పుడు పువ్వులు పండిపోయి నేల మీద విస్తరించుకుంటాయి.

నిన్న ఎక్కడ నిలిపివేశామో అచ్చటి నుంచే సంభాషణ మొదలైనది.
కొంతకాలములోనే ఎంతో సారగర్భితమైన జ్ఞానము ఇవ్వబడినది.

అచ్చటకు వెళ్ళడము నా అదృష్టము అనుకున్నాను.



7 వ అధ్యాయము

# హిమాలయ గుహలలో ఋషుల సాక్షాత్కారము



✵❂✵❂✵

✵ నేను గుహ నుండి బయటకు వచ్చి గురుదేవులతో పాటు హిమాలయాల్లో అంతరిక్ష మార్గములో ఆయనను అంటిపెట్టుకొని నడిచేశాను.

ఇవ్వాల్టి యాత్ర ఉద్దేశ్యము పురాతన ఋషుల తపోభూముల్ని దర్శింపచేయుట.

✵ వారు ఎప్పుడో స్థూలశరీరాలను వదిలేశారు.

-- కానీ చాలామంది సూక్ష్మ శరీరాలలో ఉన్నారు.

-- దానిని ఛేదించుకొని కొంతమంది కారణ శరీరాలు, అక్కడక్కడ మెరుస్తూ కనిపించాయి.

శుద్ధప్రేమతో నేను వారి యందు వినమ్రభావముతో అవనత శిరస్కుడను అయ్యాను. ఇవ్వాళ నాకు హిమాలయాలలో వున్న సూక్ష్మ కారణశరీరాలతో నివశిస్తున్న పురుషులు పరిచయం చేయబడ్డారు.

✵ ఈ రోజు వరకు నేను నా గురుదేవునికి మాత్రమే వాహనముగా ఉన్నాను.

-- ఇప్పటి నుండి హిమాలయాలలో ఉండే ఆ దివ్యాత్మలు అన్నీ నన్ను వాహనముగా అవసరాన్ని బట్టి ఉపయోగించుకుంటూ, దానికి కావలసిన ప్రేరణలను, శక్తిని, కార్యదక్షతను ఇస్తారు.

✵❂✵❂✵

ఓం ........... ఓం ........... ఓం ...........

నందనవనములో నా మొదటి రోజు అక్కడి ప్రాకృతిక సంపద, సౌందర్యమును తిలకించుటకు సరిపోయినది. ఎప్పుడు సూర్యుడు అస్తమించాడో, ఎప్పుడు చీకటైనదో తెలియలేదు.

దగ్గర ఉన్న గుహలలో నిద్రపొమ్మని పరోక్షంగా తెలిపారు. కాని నిద్రకంటే శరీరాన్ని శీతప్రకోపం నుండి రక్షించుకొనుటకు ఆ సూచన ఇవ్వబడినదని అనిపించింది.

అంతేకాక రాత్రి మరల గురుదేవుల దర్శన భాగ్యం లభిస్తుందని అనిపించింది.

ఆ రోజు పౌర్ణిమ, గురుదేవులు హఠాత్తుగా ప్రత్యక్షమైనారు.

చంద్రుని శుభ శీతల కిరణాలు హిమాలయ శ్రేణుల మీద పరచుకున్నాయి. అప్పుడు హిమాలయాలు బంగారంతో మలచబడినాయా అన్నట్లు ఉన్నది. గురుదేవులు రావడంతో చుట్టు ప్రక్కల అంత వెచ్చగా, సుఖంగా అయిపోయింది.

చాలా విశిష్టమైన కారణం వల్లనే గురుదేవుల ఆగమనం జరుగుతుంది.
కనుక ఏమీ అడగకుండా ఆయన వెనువెంటనే నడవడం మొదలుపెట్టాను.

సిద్ధులు ఆకాశగమనం ఎందుకు చేస్తారో అర్థమైనది. మామూలు మార్గములో నడువవచ్చును. కానీ హిమాలయాలు దుర్గమముగా ఉండి ఎత్తు పల్లాలతో కూడి ఉంటాయి. కావున గాలిలో నడవడము (ఆకాశగమన సిద్ధి) చాలా అవసరము.

✷ నేను గుహ నుండి బయటకు వచ్చి గురుదేవులతో పాటు హిమాలయాల్లో అంతరిక్ష మార్గములో ఆయనను అంటిపెట్టుకొని నడిచేశాను.

ఇవ్వాల్టి యాత్ర ఉద్దేశ్యము పురాతన ఋషుల తపోభూముల్ని దర్శింపచేయుట.

✷ వారు ఎప్పుడో స్థూలశరీరాలను వదిలేశారు.

-- కానీ చాలామంది సూక్ష్మ శరీరాలలో ఉన్నారు.

-- దానిని ఛేదించుకొని కొంతమంది కారణ శరీరాలు, అక్కడక్కడ మెరుస్తు కనిపించాయి.

శుద్ధప్రేమతో నేను వారి యందు వినమ్రభావముతో అవనత శిరస్కుడను అయ్యాను. ఇవ్వాళ నాకు హిమాలయాలలో వున్న సూక్ష్మ కారణశరీరాలతో నివశిస్తున్న పురుషులు పరిచయం చేయబడ్డారు.

✷ ఆ రోజు రాత్రి నా జీవితములోని అత్యంత సౌభాగ్యపూరిత క్షణాలు.
చాలా మహత్తరమైనవి కూడా!

ఉత్తరఖండ క్షేత్రాలలో వస్తూ పోతూ అనేక గుహలను చూశాను. కానీ ఆ రోజు నాకు

అర్థమైనది, చూచిన దానికంటె చూడనిదే హిమాలయాలలో ఎక్కువ అని.

చిన్న గుహలలో పశువులు ఉంటే,

✹ పెద్దవి శుభ్రముగా ఉన్న గుహలలో
ఋషులు పూర్వాభ్యాసము వలన సూక్ష్మశరీరాలలో ఉంటున్నారు.

ఆ రోజు అందరూ ధ్యానముద్రలోనే ఉన్నారు.
వీరందరూ సాధారణంగా అత్యధిక కాలం ఇలాగే ఉంటారు అని గురుదేవులు వివరించారు.
వారు కారణం లేకుండా ధ్యాన సమాధి నుండి కళ్లు తెరవరు.

నాకు ఒక్కొక్కరి పేరు చెప్పి వారి సూక్ష్మ శరీర దర్శనం చేయించబడినది.
ఇదియే ఈ క్షేత్రము యొక్క సంపద, విశిష్టత, విభూతి.

గురుదేవులతో పాటు నా ఆగమనం వీరందరికి ముందుగానే తెలియును. అందువలన మేము ఎప్పుడెప్పుడు ఎవరి వద్దకు వెళ్ళామో వాళ్లు కళ్ళు తెరిచేవారు. పెదవులపై మందహాసం, సాభిప్రాయంగా శిరస్సును జవాబు ఇస్తున్నట్లు కొంచెం వంచేవారు. ఎవరితోనూ సంభాషణలు జరగలేదు.

✹ సూక్ష్మ శరీరముతో మాట్లాడదలిస్తే, వైఖరి, మధ్యమవాణులు కాకుండా పర, పశ్యంతీ వాణులు ఉపయోగించబడతాయి. చెవులతో కాకుండా అంతః కరణ ప్రేరణతో మాట్లాడెదరు.

కానీ ఆ రోజు దర్శనము మాత్రమే ఉద్దేశ్యం కనుక చెప్పుటకు, వినుటకు ఏమీ లేదు.
వారి సమూహములోకి, ఒక కొత్త విద్యార్థి చేరినాడు.
అతనికి కావలసిన సాయం చేయుటకు సూత్రస్థాపన ఆ రోజు ఉద్దేశ్యము.

వారు అసంపూర్తిగా వదిలివేసిన కార్యక్రమాలను, స్థూలశరీరం ధరించిన ఈ బాలకుడు సమయానుసారం ఏ విధంగా నిర్వర్తించబోతున్నాడో ముందుగానే గురుదేవులు చెప్పినట్లున్నారు.

✹ సూక్ష్మ శరీరము ద్వారా అంతఃప్రేరణల శక్తిధారలు ఇవ్వగలరు.

-- కానీ సాధారణ జనులకు ప్రత్యక్షంగా సలహాలను ఇచ్చి, సంఘనటలను (ఈవెంట్స్) క్రమబద్ధంగా జరిపించడం స్థూల శరీరము మాత్రమే చేయగలదు.

-- అందువల్లనే దివ్యశక్తులు స్థూల శరీరధారులను తమ వాహనాలుగా (మీడియమ్స్) ఉపయోగించు కుంటాయి.

✹ ఈ రోజు వరకు నేను నా గురుదేవునికి మాత్రమే వాహనముగా ఉన్నాను.

-- ఇప్పటి నుండి హిమాలయాలలో ఉండే ఆ దివ్యాత్మలు అన్నీ నన్ను వాహనముగా అవసరాన్ని బట్టి ఉపయోగించుకుంటూ, దానికి కావలసిన ప్రేరణలను, శక్తిని, కార్యదక్షతను ఇవ్వగలరు.

గురుదేవులు "భావవాణి" ద్వారా నన్ను అందరికీ పరిచయం చేస్తున్నారు.

శ్రీ వారు ఏ విధమైన శిష్టాచారము (ఎటికెట్) పాటించకుండా,
కాలము నష్టపరచకుండా,
శిరస్సును పంకించి తమ స్వీకృతిని తెలుపుతున్నారు.

ఈ విధముగా ఆ రోజు దివ్యయాత్ర కొనసాగింది.

సూర్యోదయానికి ముందే గురుదేవులు నా స్థూలశరీరాన్ని నాకు నిర్ధారించబడిన గుహవద్ద వదలి తమ స్థానానికి తిరిగి వెళ్ళిపోయినారు.

ఆ రోజు ఋషిలోకాన్ని మొదటిసారి చూచాను.

హిమాలయాల్లో ఉన్న సరోవరాలు, నదులు, దేవాలయాలు అనేక సార్లు ఇంతకు ముందే దర్శించాను. కానీ ఏ ఋషి ఎక్కడ నివసిస్తున్నారో ఇంతకు ముందు తెలియదు.

శ్రీ నన్ను నా స్థానానికి తిరిగి చేర్చినప్పుడు గురుదేవులు ఋషులను కలవడానికి నా తరపు నుండి ఏమీ చేయవద్దని ఆజ్ఞాపించారు.

-- అలా చేయుట వారి పనికి విఘ్నము కలుగచేస్తుందని స్పష్టం చేశారు.

శ్రీ "వారు నీకు ఏదైనా చెప్పదల్చుకుంటే స్వయంగా నీతో సంబంధం ఏర్పర్చుకుంటారు.

-- నాతో కూడా షరతు అదే కదా!

శ్రీ "నీవు స్వయముగా మా తలుపులను తట్టవద్దు.

-- నాకు నీ అవసరము ఏ ప్రయోజనము కొరకు కావాలో స్వయముగా వచ్చి చెప్పుటయే కాక, దానికి కావలసిన సాధనాలు సమకూరుస్తాను.

-- ఈ నియమమే ఈవేళ నీవు దర్శించిన ఋషులకు కూడా వర్తిస్తుంది.

✷ "దీన్ని కేవలము "ఔపచారిక" దర్శనముగా భావించవద్దు.

-- ఈనాటి నుండి నీవు నా ఒక్కడి ఆదేశాలకు మాత్రమే పరిమితముకాదు.

-- ఈ మహా పురుషులందరూ స్థూల శరీరము లేకపోవుట వలన చేసుకొనలేని పనులను నీ ద్వారా చేయిస్తారు. దానికి తగిన వనరులను చేకూరుస్తారు.

✷ "మహాత్ములతో నీలాంటి సత్పాత్రుల ద్వారానే సంబంధము ఏర్పడుతుంది.

-- ఇప్పటి నుండి వీరి ఆదేశాలను కూడా నా ఆదేశాలుగానే శిరోధార్యము చేసి, చెప్పినట్లు చేయడానికి నీ సంపూర్ణ శక్తిని వినియోగించు" అని అన్నారు.

నేను నా స్వీకృతిని తెలపడంకంటే ఏమి చేయగలను!

"సరే" అని శిరస్సు వంచాను.

గురుదేవులు అదృశ్యమయ్యారు.

ఈ సంఘటన నా జీవితములో అతి ముఖ్యమైన మలుపు.

దీని తరువాత కూడా హిమాలయాలకు అనేక సార్లు వెళ్ళాను.

నా లక్ష్యము కూడా అదే.

కానీ గురుదేవులతో పాటు ఈ విశ్వ వ్యవస్థను సంచాలనము చేసే ఋషుల దివ్యదర్శనము నా అంతఃకరణమీద చెరగని ముద్ర వేసింది. నాకు భావి జీవితయాత్రలో సహకరించి నా లక్ష్య సాధనకు తోడ్పడే జాగృత ప్రాణవంతుల పరిచయం ఈ యాత్రలోనే జరిగింది.

నా హిమాలయ మొదటి యాత్ర
అనేకులకు ప్రేరణ ఇవ్వగలిగే అనుభవాల కథ.

8 వ అధ్యాయము

# నా భావి కార్యక్రమాల స్పష్టీకరణ



❁❁❁❁❁

❁ "శరీరాన్ని ఆకలి, చలి, దాహం, వేడి, నిద్ర, అలసట చికాకు పెడతాయి.

-- ఈ ఆరింటిని ఇంటిలో ఉండి గెలవడం కష్టం.

-- అవసరాలు తీర్చే పరిస్థితుల వలన తీవ్ర తపశ్చర్య కఠినమవుతుంది.

శ్రీ అందువలన కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యములు అనే ఆరు శత్రువులను అరణ్యంలో ఉండే గెలవడానికి ప్రయత్నము చేయాలి.

❁ హిమాలయాలలో ఉండి, నీవు శారీరక తితీక్ష, మానసిక తపస్సు చేస్తే,
మిగిలిన సంవత్సరాలలో జనసమూహము మధ్య ఉన్నా,
హిమాలయాలలో అభ్యసించిన సాధన ఎంత పరిపక్వమైనదో తెలుసుకోగలుగుతావు."

ఈ కార్యక్రమము గురుదేవులు సిద్ధం చేసినా, నా కోరిక కూడా అదే.

శ్రీ కానీ సమర్పిత జీవితంలో స్వేచ్ఛా చరణం ఎలా వీలవుతుంది?

-- నా కోరికను గురుముఖంగా ఆజ్ఞాపించినప్పుడు నా సంతోషానికి అవధులు లేవు.

❁❁❁❁❁

ఓం ........... ఓం ........... ఓం ...........

నందనవనములో నా రెండవ రోజు ఇంకా ఆశ్చర్యకరమైనది. క్రిందటి రాత్రి గురుదేవులతో దర్శించిన ఋషుల సాక్షాత్కార దృశ్యము నా కళ్ళముందు సినిమా రీళ్ళలాగా తిరుగుచున్నది. నా భవిష్యత్ కార్యక్రమాలను నిర్ధారించుకొనుటకు, గురుదేవుల కొరకై నిరీక్షిస్తున్నాను.

ఎండలో నందనవనము అంతా పూలపానుపు పరిచారా అన్నట్లు ఉన్నది. రకరకాల రంగుల పువ్వులు అన్నిచోట్లా వికసించి మనస్సును ఆహ్లాదపరుస్తున్నాయి.

గురుదేవులు స్థూలశరీరముతో సాక్షాత్కరించారు. సంభాషణ మొదలుపెట్టారు.

ఆయన ఇలా అన్నారు. "నాకు నీ క్రిందటి జన్మల శ్రద్ధ, సాహసము పూర్తిగా తెలుసు. ఈసారి నిన్ను ఇక్కడికి పిలిచి అతి క్లిష్టమైన పనుల కార్యభారాన్ని మోయగలవో, లేదో అని మూడు పరీక్షలు పెట్టాను. నీ యాత్ర పొడుగునా నేను అనుక్షణం నీతోనే ఉన్నాను. ప్రతీ సంఘటన వలన నీలో వచ్చే ప్రతి క్రియలను చాలా జాగ్రత్తగా గమనించాను. దాని వలన నేను పూర్తిగా సంతుష్టుడనైనాను.

- "నీ మనోభూమి నమ్మదగినది, సుదృఢము కాకపోతే, ఈ క్షేత్రములో నివసించే సూక్ష్మ శరీరాలతో ఉండే ఋషులు నీ ముందు ప్రత్యక్షమయ్యేవారు కాదు.

  "నీ సామర్థ్యము గుర్తించి తమ మనో భావాలను నీకు వివరించారు.

- "అసహాయకులకు, బలహీనులకు, సామర్థ్య రహితులకు వారు తమ మనోభావాలను అసలు వ్యక్తం చేయనే చేయరు.

  "నీ సమర్పణ పరిపూర్ణం అయినది కనుక నీ శేషజీవిత కార్యక్రమాన్ని వివరిస్తాను.
  దీనిని సమగ్ర నిష్ఠతో పూర్తి చేయి.

**మొదట,**

24 సంవత్సరములు 24 గాయత్రీ పురశ్చరణలను పూర్తి చేయి.

- దీని వల్ల నీ దృఢత్వంలో ఉన్న కొద్ది పాటి లోపాలు తీసివేయబడి పూర్ణత్వం సిద్ధిస్తుంది.

-- పెద్ద పనుల్ని నిర్వహించడానికి సామర్థ్యము పెద్దది కావాలి.
దీని కొరకే ఈ అనుష్ఠాన కార్యక్రమాలు.

**రెండవది,**

నీ స్వాధ్యాయ కార్యక్రమాన్ని తుది వరకు కొనసాగిస్తూ వుండు.
అటు పిమ్మట ఆర్ష గ్రంథాలను అనువదించి అందరికి అందజేయి.

❂ దీని వల్ల నశించుచున్న దేవ సంస్కృతి పటిష్టమై
ముందు ముందు ఒకే విశ్వ సంస్కృతిని స్థాపించడానికి దోహదం చేస్తుంది.

అంతేకాక స్థూలశరీరము ఉన్నంత వరకు మానవులలో దేవత్వ వికాసము, పృథ్వి మీద స్వర్గావతరణ కొరకు అందరికి సులభముగా అర్థమయ్యే సాహిత్యాన్ని సృజించు.

ఇది నీ సాధనా శక్తితోనే సంభవం అవుతుంది.

❂ సమయము ఆసన్నమైనపుడు అనేక మంది సత్పాత్రులు చేరి మొదలిడిన పనిని పూర్తి చేస్తారు.

***మూడవది,***

స్వతంత్రతా సంగ్రామంలో ఒక సైనికుడిగా, కార్యకర్తగా
ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పని చెయ్యి.

❂ ఇది 1947 సంవత్సరం వరకు చేయవలసి వస్తుంది.

అప్పటికి నీ పురశ్చరణ పూర్తి అవుతుంది. ఇది మొదటి చరణం.
దాని సత్ఫలితాలను చాలా మంది చూడగలుగుతారు.

శ్రీ ప్రస్తుతము ఆంగ్లేయులు భారతదేశాన్ని విడవరు అనిపిస్తున్నా,
నీ పురశ్చరణలు పూర్తి అవక ముందే భారతదేశానికి స్వాతంత్ర్యము ఇచ్చి వెళ్ళిపోతారు.

అప్పటికి స్వాధ్యాయం వలన నీవు యుగ పరివర్తన,
నవ నిర్మాణానికి అవసరమయ్యే తత్వజ్ఞానాన్ని సంపాదించగలుగుతావు.

పురశ్చరణ పూర్ణాహుతి యజ్ఞం పూర్తి చేయవలసి వస్తుంది.
దీనిలో 24 లక్షల గాయత్రీ ఆహుతుల్ని వేయవలసివుంటుంది.

❂ తద్వారా నీ సంస్థ నిర్మింపబడుతుంది.
దీని కొరకు కొన్ని లక్షల సహాయకులు, కొన్ని లక్షల ఖర్చు అవుతుంది.

నీవు ఏకాకివని అనుకోకు. మేమంతా నీతోనే వుంటాము, నీ ఉపాసనా ఫలం వుంటుంది. అందువలన నీవు ఏ మాత్రం సందేహించకు. సమయము వచ్చినప్పుడు అంతా సమకూరుతుంది.

శ్రీ అంతేకాక అందరికీ నిజమైన సాధకుని నిజమైన సాధన ఎంత మహోన్నతమైనదో
స్పష్టంగా తెలుస్తుంది. నీ కర్తవ్యాన్ని నీవు చేయి.

❂ <u>మనం ఇద్దరము కలిస్తే 1 + 1 = 2 కాక 1 + 1 = 11 కు సమానమౌతుంది.</u>

-- అంతేకాక ఇవి దైవము ద్వారా సమకూర్చబడే కార్యక్రమము. ఇక సందేహమెందుకు?

అన్నీ కాలానుగుణ్యంగా సమకూరుతాయి. ఇప్పటి నుండీ ఆలోచించే అవసరము లేదు.

స్వాధ్యాయము చేస్తూ ఉండు, స్వాతంత్ర్య సైనికుడిగా పనిచేస్తూ ఉండు.
ప్రస్తుతము మొదటి చరణము యొక్క 3 అంశాలను నిర్వర్తిస్తూ వుండు.

తరువాత కార్యక్రమాలను సూచనప్రాయంగా తెలుపుతాను.

- సత్‌సాహిత్య ప్రచురణ ద్వారా స్వాధ్యాయము,
ఒక విశాలమైన ధార్మిక సంస్థ ద్వారా సత్సంగము మధురలో ఉండి నిర్వర్తించాలి.

-- పురశ్చరణ పూర్ణాహుతి కూడా మధురలోనే జరగాలి.

మానవునిలో దైవత్వం ఉదయించడానికి,
పృథ్విపై స్వర్గావతరణం కొరకు చేసే మహత్తరమైన ప్రణాళికలు అక్కడ నుండే ప్రారంభించాలి.
ఈ విధమైన ప్రయత్నం సంపూర్ణ మానవ చరిత్రలోనే ఎప్పుడూ జరుగలేదు.

ఆ తరువాత సూక్ష్మ శరీరాలు ధరించి వున్న ఋషుల కోర్కెలు నెరవేర్చాలి.

- ఋషి పరంపర బీజారోపణము నీ ద్వారా జరగాలి.
ప్రపంచం అంతా దానంతట అదే విస్తరిస్తుంది.

-- ఈ పని సప్తఋషుల తపోస్థలమైన సప్త సరోవర్, హరిద్వార్‌లోనే ఉండి చేయాలి.

ఈ మూడు పనులు సక్రమముగా జరిగిపోతాయి. ఇప్పుడు సూత్రప్రాయంగా చెప్పినా, ఆ పనులను సమయము వచ్చినప్పుడు పూర్తి వివరాలతో వివరిస్తాను.

నీవు మూడు సార్లు విభిన్న కాలాల్లో పై మూడు పనులను చర్చించుకొనుటకు హిమాలయాలకు రావలసి వుంటుంది.

- నాల్గవ హిమాలయ యాత్రలో నీవు చతుర్థ భూమికలో ప్రవేశిస్తావు.

శ్రీ ఈ శతాబ్దపు అంతిమ దశాబ్దంలో నా కార్యభారాన్ని అంతా నీ భుజాలపై వేసుకొనవలసి వస్తుంది.

ముందే అన్నీ తెలుపుట వలన లాభం లేదు.
సమయానుసారము ఏది అవసరమో అది తెలుపుట వలన సాధింపబడుతుంది.

ఈసారి హిమాలయ యాత్రలో మొదట నుండీ ఒక సందేహము మనస్సులో మెదులుతూనే వుంది. హిమాలయ గుహలలో సిద్ధ పురుషులు ఉంటారని, వాళ్ళ దర్శన మాత్రాన సిద్ధులు లభిస్తాయి అనే జనశ్రుతి ఎంత వరకు నిజము? ఇది నాకు కింవదంతి (ఫాలసీ) అని అనిపించింది.

గురుదేవులు నా మనస్సులోని భావాలను అడుగకుండానే తెలుసుకున్నారు.

నా భుజములపై చేయి వేసి ఇలా అన్నారు, "నీకు సిద్ధపురుషుల అవసరము ఏముంది? ఋషుల సూక్ష్మ శరీరాల దర్శనం నీకు తృప్తి నీయలేదా?"

నా మనస్సులో అవిశ్వాసమా? అది స్వప్నములో కూడా జరుగదు.
ఇది కుతూహలము మాత్రమే.

- గురుదేవులు దీనిని అవిశ్వాసము అనుకుంటే,
శ్రద్ధాక్షేత్రములో నా పాత్రతను చాటి చెప్పుకున్నట్టే.

ఈ ఆలోచన మనస్సులోకి రాగానే స్తబ్ధుడనైనాను.

మనస్సుని చదువగలిగే ఆ దేవాత్మ ఇలా అన్నారు. "వారు నిశ్చయంగా ఉన్నారు. కాని ఈ మధ్యకాలంలో రెండు మార్పులు వచ్చాయి. రోడ్లు, వాహనాల సౌకర్యము ఎక్కువగుట చేత, యాత్రికులు ఎక్కువగుట చేత వారి సాధనకు విఘ్నం వస్తుంది.

**రెండవది,**

వేరొక చోటికి వెళ్ళిపోతే శరీరాన్ని పోషించడం సమస్య అవుతుంది.
అందు వలన వారు స్థూల శరీరాలను పరిత్యజించి, సూక్ష్మ శరీరాలను ధరించారు.

దాని వలన వీరు ఇతరులకు కనిపించకపోవడమే కాకుండా, నిర్వాహక సాధనాల అవసరం కూడా ఉండదు. అందువలన వీరు శరీరాలనే కాక స్థానాన్ని కూడా మార్చివేశారు.

అన్నీ మారిపోయినప్పుడు వాళ్ళు ఇంక ఎలా దృష్టిగోచరమవుతారు?

- సత్పాత్రులైన సాధకులు లేకపోవటం వలన కూడా
తమ దర్శనాలను అపాత్రులకు ఇచ్చి వారిని అనుగ్రహించి, తమ శక్తిని నష్టపరుచుకోలేరు.

-- అందు వలన అందరూ వెదికే ఆ సిద్ధులు కనిపించరు.
నీవు మరల హిమాలయాలకు వచ్చినప్పుడు ఆ సిద్ధ పురుషులను చూపిస్తాను."

పరబ్రహ్మ అంశతో కూడిన దేవాత్మలు సూక్ష్మ శరీరములో ఎలా ఉంటారో నాకు ఇంటివద్దనే గురుదేవుల రూపంతో పరిచయం అయింది. వారి కరకమలాలకు నా జీవిత నావ చుక్కానిని అందించాను.

అయినా బాల్యచాపల్యము (చైల్డిష్ డిజైర్) తన పని తను చేస్తూనే ఉంది.

హిమాలయాలలో అనేక మంది సిద్ధ పురుషులు ఉంటారని విన్నాను. వారిని చూడాలని ఉండే కుతూహలము, ఋషుల దర్శన భాగ్యము, గురుదేవుల మాటల వలన శాంతించబడినది.

ఈ కోరిక నా మనస్సు అంతరాళాల్లో ఎక్కడో దాగి ఉన్నది. అది నేటి దర్శనము వలన, వారిని భవిష్యత్‌లో కూడా చూడగలను అనే ఆశాభావం వలన తృప్తి చెందినది.

సంతోషంగా ముందు నుండే ఉన్నా ఇప్పుడు అది ప్రఫుల్లముగా మారింది.
ఇంకా ఎక్కువ కూడా అయింది.

గురుదేవులు ఇంకా ఇలా అన్నారు. "ఈసారి నిన్ను ఎప్పుడు పిలిచినా ఆరు నెలలకు, లేక ఒక సంవత్సరమునకు ఇక్కడ ఉండుటకు పిలుస్తాను. నీ శరీరము ఇక్కడి పరిస్థితులకు సులభముగా తట్టుకొనగలదు. ఈ అభ్యాసము పరిపక్వము చేసుకొనడానికి నిర్ణయింపబడిన కాలవ్యవధులలో హిమాలయాలలో మూడు సార్లు ఉండవలసి రావచ్చును.

నీ స్థూల శరీరము నుండి సూక్ష్మ శరీరము,
అక్కడ నుండి కారణ శరీరము లోనికి ప్రవేశించడానికి తీవ్రమైన తపస్సు చేయవలసి వస్తుంది.

- శరీరాన్ని ఆకలి, చలి, దాహం, వేడి, నిద్ర, అలసట చికాకు పెడతాయి.
-- ఈ ఆరింటిని ఇంటిలో ఉండి గెలవడం కష్టం అన్నారు.
-- అవసరాలు తీర్చే పరిస్థితుల వలన తీవ్ర తపశ్చర్య కఠినమవుతుంది.
- అంతేకాక మనస్సును ఆవహించి ఉండే కల్మషాలు
ఏదో ఒక సంఘటన వలన ఇంటి వద్ద ఎక్కువ అవుతాయి.
- శ్రీ అందువలన కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యములు అనే అరు శత్రువులను
అరణ్యంలో ఉండే గెలవడానికి ప్రయత్నము చేయాలి.
- ఇంటి వద్ద నీకు సమయము కూడా దొరకదు. దీనిని అభ్యసించడానికి నిర్జన ప్రదేశములో, వేరుగా ఉండి లోపల జరిగే ఈ మల్లయుద్ధములో గెలుపొందడం తేలిక అవుతుంది.
- హిమాలయాలలో ఉండి, నీవు శారీరక తితీక్ష, మానసిక తపస్సు చేస్తే,
మిగిలిన సంవత్సరాలలో జనసమూహము మధ్య ఉన్నా,
హిమాలయాలలో అభ్యసించిన సాధన ఎంత పరిపక్వమైనదో తెలుసుకోగలుగుతావు.

ఈ కార్యక్రమము గురుదేవులు సిద్ధం చేసినా, నా కోరిక కూడా అదే.

- స్వాధ్యాయము, సత్సంగము, మనన, నిధిధ్యానము వలన పది ఇంద్రియాలను, పదకొండవది అయిన మనస్సును నిగ్రహించి, ఆత్మ సంయమనము చేయగలిగితే,
-- మనిషిలోని బలహీనతలు సమసిపోవుటయేగాక,
అనేక దివ్యవిభూతులు ప్రస్ఫుటమగుననే సత్యము యొక్క అనుభూతి కలుగుతుంది.
- శ్రీ సశరీరముగా సిద్ధ పురుషులు అవడానికి ఇదే రాజమార్గము.
- ఇంద్రియ నిగ్రహము, ఆత్మ నిగ్రహము, సమయ నిగ్రహము, మనో (ఆలోచన) నిగ్రహము

ఈ నాలుగు నిగ్రహముల వలన మనిషి మహామానవుడిగా రూపొందుతాడు.

కామ, క్రోధ, మోహ, లోభాలను గెలవగలిగితే,
అతనికి అనేక లౌకిక సిద్ధులు హస్తగతమవుతాయి.

నేను తపోనిష్ఠలోనే జీవితం గడపాలని అనుకొనేవాడిని.

కానీ సమర్పిత జీవితంలో స్వేచ్ఛా చరణం ఎలా వీలవుతుంది?

-- నా కోరికను గురుముఖంగా ఆజ్ఞాపించినప్పుడు నా సంతోషానికి అవధులు లేవు.

ఈ కార్యక్రమాలను పాటించే సమయము కోసము నిరీక్షిస్తూనే ఉన్నాను.

గురుదేవులు ఇలా అన్నారు. "ఇక సంభాషణలు చాలు. నీవు గంగోత్రి వెళ్లు. అక్కడ నీకు నివాసము, ఆహారము కొరకు వసతి ఏర్పాటు చేసాను.

గౌరీకుండ్ - భగీరథ శిల మీద కూర్చుని నీ సాధనా కార్యక్రమాన్ని ఆరంభించు.
ఒక సంవత్సరం కాగానే వెళ్ళు. నేను అన్ని విధాలా గమనిస్తూ ఉంటాను."

గురుదేవులు అంతర్ధానమైనారు. ఆయన దూత నన్ను గోముఖము వద్ద దించాడు.
ఆయన నిర్దేశించిన స్థానములో సాధన పూర్తి చేశాను.

నిర్ణీత సమయము కాగానే నేను తిరుగు ప్రయాణము మొదలుపెట్టాను.

ఈసారి నాకు ఏ విధమైన కష్టాలు ఎదురవలేదు.
అవి పరీక్షలు కనుక కృతార్థుడనవగానే కష్టాలను ఎదుర్కొనవలసిన అవసరము ఏర్పడలేదేమో!

ఒక సంవత్సరము కఠోర సాధన చేసి ఇంటికి తిరిగి వచ్చాను. నేను ఎనిమిది పౌనుల బరువు పెరిగాను. మొహము గుండ్రముగా తయారై ఎర్రగా అయింది. శారీరిక, మానసిక సామర్థ్యము పెరిగినది. నా చుట్టూ ప్రసన్న వాతావరణము ఎప్పుడూ ఉండేది.

తిరిగి వచ్చాక అందరూ గంగామాత ప్రసాదము అడిగారు. గంగోత్రి నుండి తెచ్చిన ఇసుకనే చిటికెడు ఇచ్చాను. గోముఖము నుండి తెచ్చిన జలాన్ని ప్రసాదముగా ఇచ్చాను.

కంటికి కనిపించే ప్రత్యక్ష ప్రసాదము ఇదే కదా!

౨ వ అధ్యాయము

# రెండు మనసుల మల్లయుద్ధంలో ఉత్కృష్ట విజయము



❁✳❁✳❁

- ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న సాధకునికి భయము, ప్రలోభము కలుగజేసే పరిస్థితులు ఏర్పడునని నా ఉద్దేశ్యం. వాటిని ఎదుర్కొనుటకు ప్రతి సాధకుడు తయారుగా ఉండాలి.
- మొదటి హిమాలయ యాత్ర యొక్క ప్రత్యక్ష ఫలితం ఏమిటంటే,<br>మనస్సు ఓడిపోయి నేను గెలిచాను.

-- ఎదుర్కొనవలసిన పరిస్థితిని చూసి మొదటిసారి నాగలికి కట్టిన ఎద్దువలె మనస్సు గొడవ చేసేది.

-- క్లిష్ట పరిస్థితి వచ్చినప్పుడల్లా వెనుదిరిగి పోవాలనిపించేది.<br>కానీ, దానికి ఎప్పుడూ సమర్థన ఇవ్వలేదు.

- ఈ రైతు మరణాన్నైనా కోరుతాడు కాని,<br>ఓటమిని అంగీకరించడుకదా!

-- ఆఖరికి మనస్సు నాగలి చెప్పిన దారిలో నడిపించుటకు వీలుగా మలచబడింది.

❁✳❁✳❁

ఓం ........... ఓం ........... ఓం ...........

నా మొదటి హిమాలయ యాత్రలో సిద్ధపురుషుల, మహాత్ముల విషయంలో సత్యం గోచరించింది. నా పూర్వపు అభిప్రాయాలు (భ్రమలు) నివారింపబడి, ఇతరుల భ్రమలను నివారించేవాడిని.

ఋషుల సాక్షాత్కార సంఘటన వలన ముందుగా పాత్రతను పెంచుకొనకపోతే
సూక్ష్మ శరీరధారులైన దివ్యాత్మల దర్శనము అసంభవమని తెలిసింది.

❁ అందువలన పాత్రతను పెంచుకొనకుండా తీర్థయాత్రలు, మహాత్ముల అనుగ్రహము కోసం ప్రాకులాడుట, ఆశ్రమాలు, గోపురాలు అని తిరగటం అనవసర శ్రమ.

నా హిమాలయ యాత్ర సాధకులకు కొన్ని ముఖ్యాంశాలను తెలుపుతుంది.

❁ ఒంటరితనము వలన ఏర్పడే భయానికి కారణము మానసిక దౌర్బల్యమే.

మనస్సు దృఢంగా ఉంటే స్నేహితులు ఎందుకు?
వాళ్ళు దొరకకపోతే వ్యథ చెందుట ఎందుకు?

అడవిలో ఉండే పశు పక్ష్యాదులు ఒంటరిగానే ఉంటాయి. ఒకదాని మీద మరియొకటి ఆక్రమణ చేసుకొంటూనే ఉంటాయి. మనిషి అంటే అన్నీ భయపడతాయి.

అంతేకాక ఆత్మరక్షణకు అనేక ఉపాయములు మానవునికి తెలుసు.

❁ అలోచనలో భయము ఉంటే ప్రపంచములో అన్నిటికీ భయపడాలి.

-- సాహసముతో పాటు కన్ను, ముక్కు, చెవి, కాళ్ళు, చేతులులాంటి ఉపకరణాలే కాక, మనస్సు, బుద్ధి కూడా ఉంటే భయమెందుకు?

వన్యమృగాలలో కొన్ని మాత్రమే హింసాత్మకమైనవి.

❁ అయినా మనిషి నిర్భయంగా ఉండి వాటిని ప్రేమపూర్వకంగా ఆదరిస్తే, ప్రమాదస్థితులు ఎప్పుడో తప్ప ఎదురవ్వవు.

❁ సత్యహరిశ్చంద్రుడు శ్మశాన కాపరిగా పనిచేసాడు.
కెన్యాదేశములో క్రైస్తవమత ప్రచారకులు సింహాలు ఉండే అడవిలోనే గుడిసెలు వేసుకుని ఉంటారు.
ఆదివాసులు వన్యమృగాలు ఉండే చోటునే ఉంటున్నారు కదా!

శ్రీ అలాంటప్పుడు ఆలోచనాశక్తి గల మానవుడు ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఎందుకు ఒంటరిగా ఉండలేడు?

- పరమాత్మ నుండి ఆత్మ ఏకాకిగానే వస్తుంది.
  తినుట, నిద్రించుట, నడుచుట కూడా ఒంటరిగానే నేర్చుకోవాలి.
  తిరిగి దైవసాన్నిధ్యానికి ఒంటరిగానే వెళ్ళాలికదా!

  అలాంటప్పుడు మిగతా పరిస్థితుల్లో కూడా పరిష్కరించబడి ఎదిగిన మనస్సు
  ఎల్లవేళలా ఆహ్లాదాన్ని కలుగజేస్తే ఆశ్చర్యమేమున్నది?

- అధ్యాత్మికత వల్ల మనసులో ఈ మాత్రము మార్పు దృష్టి గోచరము కావలసినదే.
- శరీరానికి ఏది అలవాటు చేస్తే అలా మారుతుంది.
- ఉత్తర ధృవంలో ఉండే ఎస్కిమోలు చేపలతో జీవితం అంతా గడుపుతారు.
- -- ఆల్ప్స్ హిమాలయ పర్వతంలో ఉండేవారు అనేకములైన లేములలోవున్నా, ఆరోగ్యవంతమైన దీర్ఘజీవితం గడుపుతారు.
- -- పశువులు గడ్డి తినే తమ జీవితాలను వెళ్ళబుచ్చుకొంటాయి కదా!
- మనిషి కూడా తనకు ఉపయోగపడే ఆకులను ఎంచుకొని, ఆహారంగా నిర్ణయించుకుని అలవాటు చేసుకుంటే, వాటితోనే జీవితాన్ని హాయిగా గడప వచ్చును.

ఈ విధమైన అనేక అనుభవాలు నాకు నా మొదటి హిమాలయ యాత్రలో లభించాయి. సాధారణంగా ఎల్లప్పుడూ వక్రముగా ఆలోచించి ఎచ్చటెచ్చటకో తీసుకుపోయే మనస్సు అన్ని స్థితులలోను నాకు అనవరతంగా ఆనందం, ఉల్లాసకరమైన అనుభవాలను అందించేది.

- ప్రతికూల ఋతువులను ఎదుర్కొనుటకు ప్రకృతి తగిన పరిస్థితులను కూడా నిర్మిస్తుంది.
- చుట్టూ మంచు కురిస్తే గుహలలో తగినంత వెచ్చదనం లభిస్తుంది.
  గోముఖ క్షేత్రంలో పచ్చగా ఉన్న కొన్ని పొదలు సులభంగా మండుతాయి.
  చీకటిలో ఒక వనౌషధి మెరుస్తూ దారి చూపిస్తుంది.
  'తపోవనం' 'నందనవనం'లో దేవకంద అనే కందమూలము దొరుకుతుంది. పైకి మామూలు గడ్డిలాగ కనిపించినా పెకలిస్తే ఒక వారం రోజులకు సరిపోయే కందమూలము లభిస్తుంది.
  భోజపత్ర కాండములో అక్కడక్కడ ముడులుంటాయి.
  వాటిని చితకకొట్టి టీలాగ చేసుకొని త్రాగితే ఎంత చలిగా ఉన్నా చెమట పడుతుంది.
  భోజపత్రము యొక్క బెరడు కట్టుకోవడానికి, కప్పుకోవటానికి ఉపయోగించ వచ్చును.
- ఇదంతా ఎందుకు వ్రాయవలసి వచ్చిందంటే, భగవంతుడు అన్ని ఋతువుల బారి నుండి మనలను రక్షించుకొనుటకు అన్ని ఏర్పాట్లు చేసివుంచాడు.

శ్రీ మనిషికి బాధలు మనోదౌర్బల్యము, లేక కొన్ని అలవాట్ల బానిసత్వం వలన వస్తాయి.

-- మనిషి తన కాళ్ళ మీద తను నిలబడగలిగే అలవాటు చేసుకుంటే,
నూటికి 75 పాళ్ళు కష్టాలు వాటంతటఅవే నివారించే ఉపాయాలు వెదుక్కోవచ్చును.

-- కొన్నిటితో సహజీవనం అభ్యసించవచ్చును.

❁ మనిషి అన్ని రకాల పరిస్థితులను అధిగమించగలడు.

శ్రీ పరిస్థితులు, ఇతరులు తనకు అనుకూలంగా మారాలని కోరుకోవటమే
కష్టాలకు మూలకారణం.

-- తను స్వయంగా మారగలిగితే అన్ని పరిస్థితులలోనూ ఆనందంగా ఉండవచ్చును.

ఇది ఇంతకు ముందు అన్ని పరిస్థితుల్లోనూ వినుట, చదువుట జరిగింది.
కానీ అనుభవంలోకి నా మొదటి హిమాలయ యాత్రలో వచ్చింది.
నన్ను నేను పూర్తిగా నిగ్రహించుకునే స్థితికి ఈ అభ్యాసం తీసుకుని వచ్చింది.

ఇప్పుడు నాకు అన్ని రకాల క్లిష్ట పరిస్థితుల్లోను ఏ విధమైన చికాకు కలగటం లేదు.
అన్ని విపరీత పరిస్థితుల్ని అనుకూలంగా మార్చుకోవటం నాకు చాలా సులువైంది.

ఒంటరి జీవితంలో కామ, క్రోధ, లోభ, మోహముల అవసరం లేదు.
అందువలన ఏ విధమైన ఆటంకము రాదు.

❁ పరీక్షించుటకు ఎదురయిన భయము, ప్రలోభాలను నవ్వుతూ గెలిచాను.

శ్రీ పతనము, పరాభవం కలుగజేసే పరిస్థితులు
ప్రకాశవంతుడైన, సమర్థుడైన నా ఆత్మను కదిలించలేవు. క్రిందకు త్రోయలేవు.

-- దృఢ మనస్సులో కూడిన నా వ్యక్తిత్వం ముందు భయము, ప్రలోభము వెనుతిరిగిపోయినవి.

హిమాలయాలలో ఉన్న ఆ సంవత్సర కాలంలో జరిగిన సంఘటనలు నేను జీవించి ఉండగా చెప్పదలుచుకోలేదు. ఎందుకంటే, కొంత మందికి అవి నా ఆత్మస్తుతిగా అనిపించవచ్చు.

శ్రీ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న సాధకునికి భయము, ప్రలోభము కలుగజేసే పరిస్థితులు ఏర్పడునని నా ఉద్దేశ్యం.

-- వాటిని ఎదుర్కొనుటకు ప్రతి సాధకుడు తయారుగా ఉండాలి.

సర్కస్‌లోని రింగ్‌మాస్టర్ ఏ అనుభవ యోగ్యత లేకుండా క్రూరజంతువుల్ని శాసింపదలిస్తే ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో, ఆధ్యాత్మిక సాధనా అంతే అవుతుంది.

ఉపాసన, సాధన, ఆరాధన అనే త్రిపుటిలో సాధనదే ప్రాముఖ్యత.

- ఉపాసనా కర్మకాండను ఎవరైనా యాంత్రికంగా చెయ్యగలరు.
పుణ్యము, పరమార్థము కలిగించే కార్యాలను ఆరాధన అంటారు.
తనను తాను సాధన ద్వారా మలుచుకున్న వాడికి చేయవలసింది ఏదీ మిగలదు.

శ్రీ ఉత్కృష్టతను సిద్ధించుకున్న మనస్సు ఆరాధన తప్ప వేరొకటి చేయలేదు.

హిమాలయాల్లో నా మొదటి సంవత్సరము
ఆత్మ సంయమనం, మనోనిగ్రహ సాధనలు చేయవలసి వచ్చింది.

- నా జీవితంలోని చమత్కారాలన్నీ ఈ సాధన ఫలితాలే!
ఉపాసన కేవలం కాలం గడిపే సాధనగా మాత్రమే ఉపయోగపడినది.

ఇంటి వద్ద వుండే అన్ని రకాల సౌకర్యాల వల్ల నా జీవితం సాఫీగా సుఖంగా గడిచినది.
కానీ హిమాలయాలకు వెళ్ళగానే పరిస్థితి తలక్రిందులైనది.

ఇంటి వద్ద 4 గంటలు పడుకుంటే, ఇచ్చట ఆ సమయాన్ని పెంచి, 6 గంటలు చేసాను. దీనికి కారణం ఇంటి వద్ద అనేక రకాల ఇతర పనులు ఉండేవి. ఇచ్చట ఉదయం వెలుతురు రాకుండా వున్నప్పుడు మానసిక జపము తప్ప మరేమీ చేయలేము.

చుట్టూ ఎత్తైన పర్వతాలు వుండుట చేత వెలుతురు ఆలస్యంగా వచ్చేది. చీకటి తొందరగా పడేది. 12 గంటల వేసవికాలంలో 6 గంటలు నిద్రకు, 6 గంటలు ఉపాసనకు వినియోగించాను.

- స్నానము చేశాక ఉపాసన అనే నియమము లేదు.
మధ్యాహ్నం స్నానం చేసి బట్టలు ఆరేసుకునేందుకు వీలుగా వుండేది.

- పరిస్థితులకు అనుగుణ్యంగా దినచర్య అలవర్చుకున్నాను.
మన ఇష్టం వచ్చినట్లు దినచర్య మార్చుకుంటే పరిస్థితులు మారవుకదా!

- మొదటి హిమాలయ యాత్రలో పరిస్థితులకు అనుగుణ్యంగా మనస్సును మలచుకునే అభ్యాసం బాగా చేశానని చెప్పాలి.

-- అంటే ఆధ్యాత్మిక జీవితంలో సగం దూరం పూర్తి చేసినట్లే.

-- ఈ విధంగా మొదటి సంవత్సరంలో అత్యధిక మానసిక ఒత్తిడిని తట్టుకుని దుక్క (పెళుసు) ఇనుము కొలిమిలోని వేడి వలన అన్ని విధాలుగా పనికివచ్చే ఉక్కుగా మారింది.

శ్రీ మొదటి హిమాలయ యాత్ర యొక్క ప్రత్యక్ష ఫలితం ఏమిటంటే,
మనస్సు ఓడిపోయి నేను గెలిచాను.

-- ఎదుర్కొనవలసిన పరిస్థితిని చూసి మొదటిసారి నాగలికి కట్టిన ఎద్దువలె మనస్సు గొడవ చేసేది.

-- క్లిష్ట పరిస్థితి వచ్చినప్పుడల్లా వెనుదిరిగి పోవాలనిపించేది.
కానీ, దానికి ఎప్పుడూ సమర్థన ఇవ్వలేదు.

ఈ రైతు మరణాన్నైనా కోరుతాడు కాని,
ఓటమిని అంగీకరించడుకదా!

-- ఆఖరికి మనస్సు నాగలి చెప్పిన దారిలో నడిపించుటకు వీలుగా మలచబడింది.

ప్రతీ రోజూ ఏదో క్రొత్త విపత్తు వచ్చి మీద పడేది. అనేకసార్లు ఈ కఠోర పరీక్షల్లో నా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందనిపించేది. నా భవిష్యత్తు అంతా అంధకారమయిపోతుందా అని అనిపించేది.

మరల జాగ్రత్తగా ఆలోచించుకుని తిరిగి వెళ్ళిపోదామా అనిపించేది.

ఒకసారి నా మనస్సులో మెదిలిన తమోగుణయుతములైన ఆలోచనలు దాచుకొనుట ఉచితం కాదేమో!

అనేక మంది మోసగాళ్ళు హిమాలయాల పేరుతో, ధర్మం పేరిట తమ తమ మార్గాలను ప్రతిష్ఠితం చేస్తున్నారు. అలాంటి సిద్ధపురుషుడనై జీవితాంతం ఐశ్వర్యంతో తులతూగవచ్చును కదా!

ఈ విధమైన మార్గాన్ని అనుసరించి విలాస జీవితాన్ని గడుపుతున్న 15, 20 మందిని నేను స్వయంగా ఎరుగుదును.

ఈ ఆలోచన రాగానే దానిని అణగ ద్రొక్కాను.
నా మనోదారుఢ్యము పరీక్షింపబడుతున్నదని గుర్తించాను.

మన సామాన్య ప్రతిభతోనే ఆడంబర జీవితాన్ని నిర్మించుకొనగలిగినప్పుడు
హిమాలయాలను, తపశ్చర్యలను, భగవంతుడిని ఎందుకు కించపర్చాలి?

ఈ విధంగా హిమాలయాలలో నా మొదటి సంవత్సర నివాసము
నాలో సమగ్రమైన మార్పు తెచ్చినది.

కుసంస్కారపు పాత మనస్సు, సంస్కరింపబడుతున్న క్రొత్త మనస్సుకు మధ్య
అనవరతముగా మల్లయుద్ధం జరిగేది.

చివరకు పూర్తి విజయాన్ని సాధించి తిరిగి వచ్చాను.

10 వ అధ్యాయము

# దేవాత్మ హిమాలయాలు ఆధ్యాత్మిక ధృవకేంద్రము



దేవాత్మ హిమాలయాలు

❋❋❋❋❋

- మానవుడి శరీరం విశ్వం యొక్క సంక్షిప్త సంస్కరణ మాత్రమే.

-- ప్రకృతిలో బ్రహ్మాండంలో ఉన్న అన్ని శక్తులు
బీజరూపంలో ఈ స్థూల శరీరములో నిబిడీకృతమై వున్నాయి.

-- వాటిని వికసింపజేసి పుష్పింపజేసే వాతావరణం హిమాలయాల్లో వుంది.

- ఒక విధంగా హిమాలయాలను
పరమాత్మ యొక్క విశేషశక్తి సంపన్నమైన సైనిక శిబిరము అనవచ్చును.

  సూక్ష్మశరీరధారులు, అంశావతారులు, దేవాత్మలు, సిద్ధపురుషులు
  ఈ క్షేత్రంలోనే నివసిస్తూ ఉంటారు.

- జీసస్ క్రైస్తు కూడా కొంతకాలము ఇచ్చటకు వచ్చియున్నారు.

  ఇది ఉన్నతమయిన ఆధ్యాత్మిక స్థాయికి చేరుకున్న ఆత్మలకు శిక్షణ ఇచ్చే స్థానము.

❋❋❋❋❋

ఓం ........... ఓం ........... ఓం ...........

❋ ఆధ్యాత్మిక వైజ్ఞానికుల దృష్టిలో హిమాలయాలు,
ముఖ్యంగా వీటికి హృదయము అనబడే ఉత్తర ఖండము దైవీ చైతన్య నివాస స్థలము.

-- స్థూలదృష్టికి ఇది టిబెట్టును భారతీయ ఉపమహాద్వీపము నుండి వేరు చేసే ఒక మహాపర్వతము.

❋ భారతీయ సంస్కృతి వికాస చరిత్రలో హిమాలయాలకు చాల ముఖ్యమైన పాత్ర ఉన్నది.

ఆర్య సంస్కృతి అభివృద్ధికి హిమాలయాల పాత్ర ఎంత ఉన్నదో పాఠకులకు తెలుపుట కొంత అవసరం.

❋ ఇది దేవతలు, ఋషులు తపస్సు చేసుకొని నివసించే పుణ్యస్థలము.
అందువల్లనే దీనిని స్వర్గము అన్నారేమో!

అనేక భౌగోళిక, నృత్యత్వ విజ్ఞానము (ఆంత్రోపాలజీ) నకు సంబంధించిన విషయములు భారతీయ సంస్కృతీ వికాసములో హిమాలయాల ప్రాముఖ్యాన్ని వివరించి చెప్తున్నాయి.

చరిత్రకారులు చెప్పిన ప్రకారము ఆర్యులు మధ్య ఆసియా నుండే హిమాలయాల గుండా వచ్చి, ఆర్యావర్తములో స్థిరపడ్డారు. గంగా, యమునల మధ్య క్షేత్రాన్ని ఆర్యావర్తము అనేవారు. మొదట అది త్రివేణీ సంగమం వరకు ఉండి తరువాత గయ వరకు విస్తరించింది.

ఇతిహాసకారులు చెప్పిన ప్రకారము ఆర్యుల రాజును ఇంద్రుడనీ, వాళ్ళ పురోహితుని బృహస్పతి అనీ అనేవారు.

❋ వీరి రాజధాని హిమాలయాలలోని ఉత్తరఖండ క్షేత్రములో ఉండేది.

ఇంద్రుని ఆజ్ఞానువర్తులైన ఇతర దేవతలు హిమాలయాల ఉచ్ఛ శిఖరాలలో ఉండేవారు.

ఆనాడు హిమాలయాలు ఇంత ఎత్తుగా ఉండేవికావు. అందువలన భరించలేని చలి కూడా ఉండేది కాదు. చెట్లు, ఇతర వనస్పతులు వుండేవి.

❋ ఈనాటి గంగోత్రి క్షేత్రములో ఆనాటి దేవలోకము ఉండేది.

-- ఈ క్షేత్రములో శాసకులు, పండితులు, వైజ్ఞానిక సముదాయము నివసించేవి.

ఇప్పుడు ఉన్నంత చలిగా అప్పటి వాతావరణము ఉండేది కాదు.

❋ ఇప్పటి నుండి 17 వేల సంవత్సరాల పూర్వము పృథ్వి మీద చివరి హిమయుగము వచ్చినది. భూమి మీద చాలా భాగము మంచు పేరుకుని పాయినది.

-- సముద్రాలలో కూడా పెనుతుఫానులు వీచి కొన్ని ద్వీపాలు పూర్తిగా మునిగిపోవడం, కొన్ని ఒకదాని నుండి ఒకటి విడిపోవడం జరిగినది.

-- కొన్ని భూభాగాలు క్రిందికి దిగితే, కొన్ని పైకి లేచాయి.

దేవయుగంలో ఇలా ఉండేది కాదు. మధ్య ఆసియా నుండి ఆర్యావర్తమునకు రాకపోకలూ, నివసించడానికి అనుకూలమైన వాతావరణం ఉండేది. అందువలన ఆర్యులు మధ్య ఆసియా వదిలి ఆర్యావర్తము యొక్క ఉత్తర క్షేత్రములో స్థిరపడ్డారు.

పౌరాణిక కథలు కూడా దీనిని బలపరచుచున్నాయి.

దేవతల స్వర్గము ఎక్కడ ఉన్నది?
ఆలంకారిక భాషలో ఆకాశములో నున్న ఒక లోకము అంతరిక్షములో ఉన్నది అన్నారు.

కానీ ఈ కథనానికి, వాస్తవానికి పొత్తు కుదరదు. మనుషులు మరి స్వర్గలోకానికి ఎలా వచ్చి వెళ్ళేవారు? మరణించిన తర్వాత స్వర్గానికి వెళ్ళగలము అంటే, ఎప్పుడంటే అప్పుడు వెళ్ళడం ఎలా వీలవుతుంది?

***సత్యమేమంటే,***

❋ గంగ, యమున, సరయూ, పంజాబ్ యొక్క ఐదు నదులు ఉద్భవించిన హిమాలయ క్షేత్రమే స్వర్గలోకమని పిలువబడేది.

-- ఆనాటి దేవతల స్వర్గం "బదరీనాథ్ నుండి టిబెట్" వరకు విస్తరించి ఉండేది.

ఈ క్షేత్రవాసులు చాలా పరిణతి చెందినవారు.
విజ్ఞానం యొక్క అన్ని రంగాలలోను నిష్ణాతులు.
తత్త్వదర్శనం వారికి ప్రియమైన విషయము.

❋ ఈ విధమైన విశిష్ఠ గుణాలను బట్టి
దేవతలు ఉండే క్షేత్రానికి స్వర్గం అని పేరు వచ్చి ఉండవచ్చును.

❋ ఈ విశాల విశ్వంలో అంతరిక్షంలో ఇతర గ్రహవాసులతో వారికి సంబంధ బాంధవ్యాలు వుండి ఉండవచ్చు కూడా.

❋ భూమి మీద మాత్రము ఇది చరమ ఉత్కృష్ట స్థానము.

-- అనంత జ్ఞాన విజ్ఞాన సంపద వలన దీనిని స్వర్గంతో పోలిస్తే తప్పు కూడా లేదు.

-- అంతర్ గ్రహవాసులతో సంబంధాలు, వ్యాపారము ఉండటంలో కూడా ఆశ్చర్యము లేదు.

-- ఈ క్షేత్రం ఆనాడు అనేక కళలకు, విద్యలకు, విభూతులకు ఆలవాలమై ఉండేది.

నారదుడు ముఖ్యమైన సమస్యలను విష్ణువుతో చర్చించేందుకు స్వర్గలోకానికి ఎల్లప్పుడూ వస్తూపోతూ ఉండేవారు.

పౌరాణిక కథలలో కూడా ఈ సత్యం స్పష్టంగా కనిపిస్తుంది.

దేవతల మీద మధ్య ఆసియా నుండి అసురులు యుద్ధం ప్రకటించినపుడు దేవతలు, ఆర్యావర్త రాజుల సాయం కోరేవారు.

దశరథ మహారాజు ఇంద్రుని ఆహ్వానము మీద దేవాసుర సంగ్రామంలో పాలు పంచుకొన్నప్పుడు, ఆయన రథం ఇరుసు పాడయిపోతే, ఆయన భార్య దానిని వేలితో నొక్కి ప్రమాదం జరగకుండా కాపాడినది. ఈ సాహసానికి ప్రతిఫలంగా కైకేయిని రెండు వరాలు కోరుకొమ్మన్నాడు.

వేరొకసారి అర్జునుడు ఇంద్రుని ఆహ్వానం మీద స్వర్గానికి వెళ్ళాడు.

❋ అక్కడ ఇంద్రుడు అతి సుందరమైన ఊర్వశిని బహుమతిగా ఇవ్వబోతే నిరాకరించినప్పుడే గాండీవ ధనుస్సు రెండవ సారి బహూకరించాడు.

ఈ ధనుస్సు నుండి వచ్చెడి బాణాలన్నీ శబ్దభేది బాణాలే!

అసురులు మధ్య ఆసియా వదలి అమరుల సంపత్తిని కొల్లగొట్టడానికి లంకను తమ కేంద్రంగా పెట్టుకొన్నారు. దేవతల కోశాధ్యక్షుడైన కుబేరుని గెల్చి లంకలో బంగారు సౌధాన్ని నిర్మించారు.

❋ ఈ విధమైన అనేక పౌరాణిక కథలలో
స్వర్గము భూమిలోని ఒక భాగంగానే గుర్తింపబడుతుంది.

❋ అంతేకాక, భూలోకవాసులు, అంతరిక్షవాసులు మధ్య అనేక సంబంధ బాంధవ్యాలు కూడా ఉండేవని అనేక సాక్ష్యాలు ఈ మధ్యనే లభించాయి. (ఎరిక్ వాన్ డానికన్ రచనలు)

హిమాలయాలను తమ కార్యక్షేత్రంగా దేవతలు ఎన్నుకొనుటకు చాలా కారణాలు ఉన్నాయి.

① చాలా ఎత్తు ప్రదేశము కావడం వలన అసురులు అక్కడకు వచ్చి ఆక్రమణ చేయడం కష్టం. ఈ విధంగా అసురులతో తరచూ యుద్ధం తప్పేది.

② అక్కడ వున్న అనేక గుహల్లో ఉష్ణోగ్రత సహజంగా భరించగలిగి సౌఖ్యంగా ఉండటం వలన, బాహ్య వాతావరణంతో సంబంధంలేకుండా అనేక వైజ్ఞానిక ఆధ్యాత్మిక పరిశోధనలు ఏకాంతంలో ఏకాగ్రతతో చేయడానికి వీలయ్యేది.

③ అక్కడ చనిపోయే స్థితిలో వున్నవారిని బ్రతికించగలిగే మృత సంజీవినీలాంటి వనౌషధులు దొరికేవి.

-- సోమలత ఇక్కడ ఎదిగేది.
చ్యవనుడులాంటి వృద్ధుని యువకుడుగా మార్చగలిగే "అష్టవర్గ" ఇక్కడ లభ్యమవుతుంది.

-- ఎక్కడా దొరకని విలువైన వన మూలికలకు ఇప్పటికీ హిమాలయాలు ఖజానా లాంటివి.

④ ఇక్కడ బంగారు గనులు ఉండేవి.

ఈ కారణాలు వలన హిమాలయ గుహలలో నివసించే ఋషులు అనేక సిద్ధులను సంపాదించగలిగేవారు.

శ్రీ మానవుడి శరీరం విశ్వం యొక్క సంక్షిప్త సంస్కరణ మాత్రమే.

-- ప్రకృతిలో బ్రహ్మాండంలో ఉన్న అన్ని శక్తులు
బీజరూపంలో ఈ స్థూల శరీరములో నిబిడీకృతమై వున్నాయి.

-- వాటిని వికసింపజేసి పుష్పించజేసే వాతావరణం హిమాలయాల్లో వుంది.

-- సిద్ధులన్నింటిని ఈ క్షేత్రంలో వుండి, సులభంగా అర్జించుకోవచ్చు.

అందువలన దేవతలే కాక, దేవ మానవులు, సిద్ధపురుషుల సముదాయం కూడా ఈ క్షేత్రంలో నివసిస్తూ ఉండేవారు.

మన పురాణ ఇతిహాసాలన్నీ ఋషులు తమ సాధన సంపత్తులన్నీ ఇక్కడ వుండే పొందారని తెలుపుతున్నాయి. ఆ లాభం అంతా మానవజాతికి, ముఖ్యంగా ఆర్యావర్త నివాసులకే లభ్యమయ్యేది.

అక్కడ వున్న సేద్యానికి పనికిరాని క్షేత్రాలను దేవతలు భగీరథుడి సాయంతో వ్యవస్థీకరించి గంగను స్వర్గం నుంచి క్రిందికి దింపి నీటి ఎద్దడి వలన వెనుకబడిన ప్రదేశమును అతులిత స్వర్ణ భాండారమైన ఆర్యావర్త క్షేత్రంగా మార్చారు.

❋ హిమాలయాలలోని ఈ స్వర్గకేంద్రంలో స్థూలశరీరమును, సూక్ష్మశరీరమును వికసింపచేసుకొని, ఇష్టానుసారము అతి దీర్ఘకాలము జీవించగలిగేవారు.

❋ సూక్ష్మ, కారణ శరీరాల సామర్థ్యము పెంచుకొనగలిగితే,
స్థూలశరీరము లేకపోయినా మనిషి అస్తిత్వం ఉంటుంది.

-- స్థూల శరీరానికి అనివార్యమయిన ఆకలి, దాహం, నిద్రలాంటివి అప్పుడు ఉండవు.

❋ దృష్టిగోచరముకాని సూక్ష్మ శరీర స్థిరత్వము, సామర్థ్యము స్థూలశరీరముతో పోలిస్తే చాలా ఎక్కువ.

-- చాలా గరిష్ట ప్రయోజనాలను సాధించడానికి స్థూల శరీరము కంటె,
సూక్ష్మ శరీరముతో ఏ విఘ్నాలు లేకుండా పూర్తి చేసుకొనవచ్చును.

-- చాలా కాలం పాటు ప్రయోగాలను కొనసాగించవచ్చును.

మామూలు మనుష్యుల క్రియాకలాపాలు స్థూల శరీరముతో పాటే ఆగిపోవును.
సూక్ష్మ శరీరధారుల కార్యక్రమాలు అనేక వేల సంవత్సరాలు కొనసాగించబడతాయి.

ఇది వరకే చెప్పినట్లు 17 వేల సంవత్సరముల హిమయుగము నాటి నుంచి అనేక ఋషులు, తమ సూక్ష్మ శరీరాలతో ఈ దివ్య క్షేత్రములో కొండ శిఖరాలలోని గుహలలో నివసిస్తూ సాధన చేయుచునే ఉన్నారు.

❃ సర్వ సాధారణముగా వ్యక్తులకు వారు కనిపించరు.

-- కానీ ఎవరికైనా వారి సహాయ సహకారాలు అందించవలసి వచ్చినప్పుడు, లేక తమ పరిచయము ఇవ్వవలసినప్పుడు శరీరమును స్థూలదృష్టికి కనిపించేటట్లు చేయగలరు.

❃ ఈ సిద్ధి వల్ల హిమాలయవాసులు, మహాత్ములు,
హిమయుగపు పూర్వ విజ్ఞానాన్ని, జ్ఞానాన్ని యథాతథంగా ఉంచగలిగినారు.

-- తమ తపశ్చర్యలను కొనసాగించటం ద్వారా ఇంకా సమర్థులయ్యారు.

ఈ ఋషి సముదాయముతో గురుదేవులు నాకు పరిచయము చేయించారు.

❃ వెనుకబడిన వాళ్ళను ముందుకు తీసుకొని వెళ్ళడం - పడినవాళ్ళకు చేయూత నివ్వడం, ఈ సిద్ధ పురుషుల యొక్క ముఖ్యమైన పనులు.

శ్రీ ఆధ్యాత్మికమార్గంలో నిజమైన అభిరుచి కలిగి ముందుకు పోదాం అనే తీవ్రవాంఛ గలవారికి అధ్యాపకులుగా, సంరక్షకులుగా తమ సంరక్షణలో తీర్చిదిద్దటం వీరి ముఖ్యమైన పని.

❃ ప్రపంచములోని తాత్కాలిక సమస్యల సమాధానము కొరకు
అవసరమైతే మానవ శరీరంతో అవతరిస్తారు.

-- లక్ష్యము పూర్తి అయిన వెంటనే శరీరాన్ని త్యజిస్తారు.

శ్రీ భగవంతుడు నిరాకారుడు.
ఆయన శరీరాన్ని ధరించలేడు.

-- ఒకచోట జన్మించవలసివస్తే,
వేరొక చోట తన ఉనికిని వెనుకకు తీసుకొనవలసి వస్తుంది.
అందువల్ల తన పనిని తన అంశధారులకు అప్పగిస్తాడు.

-- ఈ అంశావతారములే దేవాత్మలుగా, ఋషులుగా, అవతారాలుగా, మహా పురుషులుగా ఇవ్వబడిన బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉంటాయి.

ఈ పృథ్వి యొక్క ఆధ్యాత్మిక ధృవ కేంద్రము హిమాలయాలు.

శ్రీ ఒక విధంగా హిమాలయాలను
పరమాత్మ యొక్క విశేషశక్తి సంపన్నమైన సైనిక శిబిరము అనవచ్చును.

సూక్ష్మశరీరధారులు, అంశావతారులు, దేవాత్మలు, సిద్ధపురుషులు
ఈ క్షేత్రంలోనే నివసిస్తూ ఉంటారు.

- జీసస్ క్రైస్తు కూడా కొంతకాలము ఇచ్చటకు వచ్చియున్నారు.

ఇది ఉన్నతమయిన ఆధ్యాత్మిక స్థాయికి చేరుకున్న ఆత్మలకు శిక్షణ ఇచ్చే స్థానము.
వారికి అవసరమైన అస్త్రశస్త్రాలు కూడ ఇచ్చటనే లభ్యమవుతాయి.

- తన సాధనతో సిద్ధులు ఆర్జించుకొనలేని సత్పాత్రులకు వీరు అనంత శక్తి భాండాగారము నుండి అభీష్ట లక్ష్యసాధన కొరకు, లోకకళ్యాణం కొరకు అవసరమయిన అస్త్రశస్త్రాలను ప్రసాదిస్తారు.


-- వీటి ఆశ్చర్యజనకమైన ఫలితాలను చూచి దర్శకులు నివ్వెరపోతారు.

ఇదే హిమాలయాల వాస్తవిక స్వరూపము.

నిజంగా ఇది ఆధ్యాత్మిక ధృవ కేంద్రము.

11 వ అధ్యాయము

# రెండవ హిమాలయాల యాత్ర
# మధురకు ప్రస్థానము




※◈※◈※

ఋషుల హృదయ వేదన చూసి నా హృదయం ద్రవించిపోయింది.

※ భగవంతుడు నాకు ఏ మాత్రం సామర్థ్యం ఇచ్చినా
ఈ దేవ పురుషుల బాధను చూసి మౌనంగా ఉండలేను.

-- నా కన్నుల నుండి కూడా కన్నీరు కారటం మొదలైనది.

-- ఇంత సామర్థ్యం కలిగిన ఋషులు అసహాయులుగా
ఇంత దుఃఖితులై ఉన్నారు అన్న వ్యధ నన్ను చాలా బాధ పెట్టింది.

※ గురుదేవుల ఆత్మ, నా ఆత్మ కలిసి నడుస్తూ ఉన్నవి.
మేము ఇద్దరమూ ఒకరినొకరు చూసుకుంటున్నాం.

-- ఆయన ముఖంలోనూ విచారము అలముకుని ఉంది.

భగవంతుడా! ఎలాంటి రోజులు వచ్చాయి!

※◈※◈※

ఓం .......... ఓం .......... ఓం ..........

మొదటి పరీక్షకు హిమాలయాలకు పిలిచి పది సంవత్సరాలు గడచిపోయినవి. గురుదేవుల దర్శనము మాత్రము అవుతూ "అంతా సరిగానే ఉన్నది" అనే క్లుప్త వాక్యంతో సమాప్తమవుతూ ఉండేది.

అంతరాళములో మాత్రము ఆయన ఉనికి నిరంతరము ఉండేది.

✳ ఎప్పుడూ నేను ఒంటరిగా ఉన్నాను అనే భావన రాలేదు.
గురుదేవులు నేను కలిసిపోయే ఉన్నాము అనే ఆలోచన నిరంతరము ఉండేది.

ఇలా 10 సంవత్సరాలు గడచిపోయినవి.
స్వాతంత్ర్య సంగ్రామము జరుగుచునే యున్నది.

ఆ సమయంలో ఋతువు అనుకూలంగా ఉన్నది. కనుక హిమాలయాలకు రమ్మని మరల ఆజ్ఞ అయినది. రెండవ రోజుననే నేను బయలుదేరుటకు సన్నాహాలు మొదలు పెట్టినాను.

✳ ఆదేశమును ఉపేక్షించుట కాని,
ఆలస్యము చేయుట కాని నాకు అసంభవము.

కుటుంబ సభ్యులకు వెళ్తున్నాను అని తెలిపి బ్రాహ్మీ ముహూర్తంలో బయలుదేరినాను.
అప్పటికి కూడ ఉత్తర కాశీ వరకే దారి వేయబడి యున్నది. ముందుకు దారి వేస్తున్నారు.

తెలిసినదారి, మొదటిసారంత చల్లని ఋతువు కూడా కాదు. దారి పొడవునా వెళ్తూ వస్తూ ఉండే యాత్రీకులు తగులుతూనే ఉన్నారు. దారిలోని ధర్మశాలలందు కొంత మంది బసచేసి ఉన్నారు.

ఈసారి దారిలో ఏ కష్టము అనిపించలేదు. సామానులు కూడ ఎక్కువ తీసుకొని రాలేదు. ఇంటి వద్ద ఉన్న సౌఖ్యాలు లేవు కాని, భరించలేని కష్టాలు లేవు.

✳ క్రిందటిసారి ఎదుర్కొన్న 3 పరీక్షలలో ఈసారి ఒక్కటి కూడా ఎదురవలేదు.

-- ఒకే పరీక్ష మళ్ళీ మళ్ళీ తీసుకొనవలసిన అవసరం లేదు అనుకున్నారేమో గురుదేవులు.

గంగోత్రి వరకు ఎవరిని దారి అడగవలసిన అవసరము లేకపోయింది.

గంగోత్రి నుండి గోముఖం వరకు 14 మైళ్ళ దారి మంచు కరుగుట వలన ప్రతి సంవత్సరము మారిపోతూ ఉంటుంది. కొండ రాళ్ళు విరిగి పడుతూ ఉంటాయి. చిన్న చిన్న సెలయేరులకు రాళ్ళు అడ్డుపడుట వల్ల తమ దారిని మార్చుకుంటూ ఉంటాయి. అందువల్ల ప్రతి సంవత్సరము అక్కడ ఉన్నవాళ్ళను అడిగి, లేక ఉహతో దారిని వెతుకుతూ వెళ్ళాలి.

ఈ విధంగా గోముఖం చేరుకున్నాను.

అచ్చట నుండి ముందుకు గురుదేవుల సందేశవాహకుడితో కలసి వెళ్ళాలి.

అతను కూడ సూక్ష్మ శరీరధారియే. ఛాయాపురుషుడు (లేక) వీరభద్ర స్థితిలో ఉన్నవాడు. గురుదేవులు అనేక రకాల పనులకు అతనిని నియోగించేవారు.

నేను హిమాలయాలకు వెళ్ళిన ప్రతీసారీ గోముఖం నుండి నందనవనము, ఇంకా పై ప్రదేశాలకు తీసుకుని వెళ్ళి గోముఖానికి చేర్చే బాధ్యత అతనిదే.

అతని సాయము వలన క్షేమంగా, సులభంగా, తొందరగా గమ్యస్థానమునకు చేరుకున్నాను.

✳ దారి పొడుగునా మేమిద్దరం మౌనంగా ఉన్నాము.

నందనవనం చేరగానే గురుదేవుల సూక్ష్మ శరీరము ప్రత్యక్షంగా నా ముందు ఉంది. ఆయనను చూడగానే భావావేశం తట్టుకోలేక నా కళ్ళు వర్షించటం మొదలు పెట్టాయి. పెదవులు అదరసాగాయి.

✳ నా శరీరము నుండి వేరైన అతి ముఖ్యమైన భాగం తిరిగి పొందటం వలన
అసంపూర్ణంగా ఉన్న నేను పూర్ణత్వం పొందాను అనిపించింది.

ఆయన వాత్సల్యంతో నా శిరస్సున తన అమృత హస్తం ఉంచుటయే ఆయనకు నా మీద ఉన్న ప్రగాఢ ప్రేమను తెలిపింది.

నమస్కరించుట, ఆశీర్వదించుట అనే శిష్టాచారాలు ఈ విధంగా పూర్తి అయ్యాయి.

సంకేతరూపంలో ఋషులు మార్గదర్శకులు అవుతారని సూచించారు.

నా హృదయం పులకించింది.

హిమాలయాలలో ఏ క్షేత్రమైతే స్వర్గంగా నేను వర్ణించానో, సత్యయుగ పురుషులు అచ్చట సూక్ష్మశరీరాలతో నివసిస్తున్నారు. వారు హిమాలయాలలో తమకు అనువైనచోట స్థావరం ఏర్పరచుకొన్నారు.

✳ శారీరక అవసరాలకు వారికి నివాస స్థానము అక్కర లేకపోయినా
పరస్పరం అందరూ కలుసుకోవడానికి గుహలను తమ స్థానాలుగా నిర్ధారించుకున్నారు.

మొదటి యాత్రలో నేను వారికి నమస్కరించగలిగాను.

రెండవయాత్రలో గురుదేవులు నన్ను వారితో వేరు వేరుగా కలవటానికి తీసుకువెళ్ళారు.

మొదటిసారి వారి ఆశీర్వాదము పరోక్షంగా లభిస్తే ఈసారి వారి సందేశాలను విన్నాను.

చూడటానికి వారు ప్రకాశపుంజాలుగా కనిపిస్తారు.

✳ కానీ నా సూక్ష్మశరీరం పటిష్టం అవటం వలన
వారి సత్యయుగపు శరీరాకృతులు స్పష్టంగా కనిపించాయి.

శ్రీ ప్రజలు ఋషుల శరీరాకృతుల గురించి ఎలా ఊహిస్తారో, అలాగే ఉన్నారు.

శిష్టాచారాలను పాటించాను. వారి చరణాలను నా శిరస్సుతో స్పృశించాను.
వారు తమ చేతులతో నా శిరస్సును స్పృశించగానే నా శరీరమంతా పులకించి రోమాంచితమైనది.
మనసులో ఆనంద తరంగాలు వెల్లివిరిశాయి.

వారు అందరూ పరావాణిలో ఇలా సంభాషించారు.

"మా స్థూలశరీరాలు ఇది వరకు ఉన్న స్థలాల దుర్దశను దివ్యదృష్టితో చూస్తే చాలా కష్టంగా ఉంది. గంగోత్రి నుండి హరిద్వార్ వరకు ఋషి క్షేత్రంగా ఉండేది. అచ్చట ఏకాంతంగా తపస్సు చేసు కుంటూ ఉండేవారము.

"ఉత్తరకాశీలో జమదగ్ని గురుకులం ఉండేది. చిన్న చిన్న ప్రదేశాలలో ఋషుల ఆశ్రమాలు వ్యాపించి యుండేవి. ఋషులంతా తమ తమ వాటా ప్రకారము పరిశోధనలు చేస్తూ తపస్సు చేస్తూ ఉండేవారు.

దేవతలందరూ ఇప్పుడు మేము నివశిస్తున్న ప్రదేశాలలో ఉండేవారు. హిమయుగము తరవాత స్థానాలు మారి, కార్యక్రమాలు నశించి వాటి అవశేషాలు ఇప్పుడు గుర్తుగా మాత్రమే ఉన్నాయి."

"ఉత్తర ఖండములో దేవతల మందిరాలు నిర్మింపబడినాయి.
వాటి మీద దాన ధర్మాలతో పురోహితులు బ్రతుకుతున్నారు.

☼ కానీ ఆ ప్రదేశములో ఋషి ఎవరు? ఏమి చేసేవారు?
వీటి గురించి చెప్పే నాథుడే లేడు.

-- ఒక విధంగా మా దృష్టిలో ఋషి పరంపర లోపించింది."

నేను కలుసుకున్న ఋషులంతా ఇదే విధంగా మాట్లాడారు.
వీడ్కోలు ఇస్తున్నప్పుడు వారి కళ్ళల్లో నీరు ఉబికింది.
వారి మనస్సు వ్యథతో బరువెక్కింది.

కానీ నేను ఏమి చెప్పగలను?
అంత మంది ఋషులు కలిసి మోసే భారాన్ని మోయగలిగే సామర్థ్యం నాకు లేదుకదా!

కానీ వారి హృదయ వేదన చూసి నా హృదయం ద్రవించిపోయింది.

☼ భగవంతుడు నాకు ఏ మాత్రం సామర్థ్యం ఇచ్చినా
ఈ దేవ పురుషుల బాధను చూసి మౌనంగా ఉండలేను.

-- నా కన్నుల నుండి కూడా కన్నీరు కారటం మొదలైనది.

-- ఇంత సామర్థ్యం కలిగిన ఋషులు అసహాయులుగా
ఇంత దుఃఖితులై ఉన్నారు అన్న వ్యథ నన్ను చాలా బాధ పెట్టింది.

☼ గురుదేవుల ఆత్మ, నా ఆత్మ కలిసి నడుస్తూ ఉన్నవి.
మేము ఇద్దరమూ ఒకరినొకరు చూసుకుంటున్నాం.

-- ఆయన ముఖంలోనూ విచారము అలముకుని ఉంది.

భగవంతుడా!
ఎలాంటి రోజులు వచ్చాయి!

☼ ఒక్క ఋషికి కూడా ఉత్తరాధికారులు లేరే!
ఋషి ప్రవృత్తులలో ఒక్కటి కూడా సజీవంగా లేదే!

కోట్ల సంఖ్యలో బ్రాహ్మణులు ఉన్నారు.
లక్షల సంఖ్యలో సాధువులు ఉన్నారు.

☼ వారిలో ఒక పది మంది అయినా దీక్షాపరులు ఉంటే,
గాంధీ, బుద్ధుడు లాంటివారు చేసిన పనులను ఎన్నో సాధించేవారు కదా!

కానీ, ఇప్పుడు ఏమౌతుంది?
ఎవరు చేయాలి? ఎవరి మీద ఆధారపడాలి?

రాజకుమారి కన్నీళ్ళతో "వేదాలను ఎవరు ఉద్ధరిస్తారు?" అనే ప్రశ్నకు కుమారిల భట్టు "ఈ కుమారిలుడు భూమి మీద ఉన్నాడు. వ్యథ చెందకు" అని జవాబిచ్చాడు.

☼ అప్పుడు కుమారిలభట్టు జీవించియున్నాడు. చెప్పింది చేసి చూపాడు.

ఇవ్వాళ బ్రాహ్మణులు లేరు, సాధువులు లేరు,
ఋషుల ప్రసక్తి లేనే లేదు.

☼ ఛద్మ వేషధారులు, చిత్ర విచిత్ర వేషధారులు ప్రజలను మోసగిస్తూ అటూ ఇటూ తిరుగుతున్నారు.

తిరిగి నా గుహకు వచ్చినప్పటి నుండి నా మనస్సులో పై ఆలోచనలు అనేక రూపాలలో మెదులుతూనే ఉన్నవి.

నా మనస్సులోని వ్యథని గమనించి గురుదేవులు ఇలా అన్నారు, "నేను నిన్ను మరల అక్కడకి తీసుకుని వెళతాను. ఋషి పరంపర బీజారోపణ నేను చేస్తాను. దానిని మెలకెత్తించి మహావృక్షంగా మార్చే బాధ్యత మీది. అలా జరగకపోతే కనీసం ప్రయత్నమైనా చేశామనే తృప్తి ఉంటుందికదా! అని వారికి చెప్పు.

"అంతేకాక దానికి కావలసిన ప్రణాళికను ఎప్పుడు ఆరంభించాలి? అని అడుగు.

"నా శాయశక్తులా ప్రయత్నిస్తాను, మీ అనుగ్రహ ఆశీర్వాదాలు ఉంటే ఈ ఎడారిలోనే త్వరలో పచ్చని చెట్లు పల్లవిస్తాయి అని భక్తితో అడుగు" అన్నారు.

☼ గురుదేవులు ఆదేశిస్తే నేను మంటల్లో అయినా కాలిపోతాను.

జరగవలసింది జరుగుతుంది.

-- ప్రతిజ్ఞ చేసి దానిని ప్రాణం పోయేవరకు పాటించగలనుకదా!

అనే ఆలోచనలు నా మనస్సులో ఉత్పన్నమైతే గురుదేవులు దానిని స్పష్టం చేశారు.
వారి ముఖ కమలము వికసించటం నేను చూశాను.

తిరిగి వచ్చిన మమ్మల్ని చూసి వారందరూ ఆనందించారు. ఆశ్చర్యపోయారు.

నేను నమస్కరించి శిరస్సు వంచుకుని మంత్రముగ్ధునివలె నిలబడియున్నాను.
గురుదేవులు నా మనస్సులోని కోరికను వారికి పరావాణిలో వివరించారు,

"ఇతడు నిర్జీవుడు కాడు, చెప్పింది చేస్తాడు!

"మీరు వదిలిపెట్టిన కార్యాలను తిరిగి ఎలా మొదలుపెట్టాలో, ఆ క్రొత్త బీజారోపణ కార్యక్రమాన్ని తెలిపి, దానికి కావలసిన ఎరువు, నీరు మనం ఇస్తే ఇతని ప్రయత్నము వ్యర్థం అవదు" అన్నారు.

తర్వాత గాయత్రీ పురశ్చరణానంతరం మధురలో జరిగే సహస్రకుండీ గాయత్రీ యజ్ఞానికి వారందరిని సూక్ష్మశరీరాలతో రమ్మని ఆహ్వానించి ఇలా అన్నారు,

☼ "ఇతడు కోతే, కానీ హనుమంతుడు!

ఎలుగుబంటే, కానీ జాంబవంతుడు!

గ్రద్దే, కానీ జటాయువు!

"మీరు ఇతనికి ఆదేశాలు ఇవ్వండి. ఇది వరకు ధ్వంసమైనవన్నీ మరల నిర్మించబడతాయి. అంకుర రూపములో ఉన్నవి మహావృక్షాలౌతాయి.

☼ "క్రిందటి మూడు జన్మలుగా తనకిచ్చిన పనిని సక్రమంగా పూర్తి చేయగలిగిన వాడు ఉండగా మనం నిరాశ పడటం ఎందుకు?"

చర్చ మేము ఒకరితో మొదలెట్టాం. కానీ ఆహ్వానము అందరికీ అందటానికి క్షణము కూడా పట్టలేదు. నిరాశ స్థానంలో ఆశ వ్యాపించింది.

భవిష్యత్ కార్యకలపాల గురించి ఆలోచనలు మొదలుపెట్టారు.

ఇంత వరకు వారు వేరు వేరుగా చేసే కార్యక్రమాలు అన్నింటినీ ఒక చోట విత్తన రూపంలో నాటి, అవి కొంచెం ఎదిగాక ఒక క్రమంగా నాటితే, అవి తొందరలోనే ఒక వ్యవస్థిత ఉద్యానవనంగా రూపొందుతుందని వారు నిర్ణయించారు.

❊ అదే శాంతికుంజ స్థాపనకు నాంది.

-- దీనిని నేను మధురలో నిర్ధారించబడిన కార్యాలను పూర్తి చేసిన తర్వాత చేయవలసియున్నది.

గాయత్రీనగరము, "బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్" నిర్మాణము కూడా విపులముగా తెలియ జేశారు. వారు చెప్పే ప్రతీ అక్షరాన్ని నా హృదయకుహరంలో శాశ్వతంగా ముద్రించుకున్నాను.

24 లక్షల పురశ్చరణలు పూర్తికాగానే ఈ కార్యక్రమాన్ని అమలుచేయడానికి కావలసిన నమూనాలను (బ్లూ ప్రింట్) నిర్మించుకుంటాను అని నేను అచ్చటే నిశ్చయించుకున్నాను.

❊ గురుదేవుల అండ (సంరక్షణ) ఉన్నాక సత్ఫలితాలు కలుగకపోవుట ఏమిటి? అనుకున్నాను.

ఇంకొక రోజు అక్కడే ఉన్నాను. గురుదేవులు పూర్ణాహుతి ఎలా చెయ్యాలో వివరించారు. తర్వాత ఇలా అన్నారు,

❊ "క్రిందటి సంవత్సరాలలో జరుగుతున్నదంతా నేను సూక్ష్మంగా గమనిస్తూ,
ఎచ్చటెచ్చట సరిగా లేదో, అచ్చట సవరిస్తూ వచ్చాను.

"ఇక ముందు ఏమి చేయాలో చెప్పడానికే నిన్ను పిలిపించాను.
పురశ్చరణలు తొందర్లోనే పూర్తి అవుతాయి. మిగిలిన భాగము మధురలోనే పూర్తిచేయి.

"నీ జీవితపు తృతీయ చరణము మధుర నుండే ఆరంభమవుతుంది. ప్రయాగ తరువాత మధుర దేశానికి మధ్య కేంద్రము. రాకపోకలకు కూడా అనువుగా ఉంటుంది.

స్వరాజ్యము రావడంతో నీ రాజకీయ బాధ్యత పూర్తి అవుతుంది. రాజకీయ, ఆర్థిక మార్పులను, దానికి సంబంధించిన పనులను ప్రభుత్వం చూసుకుంటుంది.

❊ కానీ, ఇంకా 3 పనులు చేయవలసి యున్నది.
వాటిని ధర్మ తంత్రము వల్లనే నెరవేర్చవలసి ఉంటుంది.

-- అప్పటికిగానీ స్వాతంత్ర్యమునకు పరిపక్వత రాదు.

శ్రీ భారతదేశములో శూరులు లేక పరాధీనము కాలేదు.
అంతర్గత దౌర్బల్యాలు పతనము వైపు నెట్టినాయి.

-- ఇతరులు ఆ పరిస్థితులను, బలహీనతలను ఉపయోగించుకున్నారు.

❊ నైతిక, భౌతిక, సామాజిక మార్పులను తీసుకుని రావాలి.

దానికి తగిన వ్యక్తులను సమీకరించుకోవటానికి, అందుకు సంబంధించిన ఆలోచనలను ఇప్పటి నుండే వ్యక్త పర్చాలి.

అందువలన నీవు పల్లెటూరు వదలి మధుర వెళ్ళుటకు సన్నాహాలు మొదలెట్టు.

☀ అచ్చట ఒక చిన్న ఇల్లు తీసుకుని మాసపత్రిక ప్రారంభించు.

పత్రికతో పాటు పైన చెప్పిన మూడు రకాల మార్పులను సాధించుటకు అవసరమయ్యే ప్రచురణలు కొనసాగించు.

కొన్ని రోజుల తర్వాత మధురకు అతి దగ్గరలో ఉన్న దూర్వాస ముని తపస్థలంలో గాయత్రీ మందిర నిర్మాణము చేయవలసి యున్నది. అచ్చట నీకు సహకరించి పనిచేసేవారు రావడానికి, ఉండుటకు నివసించుటకు ఏర్పాట్లు చేయి.

ఈ లోపల 24 మహా పురశ్చరణలు పూర్తి అయినాక పూర్ణాహుతిగా ఒక మహా యజ్ఞం నిర్వర్తించాలి. అనుష్ఠానములలో జపము తరువాత యజ్ఞము చేసే ఆనవాయితీ ఉన్నది. నీ 24 లక్షల 24 అనుష్ఠానములు పూర్తి కాబోతున్నాయి.

☀ వెయ్యిమంది మంత్రవేత్తల ద్వారా 24 లక్షల ఆహుతులతో యజ్ఞము నిర్వహించు.
దీని వలన ఒక పెద్ద సంస్థ నిర్మితమౌతుంది.

-- ఈ ధర్మవేదిక ఆధారంగా జన జాగృతి కార్యక్రమాలు మొదలు పెట్టవచ్చును.

అనుష్ఠాన పరిసమాప్తి మొదటి చరణము.

☀ తర్వాత 25 సంవత్సరాలు ఈ బాధ్యత నిర్వహించాక
సప్త సరోవర్, హరిద్వారము వెళ్ళవలసి ఉంటుంది.

అక్కడ ఉండి నీవు ఈనాడు ఋషులు సమ్మతించిన, ప్రజలు విస్మరించిన అచారాలను మరల జాగృతం చేసే పనులు ప్రారంభించవలసి వస్తుంది.

మధురలో వుండగా చేయవలసిన కార్యక్రమాలను ఆది నుండి తుది వరకు విస్తారంగా వివరించారు. ఈ మధ్య కాలంలోనే అర్షసాహిత్య అనువాదం, ప్రచురణ, ప్రచారం, గాయత్రీ పరివార సంఘటనము, వారికి అప్పగించవలసిన కార్యక్రమాలను సూచనప్రాయంగా తెల్పినారు.

ఆయన ఇచ్చిన ఆదేశాలను పాటించుటలో ఏ విధమైన లోపము రానివ్వనని గురుదేవులకు మొదటి హిమాలయ యాత్రలో ఇచ్చినట్లే, ఈసారి కూడా మాట ఇచ్చాను.

కానీ నాకు ఇంత విశాలమైన సంస్థను నడపటానికి జనశక్తి, ధనశక్తి ఎలా సమకూరతాయనే సందేహము మనస్సులో ఉంది.

☺ మనస్సును చదవగలిగిన గురుదేవులు నవ్వారు.

"సాధనాలు ఎలా సమకూరుతాయి అని చింతించవద్దు.

ॐ నీ దగ్గర ఉన్నవి నాటు.

అదే ఫలించి 100 రెట్లు పెరిగి వస్తుంది.

-- ఇలా నీకు ఇవ్వబడిన కార్యక్రమాలన్నీ పూర్తి చేయగలుగుతావు."

నా వద్ద ఉన్నది ఏమిటి? దానిని ఎలాగా ఎక్కడ ఎప్పుడు నాటవలసివున్నదో, అది ఎలా ఫలిస్తుందో గురుదేవులు వివరంగా చెప్పారు. ఆయన చెప్పినదంతా నేను పొల్లు పోకుండా గుర్తుంచుకున్నాను.

ॐ మరచే ప్రసక్తి లేనేలేదుకదా!

-- సేనాపతి ఆదేశాలను సైనికులు ఎలా మరుస్తారు?

-- నాకు కూడా ఆయన అజ్ఞలను ఉపేక్షించే ప్రసక్తి లేనేలేదు.

మాట్లాడవలసినది పూర్తి అయినది. ఈసారి హిమాలయాల్లో 6 నెలలు వుండమని ఆదేశించారు. ఎక్కడ ఉండాలో అక్కడ అంతా అమర్చివుంటారు గురుదేవులు.

గురుదేవుల వీరభద్రుడు నన్ను గోముఖానికి చేర్చాడు.

అక్కడ నుండే నాకు నిర్ధారించిన ప్రదేశానికి వెళ్ళి ఆరు నెలల సాధన పూర్తి చేశాను.

ఇంటికి తిరిగి వచ్చినప్పుడు నా ఆరోగ్యము మొదటి కంటే చాలా బాగుపడింది. మొహంలో ఇది వరకు లేని కాంతి వచ్చింది. చూసిన వాళ్ళంతా "హిమాలయంలో నీకు చాలా సౌకర్యంగా ఉన్నట్టున్నదే! వెళ్ళినప్పుడల్లా ఆరోగ్యాన్ని పెంచుకుని వస్తున్నావు" అని అన్నారు. నేను నవ్వి ఊరుకున్నాను.

ఒకసారి మధురకు వెళ్ళి అంతా చూచి వచ్చాను. అక్కడ అంతా నాకు క్రొత్త. ఒక ప్రచురణ సంస్థను స్థాపించడానికి చిన్న ఇల్లు తీసుకుందామని అనుకున్నాను.

ఆ రోజులలో అద్దెకు ఇల్లు దొరకడం చాలా కష్టం. ఎంత వెదికినా కావలసిన హంగులున్న ఇల్లు దొరకలేదు. వెతుకుతూ ఒకరోజు ఘియమండి ప్రాంతానికి వెళ్ళాను. చాలా రోజులుగా ఖాళీగా ఉన్న ఒక ఇల్లు దొరికింది. ఇంటి యజమాని ఒక ముసలిది. అద్దె నెలకు 15 రూపాయలు అని తాళం చెవి చేతికి ఇచ్చింది.

చిన్నవి, పెద్దవి కలిపి 15 గదులు వున్నవి. గదికి రూపాయి చొప్పున అద్దె ఎక్కువ కాదు. కానీ శిథిలావస్థలో వున్నది. కానీ నా పనికి ఎలాగో సరిపెట్టుకోవచ్చును. ఒక నెల అద్దె 15 రూపాయలు అడ్వాన్సుగా ఇచ్చాను. ఆమె చాలా ఆనందించింది.

పల్లెటూరు నుండి సామాను తెచ్చుకొని, భార్యాపిల్లలతో ఆ ఇంటిలో దిగాను.

చుట్టుప్రక్కల వున్నవారు చెవులు కొరుక్కోవడం మొదలుపెట్టినారు. మేము అక్కడ వుండటం చాలా ఆశ్చర్యకరమైన విషయం లాగా ప్రవర్తించేవారు.

అడిగితే వారు ఇలా అన్నారు. "ఇది దెయ్యాలకొంప. ఇక్కడ చేరినవారు బ్రతికి బయటపడ లేదు. ఎందరో వచ్చి ధనమును, ప్రాణాలను నష్టపోయారు. మీరు ఈ ఊరికి క్రొత్తగా వచ్చారు కనుక మోసపోయారు. లేకపోతే 3 అంతస్థులు 15 గదులు వున్న ఇల్లు సంవత్సరాల తరబడి ఇలా ఖాళీగా వుండదు గదా! మీరు అంతా తెలిసే వుంటున్నారు. జాగ్రత్తగా ఉండండి. లేకపోతే నష్టపోతారు."

ఇల్లు మారుద్దామంటే ఇంత చౌకలో, అన్ని విధాల అనుకూలమైన ఇల్లు ఎక్కడా దొరకలేదు. అక్కడే వుందామని నిశ్చయించాను.

అది దయ్యాల కొంప అనేది మాత్రం సత్యం. రాత్రి అంతా విపరీతమైన చప్పుళ్ళు వినిపించేవి. గట్టిగా నవ్వినట్లు, ఏడ్చినట్లు, దెబ్బలాటలు వినిపించేవి.

ఇంటికి కరెంటు లేదు. అందువలన లాంతరు తీసుకుని పైకి వెళ్ళాను. కొన్ని స్త్రీ పురుష అకృతులు ముందు వెనుకను పెరిగెడుతూ కనిపించాయి. కానీ వారు మాకు ఏ విధమైన హానీ కలిగించ లేదు. ఇలా పది రోజులు గడిచాయి.

☹ ఒకరోజు రాత్రి ఒంటి గంటకు లాంతరు తీసుకుని పైకి వెళ్లాను.

పారిపోతున్న వారిని ఆగమన్నాను, ఆగిపోయారు. నేను వారితో ఇలా అన్నాను. "మీరు చాలా రోజులుగా ఈ ఇంటిలో వున్నారు. మనము ఒక రాజీకి వద్దాము. పై 7 గదులలో మీరు వుండండి, క్రింది 8 గదులలో మేము వుంటాము. మీకు కష్టం వద్దు, మాకు బాధ వుండదు."

వారు నిల్చున్నారు కానీ ఏ జవాబు చెప్పలేదు.

రెండవ రోజు నుండే మార్పు వచ్చింది.

మా తరపున రాజీని పాటించాము. పైకి ఎవరమూ వెళ్ళేవారము కాదు. ఎప్పుడో ఎవరో కదుల్తున్న చప్పుడు తప్ప మా పిల్లలు భయపడి, మా నిద్ర భంగం అయ్యే సంఘటనలు మరి జరగలేదు.

☼ అఖండజ్యోతి పత్రిక ప్రచురణ ఇక్కడ నుండే మొదలుపెట్టాను.

-- పరిజనులకు ఉత్తర ప్రత్యుత్తరాలు ఇక్కడ నుండే ఆరంభించబడినాయి.

-- మొదటి సంవత్సరములోనే 2000 మంది చందాదారులు చేరినారు.

-- వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి చర్చలకు పిలుస్తూ వుండేవాడిని.

☼ ప్రతీ రోజు వేకువ జామున రెండు గంటలు నడుస్తూ వుండేవాడిని.

-- నడుస్తూ 2 గంటలు స్వాధ్యాయము పూర్తి చేసేవాడిని.

❋ చిన్న పూజామందిరంలోనే అనుష్ఠాన కార్యక్రమము చేసుకునేవాడిని.

కాంగ్రెస్ పనికి బదులుగా వ్రాత కార్యక్రమానికి ప్రాముఖ్యత పెరిగింది. అఖండ జ్యోతి పత్రిక, ఆర్ష సాహిత్యం అనువదించి ప్రచురించడం, ధర్మవేదికను ఆధారము చేసుకుని లోకరక్షణ కార్యక్రమాలను తెలిపే పుస్తకాలు ప్రచురణ చేసేవాడిని.

❋ పత్రికను హేండ్‌ప్రెస్‌లో నేనే ముద్రించేవాడను.
మిగతా సాహిత్యాన్ని ఇతర ప్రెస్‌లో ముద్రించుకునేవాడిని.

మెల్లిగా ప్రచురణ కార్యక్రమాలు ఒక దారిలో పడ్డాయి.

కాని మనస్సులో చింత ఉండనే ఉన్నది. ముందు ముందు మధురలో వుండి ప్రచురణ వ్యవస్థని అభివృద్ధి పరచడం ఎలా? ప్రెస్ మొదలుపెట్టాలి!

గాయత్రీ తపోభూమి నిర్మించాలి, మహాభారతకాలం తరువాత జరుగని విశాల యజ్ఞ కార్యాన్ని నిర్వర్తించాలి.

దీనికి ధనశక్తి ఎలా సమకూర్చు కోవాలి? అనేది సమస్య అయింది.

దీనికి గురుదేవుల "నాటు - కోసుకో" కళ్ళ ముందు మెదులుతూనే ఉంది.

దీనిని సమాజం అనే పొలంలో నాటి ఫలితాలను పొందగలగాలి.

❋ నిజమైన అపరిగ్రహ బ్రాహ్మణునిగా రూపొందాలి.

దానికి కావలసిన కార్యక్రమాలు ఏర్పర్చుకోవటం మొదలుపెట్టాను.



12 వ అధ్యాయము

# మధురలో కొన్ని రహస్యమయ ప్రసంగాలు



❋✣❋✣❋

❋ ధైర్యం కోల్పోతున్న నన్ను చూచి గురుదేవులు పరోక్షంగా కళ్ళాలను తన చేతిలోకి తీసుకున్నారు.

-- నా శరీరాన్ని వుపయోగించుకుని తోలు బొమ్మల నాడించే వారిలా గురుదేవులు అన్ని పనులూ స్వయంగా నా ద్వారా చేయించారు.

-- నేను చేయవలసినదల్లా ఆయన సంకేతము ప్రకారం నడవటం మాత్రమే.

మధురలో గాయత్రీ తపోభూమి భవనాలు, ముద్రణాలయము, అతిథి సత్కార భవనాలు చూచి, సామాన్యుడిగా కనిపించే వ్యక్తి ఇంత ఎలాగ చేయగలిగాడా అని? అందరూ ఆశ్చర్యపోతారు.

❋ దీని ఘనత అంతా నా వెనుక వున్న దివ్యశక్తులదే!

అర్జునుని రథానికి భగవంతుడే సారథిగా ఉన్నాడు. గెలుపు ఆయనది.

అయినా ప్రతిష్ఠ అర్జునునకు వచ్చింది. రాజ్యాధికారులు పాండవులు అయ్యారు.

❋ పాండవులు పరాక్రమమే దీనికి కారణం అయితే ద్రౌపదికి వస్త్రాపహరణం ఎందుకు జరుగుతుంది? అడవులలో కష్టాలు పడుతూ ఎందుకు ఉండేవారు?

❋✣❋✣❋

ఓం ........... ఓం ........... ఓం ...........

హిమాలయాలలో గురుదేవులు మథురలో నుండి చేయమన్న కార్యాలను నా శక్తి వలన పూర్తిచేయుట చాలా కష్టమనిపించింది.

సాధనాలు లేవు. తోడు లేదు. అనుభవం లేదు. కౌశలం లేదు.

ఇంత పెద్ద విశాలమైన క్రియా కలాపాలను ఎలా చేయగలను?

- ధైర్యం కోల్పోతున్న నన్ను చూచి గురుదేవులు పరోక్షంగా కళ్ళాలను తన చేతిలోకి తీసుకున్నారు.
- -- నా శరీరాన్ని వుపయోగించుకుని తోలు బొమ్మల నాడించే వారిలా గురుదేవులు అన్ని పనులూ స్వయంగా నా ద్వారా చేయించారు.
- -- నేను చేయవలసినదల్లా ఆయన సంకేతము ప్రకారం నడవటం మాత్రమే.

నాలుగు గంటలు రోజుకు వ్రాయడానికి నిర్ణయించబడినది.

4 వేదాలు, 108 ఉపనిషత్తులు, 6 దర్శనాలు, 24 స్మృతులు మొదలగు ఆర్ష గ్రంథాలు అనువదించడం చాలా కష్టమైన పని. దీనికంతటికి నా పెన్ను, వ్రేళ్లు ఉపయోగింపబడినాయి.

- ఆదృశ్యశక్తి యేదో చెపుతూ వ్రాయిస్తూ వుండేది.
  లేకపోతే ఇంత కష్టమైన పని, ఇంత త్వరగా పూర్తి అయ్యేది కాదు.

పురాణాలు వ్యాసుడు చెప్తే వినాయకుడు వ్రాసినట్టు అయ్యింది.

ఆ తర్వాత ధర్మవేదికను ఆధారం చేసుకొని లోకశిక్షణకు ఉపయోగపడే వందల కొలది పుస్తకాలను నేను స్వశక్తితో ఎంత వ్రాయగలను? ఈ రచనా కార్యక్రమము ఆ రోజు నుండీ ఈ రోజు వరకు ఆగలేదు. నిరంతరము కొనసాగుతూనే వుంది.

ప్రచురణకు ఒక ప్రింటింగ్ ప్రెస్ కావలసి వచ్చింది.

నా స్వంత శక్తితో ఏదో విధంగా ఒక హేండ్ ప్రెస్ సంపాదించగలిగాను.

- ఈ నా బాలక్రీడను చూసి నాచే పని చేయించుకునేవారు నవ్వారు.

క్రమక్రమంగా ఆ ప్రెస్ ఇప్పుడు ఆటోమేటిక్ ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్ అయింది.

ప్రచురించిన సాహిత్యం ఖరీదు లక్షలు దాటాయి.

అఖండజ్యోతి పత్రికకు నా సామర్థ్యంతో రెండు వేల మంది చందాదారులను చేర్పించగల్గాను.

- ఆ తర్వాత మార్గదర్శకులు కలుగజేసుకుంటే, అది పెరుగుతూ ప్రస్తుతం ఒకటిన్నర లక్షలు అయింది. అది ఇంకా పది రెట్లు అవుతుందని అంచనా.

యుగనిర్మాణ యోజన (హిందీ), యుగశక్తి గాయత్రి (గుజరాతి), యుగశక్తి (ఒరియా) వీటన్నిటికీ కలిపి చందాదారుల సంఖ్య లక్షలు దాటింది.

❋ ఒక వ్యక్తి ద్వారా వ్రాసిన వ్యాసములు ఇంత ఎక్కువ సంఖ్యలో ఉండడం,
ప్రకటనలు లేకుండా, ఇన్నాళ్ళు నష్టము లేకుండా ఒక పత్రిక నడపటం
ప్రపంచ చరిత్రలో ఎక్కడా కనబడదు.

❋ గాయత్రీ పరివార సంఘటన కొరకు పురశ్చరణలు సమాప్తమైనాక,

-- మధురలోనే జరిగిన సహస్రకుండీ పూర్ణాహుతి మహాయజ్ఞం మహాభారత కాలము తరువాత మళ్ళీ ఈనాడే జరిగింది అంటే అతిశయోక్తి కాదు.

ఒక లక్షమంది నిష్ఠాగరిష్ఠులయిన గాయత్రీ ఉపాసకులు దేశం నలుమూలల నుండి ఆహ్వానించబడినారు. వారందరూ ధర్మవేదిక ఆధారంగా లోకశిక్షణ కార్యక్రమాలను తమ చేతిలోనికి తీసుకున్నారు.

❋ చూస్తూ చూస్తూనే దేశంలో ఉన్న అన్ని ధార్మిక సముదాయాల కంటే చాలా ఎక్కువ సంఖ్య వున్న "గాయత్రీ పరివారం" ఏర్పడింది.

❋ వీరందరితో నా పూర్వ పరిచయం ఏమీ లేదు.
ఆహ్వాన పత్రిక అందగానే మార్గ వ్యయాన్ని వారే పెట్టుకొని,
వారు ఎందుకలా వచ్చారో ఇప్పటికి అంతు తెలియని ఒక ప్రశ్న.

దర్శకుల సంఖ్య 10 లక్షల దాకా రోజుకు ఉండేది. వీరందరినీ ఏడు మైళ్ళు పరిధిలో ఉంచాము. ఎవరికీ భోజనం పెట్టకుండా పంపించలేదు. ఎవరి వద్ద భోజనానికి సొమ్ము తీసుకొనలేదు.

❋ నా వద్ద 20 వేల మందికి సరిపడే భోజన సామాగ్రి మాత్రమే వుంది.
కాని ఆ భోజన సామాగ్రి అక్షయమైనది.

అయిదు రోజుల ఆ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది కన్నా ఎక్కువే భుజించారు. చివరికి మిగిలిపోయిన భోజన సామాగ్రి ఉపయుక్త వ్యక్తులకు ఉచితముగా ఇవ్వబడింది.

వేల కొలది పనివాళ్ళు ఉన్నారా? అన్నంత సక్రమంగా కార్యక్రమము నిర్వహించబడినది.
ఎవరికీ ఇంత సామాగ్రి ఎలా వచ్చిందో బోధపడలేదు.

❋ ఇదంతా అదృశ్య శక్తులు అట.

-- తమ సూక్ష్మశరీరాలతో నా హిమాలయ మొదటి యాత్రలో పరిచయం గావించబడిన ఋషులు అందరూ వచ్చారు.

ప్రజలంతా నా మహిమ, చమత్కారము అని నన్ను శ్లాఘించారు.

❋ నిజం ఏమిటంటే, నేను తటస్థంగా, ద్రష్టగా ఉన్నాను.
ఏ శక్తి ఈ లీలనంతా నడుపుచున్నదో ఎవరూ గుర్తించలేదు.

మధురలో ఉండి నేను చేయవలసిన మూడవ పని గాయత్రీ తపోభూమి నిర్మాణం.
ఇంత పెద్ద సంస్థను నడపడానికి చిన్న భవనాలు చాలవు.

❋ అప్పుడు ఆరంభించిన నిర్మాణ కార్యక్రమం ఇప్పటికి కొనసాగుతూనే వుంది.
ప్రజ్ఞా నగరంగా రూపొంది విస్తృతమైనది.

మధురలో గాయత్రీ తపోభూమి భవనాలు, ముద్రణాలయము, అతిథి సత్కార భవనాలు చూచి, సామాన్యుడిగా కనిపించే వ్యక్తి ఇంత ఎలాగ చేయగలిగాడా అని? అందరూ ఆశ్చర్యపోతారు.

❋ దీని ఘనత అంతా నా వెనుక వున్న దివ్యశక్తులదే!

అర్జునుని రథానికి భగవంతుడే సారథిగా ఉన్నాడు. గెలుపు ఆయనది.
అయినా ప్రతిష్ఠ అర్జునునకు వచ్చింది. రాజ్యాధికారులు పాండవులు అయ్యారు.

❋ పాండవులు పరాక్రమమే దీనికి కారణం అయితే ద్రౌపదికి వస్త్రాపహరణం ఎందుకు జరుగుతుంది? అడవులలో కష్టాలు పడుతూ ఎందుకు ఉండేవారు?

నా నేర్పు అల్పమే.
మధురలో ఉన్నన్నాళ్ళు పరోక్షంగా నేను చేసిన పనులు చాలా ఆశ్చర్యజనకంగా వుంటాయి.

కానీ నిజంగా వాస్తవం తెలిసినవారు
"మార్గదర్శకుడి" చేతిలో వున్న కీలుబొమ్మ కన్నా ఎక్కువ విలువ నాకు ఇవ్వకూడదు.

13 వ అధ్యాయము

# విచారక్రాంతి అభియానము



✣☆✣☆✣

మధురలో నా బాధ్యతలను మాతాజీకి అప్పచెప్పడం మొదలుపెట్టాను.

✣ నా పూర్వపు మూడు జన్మలలో రెండు సార్లు నా ధర్మపత్నిగా ఉండి,
ఈ జన్మలో కూడా నా అభిన్న సహాయకురాలిగానే ఉంటూ వచ్చిందీమె.

-- నా విజయాలలో ఆమె సమర్పణ, సేవావృత్తి, నిష్ఠాపూరితమైన దీక్ష చాలా ముఖ్యమైనవి.

✣ నేను ఏమీ కోరినా, ఏ విధమైన లేమిలో జీవించమన్నా
ఆమె సంతోషంగా ఆ పరిస్థితులకు అనుగుణంగా తనను మార్చుకుంది.

మా కుటుంబ చరిత్ర చూస్తే, నేను గ్రామీణ జమీందారీ పరివారానికి సంబంధించిన వాడిని. ఆమె పట్టణవాస కుటుంబం నుండి వచ్చింది. కానీ, మేము ఒకరితో ఒకరం పూర్తిగా కలసిపోయాము.

✣ పల్లెటూరిలోని మా భూమిని నేను విద్యాలయం స్థాపించడానికి ఇచ్చి,

-- జమీందారీ బాండ్లు వలన వచ్చిన ధనరాశిని గాయత్రీ తపోభూమిని నిర్మించడానికి వినియోగిస్తే,

-- ఆమె తన ఆభరణాలన్నింటినీ భవన నిర్మాణానికి ఇచ్చివేసింది.

ఆమె ఈ త్యాగ సమర్పణ భావనలే నన్ను ఇంత ఉన్నత స్థాయికి కొనిపోయాయి.

✣☆✣☆✣

ఓం ........... ఓం ........... ఓం ...........

ఈనాడు ధైర్యంగా కోట్ల కొద్ది మనుష్యుల ఆలోచనా సరళిని పూర్తిగా మార్చి వేసి, మానవునిలో దైవత్వం - పృథ్వీపై స్వర్గావతరణం ఒక ఊహ కాకుండా సమీప భవిష్యత్తులో జరిగితీరే సత్యమని చెప్పడానికి కారణం,

-- ఆనాడు మధురలో మొదలిడిన "విచార క్రాంతి అభియానమే".

అనేక జన్మల నుండి నాతో కలసి వున్న పరిజనులను తిరిగి ఈ జన్మలో కలపడానికి సహస్ర కుండీ యజ్ఞం కారణమైనది.

- ఒక లక్షమందికి పైగా తమ చెడు అలవాట్లను విసర్జించి, సమాజంలో పేరుకుపోయిన కుళ్ళును తీసిపారేస్తాం అని ఈ యజ్ఞ పూర్ణాహుతి నాడు ప్రతిజ్ఞలు చేశారు.

ఈ విధంగా వీరి నుండి సమాజ సేవకు సమర్పితులైన లోక సేవకులు, సహాయకులు సులభంగా లభ్యమైనారు.

- ఈ ఫలితాలన్నీ నన్ను వాహనంగా (మీడియం) పెట్టుకుని ఆడిస్తున్న మహాపురుషుని ప్రతిభవే.
- మధురలోనే నైతిక, భౌతిక, సామాజిక క్రాంతి ద్వారా సమాజంలో మార్పు తీసుకొని రావడానికి సర్వత్రా గాయత్రీ యజ్ఞం - యుగ నిర్మాణ యోజన సమ్మేళనాలను చేయడానికి విస్తృతమైన ప్రణాళికలు రూపొందించాను.
- సహస్రకుండీ యజ్ఞంలో పాలుపంచుకున్న సాధకులు, తమ తమ ప్రాంతాలలో ఈ విధంగా గాయత్రీ యజ్ఞం ద్వారా కనీసం వేయి మంది మేధావుల (ఇంటెలెక్చువల్స్) సహాయాన్ని పొంద గలగాలని తీర్మానించుకున్నాను.

యుగనిర్మాణ యోజన సమ్మేళనాలు 4 రోజుల కార్యక్రమంగా రూపొందించాను.

- మొదటి 3 రోజులు నైతిక, భౌతిక సామాజిక క్రాంతుల గురించి తెలిపే సంగీత ప్రవచాల కార్యక్రమాలు,

-- నాల్గవ రోజున యజ్ఞాగ్ని సమక్షంలో సామాజిక అవాంఛనీయతలను విడచి ఉన్నతాదర్శాలను పాటిస్తాము అని ప్రతిజ్ఞ ఒనరించడం.

ఈ కార్యక్రమాలు జరుపబడిన చోటల్లా విజయవంతమైనాయి.

- వీటి ద్వారా మిషన్ ఆలోచనా విధానాన్ని కోటి మందికి వినిపించగలిగాము. అంతేకాక, లక్షమందికి పైగా సామాజిక మార్పు కొరకు ప్రాణపణంగా ప్రయత్నిస్తాము అని ప్రతిజ్ఞలు చేశారు.

✧ మధురలో శతకుండీ గాయత్రీ యజ్ఞం చేయించి కట్నం లేకుండా 100 వివాహాలు జరుపబడ్డాయి.

-- ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాలు జరుపబడుతున్నాయి.

శ్రీ సహస్రకుండీ గాయత్రీ యజ్ఞంలో జరిగిన అనేక రహస్య సంఘటనలను నేను భౌతిక శరీరంలో వుండగా తెలుపవద్దని గురుదేవుల ఆజ్ఞ. కనుక సూచన ప్రాయంగా తెలిపాను.

మహాయజ్ఞం వలన నాకు అనేక లాభాలు వచ్చాయి.

✧ ఒక రోజులో "గాయత్రీ పరివార్" అనే అతి పెద్ద సంస్థ నెలకొల్పబడినది.

✧ ధర్మ వేదిక నుండి లోకశిక్షణ కార్యక్రమాలకు "యుగ నిర్మాణ యోజన", "విచార క్రాంతి అభియాన్" రూపొందించబడ్డాయి.

✧ ఆనాడు స్థాపించిన శాఖల ద్వారానే 20 సంవత్సరాల తర్వాత అక్కడే ప్రజ్ఞా సంస్థలు, స్వాధ్యాయ మండలులు స్థాపించబడినవి.

✧ ఈ మహాయజ్ఞం వలన నేను మధుర నుండి వచ్చాక ప్రచురణలో, సంస్థాగత విషయాలలో ప్రచార బాధ్యతలను చేపట్టగలిగే, శాశ్వతంగా సంస్థకు అంకితమయ్యే కార్యకర్తలు వికసించారు.

✧ తర్వాత కాలంలో శాంతికుంజ్ స్థాపనకు అవసరమయ్యే అనేక మంది సేవకులను సంపాదించు కోవడానికి మధురలో జరిగిన ఈ మహాయజ్ఞం చాలా ప్రముఖ పాత్ర వహించినది.

✧ దీనివలన నా నిర్వహణ సమర్థత (ఆర్గనైజేషనల్ ఎబిలిటీ) వికసించింది.

గాయత్రీ తపోభూమి ఉన్న కొద్ది స్థలంలోనే వారం, తొమ్మిది రోజులు, ఒక నెల పాటు సాగే అనేక శిబిరాలు నిర్వహించాను.

✣ ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు పంచకోశ సాధనా శిబిరం,

-- ఆరోగ్యం కొరకు కాయకల్ప శిబిరం,

-- సంస్థ విస్తరణ కొరకు జీవన సాధనా శిబిరం

సహస్రకుండీ యజ్ఞానంతరం గురుదేవుల ఆజ్ఞానుసారం మధురలో నిర్వర్తించాను.

గాయత్రి తపోభూమికి వచ్చిన పరిజనుల ప్రేమ, సహాయ, సహకారాలతో విశాల గాయత్రీ పరివారము జన్మించింది.

గాయత్రీ పరివారము యొక్క ప్రతి సభ్యుడు నన్ను వాళ్ళ వ్రేలు పట్టుకుని నడిపించే "మార్గదర్శకుని"గా, ఇల్లు, కుటుంబము, మనస్సు యొక్క అనేక రకాల బాధలను నివారించే "వైద్యుని"గా గుర్తించారు.

✥ ఈ స్నేహ సద్భావాల వలన నా దగ్గరకు వచ్చినవారి దగ్గరకు నేను వెళ్ళవలసి వచ్చింది.

అనేక చోట్ల చిన్న చిన్న యజ్ఞ కార్యక్రమాలు చేయబడితే, కొన్ని చోట్ల ప్రబుద్ధ సముదాయాలలో తర్కతథ్య ప్రతిపాదనలతో గోష్ఠి కార్యక్రమాలు జరుపబడినవి.

✥ నేను మధుర విడిచి హరిద్వార్ వచ్చేయాలని నిర్ణయించుకున్నప్పుడు
రెండు సంవత్సరాల పాటు వరుసగా భారతదేశం అంతటా పర్యటించవలసి వచ్చింది.

అయిదు చోట్ల మధురలో జరిపినట్లే సహస్రకుండీ గాయత్రీ యజ్ఞాలు నిర్వహించబడినాయి.
అవి టాటానగర్, మహాసముద్ర, బహరాయూచ్, భీల్వాడా, పోర్ బందర్.

నేను అజ్ఞాతవాసంకు వెళ్ళే ముందు వరకు కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ వేల కొద్దీ మైళ్ళు ప్రయాణించాను. ఈ పర్యటన వలన నాకు పూర్తి సమర్పణ గావించుకున్న అనేక మంది కార్యకర్తలు లభించారు.

✥ పూర్వజన్మలలో ఋషి జీవితాలను గడిపిన అనేకులు నా సంపర్కంలోకి వచ్చారు. వారిలో నిద్రాణమైన సామర్థ్యాలను గుర్తించి వారికి గాయత్రీ పరివారంతో సంబంధం ఏర్పర్చాను.

ఈ విధంగా ఒక విశాల సంస్థ పారివారిక సూత్రాలతో నిర్మించబడినది.

మధురలోని మోహపాశాలను తెంచుకుని, ఆరు నెలలు హిమాలయాలలో అజ్ఞాత వాసానం తరం హరిద్వార్‌లో సప్త సరోవరం, ఋషుల తపోస్థలి వద్ద ఋషిపరంపరను పునఃస్థాపించే కార్యక్రమాన్ని నిర్వహించాలని కొన్ని సంవత్సరాల క్రిందటే గురుదేవులు ఆదేశించారు.

నా బాధ్యతలను మాతాజీకి అప్పచెప్పడం మొదలెట్టాను.

✥ నా పూర్వపు మూడు జన్మలలో రెండు సార్లు నా ధర్మపత్నిగా ఉండి,
ఈ జన్మలో కూడా నా అభిన్న సహాయకురాలిగానే ఉంటూ వచ్చిందీమె.

-- నా విజయాలలో ఆమె సమర్పణ, సేవావృత్తి, నిష్ఠాపూరితమైన దీక్ష చాలా ముఖ్యమైనవి.

✥ నేను ఏమీ కోరినా, ఏ విధమైన లేమిలో జీవించమన్నా
ఆమె సంతోషంగా ఆ పరిస్థితులకు అనుగుణంగా తనను మార్చుకుంది.

మా కుటుంబ చరిత్ర చూస్తే, నేను గ్రామీణ జమీందారీ పరివారానికి సంబంధించిన వాడిని. ఆమె పట్టణవాస కుటుంబం నుండి వచ్చింది. కానీ, మేము ఒకరితో ఒకరం పూర్తిగా కలసిపోయాము.

✥ పల్లెటూరిలోని మా భూమిని నేను విద్యాలయం స్థాపించడానికి ఇచ్చి,

-- జమీందారీ బాండ్సు వలన వచ్చిన ధనరాశిని గాయత్రీ తపోభూమిని నిర్మించడానికి వినియోగిస్తే,

-- ఆమె తన ఆభరణాలన్నింటినీ భవన నిర్మాణానికి ఇచ్చివేసింది.

ఆమె ఈ త్యాగ సమర్పణ భావనలే నన్ను ఇంత ఉన్నత స్థాయికి కొనిపోయాయి.

- నా రెండవ హిమాలయ యాత్రలో ప్రచురణ, నిర్వహణ బాధ్యతలను ఆమె చూచుకున్నది.

పది సంవత్సరాల తర్వాత 1971 లో అతి విశాల పరివారాన్ని వదిలి హిమాలయాలకు వెళ్ళవలసి వచ్చినపుడు వారికి స్నేహ, ప్రేమలను పంచి ప్రత్యక్షంగా మార్గము చూపించే సంరక్షకురాలిగా మాతాజీ వ్యవహరిస్తూ, వారి కన్నీళ్ళను తుడిచింది.

- ఈ బాధ్యతలను మాతాజీ సునాయాసంగా నిర్వర్తించేవారు.

నేను హిమాలయాలకు వెళ్ళే ముందు 3 సంవత్సరముల పర్యటనలో ఉన్నప్పుడు వచ్చే పరిజనులకు మార్గం చూపించి సలహాలు ఇవ్వడం, ఉత్తరాల ద్వారా వారికి ధైర్యం చెప్పడంలాంటి బాధ్యతలను ఆమె అప్పటి నుండీ స్వీకరించింది.

నా సామాజిక జీవితంలో ఆమె యొక్క సహయోగం అనంతంగా లభించిందని చెప్పవచ్చును.

- 200 రూపాయలతో ఐదుగురి వ్యక్తులను పోషిస్తూ,
  వచ్చిన వారికి ఉచిత అతిథి సత్కారం ఏ విధంగా చేయగలిగిందో మాతాజీకే తెలియాలి.

మధురలో గడిపిన కాలం నా జీవితంలో అమూల్యమైనది.

నా భవిష్యత్తులో రాబోయే విప్లవాత్మక భావాలకు పునాదియే కాక
నేను పరోక్షంగా తప్పుకున్నప్పుడు నా బాధ్యతలను స్వీకరించగలిగే అనేక మంది లభించారు.

14 వ అధ్యాయము

# మూడవ హిమాలయ యాత్ర
# ఋషి పరంపర బీజారోపణము



☆✡☆✡☆

☆ గురుదేవులకు అభివందనం చేసి వారి ఆశీర్వాదం స్వీకరించిన అనంతరం మధుర వదలి హరిద్వార్‌లో ఉండమని ఆయన ఆదేశించారు.

-- "భగవంతుడు అశరీరుడు.
తాను చేయవలసిన ముఖ్యమైన పనులు ఋషుల ద్వారానే చేయిస్తాడు.

-- మహర్షులు స్వయంగా తపస్సు చేసి ఆ శక్తులను సత్పురుషులకు ఇస్తారు.
ఆ మహర్షుల కార్యక్రమాలన్నీ నీవు ఇప్పుడు చేపట్టాలి"

గురుదేవులు ఆ కార్యక్రమాలను విపులంగా చెప్పి అదృశ్యమైపోతూ చివరిసారిగా ఇలా అన్నారు, "నా ఒక్క కార్యక్రమమునే కాక, అందరి ఋషుల కార్యక్రమములుగా దీనిని గుర్తించు."

నేను కూడా వీడ్కోలు తీసుకుంటూ నమస్కరిస్తూ ఇలా అన్నాను,
"నాకు తమరే అన్ని దేవతలు, ఋషుల ప్రతినిధులు.
మీ ఆజ్ఞను ఈ శరీరము ఉండగా జవదాటను."

☆✡☆✡☆

ఓం ........... ఓం ........... ఓం ...........

మధురలోని కార్యక్రమాలన్నీ ఒక తీరుకి వచ్చాక హిమాలయాలకి రావలసిందిగా మూడవసారి పిలుపు వచ్చింది. ఈసారి కార్యభారం చాలా ఎక్కువ అవడం వలన సాఫల్యంతో పాటు అలసట కూడా కలిగింది. ఈ పరిస్థితులలో శక్తివంతుడివి కమ్మని వచ్చిన ఈ ఆహ్వానం నాకు చాలా ఉత్సాహం కలుగ జేసింది. నిర్ధారించిన రోజు ప్రయాణం అయ్యాను.

వాతావరణం కూడా సరిగ్గా ఉన్నప్పుడే పిలవడం వలన ఈసారి చలి బాధ, ఒంటరితనం బాధించలేదు. ఇది వరకు చూసిన దారే కనుక ఏ విధంగాను కష్టపడకుండా గోముఖం చేరుకున్నాను.

గోముఖం వద్ద నుండి ఇది వరకు లాగానే ఛాయా పురుషుడు అతి సునాయాసంగా నన్ను నందనవనం చేర్చాడు.

☆ గురుదేవులకు అభివందనం చేసి వారి ఆశీర్వాదం స్వీకరించిన అనంతరం మధుర వదలి హరిద్వార్‌లో ఉండమని ఆయన ఆదేశించారు.

"అక్కడ ఉండి ఋషిపరంపరను పునరుజ్జీవింప చేయాలి. గుర్తుందా! నీవు మొదటిసారి వచ్చినపుడు దర్శనం చేసుకొన్న ఋషులకు వాగ్దానం చేశావు. దాని కొరకే ఈసారి ఈ పిలుపు."

☆ "భగవంతుడు అశరీరుడు.

తాను చేయవలసిన ముఖ్యమైన పనులు ఋషుల ద్వారానే చేయిస్తాడు.

-- మహర్షులు స్వయంగా తపస్సు చేసి ఆ శక్తులను సత్పురుషులకు ఇస్తారు.

నిర్మాణాత్మక కార్యాలను చేయమని విశ్వామిత్రుడు రాముడిని యజ్ఞ రక్షణార్థం పిలుచుకుని వెళ్ళి అక్కడ బల-అతిబల అనే బాణాలను ప్రసాదించాడు. వాటి ద్వారా అసుర సంహారము, రామరాజ్య స్థాపన చేయించాడు. కృష్ణుడు సాందీపుడనే ఋషి వద్ద అనేక విద్యలను నేర్చుకున్నాడు.

పురాణాలలో అనేకసార్లు ఋషులు మహా పురుషులకు తమ శక్తిని ఇచ్చి అనేక సమాజ నిర్మాణ కార్యక్రమాలను నిర్వహింపచేసిన సంఘటనలు కన్పిస్తాయి.

వారు ఎల్లప్పుడు తపస్సు చేసుకొంటూ క్రొత్త క్రొత్త సాధనా విధానాలు అభివృద్ధి చేసి వాటిని పరీక్షిస్తూ ఉంటారు.

ఈ కార్యక్రమాలన్నీ నీవు ఇప్పుడు చేపట్టాలి."

"విశ్వామిత్రుడు గాయత్రీ మంత్రద్రష్ట ఋషి. ఆయన సప్తసరోవరం వద్ద గాయత్రీ మంత్ర నిపుణత పొందారు. ఆ స్థానాన్ని నీకు నిర్ధారించాను. అది నీవు సులభంగా పొందగలవు కూడా.

"దానికి శాంతికుంజ్, గాయత్రీ తీర్థమని పేరు పెట్టి, పూర్వపు ఋషులు స్థూల శరీరం ద్వారా చెప్పిన కార్యాలన్నిటినీ తిరిగి బీజరూపంలో నీవు ప్రారంభించాలి.

వీరు ఇప్పుడు సూక్ష్మశరీరంలో వున్నారు. అందు వలన వారికి స్థూల శరీరధారి మధ్యవర్తిగా అవసరమవుతాడు. మాకు కూడా అలాంటి అవసరమే వచ్చి, నీ స్థూల శరీరం యొక్క పాత్రత ఎరిగి సంబంధము స్థాపించుకుని అభీష్ట కార్యక్రమముల కొరకు ఉపయోగించుచున్నాము. ఈ ఋషుల కోరిక కూడా అదే. ఆనాటి ఋషి పరంపరను తిరిగి నీవు బీజారోపణ చేయవలసి ఉన్నది.

ఈ పనులు చాలా బరువైనవి, క్లిష్టమైనవి. దాని వలన నీకు చాలా లాభాలు కూడా వున్నాయి. నా సంరక్షణే కాక, ఋషుల అనుగ్రహము కూడా నీకు లభిస్తుంది. అందువలన నీ పనికి ఎప్పుడూ ఆటంకము ఏర్పడదు."

ఏ ఋషులు వదలిపెట్టిన కార్యక్రమాల్ని తిరిగి ఆరంభించవలసి ఉంటుందో వివరిస్తూ ఆయన ఇలా అన్నారు,

☆ "విశ్వామిత్రుని పరంపరలో గాయత్రీ మహామంత్ర శక్తి ప్రజలకు అవగతం చేసి ఒక సిద్ధపీఠమైన గాయత్రీ తీర్థ నిర్మాణము చేయవలసి ఉన్నది.

-- వ్యాసుని పరంపరలో ప్రజ్ఞాపురాణం 18 ఖండాలుగా వ్రాయవలసి ఉన్నది.

-- పతంజలి పరంపరలో యోగ సాధన, దివ్యజ్ఞాన విస్తరణ,

-- పరశురాముని పరంపరలో అవినీతి నిర్మూలన కొరకు ప్రజల మనస్సుని ప్రేరేపించుట. దానికి తగిన వీలును కల్పించుట,

-- భగీరథుని వలే జ్ఞానగంగను ప్రజల వద్దకు చేర్చుట,

-- చరకుని విధానంలో వనౌషధ విజ్ఞానం వైజ్ఞానిక పంథాలో పునరుజ్జీవింప చేయుట,

-- యాజ్ఞవల్క్యుని పరంపరలో యజ్ఞాల ద్వారా మనోవికారాలను శమింపచేసే ఒక సమగ్ర చికిత్సా విధానాన్ని రూపొందించుట,

-- జమదగ్ని పరంపరలో సాధనా శిబిరాలను నిర్వహించుట, సంస్కారాలను జరిపించుట,

-- నారాయణుని వలె సత్ప్రేరణ ఇచ్చు ధార్మిక వాతావరణము విస్తరింప చేయుట,

-- ఆర్యభట్టువలె జ్యోతిష విజ్ఞానంలో నూతన అనుసంధానము చేయుట,

-- వశిష్టునివలె బ్రహ్మతంత్ర ఆధారంగా రాజతంత్ర మార్గదర్శనము,

-- శంకరాచార్యుల పరంపరలో ఆహార కల్ప విధానము ద్వారా సమగ్ర ఆరోగ్య సంవర్ధనము,

-- సూత, శౌనక పరంపరలో అనేక చోట్ల ప్రజ్ఞా శిబిరాలు నిర్వర్తించి లోకశిక్షణ ఇచ్చుట,

-- అధర్వణ వేద విజ్ఞాన పరంపరలో కణాద ఋషి చెప్పిన వైజ్ఞానిక అనుసంధాన పద్ధతి ఆధారంగా బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్ నిర్మించాలి."

హరిద్వార్‌లో ఉండి నేనేమి చేయాలో కూడా వివరించారు.
వచ్చిన అవరోధాలను తొలగించుకొనే విధానము విస్తారంగా వివరించారు.

ఇన్నాళ్ళూ గురుదేవులు ఆదేశించిన కార్యక్రమాలు మాత్రమే చేపట్టాను.
ఇంత మంది ఋషుల కోర్కెలు కూడా తీర్చే భారం నా మీద వున్నది.
అందువలన ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి.
ఎక్కువ శ్రమపడాలి.

అదే కాక, నాల్గవసారి హిమాలయాలకు వచ్చినపుడు స్థూలశరీరంతోకాక, సూక్ష్మ శరీరాన్ని వుపయోగించుకోవలసి వస్తుందని సూచనప్రాయంగా చెప్పారు గురుదేవులు.

అంతేకాక గురుదేవులు చేయవలసిన కార్యము మధురలో చేసిన కార్యము కంటే చాలా క్లిష్టమైనది. అందువల్లనే అనేక ఒడిదుడుకులు వస్తాయి.

అసుర ఆక్రమణలు కూడా ఎదుర్కోవలసి వస్తుందని నాకు వివరంగా చెప్పారు.

సమయము తక్కువగా ఉండటం వలన గురుదేవులు నా యాత్రా కాలాన్ని సంవత్సరం కాకుండా 6 నెలలు మాత్రమేనని నిర్దేశించారు. ఎక్కడ ఏ విధంగా ఉన్నా, దినచర్య ఏ విధంగా ఉండాలో విపులంగా చెప్పి అదృశ్యమైపోతూ చివరిసారిగా ఇలా అన్నారు,

"నా ఒక్క కార్యక్రమమునే కాక, అందరి ఋషుల కార్యక్రమములుగా దీనిని గుర్తించు."

నేను కూడా వీడ్కోలు తీసుకుంటూ నమస్కరిస్తూ ఇలా అన్నాను,
"నాకు తమరే అన్ని దేవతలు, ఋషుల ప్రతినిధులు.
మీ ఆజ్ఞను ఈ శరీరము ఉండగా జవదాటను."

గురుదేవుల ఛాయాపురుషుడు నన్ను తిరిగి గోముఖం వద్దకు చేర్చారు.
అక్కడ నుండి కాలినడకన నా కొరకు నిర్ధారింపబడిన స్థానానికి వెళ్ళినాను.

అక్కడి నుండి నేను ఎన్ని చోట్లకు వెళ్ళానో, ఎవరి వద్ద సాధనలు చేసినానో అవి ఇప్పుడు నేను వివరంగా చెప్పడం లేదు.

వారందరూ హిమాలయాలలో, గుహలలో నివసించేవారే, వారి శరీరాలు సమాప్తమై పోయినవి.
అంటే అశరీరులు.


తిరిగి వెళ్ళిపోతున్నప్పుడు హరిద్వార్ వద్ద ఋషుల తపోభూమి అయిన ఏ స్థానము గురువు గారు నిర్ధారించారో అచ్చట ఆగాను. అదంతా ఖాళీ ప్రదేశముగా ఉండి అమ్మకానికి సిద్ధముగా వున్నది.

భూస్వాములతో చర్చించి ఆ స్థలాన్ని కొన్నాను. భూమి కొన్నాక భవన నిర్మాణము గురించి చాలా మందితో చర్చించాను. త్వరగా ఒక నిర్ణయానికి రాలేకపోయాను.

**ఎందుకంటే,**

వారికి నా భవన నిర్మాణ ప్రయోజనాలను ఎంతగా చర్చించినా విపులంగా చెప్ప లేకపోయాను. కాబట్టి అన్ని నిర్ణయాలు నేను స్వయంగా తీసుకున్నాను.

ఈ విధంగా శాంతికుంజ్ గాయత్రీ తీర్థ నిర్మాణము అయినది.



15 వ అధ్యాయము

# శాంతికుంజ్ - గాయత్రీ తీర్థము



✡❀✡❀✡

బుద్ధభగవానుడు నలందా, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలను పోలిన ఆశ్రమాలను స్థాపించి, అచ్చట నుండి సుశిక్షితులైన కార్యకర్తలను దేశ విదేశాలకు పంపినాడు.

ఆ విధంగా ఆయన ధర్మచక్రం వ్యాపించింది.

ఆదిశంకరాచార్యులు దేశము నలుమూలలా నాలుగు మఠములు స్థాపించినారు.

వాటి ద్వారా దేశములో ఉండే అనేక మానవులను ఒక సూత్రములోకి గుచ్చారు.

శ్రీ పై రెండు విధానాలను శాంతికుంజ్‌లో ప్రయోగించాను.

హిమాలయాలలో ఋషి పరంపరను పునరుద్ధరించడానికి హరిద్వార్‌లో శాంతికుంజ్ వద్ద నుండి పని ఆరంభిస్తాను అని ప్రతిజ్ఞ చేసి ఇంత పెద్ద కార్యక్రమాలు చేత పట్టాను.

శ్రీ కానీ ఇంత వరకు ఒక పైసా కూడా యాచించ లేదు.

-- మాలవీయాజి ఒకనాడు ఇచ్చిన మంత్రం "గుప్పెడు బియ్యం - పది పైసలు రోజుకి" తోనే ఇంత పెద్ద కార్యం నెరవేర్చబడినది.

✡❀✡❀✡

ఓం ........... ఓం ........... ఓం ...........

మధుర నుండి ప్రయాణించి హిమాలయాలలో 6 నెలలు ఉన్న తర్వాత ఇంతకు ముందే హరిద్వార్‌లో నిర్ధారించిన స్థానంలో శాంతికుంజ్‌కి తిరిగి వచ్చాను. అక్కడ మాతాజీ, కొంత మంది కన్యలు ఉండటానికి వీలుగా చిన్న భవనం ఇది వరకే నిర్మించాను.

ఇప్పుడు ఇంకా చుట్టుప్రక్కల స్థలాన్ని తీసుకుని నిర్మాణ కార్యక్రమాన్ని ఆరంభించాను. ఋషి ఆశ్రమం స్థాపించాలి అని నా కోరిక. మొదట నా కొరకు, నా సహయోగుల కొరకు నివాస స్థానం, భోజనాలయం కట్టబడినది.

✡ ఈ ఆశ్రమం ఋషులకు, దేవాత్మలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.
అందువలన ఉత్తర ఖండానికి ప్రతీకగా గంగా మందిరం నిర్మింపబడింది.

-- అంతేకాక, ప్రముఖులైన వరిష్ఠులైన సప్తఋషుల ప్రతిమలు స్థాపించడం జరిగినది.

-- ఆద్యశక్తి గాయత్రీ మందిర నిర్మాణం,

-- నీటి కొరకు బావులు త్రవ్వించడం జరిగింది.

-- ఒక ప్రవచన కక్ష్య కూడా నిర్మింపబడినది.

ఈ నిర్మాణ కార్యక్రమములకు రెండు సంవత్సరాలు పట్టింది.

ఉండటానికి అవసరమైన వ్యవస్థ అయినాక నేను, మాతాజీ నవనిర్మితమైన శాంతికుంజ్‌ని మా తపోస్థలంగా చేసుకున్నాము. అఖండ దీపం ఉండనే ఉంది. దానిని, గాయత్రీ ప్రతిమను స్థాపించ డానికి ఒక గది సిద్ధముగా ఉన్నది.

ఈ భూమిలో నిద్రాణమై వున్న సంస్కారాలను జాగృతం చేయడానికి 24 లక్షల 24 పురశ్చ రణలు చేయవలసి వున్నది. దీనికి 9 మంది కన్యలను మొదట ఉదయం 4 గంటలు, సాయంకాలము 4 గంటలు జపం చేయమని నిర్దేశించాము. తర్వాత వారి సంఖ్య 27 అయినది. అప్పుడు తదను గుణంగా జపసంఖ్య తగ్గించబడింది. పగలు మాతాజీ వీరికి చదువు చెబుతూవుండేది.

✡ 6 సంవత్సరాల తర్వాత వీరికి గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి శిక్షణ నిచ్చి వారికి 20, 25 సంవత్సరాల వయస్సులో యోగ్యులైన వరులకిచ్చి వివాహములు జరుపబడినవి.

ఇంతకు పూర్వమే వీరికి సంగీత, ప్రవచనాల శిక్షణ ఇవ్వబడినది. దేశమంతా జాగృతి కోసం ఐదుగురు చొప్పున ఒక సమూహంగా కార్లలో పంపించినాము. ఇంత వరకు చదివిన కన్యల సంఖ్య 100 దాటింది.

✡ దీని ప్రభావం స్త్రీ సమాజముపై చాలా ఎక్కువ పడిందని చెప్పవచ్చును.

హరిద్వార్ నుండి కార్యకర్తలను తయారుచేయడానికి శిక్షణ ఆరంభమైనది.

✡ దీని కొరకు ప్రాణ ప్రత్యావర్తన శిబిరాలు,
ఒక నెల పాటు జరిగే యుగశిల్పి, వానప్రస్థ శిబిరాలు జరుపబడినాయి.

✡ సామాన్య ఉపాసకులకు చిన్నవీ, పెద్దవీ గాయత్రీ పురశ్చరణ కార్యక్రమాలు కొనసాగించబడినాయి.

గంగ ఒడ్డున, హిమాలయాల నీడలో, దివ్య వాతావరణంలో, సమర్థులైన గురువుల మార్గదర్శకత్వంలో అనేక పురశ్చరణ కార్యకర్తలు వందల సంఖ్యలో వచ్చి నిరంతరం పురశ్చరణలు చేసినారు.

✡ తమ జీవితాన్ని పూర్తిగా అంకితం చేసిన వ్యక్తులకు వేరుగా వానప్రస్థ శిక్షణ జరిగేది.

అన్ని వర్గాల వారికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినారు.

సాధనకు వచ్చేవారి సంఖ్య నిరంతరము పెరిగేది.
ఋషి పరంపర పునరుజ్జీవింప చేయడానికి ఇది చాలా అవసరము.

✡ యోగ్యులైన వారు తమ జీవితాన్ని ఈ మహత్తర కార్యానికి ఉపయోగించుటకు అవసరమైన ఆత్మబలం కూడా ఈ సాధన వల్లనే వస్తుంది.

-- ఆ తర్వాత వారు విస్తృత కార్యక్రమాలలో పాలుపంచుకొనగలుగుతారు.

✡ పెరుగుతున్న కార్యభారమును చూసి గాయత్రీ నగరములో 240 వసతి గృహాలు (క్వార్టర్లు) కట్టించవలసి వచ్చింది.

✡ 1000 మంది సాధకులు ఒక చోట కూర్చుండుటకు వీలుగా
ప్రవచన మందిరం నిర్మించబడినది.

✡ ఈ భూమిని అధిక సంస్కార పూరితము చేయుటకు
9 కుండముల యజ్ఞశాల నిర్మింపబడినది.

-- అచ్చట ప్రతీ రోజు ఉదయం రెండు గంటల పాటు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించబడుచున్నవి.

✡ అంతేకాక అక్కడ స్థాయీ కార్యకర్తల జపసంఖ్య రోజుకు అందరిది కలిపి
24 లక్షల జపము పూర్తి అయ్యే విధంగా ఏర్పరచబడింది.

✡ అవసరమైన పనులకు చిన్న ముద్రణాలయము స్థాపించబడింది.

ఈ నిర్మాణాత్మక కార్యక్రమాలు అప్పటి నుండీ ఇప్పటి వరకు కొనసాగుతూనే ఉన్నాయి.

✡ ఈ మధ్యకాలములో "బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్" కొరకు
భవన నిర్మాణ కార్యక్రమాలు ఆరంభించబడినవి.

వీటన్నిటినీ నిర్మించడానికి సుమారు 4 సంవత్సరాల కాలం పట్టింది. వీలుని బట్టి నూతన కార్యక్రమాలు చేపట్టి వాటిని ఒక స్థితికి చేరుకునే వరకు కొనసాగేటట్లు చేశాను.

బుద్ధభగవానుడు నలందా, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలను పోలిన ఆశ్రమాలను స్థాపించి, అచ్చట నుండి సుశిక్షితులైన కార్యకర్తలను దేశ విదేశాలకు పంపినాడు.

ఆ విధంగా ఆయన ధర్మచక్రం వ్యాపించింది.

ఆదిశంకరాచార్యులు దేశము నలుమూలలా నాలుగు మఠములు స్థాపించినారు.
వాటి ద్వారా దేశములో ఉండే అనేక మానవులను ఒక సూత్రములోకి గుచ్చారు.

శ్రీ పై రెండు విధానాలను శాంతికుంజ్‌లో ప్రయోగించాను.

✡ గాయత్రీ శక్తి పీఠము, ప్రజ్ఞాసంస్థల పేరుతో దేశంలో అనేక చోట్ల దేవాలయాలు, కార్యాలయాలు స్థాపించి, వాటిని కేంద్రముగా చేసి,
కార్యకర్తలు యుగ చైతన్యపు కాంతిని వితరణ చేయడం మొదలుపెట్టినారు.

✡ ఇవేకాక, చల ప్రజ్ఞాపీఠ యోజన కూడా తయారు చేసినారు.

దీని ప్రకారము ఒక్కొక్క కార్యకర్త ఒక విజ్ఞాన రథాన్ని తీసుకుని తమ తమ గ్రామాలలో, సమీప క్షేత్రములలో నవజాగృతి సందేశములను తీసుకొని వెళ్ళాలి.

ఒక విధంగా వీటిని సంచార గ్రంథాలయాలుగా పరిగణింపవచ్చును.

శక్తి పీఠ నిర్మాణం కంటే ఇది తేలికైన పని కనుక
ఈ 2 సంవత్సరాల కాలంలో 12 వేల చల ప్రజ్ఞాపీఠములు స్థాపించబడినవి.

✡ వీటి మూలమున ఒక్కొక్క క్షేత్రంలో లక్ష మంది ప్రేరణ పొందగలుగుతారు.

✡ ఇంతేకాక, పైన చెప్పిన పలు సంస్థలు కలిసి ఒక సామూహిక కార్యక్రమము జరుపవలసిందని నిశ్చయించుకున్నాము.

దీనికి ఆ క్షేత్రములో ఉన్న 1000 మంది కార్యకర్తలు తప్పని సరిగ కలువవలెను అని నిశ్చయించినారు.

4 దినముల కార్యక్రమాలు సిద్ధమైనవి.

✡ నూతన సంవత్సర సందేశమును తెలుపుటకు హరిద్వార్ నుండి నలుగురు గాయకులు, ఒక వ్యక్తి ఉన్న ఒక ప్రచార మండలి జీపు ద్వారా, వారికి అవసరమైన బట్టలు, సంగీత వాయిద్యాలు, మైకు తీసుకుని బయలు దేరింది.

డ్రైవరు కూడా కార్యకర్తగా పనిచేశాడు.

-- ఇప్పుడు ప్రతీ ప్రచారకునకు జీపు కారు నడుపుట నేర్పబడుచున్నది.
అప్పుడు వేరొకరిని డ్రైవింగ్ కొరకు వెదుకుకొనవలసిన అవసరము ఉండదు.

మథురలో ఉన్నప్పుడే నవనిర్మాణాత్మక సాహిత్యము వ్రాయబడినది.

✡ హరిద్వార్‌లో ప్రజ్ఞా పురాణము 18 ఖండాలుగా వ్రాయుటకు నిశ్చయించుకున్నాను.

✡ అంతేకాక ప్రతీరోజు ఋషుల కార్యపద్ధతులను వివరిస్తూ
8 పేజీల కర పత్రములుగా వ్రాయబడినవి.

లక్ష్యము 1000 కరపత్రములు.

వీటిని భారతదేశములో ఉన్న ఇతర భాషలలో కూడా అనువదించుటకు సన్నాహములు చేయబడుచున్నవి.

✡ దేశంలో ఉన్న అన్ని భాషలు, అన్ని మతాల గురించి చెప్పి దాని ద్వారా అన్ని క్షేత్రాలలో కార్యకర్తలను తయారుచేయడానికి భాషా మరియు ధర్మ విద్యాలయము ఈ సంవత్సరమే శాంతికుంజ్‌లో స్థాపించబడినది.

ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్, హిమాచలప్రదేశ్, హరియాణా, మహారాష్ట్ర, గుజరాత్, ఒరిస్సా క్షేత్రాలలో సంస్థలు బాగా పనిచేస్తున్నాయి. భాష వల్ల ప్రచారం జరగని ఇతర క్షేత్రాలలో ఈ సంవత్సరం లోపల పూర్తి అయిపోతాయి అని అంచనా.

ప్రవాసీ భారతీయులు 74 దేశాలలో ఉన్నారు. వారి సంఖ్య 3 కోట్ల కంటే ఎక్కువ.
వారికి "మిషన్" గురించి తెలిపే ప్రయత్నాలు చాలా బాగా జరుగుతున్నాయి.

ముందు ముందు సుయోగ్యులైన కార్యకర్తల ద్వారా రాష్ట్రానికి ప్రజ్ఞాజ్యోతిని అందించగలుగుతాము.

✡ ఇప్పుడు భారతీయులు ఉన్న అన్ని దేశాలలో మన "మిషన్" శాఖలు ఉన్నాయి.

✡ ఋషుల కార్యపద్ధతిని అందరికీ అందింప చేయడానికి జమదగ్ని ఋషి స్థాపించిన ఆరణ్యక పద్ధతిలో ఇచ్చట శిక్షణ ఇవ్వబడుచున్నది.

-- ఈ ఋషి పరంపరను పునరుజ్జీవింప చేయుటకు
1000 మంది ఆత్మ సమర్పణ చేసుకుని నిరంతరము పని చేయుచున్నారు.

✡ చరక పరంపరను పునరుద్ధరించుటకు దుర్లభమైన వనమూలికలు శాంతికుంజ్ ఉద్యానవన ఆశ్రమములో నాటబడినవి.

-- వాటి గుణములలో ఈ వేల సంవత్సరాల మధ్యకాలంలో ఏ విధమైన మార్పులు వచ్చినవో బహుమూల్యమైన యంత్రాల సహాయంతో శోధింపబడుచున్నవి.

✡ ఒక ఓషధిని ఒకసారి మాత్రమే ప్రయోగించి
రోగ నివారణకు ఒక విశిష్ట పద్ధతిని ఇక్కడ కనుగొనుచున్నారు.

✡ యుగశిల్పి విద్యాలయము ద్వారా సుగమ సంగీతములో అనేక వేల మంది శిక్షణ పొందుచున్నారు.

-- వారు తమ తమ స్థానములలో సంగీత విద్యాలయములు నడుపుచు యుగ గాయకులను తయారు చేస్తున్నారు.

✡ పృథ్వి, అంతర్ గ్రహ వాతావరణం వల్ల ప్రభావితం అవుతుంది.
ప్రతి అయిదు వేల సంవత్సరాలకి ఒకసారి జ్యోతిష గణనంలో సవరణ చేయవలసి వుంటుంది.

✡ ఆర్యభట్టుని పరంపరలో ప్రాచీన వేధశాల నిర్మించబడినది.

-- (నెప్ట్యూన్, ప్లూటో, యురేనస్) గ్రహగతులను వివరిస్తూ
ప్రతీ సంవత్సరం ఇక్కడ నుండి పంచాంగము వెలువడుచున్నది.

ఇది ఒక విశిష్ట ప్రయోగము.

✡ ఇంత వరకు ప్రచార సాధనముగా స్లయడ్ ప్రొజెక్టర్ ఉపయోగించాను. కాని ఇప్పుడు వీడియో రావడం వల్ల ప్రచార కార్యక్రమాలు ఇంకా జనాకర్షణీయంగా రూపొందించవచ్చును.

వాటి ద్వారా ప్రేరణ ఇచ్చే కవితలు, చిన్న సంక్షిప్త చలన చిత్రాలు నిర్మించబడుచున్నవి.

✡ భవిష్యత్తులో మిషన్ కార్యక్రమాలు వివరించే పెద్ద నిడివిగల చలన చిత్రాలు నిర్మించే ప్రణాళికలు వేస్తున్నాను.

✡ శాంతికుంజ్‌లో అతి ముఖ్యమైన "బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్" ప్రయోగశాల ద్వారా ఆధ్యాత్మిక విజ్ఞాన సమన్వయం చేయుటకు అనేక బహుమూల్య ఉపకరణాలు స్థాపించబడినవి.

-- ఇక్కడి కార్యకర్తలు అంచరు ఆధునిక వైద్య విధానంలో సమర్థులైనవారు.

ఇంతేకాక ఆధ్యాత్మికతలో రుచి కలిగిన ఇతర వైజ్ఞానిక రంగాలలోని స్నాతకోత్తరులు, నిష్ణాతులు అనేక మంది ఇక్కడ కార్యకర్తలుగా పనిచేస్తున్నారు.

✡ ప్రత్యేకించి ఇక్కడ యజ్ఞవిజ్ఞానముపై పరిశోధన జరుపబడుచున్నది.

-- దీని ఆధారంగా యజ్ఞాలు శారీరిక మానసిక రోగాలను నివారించుటకు, వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించడానికి ఎలా ఉపయోగపడుతున్నాయో ప్రయోగాలు చేయబడుచున్నవి.

-- ఫలితాలు చాలా ఉత్సాహదాయకంగా ఉన్నాయి.

✡ ఇక్కడ సాధన కొరకు వచ్చిన అందరి ఆరోగ్యము పరీక్షించి,
వారికి తగిన సాధన చెప్పబడుతుంది.

✡ ఆధ్యాత్మిక వైజ్ఞానిక సమన్వయము కొరకు పరిశోధన చేసే ఈ సంస్థ ప్రపంచములో చాలా విశిష్ఠమైనది.

కాలానుగుణంగా ప్రజలకు ఇవ్వవలసిన అనేక రకాల ఉత్సాహపరిచే శిక్షణ కూడా ఇవ్వబడు చున్నది.

ఇవేకాక ఇంకా చాలా పెద్ద పెద్ద కార్యక్రమాలు నెరవేర్చవలసి ఉన్నది.

✡ గాయత్రీ పరివారానికి సంబంధించిన లక్షలాది భక్తులు తమ ఉత్తరాఖండ యాత్ర శాంతికుంజ్ - గాయత్రీ తీర్థమునకు వచ్చి ఇక్కడి పవిత్ర ధూళిని శిరస్సున ధరించి ఆరంభిస్తారు.

-- తమ పిల్లలు నామకరణం, ముండనము, అన్న ప్రాశనం, యజ్ఞోపవీతం లాంటి సంస్కారాల్ని ఇక్కడికి వచ్చి శాస్త్రీయ - వైజ్ఞానిక పద్ధతులలో జరుపుకుంటారు.

-- తమ జన్మదిన, వివాహమైన రోజున అనేక ప్రముఖ పరిజనులు ఇక్కడకు వస్తూ ఉంటారు.

వీరందరికి శాంతికుంజ్ గాయత్రీ తీర్థము, సిద్ధపీఠము.

కట్నం లేకుండా ప్రతీ సంవత్సరము ఇక్కడ మరియు
గాయత్రీ తపోభూమి మధురలో వివాహాలు జరిపించబడుతున్నాయి.

✡ దీని వలన అనవసరమైన ఖర్చు లేకుండా పోవడమేకాక,
సామాజిక అవినీతి కూడా నిర్మూలించవచ్చును.

హిమాలయాలలో ఋషి పరంపరను పునరుద్ధరించడానికి హరిద్వార్‌లో శాంతికుంజ్ వద్ద నుండి పని ఆరంభిస్తాను అని ప్రతిజ్ఞ చేసి ఇంత పెద్ద కార్యక్రమాలు చేత పట్టాను.

కాని దీనికి కావలసిన విస్తృత ధనం, ఉచ్ఛ మానసిక స్థితి ఉన్న కార్యకర్తలు ఎలా వస్తారో అని సందేహావస్థలో ఉండేవాడిని.

అన్ని సంస్థలలో జీతం మీద పనిచేసే వారే అంతంత మాత్రంగా ఉన్నారు.
నాకు మరి ఎక్కడ నుండి పూర్తి ఆత్మ సమర్పణ చేసుకున్న వ్యక్తులు లభిస్తారు?

✡ కాని ఈనాడు బ్రహ్మవర్చస్ శాంతికుంజ్‌లో పనిచేసే కార్యకర్తలందరూ పెద్ద పెద్ద ఉద్యోగములు నుండి రాజీనామాలు ఇచ్చి వచ్చినవారే.

-- అందరూ పట్టభద్రులు, అత్యంత ప్రతిభా సంపన్నులు.

☹ కొందరు భావావేశంతో వచ్చి వెళ్ళేవారు కూడా ఉన్నారు.

☺ కానీ మిషన్ సూత్ర సంచాలకుని ఉద్దేశ్యాలను పూర్తిగా అర్థం చేసుకున్న వారు స్థిరంగా ఉండి, పనిని ఉత్సాహంతో చేస్తున్నారు.

***ఆనందకరమైన విషయం ఏమిటంటే,***

ఈ విధమైన భావనాశీలులైన నైష్ఠిక పరిజనుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుచున్నది.

✡ ఖర్చులు తాము పెట్టుకొంటూ, రాత్రనక పగలనకా మిషన్ పనులను చేసే ఈ విధమైన స్వయం సేవకులు ఏ సంస్థలోనూ ఎంత వెతికినా కనిపించరు.

-- ఎమ్.ఏ., ఎమ్.ఎస్‌సి., పిహెచ్.డి., ఆయుర్వేదాచార్య, సంస్కృతాచార్య స్థాయిగల అనేక కార్యకర్తల పూర్తి సమర్పణ కావించుకొన్న సౌభాగ్యం శాంతికుంజ్‌కి మాత్రమే ఉంది.

-- నమ్రత, సేవాభావం, నిష్ఠ, శ్రమశీలతలను గుర్తించి, ప్రతిభకు, శ్రేష్ఠతకు, పనికి ప్రాముఖ్యత ఇచ్చే పరిజనులు దొరకడం ఈ మిషన్ సౌభాగ్యమే.

శ్రీ ఇంత వరకు ఒక పైసా కూడా యాచించ లేదు.

-- మాలవీయాజి ఒకనాడు ఇచ్చిన మంత్రం "గుప్పెడు బియ్యం - పది పైసలు రోజుకి" తోనే ఇంత పెద్ద కార్యం నెరవేర్చబడినది.

ఇంకా ఎత్తుకు ఎదిగే సూచనలు కనిపిస్తున్నాయి.

✡ నేను నా జన్మభూమిని చూస్తే అక్కడ ఉన్నత పాఠశాల, ఇంటర్ మీడియట్ కళాశాల, ఆసుపత్రి నడుస్తున్నాయి.

✡ మథురలో నేను మొదలుపెట్టిన పనిని వదిలి హరిద్వార్‌కి మకాం మారిస్తే,
అక్కడ పరిజనులు దానిని రెట్టింపు చేసారు.

నా కార్యభారము మెల్లమెల్లగా ఇతర సమర్థులైన కార్యకర్తలకు పంచబడుచున్నది. వీరు ఇంకా ఉత్సాహంతో పనిచేసి ఈ మహత్తర కార్యాన్ని ముందుకు నడిపిస్తారు అని నా నమ్మకం.

ఋషులు అప్పగించిన పనులు ఇంకా ప్రగతిని
ముందు ముందు సాధిస్తాయని నా నమ్మకము.

16 వ అధ్యాయము

# ఋషుల పురాతన ప్రణాళికల శుభారంభం - క్రియాన్వయనము



❀✻❀✻❀

❀ అత్యంత ప్రబలమైన సంస్కారముతో నిండి ఉన్న శాంతికుంజ్ ఆశ్రమ వాతావరణములో వ్యక్తి తేలికగా ఆధ్యాత్మికత వైపు ప్రేరేపించబడతాడు.

❀ ప్రబల సంస్కారాలు ఉన్న క్షేత్రము,
తపస్వుల సంపర్కము వల్ల లాభాలు అనేకము కలుగుతాయి.

-- స్వాతి చినుకు ముత్యపు చిప్పలో పడినచో ముత్యమౌతుంది.

-- చందన వృక్షం వద్ద ఉన్న గడ్డి కూడ సుగంధమగును.

-- చింతామణి స్పర్శ పొంది ఇనుము కూడా బంగారమగును.

❀ నేను ప్రజ్ఞాపుత్రులను, జాగృదాత్మలను
ఈ యుగ పరివర్తనా సమయంలో సామర్థ్యం పొందుటకు,
శిక్షణ పొందుటకు లేక సాధన చేయుటకు శాంతికుంజ్‌కి పిలుస్తూనే ఉన్నాను.

❀✻❀✻❀

ఓం .......... ఓం .......... ఓం ..........

ఋషులు ఆ కాలంలో సమయానుసారంగా వేరు వేరు పనులను తీసుకొని పూర్తి చేసేవారు. కానీ ఇప్పుడు అత్యవసర పరిస్థితి.

❀ ప్రస్తుత పరిస్థితులలో అనేక కార్యాలను ఒకేసారి త్వరిత గతిన పూర్తి చేయవలసి ఉన్నది.

ఇంటికి నిప్పు అంటుకొన్నప్పుడు దానిని ఆర్పే ప్రయత్నంలో పెద్దవారి నుండి చిన్నవారి వరకు అందరూ వారికి చేతనైన సహాయము చేస్తారు.

❀ నివారించే ప్రయత్నం, రక్షించే ప్రయత్నం ఏక సమయంలో జరుగుతాయి.

శ్రీ మనం ప్రపంచవ్యాప్తంగా ఈ విధమైన విపత్కాలంలో వున్నాము.

ఋషుల ద్వారా నాకు ఇవ్వబడిన పనులన్ని వారు వారి కాలంలో ఒక్కొక్కరు విడిగా చేశారు.

శ్రీ కాని ఒకే కాలములో నేను బహుముఖ జీవితం గడపవలసి వచ్చింది.

దీనికి అవసరమైన ప్రేరణ, సహాయం, మార్గదర్శకత్వం నాకు నా గురుదేవుల నుంచి లభించినది.

❀ ఈ శరీరంతో నేను చేయగలిగేదంతా పూర్తి తత్పరతా, తన్మయత్వముతో చేశాను.
పరిపూర్ణ విశ్వాసంతో చేశాను.

-- అందువల్ల అవన్నీ ఎవరో ముందే చేసి పెట్టారా అన్నట్టు సులభంగా నెరవేర్చబడ్డాయి.

❀ "కృష్ణుడి సారథ్యం, అర్జునుడి గాండీవం" పాత సూక్తియే అయినా
నా విషయములో అక్షరాలా నిజమైనది.

❀ యుగపరివర్తనలాంటి పెద్ద సంఘటన పరమాత్మ ఉద్దేశ్యం వల్ల జరిగినా,

-- దాని పూర్తి మహాత్మ్యం ఋషులకు ఇవ్వబడుతుంది.
ఇదే వారి సాధన, పాత్రతకు సర్వోత్తమ బహుమతి.

-- నాకు కూడా ఆ బహుమతి ఇవ్వబడింది.

శ్రీ నాకు సుదూర భవిష్యత్తులో జరిగేది స్పష్టంగా కనిపిస్తుంది.
కనుక ఇలా వ్రాయటానికి ఏమాత్రం సంకోచించడము లేదు.

పూర్వకాలపు ఋషుల స్థూల శరీరాలు ఇప్పుడు లేవు. కాని వారి చైతన్యము సూక్ష్మశరీరాలతో నిర్ధారిత స్థలాలలో ఇప్పటికీ ఉన్నాయి. వారందరితోను నాకు పరిచయం చేసి, వారి అడుగుజాడల్లో నడవాలి అని ఆదేశించారు గురుదేవులు.

వారందరి కార్యపద్ధతిని అవలంబించడానికి దేవాత్మ హిమాలయాలకు ప్రతీకగా హరిద్వార్‌లో ఒక ఆశ్రమం "శాంతికుంజం" స్థాపించి యుగపరివర్తన చక్రానికి సువ్యవస్థితమైన గతిని ఇవ్వమన్నారు.

తపఃపునీతులైన మహా మానవులు, ఋషులు హిమాలయాల్లో ఉండి చేసిన విభిన్నకార్యాలను నా మూడవ హిమాలయ యాత్రలో చాలా సార్లు గుర్తుచేశారు. వీరు -

| | |
|---|---|
| భగీరథుడు | (గంగోత్రి) |
| పరశురాముడు | (యమునోత్రి) |
| చరకుడు | (కేదారనాథ్) |
| వ్యాసుడు | (బదరీనాథ్) |
| యాజ్ఞవల్క్యుడు | (గుప్తకాశి) |
| ఆదిశంకరాచార్యులు | (జ్యోతిర్మఠం) |
| జమదగ్ని | (ఉత్తర కాశి) |
| పాతంజలి | (రుద్రప్రయాగ) |
| వశిష్టుడు | (దేవప్రయాగ) |

పిప్పలాదుడు, సూత, శౌనక, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు (ఋషీకేశం), దక్ష ప్రజాపతి, కణాదుడు, విశ్వామిత్రుడు, ఇతర సప్త ఋషులు, ఇవేకాక చైతన్య మహాప్రభు, సంత్‌జ్ఞానేశ్వర్, తులసీదాస్ కర్తృత్వాలను చూపించి,

బుద్ధభగవానుడు చేసిన పరివ్రాజ ధర్మచక్రాన్ని ఈనాటి పరిస్థితులకు అనుగుణంగా సంగీత, సంకీర్తన, ప్రజ్ఞా పురాణ కథల ద్వారా దేశ విదేశాలలో విస్తరింపచేసి,

- ప్రజ్ఞావతరణ ద్వారా బుద్ధావతారం యొక్క ఉత్తరార్ధాన్ని పూర్తి చేయమని ఆదేశించారు.
- సమర్థ రామదాసుగా నాచే ఏ విధంగా 16 వ శతాబ్దములో హనుమంతుని మందిరాలు, వ్యాయామ శాలలు నిర్మింపజేసినారో,
- -- అలాగే ఈసారి ప్రజ్ఞా పీఠాలు, చలన పీఠాలు, జ్ఞాన మందిరాలు, స్వాధ్యాయ మండలాలు నిర్మింపవలసి ఉన్నది అని గురుదేవులు హిమాలయాల్లోనే ఆదేశించారు.

శాంతికుంజమును దేవాత్మ హిమాలయాల ప్రతీకగా చేయమని గురుదేవులు ఇచ్చిన అజ్ఞ చాలా శ్రమ, వ్యయ ప్రయాసలతో కూడిన పని. అనేక మంది సహాయపడితే అయ్యేది.

అంతేకాక ఆధ్యాత్మిక ధృవకేంద్రం అయిన హిమాలయాలలో ఉన్న సూక్ష్మ శరీరధారులైన ఋషుల ఆత్మని ఆకర్షించి ప్రాణప్రతిష్ఠ చేయవలసియున్నది.

❀ ఇదంతా దేవతల పరంపరలో అద్భుతము.
ఇది వరకు ఎక్కడా జరగని ప్రయోగము.

దేవతల మందిరాలు అనేకం ఉన్నాయి.
వేరు వేరుగా ఒక చోట అనేక దేవతల స్థాపన కూడా కొన్ని చోట్ల ఉంది కాని,

❀ సమస్త దేవతల, ఋషుల ప్రాణ ప్రతిష్ఠ ఒకేసారి ఒకే చోట ప్రపంచంలో ఇంకెక్కడా లేదు.

అంతేకాక, ఆ ఋషుల కార్యపద్ధతులను ఇక్కడ ప్రత్యక్షంగా చూడవచ్చును. ఈ విధంగా శాంతికుంజం, బ్రహ్మవర్చస్, గాయత్రీ తీర్థము ఋషులందరి కార్యకలాపాలకి ప్రాతినిధ్యం వహిస్తుంది.

శ్రీరాముడు లంకను జయించడానికి రామరాజ్యస్థాపన కొరకు రామేశ్వరం వద్ద శివ ప్రతీకను స్థాపించాడు. యుగనిర్మాణము కొరకు సంఘర్షణ, నవసృజన ప్రతిమను ప్రాణప్రతిష్ఠ చేయమని ఆదేశం ఇవ్వడం నా సౌభాగ్యం.

❀ శాంతికుంజంలో ఐదు ప్రయాగలు, ఐదు కాశీలు, ఐదు నదులు, ఐదు సరోవరాలు సహితంగా హిమాలయాలను చూడవచ్చు.

-- అక్కడ ఋషులందరి దివ్యస్థానాలను కూడా దర్శించవచ్చు.

అద్భుతమైన దేవాలయాలకు, దుర్గమ ప్రాంతాలకు వెళ్ళి దర్శించడం చాలా కష్టంతో కూడిన పని. కాని దాని లఘు సంస్కరణ శాంతికుంజములో చూడవచ్చును.

జమదగ్ని పుత్రుడైన పరశురాముడు తన గండ్ర గొడ్డలితో అనేక మంది అవినీతిపరుల శిరస్సులను ఖండించారు.

✧ ఇది అలంకారిక వర్ణనే అయినా సత్యము.

ఆయన యమునోత్రి వద్ద తమ సాధనలో తీవ్రత తీసుకొని వచ్చి సృజనాత్మక మార్పులు తెచ్చే బాధ్యత స్వీకరించారు.

✧ ఆ రోజుల్లో సమాజ నిర్మాణానికి అడ్డు వచ్చి, అవినీతికి పాల్పడేవారి వృత్తులను ఆయన తీవ్రంగా ఖండించారు. భ్రష్టులు, దుష్టుల మానస వృత్తులను మార్చడానికి తీవ్ర కృషి సల్పారు.

-- దీని వల్లనే ఆయనకు శివుని వద్ద నుండి "పరశు" లభించింది.

✧ తన జీవిత ఉత్తరార్థంలో పరశుని వదలి "పారను" చేత పట్టారు.

-- ఇవి స్థూలంగా వృక్షారోపణము, సూక్ష్మ రచనాత్మక బీజాలను నాటడానికి ప్రతీక.

❀ శాంతికుంజం నుండి వ్రాసిన పుస్తకాలు పరశు కార్యాన్ని నిర్వర్తిస్తూ,
అనేక ఆలోచనల, మాన్యతల, భావనల గతి విధులలో ఊహించలేని మార్పు తెచ్చినది.

భగీరధుడు భయంకర క్షామం ఏర్పడి నీటి కొరత ఏర్పడినప్పుడు కఠోర తపస్సు చేసి స్వర్గము నుండి గంగను భూమి మీద ప్రవహించేటట్టు చేశాడు.

గంగోత్రి సమీపంలో భగీరధ శిల ఉన్నది.

ఆయన తపస్సు వలన అవతరించింది కనుక గంగను భాగీరధీ అన్నారు.

✧ లోకమంగళకరమైన ప్రయోజనాల కొరకు ప్రచండ పురుషార్థాల వల్లనే భగీరధుడు శివుని కృపకు పాత్రుడు అయినాడు.

❀ ఈనాడు అన్ని చోట్ల "ఆస్థా సంకటము" (విశ్వాస రాహిత్యము) అనే దుర్భిక్షం సంక్రమించి వుంది.

-- దీనిని దివ్యమైన జ్ఞానగంగను అవతరింపజేసి నివారించటానికి, శాంతికుంజ్ నుండి ప్రవహించే జ్ఞాన గంగ యొక్క అవిరళ ప్రవాహం వల్ల ప్రస్తుతము సమాజంలో ఉన్న భావనాత్మక లేమి హరించబడి, సద్భావములు అన్నిటా ప్రసరింపబడతాయి అనే ఆశ కలుగుతోంది.

చరక ఋషి కేథార్‌నాథ్ క్షేత్రంలో ఉండి అనేక మూలికలను పరిశోధించి రోగ నివారణకు సంజీవని మూలికలు వెతికి గుర్తించారు.

✧ చరకుడు ఓషధులతో మాట్లాడి వాటి వాటి గుణగణాలను నిర్ణయించి,
ఆ ప్రకారమే అనుసంధానము చేసి పరీక్షించేవారు.

-- జీవన శక్తిని పెంచే మూలికలు, మనో వికారాలను శాంతపరచే మూలికలు, గుణకర్మ స్వభావాలలో మార్పు తెచ్చే మూలికలు ఆయన అనుసంధాన ఫలితమే.

❀ శాంతికుంజ్‌లో దుర్లభమైన యంత్రాల ద్వారా వన మూలికల పరీక్ష ఆయుర్వేద విజ్ఞానానికి ప్రాణం పోసిందని చెప్పాలి.

-- సరిపోయే ఔషధాన్ని ఒకే ఒక మోతాదులో ఇచ్చి రోగనివారణ చేసే విధానాన్ని అనుసంధానము చేయుట చరక ఋషి పరంపరను తిరిగి పునఃస్థాపించడము.

వ్యాసమహర్షి నరనారాయణ పర్వతాల మధ్య వసుధార జలప్రపాత సమీపంలో ఉన్న వ్యాస గుహలలో వినాయకుని సహాయంతో పురాణాలను రచించినారు.

✧ అతి ఉచ్ఛస్థాయిలో పనిచేయాలంటే ఏకాంత శాంత సత్వగుణ ప్రధానమైన వాతావరణం అవసరం అవుతుంది.

ఈనాటి పరిస్థితులలో ప్రాచీన గ్రంథాలు లుప్తమై, సత్‌ప్రేరణ ఇవ్వగలిగే సాహిత్యము లేక, ఎందుకూ ఉపయోగపడని తుచ్ఛమైన భావనలు ప్రేరేపించే సాహిత్యం రోజురోజుకి పెరిగిపోతూ ఉంటే,

- శాంతికుంజ వ్యవస్థాపకుడు 25 సంవత్సరాల పూర్వమే 4 వేదములను, 18 పురాణాలను, 108 ఉపనిషత్తులను, 6 దర్శనాలను, 24 గీతలను, అరణ్యకాలు, బ్రాహ్మణాల భాష్యం అందరికి అర్థమయ్యే సులభశైలిలో రచించి అవి లుప్తం కాకుండా చూశారు.
- ఆధునిక సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను సూచిస్తూ, యుగానుకూల రచనలు లక్షల వ్యక్తుల జీవితాలలో చెప్పుకోదగ్గ మార్పులను తీసుకొని వచ్చాయి.

-- "ప్రజ్ఞా పురాణము" ఉపనిషత్తులలోని జీవిత సత్యాల్ని సర్వసులభం చేసింది.

-- ఈ విధంగా వ్యాస మహర్షి లక్ష్యాలను శాంతికుంజం సాధించింది.

పాతంజలి మహర్షి అలకనందా, మందాకిని సంగమ స్థానాలలో రుద్ర ప్రయాగ వద్ద యోగ విజ్ఞానం మీద అనేక ప్రయోగాలను చేసి వాటిని ప్రచారం చేసారు.

- మానవ శరీరంలో నిక్షిప్తమైన అనేక శక్తి కేంద్రాల జాగరణ వల్ల అనంతశక్తిని సంపాందించవచ్చునని నిరూపించారు.

-- దీనితో అనేక సిద్ధులు హస్తగతం అవుతాయి.

- శాంతికుంజంలో యోగత్రయి అయిన కాయకల్ప, ఆసన, ప్రాణాయామాల వల్ల అనేక మంది సాధకులలో వచ్చే అనేక పరిణామాలను ఆధునిక పరికరాలతో నిర్ణయించి, శారీరక, మానసిక మార్పులు యోగ్యులైన చికిత్సకుల ద్వారా పరీక్షించబడి,

-- సాధన సత్ఫలితాలు శాస్త్రీయ పద్ధతుల ద్వారా నిరూపించబడుచున్నవి.

యాజ్ఞవల్క్యుడు "త్రియజ్ఞ నారాయణ" ప్రాంతములో యజ్ఞవిద్యను అభ్యసించాడు. యజ్ఞ విధానంలో అనేక మార్పులను తీసుకొని వచ్చి మానవుల మీదనే కాక,

- సమస్త జీవ జంతువుల మీద ప్రభావాలను పరిశీలించి, ఆరోగ్యము చేకూర్చే విధానాలను, వాతావరణము శుద్ధి చేయుట, వనస్పతుల సంవర్ధనము, వర్షము అవసరమైనప్పుడు కురిపించుట చేశారు.
- హిమాలయాలలో వున్న ఈ దుర్గమ ప్రాంతంలో ఒక యజ్ఞకుండంలో అఖండ అగ్ని ఇప్పటికీ వుంది.

-- ఇది శివపార్వతుల వివాహంలో ప్రజ్వలించబడినది అని ప్రతీతి.

-- యాజ్ఞవల్క్యుని పరంపర ప్రతీకగా నిలిచిన అగ్నిశిఖ ఇది.

- లుప్తమైన యజ్ఞ ప్రక్రియలను వెతికి పరీక్షించి, సర్వులకు అందజేసే బాధ్యతను బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్ చేపట్టినది.

-- యజ్ఞోపచార పద్ధతులను అనుసంధానించుటకు అన్ని హంగులు వున్న ఒక ప్రయోగశాల "బ్రహ్మ వర్చస్ శోధ్ సంస్థాన్" ప్రాంగణంలో స్థాపించబడినది.

-- వన మూలికలను యజ్ఞాగ్నిలో ప్రయోగించడం వలన శారీరక, మానసిక రోగాల నివారణ, వాతావరణ కాలుష్య నివారణ మొదలగు ఫలితాలు చాలా ఆశ్చర్యజనకంగా ఉన్నాయి.

విశ్వామిత్రుడు గాయత్రీ మహామంత్ర ద్రష్టగా, నూతన సృష్టి సృజేతగా గుర్తింపబడుచున్నాడు.

ఆయన సప్తఋషులతో కూడి తపస్సు చేసి ఆదిశక్తిగా గాయత్రిని సాక్షాత్కరింప చేసుకొనిన ప్రదేశము ఈ శాంతికుంజము, గాయత్రీ తీర్థము నిర్మింపబడిన స్థలము.

✧ గురుదేవులు నాకు దివ్యచక్షువులు ప్రసాదించి దర్శింప చేసిన స్థలములోనే ఈ శాంతికుంజ స్థాపన చేశాను.

✧ విశ్వామిత్రుని సృజన, సాధన, సూక్ష్మ సంస్కారాలు ఇక్కడ చాలా ఎక్కువగా ఇప్పటికీ ఉన్నాయి.

❀ ఆ ఆదిశక్తికి యుగశక్తి స్వరూపాన్ని ఇచ్చి, 24 శక్తి ప్రతిమలను ప్రతిష్ఠించి, సంపూర్ణ విశ్వానికి "వసుధైక కుటుంబం" అనే సద్బుద్ధిని ఇచ్చే ప్రేరణ శాంతికుంజ్ నుంచి ఇవ్వబడుచున్నది.

-- అనేక సాధకులు ఇచ్చట నివసిస్తూ, గాయత్రీ అనుష్ఠానాలను చేస్తూ, ఆధ్యాత్మిక క్షేత్రంలో సిద్ధి పొందుచున్నారు.

❀ శబ్దశక్తి యొక్క వైజ్ఞానిక అనుసంధానము కూడా ఇక్కడ జరుగుచున్నది.

ఇది విశ్వామిత్ర పరంపర పునరుజ్జీవనమే.

జమదగ్ని గురుకులం ఉత్తర కాశీలో ఉండేది.

✧ పిల్లలకు, వానప్రస్థులకు సరిపోయే సమగ్రమైన శిక్షణ వ్యవస్థ ఇచ్చట ఉండేది.

-- అల్పకాలీన సాధన, ప్రాయశ్చిత్త విధానాలు, ఇతర సంస్కారాలు చేసుకొనే వీలు ఉండేది.

❀ శాంతికుంజం వద్ద కూడా <u>లోక సేవకుల శిక్షణ</u>,
బాలబాలికలకు <u>నైతిక శిక్షణ</u>,
యుగశిల్పి విద్యాలయంలో <u>సమాజ నిర్మాణ శిక్షణ</u>,

జమదగ్ని పరంపరను ముందుకు సాగించే ప్రయత్నమే.

దేవర్షి నారదుడు గుప్తకాశీలో ఉండి తపస్సు చేశాడు.

✧ తన వీణానాదంతో నిరంతరము జన జాగరణ కార్యక్రమాలలో నిమగ్నులై ఉండెడివారు. తన ఉపదేశాల వల్ల భక్తిని పెంపొందించేవారు.

❀ శాంతికుంజ్ యుగ గాయక శిక్షణలో వేల మంది పరివ్రాజకులకు శిక్షణ ఇచ్చి, జీపులలో వెళ్ళి సంగీతం ద్వారా జన జాగరణ ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇది నారద పరంపరం అనుకరణ.

దేవ ప్రయాగలో రామునకు "యోగ వాశిష్ఠము" ఉపదేశించిన వశిష్ఠులు,

✧ ఋషి ధర్మాన్ని - రాజనీతిని సమన్వయించారు.

❀ శాంతికుంజ సూత్రధారులు 1930 నుంచి 1947 వరకు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. జైళ్ళలో అనేక కష్టాలు అనుభవించారు.

-- ఆ తర్వాత సాహిత్యాన్ని సృజించి సమాజానికీ, దేశానికీ నూతన మార్గం చూపారు.

-- రాజనీతిని, ధర్మాన్ని ఎల్లప్పుడు సమన్వయించడానికి ప్రయత్నించారు.

ఆది శంకరులు జ్యోతిర్మఠము వద్ద తపస్సు చేసి,
దేశం నలుమూలలా మఠాలను స్థాపించారు.

✧ విభిన్న సంస్కృతులను సమన్వయించి,
ధార్మిక సంస్థల ద్వారా జన జాగృతిని కలుగజేయుట ఆయన లక్ష్యము.

❀ శాంతికుంజ తత్వావధానంలో 2400 గాయత్రి శక్తిపీఠాలు
ధర్మాచరణ సమున్నతకు ప్రయత్నాలు చేస్తున్నాయి.

-- అంతేకాక, భవనాలు లేకుండా నడిపే "చల ప్రజ్ఞాసంస్థలు", "స్వాధ్యాయ మండలాలు" సంపూర్ణ దేశములో యుగ చేతన ప్రకాశాన్ని ప్రసరింప జేస్తున్నాయి.

పిప్పలాద ఋషి ఋషీకేశ క్షేత్ర సమీపములో మనస్సు మీద ఆహారము యొక్క ప్రభావాన్ని పరిశీలించాడు.

✧ ఆయన రావి వృక్షఫలాలను తీసుకొని ఆత్మ సంయమనము ద్వారా ఋషిత్వము పొందాడు.

❀ నేను 24 సంవత్సరాలు గోసంస్కారిత జొన్నల నుండి రొట్టెలు తయారు చేసుకుని మజ్జిగతో కలిపి భుజించి గాయత్రీ అనుష్టానము చేశాను.

-- ఇప్పటికి ఉడికించిన అన్నము, ఆకుకూరలే నా ఆహారము.

-- శాంతికుంజ్‌లో కల్పసాధనకు వచ్చే సాధకులకు ఉడికించిన అన్నము, ఆకుకూరల ప్రభావాన్ని పరిశీలిస్తున్నారు.

✧ ఋషికేశ్‌లోనే సూత, శౌనకులు అనే పురాణ కవుల ద్వారా జ్ఞానయజ్ఞము జరిగేది.

❀ శాంతికుంజ్ నుండి వెలువడిన ప్రజ్ఞా పురాణ కథనము ఎంత ప్రఖ్యాతమైనదంటే, ప్రజలు దీనిని యుగ పురాణముగా భావిస్తున్నారు.

✧ హరిద్వార్‌లో ఉన్న హర్‌కిపైడి వద్ద హర్ష వర్ధనుడు సర్వమేధ యజ్ఞములో తన సంపదనంతను తక్షశిల విద్యాలయం కొరకు దానము చేసినాడు.

❀ శాంతికుంజ్ సూత్రధారుడు తన లక్షల సంపదను గాయత్రీ తపోభూమి నిర్మాణము, జన్మభూమి వద్ద విద్యాలయ నిర్మాణం కొరకు ఇచ్చినాడు.
తన కొరకు ఒక్క పైసా కూడ ఉంచుకొనలేదు.

-- శాంతికుంజ్‌లో శాశ్వతముగా ఉండుటకు వచ్చిన స్వయం సేవకులు కూడా ఈ పరంపరనే పాటిస్తున్నారు.

✧ కణాదఋషి అధర్వణ వేద శోధ పరంపరలో తన కాలములో ఉన్న అణు విజ్ఞానానికి వైజ్ఞానిక, ఆధ్యాత్మిక వాదానికి మధ్య సమన్వయం చేకూర్చినాడు.

అధునిక కాలంలో ప్రతీ దానికి తర్కముతో పాటు ప్రమాణాలు కూడా కావాలి.

❀ బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్‌లో ఆధ్యాత్మిక - విజ్ఞాన సమన్వయము జరుపబడుచున్నది. ఇచ్చట నుండి వచ్చే ఫలితాల కొరకు ప్రపంచమంతా ఎదురు చూస్తున్నది.

✧ బుద్ధుని పరివ్రాజకులు దీక్షలు తీసుకుని ప్రపంచ పర్యటనకు బయలుదేరినారు.

❀ శాంతికుంజ్ నుండి అన్ని దేశాలకు మన దివ్యసంస్కృతి సందేశాన్ని వినిపించుటకు అనేకులు బయలుదేరుతున్నారు.

-- భారతదేశంలో సుమారు లక్ష మంది ప్రజ్ఞాపుత్రులు ఈ కార్యక్రమమును చేపట్టినారు.

✧ ఆర్యభట్టు సౌరమండలంలోని గ్రహ, ఉపగ్రహాలు, భూమికి మధ్య శక్తిధారలు ఏ విధంగా ప్రవహిస్తున్నాయో లెక్కకట్టి, వాటి ఆధారంగా భూమి వాతావరణము, ప్రాణిసముదాయము ఏ విధంగా ప్రభావితమగుచున్నదీ తెలిపినారు.

❀ శాంతికుంజ్‌లో నెలకొల్పిన వేధశాలలో ఫలితాలను ఆధునిక యంత్రాలలో సమన్వయ పరచి జ్యోతిర్విజ్ఞాన అనుసంధాన కార్యము జరుగుచున్నది.

-- దృశ్య గణిత పంచాంగం ఇచ్చట నుండి వెలువడిన ముఖ్య జ్యోతిష ప్రచురణము.

❀ చైతన్య మహాప్రభు, సంత్‌జ్ఞానేశ్వర్,
సమర్థ గురు రామదాస్, ప్రాణనాథ మణిప్రభు, రామకృష్ణ పరమహంసలాంటి మహానుభావుల ధర్మాచరణ ప్రక్రియలను శాంతికుంజ్‌లో అనుసరిస్తారు.

**అన్నిటికన్నా ముఖ్యమైనది ఏమిటంటే,**

- అత్యంత ప్రబలమైన సంస్కారముతో నిండి ఉన్న ఈ ఆశ్రమ వాతావరణములో తేలికగా వ్యక్తి ఆధ్యాత్మికత వైపు ప్రేరేపించబడతాడు.

ఇది సూక్ష్మశరీరము ధరించి ఉన్న ఋషుల ప్రాణమయమైన సంస్కారముల సమక్షంలోనే వారి క్రియాకలాపాలు పునరుజ్జీవనమగుట చూసి నిశ్చయముగ ప్రసన్నులై వారు ఆశీర్వదించుట వలననే.

ఋషుల తపశ్శక్తి వల్లనే భూమి మీద దేవ మానవులు ఉదయించగలిగారు.

వాల్మీకి ఆశ్రమములో లవకుశుల జననం,
కణ్వాశ్రమంలో చక్రవర్తి భరతుని జననము ఇటువంటి ఉదాహరణలే.

బదరీనాథ్‌లో తపస్సుచేసి రుక్మిణీ - కృష్ణులు ప్రద్యుమ్నుని పొందారు.
అంజనీ - వాయుదేవులు తపస్వీపూష ఆశ్రమములో హనుమంతుని కన్నారు.

ఈ విధంగా హిమాలయ క్షేత్రములో చేసిన సాధనలకు అనేక సత్ఫలితాలు కలిగాయి.

- ప్రబల సంస్కారాలు ఉన్న క్షేత్రము,
  తపస్వుల సంపర్కము వల్ల లాభాలు అనేకము కలుగుతాయి.

-- స్వాతి చినుకు ముత్యపు చిప్పలో పడినచో ముత్యమౌతుంది.

-- చందన వృక్షం వద్ద ఉన్న గడ్డి కూడ సుగంధమగును.

-- చింతామణి స్పర్శ పొంది ఇనుము కూడా బంగారమగును.

- నేను ఏ హిమాలయ ద్వారం వద్ద నివశించుచున్నానో,
  ఆ హిమాలయాలలో నా గురుదేవులు సూక్ష్మ శరీరంలో అనేక శతాబ్దాలుగా నివసిస్తున్నారు.

నా బ్యాటరీని చార్జి చేయుటకు అప్పుడప్పుడు వారు పిలుస్తూనే ఉన్నారు. క్రొత్త పని బాధ్యతను నాపై వేసినప్పుడు దానికి తగిన శక్తియుక్తులను ఇచ్చుటకు నన్ను తప్పని సరిగా పిలుస్తూ వచ్చారు. ప్రతి సారి నేను క్రొత్త శక్తి భాండాగారంతో తిరిగి వచ్చిన అనుభూతి పొందాను.

- నేను ప్రజ్ఞాపుత్రులను, జాగృదాత్మలను
  ఈ యుగ పరివర్తనా సమయంలో సామర్థ్యం పొందుటకు,
  శిక్షణ పొందుటకు లేక సాధన చేయుటకు శాంతికుంజ్‌కి పిలుస్తూనే ఉన్నాను.

- గంగ ఒడిలో, హిమాలయాల నీడలో ప్రాణశక్తి నిండియున్న వాతావరణంలో అనేక మహర్షుల దివ్య సంరక్షణ ఇచ్చట లభిస్తుంది.

ఒక విధంగా శాంతికుంజ్ ఆధ్యాత్మిక శానిటోరియం.

❀ 60 సంవత్సరముల నుండి వెలుగుతున్న అఖండ దీపము,

-- నవ కుండి యజ్ఞశాలలో నిత్యము 2 గంటల యజ్ఞము,

-- నవరాత్రులలో 24 లక్షల మహాపురశ్చరణ, సాధన,


-- గాయత్రీ ఉపాసన ద్వారా నియమిత అనుష్ఠానము,

వీటన్నిటి వల్ల శాంతికుంజ్‌లో ఒక దివ్యవాతావరణం ఏర్పడి ఉంది.

శాంతికుంజ్ గాయత్రీ తీర్థములో
ఏ విధమైన విశిష్ట సాధనలు చేయలేకపోయినా,
సంస్కారిత సిద్ధపీఠము గావున అచ్చట వున్నన్నాళ్ళు
సాధనలో గడిపిన అనుభూతి కలుగును.

17 వ అధ్యాయము

# నేను జీవితమంతా విత్తినాను - కోశాను



*****

* అనేక సార్లు అనేక పెద్ద మొత్తాలలో నాకు డబ్బు అవసరమైనది.
గాయత్రీ తపోభూమి, శాంతికుంజ్, బ్రహ్మవర్చస్ భవనాలు
కొన్ని కోట్ల వ్యయంతో నిర్మించబడినాయి.

శ్రీ మనుష్యుల ముందు చేయి జాపను
అనే నా "అయాచక వ్రతం" భంగం కాకుండా అన్ని అవసరాలు తీరేవి.

* నా దగ్గర ఉన్న ప్రతీ పైసానీ భగవంతుని పొలంలో నాటినందుకు
నాకు తిరిగి ఇచ్చిన ఫలితం ఇది.

* వ్యక్తిగతంగా నా జేబులు ఖాళీగా ఉంటాయి.

-- కానీ ప్రణాళికలు కోటీశ్వరుడు కూడా సాహసించనివి వేసి సాధిస్తాను.

ఇదంతా నా గురుదేవులు ఇచ్చిన సూత్రం,
"నాటు - కోసుకో" ద్వారానే సంభవం అయింది.

*****

ఓం ........... ఓం ........... ఓం ...........

హిమాలయాల నుండి హరిద్వార్ తిరిగి వచ్చాక, ఆశ్రమం యొక్క ప్రాథమిక నిర్మాణం అయ్యాక విస్తరణకు సాధనాల అవసరం ఏర్పడింది. విషమ పరిస్థితులతో పోరాడటానికి నాకు ఎన్నో సాధనాలు, వ్యక్తుల సహకారం అవసరమైనది.

రెండు పనులు చేయవలసివున్నది.

① సంఘర్షణ,

② సృజన.

① ఇప్పటి వరకు మానవజాతి సాధించిన సభ్యత, ప్రగతి, సంస్కృతి,
వీటిని నాశనం చేయటానికి ప్రయత్నించే విషమ పరిస్థితులతో సంఘర్షించాలి.

② భవిష్యత్తును ఉజ్జ్వలంగా వెలిగేటట్టు చేసి,
సుఖ శాంతులతో నింపే పరిస్థితులను సృజించాలి.

ఈ రెండు కార్యాలు ఒకరిద్దరు కొరకు కాక,
పృథ్వి మీద నివసించే 800 కోట్ల మానవుల కొరకు చేయాలి.
అందువల్ల ఈ కార్యక్రమం బాగా విస్తరింపజేయాలి.

నా కోసం నేను ఏమీ చేసుకోనవసరం లేదు.

✳ కడుపు నింపుకోవటానికి పశుపక్ష్యాదులకు ఆహారం ఏర్పాటు చేసిన సృష్టికర్త
నన్ను ఆకలితో ఎందుకు ఉంచుతాడు?

☝ <u>ఆకలితో నిద్రలేచిన మనిషి ఎవ్వరూ ఆకలితో నిద్రపోడు.</u>

-- ఈ నమ్మకం స్వార్థపర కోరికల్ని ఆదిలోనే తుంచేసింది.

✳ లోభమోహాలు ఎప్పుడూ బాధ పెట్టలేదు.
కోరికలు, తృష్ణ, అహంకారము నన్ను తమ బంధనాలలోకి తీసుకోలేకపోయాయి.

-- చేసేదంతా భగవంతుని కొరకు గురుదేవుని నిర్దేశానుసారం చేయడమే.

ఆయన రెండు పనులు చెప్పేవారు, సంఘర్షణ, సృజన.
ఇవి చేయటానికి నాలో ఎప్పుడూ ఉత్సాహం ఉండేది.

☝ పని ఎగవేసే ప్రవృత్తి ఏనాడూ లేదు. ఆ కోరిక రాలేదు.

-- ఏది చేసినా పూర్తి తన్మయత్వం, తత్పరతతో చేయడం జన్మతః వచ్చింది.

నూతన సృజన కొరకు అనేక సాధనాలు కావాలి.

అవి ఎలా, ఎప్పుడు, ఎవరి వద్ద నుండి లభిస్తాయి?

ఈ ప్రశ్నకు జవాబుగా గురుదేవులు ఒకే ఒక విధానాన్ని తెలిపారు.

అది "నాటు-కోసుకో" (సో అండ్ రీప్).

మొక్కజొన్న విత్తనం నాటేది ఒకటే అయినా అది తిరిగి 100 రెట్లు, లేక అంత కన్నా ఎక్కువ మొక్కజొన్న పొత్తుల్ని ఇస్తుంది.

ద్రౌపది ఒక మహాత్ముని అవసరానికి తన చీరలోని చిన్న ముక్క చింపి ఇస్తే,
అది అనేక రెట్లతో వస్త్రాపహరణ సమయంలో ఆమె మానాన్ని కాపాడినది.

✳ "నీకు ఏది కావాలో దానిని నాటడం మొదలుపెట్టు"
అనే బీజ మంత్రాన్ని గురుదేవులు నాకు ఇచ్చారు.

-- ఫలితాలు ఆయన సూచించినట్లే కన్పించాయి.

శరీరము, బుద్ధి, భావనలు, భగవంతుడు స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలతో అందరికి ఇస్తాడు.

ధనాన్ని స్వయంగా ఉపార్జించుకొంటారు.
కొందరు స్వయంగా సంపాదించుకుంటే, కొందరికి వారసత్వంగా లభిస్తుంది.

నేను ఏదీ సంపాదించలేదు.
కానీ వారసత్వంగా ఎక్కువగానే పొందాను.

వీటిని నాటి సకాలంలో కోసుకోవచ్చును అనే భావనతో సమయం వృధా పోనీయకుండా ఈ పనిలో నిమగ్నమయ్యాను.

రాత్రి భగవంతుని భజన,
పగలు విరాట్ బ్రహ్మ ప్రతిరూపాలైన విశ్వమానవుని కొరకు సమయాన్ని, శ్రమను వెచ్చించడం,
ఇది శరీర సాధన అని నిర్ధారించుకొన్నాను.

✳ బుద్ధిని మెలకువతో ఉన్నప్పుడేకాక, రాత్రి కలలో కూడా లోకమంగళకరమైన పనులను చేయటానికి, తగిన ప్రణాళికలు వేయటానికి ఉపయోగించేవాడిని.

శ్రీ నా సామర్థ్యం కోసం, సంపద పెంచుకోవటానికి నేను ఎప్పుడూ పాటుపడలేదు.
నేను ఎప్పుడూ ఆలోచించలేదు.

-- నా భావాలన్నీ విరాట్ పురుషుని కొరకే.

-- వస్తువులను, మనుష్యులను కాక ఆదర్శాలను ప్రేమించాను.

✳ వెనుకబడిన వారికి చేయూతను ఇచ్చి
వారిని ముందుకు తీసుకొని రావాలి అనే భావనలే మనస్సులో మెదిలేవి.

-- ఈ విరాట్ విశ్వాన్నే పరమాత్మగా గుర్తించాను.

✧ అర్జునుడు దివ్యచక్షువులతో ఈ విరాట్ స్వరూపాన్ని దర్శించాడు.

-- యశోద కృష్ణుడి నోటిలో సృష్టి యొక్క విరాట్ స్వరూపాన్ని దర్శించింది.

-- శ్రీరాముడు కౌసల్యకు ఉయ్యాలలో తన విరాట్ స్వరూపాన్ని చూపించాడు.

నేను కూడా నా సర్వస్వం - విరాట్ బ్రహ్మ - విశ్వమానవునికే సమర్పించాను.

✳ నాటటానికి ఇంతకంటే ఉత్తమమైన భూమి లేదు.
కాలక్రమేణా అది పెరిగి పుష్పించి ఫలించింది. నా భావనలను నింపివేసింది.

-- నాకు ఇవ్వబడిన రెండు కార్యాలకు అవసరమైన సాధన సంపత్తిని సంపాదించి పెట్టింది.

శరీరము జన్మతః దుర్బలమైనది. కాని జీవనశక్తి చాలా ఎక్కువ. యౌవనంలో 24 సంవత్సరాలు కూరలు, నేయి, పాలు లేకుండా జొన్న రొట్టి, మజ్జిగతో గడపటం వల్ల అది ఇంకా కృశించింది.

✳ కానీ నాటు - కోసుకో విధానాన్ని అవలంభించాక
75 సంవత్సరముల వయస్సు వచ్చినా అది ఎంత దృఢంగా ఉంది అంటే,
కొన్ని రోజుల పూర్వము ఒక బలశాలిని నా భుజబలంతోనే ఢీకొని పలాయితుని చేయగలిగాను.

అందరికి తెలిసిన విషయమే. ఒక కిరాయి హంతకుడు ఒక సంవత్సరము క్రిందట 5 బోర్ రివాల్వర్ నా మీద ఒకదాని తరువాత మరొకటి పేల్చేడు. ఆ గుళ్ళు నా తలలో ఇరుక్కున్నాయి. రివాల్వర్ అతని చేతి నుండి భయం వల్ల జారిపోయింది.

ఇంక అతను బాకుతో నా మీదికి వచ్చి గాయపర్చడం మొదలుపెట్టాడు. పొడవబడిన చోట నుంచి రక్తం కారుతోంది. కాని ప్రతి ఆక్రమణ శరీరంలో తిన్నగా దూరిపోకుండా ప్రక్క నుంచి జారి పోయింది. డాక్టర్లు దెబ్బలకు కుట్లు వేశారు. కొన్ని వారాలలో నా శరీరం మొదటి స్థితిలోకి వచ్చేసింది.

ఇది కూడా విషమ పరీక్షలోని ఒక భాగమే అనుకోవాలి.

5 బోర్ లోడెడ్ రివాల్వర్, నిపుణుడి చేతిలో ఉండి కూడా పని చేయలేదు.

జంతువులను బలి ఇవ్వడానికి ఉపయోగపడే కత్తి 12 సార్లు నా మీద చేసిన ఆక్రమణ కేవలం తన గుర్తులను మాత్రమే మిగిల్చింది.

ఆక్రమణదారు తను ప్రయోగించిన బారల్స్ ప్రభావంవల్ల స్వయముగా దెబ్బలు తగుల్చుకొని జైలుకి వెళ్ళాడు. ఎవరి ఆదేశాల వల్ల అతను ఈ పనికి పూనుకొన్నాడో అతనికి ఉరిశిక్ష పడింది.

ఆసురీ ఆక్రమణ నిష్ఫలమైనది.

✳ మళ్ళీ ఆక్రమణదారుని కన్నా రక్షించిన వాడే శక్తిమంతుడని తెలిసింది.

ఈ రోజులలో ఒకటి నుండి అయిదు శరీరాలుగా మారే సూక్ష్మీకరణ సాధన జరుగుచున్నది. అందువలన శరీరం కొంచెం క్షీణించింది.

కానీ శరీర దారుఢ్యం ఎలా ఉంది అంటే, కావలసినన్నాళ్ళు జీవించవచ్చును.

✳ కానీ స్థూలశరీరం, సూక్ష్మ శరీర క్రియలకు అడ్డు కనుక అలా చేయను.

✳ ఈ శరీరపు జీవనశక్తి అసాధారణమైనది.

-- 75 సంవత్సరాలలో చేసిన పని సమీక్షిస్తే 750 సంవత్సరాలకు సరిపడినదని తోస్తోంది.

శ్రీ ఒక్క రోజు కూడా నిష్క్రియంగా, నిష్ప్రయోజనంగా గడపలేదు.

✳ బుద్ధిని భగవంతుని పొలంలో నాటాను. అది అసాధారణ ప్రతిభగా వికసించింది.

-- ఇప్పటి వరకు వ్రాసిన సాహిత్యాన్ని చూస్తే నా శరీర భారానికి సమానంగా ఉంటుంది.

-- ఆర్షగ్రంథాల అనువాదం నుండి,
రాబోయే ప్రజ్ఞాయుగానికి అవసరమయ్యే వివరాలన్నీ వ్రాయబడి ఉన్నాయి.

✳ క్రీ.శ. 2000 సంవత్సరముల వరకూ అవసరమయ్యే సాహిత్యాన్ని వ్రాసి ఉంచాను.

✳ ఆధ్యాత్మికతను వైజ్ఞానిక పృష్ఠభూమిలో వివరించాలని అనేక మంది కల్పనలు చేశారు. కాని దానిని సువ్యవస్థితమైన ఆచరణ (యాక్చువల్ ప్రాక్టీస్) లో పెట్టలేకపోయారు.

-- ఈ రకంగా అసంభవమైనవి, బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్‌లో సులభమైనవి.

అక్కడ నుండి లభిస్తున్న ఫలితాలను బట్టి అతి త్వరలో ఆధ్యాత్మిక విద్య పూర్తిగా ఒక విజ్ఞానంగా అభివృద్ధి చెందుతుంది అని నిర్ధారణ చేయవచ్చు.

దేశాలు తమ పంచవర్ష ప్రణాళికల ద్వారా అభివృద్ధి సాధించటానికి ఎంతో శ్రమ పడుతున్నాయి. అయినా పూర్తిగా సాధించలేక పోతున్నాయి.

✳ అలాంటప్పుడు సమస్త విశ్వమును మార్చివేసే ప్రణాళికలు, ఆలోచనలు శాంతికుంజ్ నుంచి ఏ విధంగా అదుపులో ఉంచబడి ప్రగతిని సాధిస్తున్నాయో యోచిస్తే, ఒక అద్భుతమని తోస్తుంది.

నా భావనలన్నీ వెనుకబడిన వారికి సమర్పించాను.

శివుడు కూడా అదే చేశారు. ఆయన పటాలలో అనేక విచిత్రమైన సముదాయాలు ఉన్నాయి. పాములను కూడా తన కంఠసీమలో అలంకరించుకున్నాడు.

✻ అదే దారిన నేను కూడా పయనిస్తున్నాను.

-- నా మీద కత్తి, రివాల్వర్‌తో తిరుగుబాటు చేసిన వ్యక్తిని పట్టుకొనుటకు అందరు పరుగిడినా అతనిని తరుముతున్న పోలీసులను వెనుకకు పిలిచి తప్పించుకోడానికి వీలు కల్పించాను.

శ్రీ జీవితంలో అనేక సంఘటనలలో ప్రతిపక్షాల తిరుగుబాటును నవ్వుతూ స్వీకరించాను.

✻ నేను పరిజనులను ఎంతగా ప్రేమించానో,
దానికి 100 రెట్ల ప్రేమ, అభిమానం వారి నుండి నాకు లభించింది.

-- ఆజ్ఞలను పాటించడంలో వచ్చే కష్టాలనుకాని, నష్టాలను కాని వారు లక్ష్య పెట్టలేదు.

ప్రజ్ఞా సంస్థలను నిర్మించమని కోరినప్పుడు, 2 సంవత్సరాలలో 2400 భవ్యమైన గాయత్రీశక్తి పీఠాలు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు. నా మీద తిరుగుబాటు జరిగినప్పుడు మానవ సముద్రం ఉప్పొంగిందా అన్నట్లు పరిజనులు పగ తీర్చుకోవాలి అన్న ఉద్దేశ్యంతో వచ్చి పడ్డారు.

నేను, మాతాజీ వారి భావనలను అతి కష్టం మీద మార్చగలిగాము.
ఇది నా మీద వున్న ప్రేమ, అభిమానము, ఆత్మీయత యొక్క వ్యక్తీకరణ.

✻ నా జీవితం అంతా ప్రేమను కూడ బెట్టాను, పంచాను.

-- ఈ ప్రేమబంధము వల్లనే మాతాజీ నీడ వలె అన్ని పరిస్థితులలో నాతో సహకరించి
ఒక ప్రాణం, రెండు శరీరాల వలే జీవిస్తూ, నన్ను ఇంత వాడిని చేసింది.

పశుపక్ష్యాదులలో కూడా నేను ఈ విధమైన ప్రేమను పొందగలిగాను.

మనుష్యులని చూసి దూరంగా పారిపోయే అనేక ప్రాణులు నా చుట్టూ తిరుగుతూ, నా ప్రక్కనే నిద్రపోవుట అనేక వేల మంది కళ్ళారా చూసి ఆశ్చర్యపోయారు.

✻ ఇది చమత్కారము కాదు.
విశుద్ధమైన ప్రేమ ఫలితము.

✻ అనేక సార్లు అనేక పెద్ద మొత్తాలలో నాకు డబ్బు అవసరమైనది.

గాయత్రీ తపోభూమి, శాంతికుంజ్, బ్రహ్మవర్చస్ భవనాలు
కొన్ని కోట్ల వ్యయంతో నిర్మించబడినాయి.

శ్రీ మనుష్యుల ముందు చేయి జాపను
అనే నా "అయాచక వ్రతం" భంగం కాకుండా అన్ని అవసరాలు తీరేవి.

తమ సంపూర్ణ జీవితం మిషన్ కొరకు ధారపోసిన కార్యకర్తల సంఖ్య వేయికి పైగా ఉంది.
వీరి బ్రాహ్మణోచిత అవసరాలు తీర్చే బాధ్యత శాంతికుంజ్‌ది.

వీరి యోగ్యతలు అన్య సంస్థల కార్యకర్తలతో పోల్చి చూస్తే చాలా ఎక్కువ.
వీరిలో అనేకులు తమ ఖర్చులు తాము భరిస్తూ సంస్థకు సేవలను అర్పిస్తారు.

ప్రెస్సు, ప్రచురణ, ప్రచార కార్యాలకు, వాటికి కావలసిన వాహనాలకు తదితర ఖర్చులు అనేకం ఉన్నాయి. అవి అన్నీ సకాలంలో అందజేయబడేవి.

* నా దగ్గర ఉన్న ప్రతీ పైసానీ భగవంతుని పొలంలో నాటినందుకు
నాకు తిరిగి ఇచ్చిన ఫలితం ఇది.

-- ఈ ప్రతిఫలము చూసి నాకు చాలా గర్వంగా ఉంటుంది.

జమిందారీ సమాప్తమైన తర్వాత వచ్చిన ధనరాశినంతా
గాయత్రీ తపోభూమి నిర్మాణానికి వెచ్చించాను.

పూర్వీకుల ద్వారా లభించినదంతా
నా జన్మభూమిలో హైస్కూలు, ఆస్పత్రి నిర్మాణానికి ఇచ్చివేశాను.

* వ్యక్తిగతంగా నా జేబులు ఖాళీగా ఉంటాయి.

-- కానీ ప్రణాళికలు కోటీశ్వరుడు కూడా సాహసించనివి వేసి సాధిస్తాను.

ఇదంతా నా గురుదేవులు ఇచ్చిన సూత్రం,
"నాటు - కోసుకో" ద్వారానే సంభవం అయింది.

శ్రీ "పాగు చేయకు, వెదజల్లు!
నాటు - తీసుకో!" అన్నారాయన.

ఈనాడు ప్రజ్ఞా పరివారం రూపంలో
సత్ ప్రవృత్తుల ఉద్యానవనంగా కనిపించే ఈ సంస్థ
ఈ మూలమంత్రం ఆధారంగానే నిర్మింపబడింది.

18 వ అధ్యాయము

# నాల్గవ యాత్ర - అంతిమ ఆదేశము



✻✺✻✺✻

**క్లుప్తముగా నేను చేయవలసిన ఐదు పనులు ఇవి -**

① పృథ్వి చుట్టూ వ్యాపించి ఉన్న వాయు మండలాన్ని పరిశోధించుట

② వాతావరణ కాలుష్య నివారణ

③ మహా వినాశనానికి తీసుకొని వెళ్ళే పరిస్థితుల్ని నివారించుట

④ నవయుగ నిర్మాణము

⑤ మానవులలోని దైవత్వాన్ని వికసింపజేసి, వారిని దేవ మానవులుగా పరిణతి నొందించుట

పంచకోశాలను వికసింపజేసి వాటిని "వీరభద్రులుగా" ఏ విధంగా పరిపక్వం చేయాలో వాటి ద్వారా ఏ విధంగా పని చేయించుకోగలమో దానిని నేను చెప్తానే వున్నాను.

శ్రీ ఈ పరిస్థితులలో నేను ఒకసారి శాంతికుంజ్‌లో ఉంటే,
వేరొకసారి హిమాలయాలలో, అవసరమైనప్పుడు సరిహద్దులలో వుండవచ్చును.

-- నేను ఉండే స్థానాన్ని చెప్పుట అనవసరమే కాక యుద్ధనీతి సిద్ధాంతములకు విరుద్ధము. అందువల్ల ఆ వివరాలన్నీ గుప్తంగా ఉంచుతున్నాను.

✻✺✻✺✻

ఓం ........... ఓం ........... ఓం ...........

నాల్గవసారి ఒక వారం కోసం నన్ను మళ్ళీ హిమాలయాలకు పిలిపించారు.

సందేశము ఇది వరకటి లాగానే వచ్చింది.

ఆజ్ఞ పాటించటంలో నేను ఎప్పుడూ ఆలస్యం చేయలేదు. నా శరీరం ఇచ్చిన కార్యాలు చేస్తున్నప్పటికీ మనస్సు మాత్రం హిమాలయాల వద్ద ఉన్న గురుదేవుల వద్దనే ఉంది.

***చెప్పడానికి కొంచెం సంకోచం ఉన్నా నాకు ఎలా అనిపిస్తుంది అంటే,***

❋ గురుదేవుల శరీరం హిమాలయాల్లో ఉండి,
ఆయన మనస్సు నా చుట్టూ తిరుగుతున్నట్లు ఉంటుంది.

-- ఆయన "పరావాణి" నా అంతరాళాలలో ప్రేరేపణగా వినిపిస్తూ ఉంటుంది.

యాత్ర మొదటి మూడింటిలాగానే సాగింది.

❋ ఈసారి సాధకుని పరిపక్వతను గుర్తించి సూక్ష్మ శరీరంతో రమ్మని ఆదేశించారు.

-- ఈ శరీరానికి కూడా మొదటిసారి వలె మూడు పరీక్షలు ఇవ్వవలసి వచ్చింది.

చూసిన దారి తెలిసిన దినచర్య.
గోముఖం వరకూ వెళ్ళి తపోవనం వరకు ఇది వరకు లాగే యాత్ర సాగింది.

గురుదేవుల సూక్ష్మశరీరము ఎక్కడ ఉండి ఏమి చేస్తుందో నాకు తెలియదు.
నాకు కలయిక స్థానం ముఖమల్ గుడ్డ లాంటి మైదానము మాత్రమే తెలుసు.

బ్రహ్మ కమలాన్ని గుర్తించగలను కనుక గురుదేవులను కలిసినప్పుడు దాన్ని అభివాదన చిహ్నంగా సమర్పించుకున్నాను.

☞ <u>వందన, అభివందనాలతో సమయము పాడు చేయకుండా</u>
పిలిపించిన కార్యాన్ని గురించి చర్చించారు.

☞ అయితే ఒక ఆలోచన, ఎన్ని సార్లు హిమాలయాలకు వచ్చానో,
అన్ని సార్లు పూర్వపు స్థానాన్ని వదలి క్రొత్త చోట పని ఆరంభించమని ఆదేశించారు.

-- ఈసారి కూడా అలాగే అవుతుందేమో! శాంతికుంజ్‌ని వదలి ఈ ఋషి ప్రదేశానికి వచ్చి ఉండమని ఇది వరకటి కంటే పెద్ద బాధ్యతలను అప్పగిస్తారేమో!

ప్రత్యక్షంగా కలుసుకొన్నాక గురుదేవులు నేను ఇంత వరకు చేసిన పని మీద సంతోషాన్ని వ్యక్త పరిచారు.

✻ నేను మాత్రం "సమగ్ర సమర్పణ చేసిన తర్వాత నా శరీరము, మనస్సు మీ సంపద. దానిని మీరు ఉపయోగించుకొని నాకు గొప్పతనాన్ని అపాదిస్తున్నారు" అని అన్నాను.

గురుదేవులు "నీకు ఇంత వరకు అప్పగించిన పనులన్నీ స్థానీయమైనవి. ఏ గరిష్ట మానవుడు అయినా వాటిని చేయగలడు. ఇటువంటి కార్యాలు పూర్వకాలంలో కొందరు మహానుభావులు చేశారు కూడా. నీవు ఇంక తర్వాత పనిని చేతిలోకి తీసుకొంటే, ఈ పనులన్నీ నీ సహచరులు చేయగలుగుతారు.

"మొదటి చరణాన్ని సాధించిన వాడే అగ్రగణ్యుడుగా ఉంటారు.
ఆ తర్వాత వారందరు అనుచరులు మాత్రమే.

"తరవాత ఆచరణ ఇప్పటి వరకు నీవు చేసిన పనులన్నిటికంటే చాలా క్లిష్టతరమైనది."

"స్థూల వాయుమండలము, సూక్ష్మ వాతావరణము ఈ రోజులలో ఎంత విషాక్తమైపోయాయి అంటే,

శ్రీ మానవ సభ్యత మాత్రమే కాక, అసలు అస్థిత్వమే ప్రమాద పరిస్థితుల్లో ఉంది.

-- భవిష్యత్తు అంధకారమయంగా ఉంది.

✻ నీవు, నేను, మేము అలౌకికమైన, అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టి
పరోక్షంగా ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొని నివారించాలి."

✻ "పృథ్వి చుట్టూ ఉన్న పరిధి, వాయువు, నీరు, భూమి, అన్నీ విషపూరితమై పోయాయి.

-- వైజ్ఞానికుల కౌశలముతో పాటు అర్థ లోలుపత కలిసిపోవటము వలన,
యాంత్రీకరణ వలన అన్ని చోట్ల బలహీనత, రుగ్మత, అకాల మృత్యువు తాండవిస్తున్నాయి.

-- అణ్వాయుధాలు రాజనీతిజ్ఞుల చేతిలో ఉండి ఏ క్షణంలో సంపూర్ణ పృథ్వీని భస్మం చేస్తాయో తెలియదు.

-- ఇంకొక వైపు జన సంఖ్య విస్ఫోటనం భయపెడుతోంది.
వీరు ఎక్కడ ఉంటారు? ఏమి తింటారు?

శ్రీ ఈ ప్రమాదాలన్నీ పృథ్వీని మెల్ల మెల్లగా నరకం చేసి వేస్తున్నాయి.

✻ ఈనాటి వాతావరణంలో గాలి పీల్చిన ప్రతీ వ్యక్తీ అచింత్య ఆలోచనలకు బానిస అవుతున్నాడు.

-- దాని వల్ల దుష్కర్మలు చేస్తున్నాడు.
వాటి చెడ్డ ఫలితాలు సహజంగా అనుభవిస్తున్నాడు.

-- ఇదంతా అదృశ్య లోకాల్లో నిండివున్న వికృత వాతావరణం ప్రభావమే.

-- ఈ స్థితిలో ఉన్న ఎవరైనా నర పశువులా, నర పిశాచంలా ప్రవర్తించక మానరు.

శ్రీ భగవంతుని సర్వోత్తమ సృష్టి అయిన భూమి
ఈ విధంగా నరకంగా మారటం బాధాకరమైన విషయం!

-- మహా వినాశనం వైపు వెళుతోన్న పరిస్థితుల్ని చూసి విపరీతమైన బాధ వేస్తోంది.

✱ ఈ స్థితిని మార్చి సమస్యను పరిష్కరించటానికి గోవర్ధన పర్వతాన్ని తిరిగి ఎత్తాలి.
సముద్రాన్ని లంఘించాలి.

-- దీని కొరకు నీవు వామనుడిలా పెద్ద అడుగు వేయాలి.

శ్రీ ఈ పని సాధించటానికి నీ ఒక్క శరీరము ఐదుగా మారి,
ఐదు సరిహద్దుల వద్ద యుద్ధ ప్రకటన చేయాలి.

-- కుంతివలె నీవు చైతన్యాన్ని పిండి ఐదుగురు దైవ పుత్రులకు జన్మనివ్వాలి.

-- వీరు విభిన్న సరిహద్దుల వద్ద వేరు వేరు భూమికలు నిర్వహిస్తారు."

*నేను మాటల మధ్యలో ఇలా అన్నాను,*

✱ "మీరు పరిస్థితుల గురించి చెప్పున్నారు.
వాటి పరిష్కార మార్గం ఆలోచించటం మీ పెద్దల పని.

-- నాకు పని చెప్పండి.
ఎప్పటిలాగా ఈ తోలు బొమ్మని చేతిలో ఉంచుకుని ఆడించండి.

-- సమర్పకుడనైన నాకు అజ్ఞ మాత్రమే కావాలి.

"ఇది వరకు కూడా మీరు పంపిన ప్రత్యక్ష, పరోక్ష సందేశాలకు నా వైపు నుండి నేను ఏ ఆటంకమూ పెట్టలేదు. 24 గాయత్రీ మంత్ర పురశ్చరణలు చేయుట, స్వాతంత్రోద్యమములో పాల్గొనుట, చాలా యజ్ఞములను జరిపించుట, లక్షల సంఖ్యలో పరిజనులు ఉన్న ఈ విశాల సంస్థను స్థాపించుట, మీ అజ్ఞ, మీ సంరక్షణ, మార్గదర్శకత్వం వల్ల నేను పూర్తిచేశాను."

✱ ప్రత్యక్షంగా అందరి ముందు నేను కన్పిస్తున్నా,
నా అంతఃకరణకు నేను ఎవరి వల్ల ఈ పనులన్నీ చేయగలుగుతున్నానో తెలుసు.
అందువల్ల నాతో చర్చించవలసిన అవసరం లేదు.

-- ఈనాటి పరిస్థితులను అనుసరించి మీరు ఏ అనుజ్ఞ ఇచ్చినా
నేను పాటించటానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ నా శరీరంలోని ప్రతీ అణువు, రక్తములోని ప్రతీ బిందువు,
ఆలోచనలు, అంతఃకరణము,
మీకు, విశ్వ మానవత్వానికి సమర్పింపబడినది."

*పరావాణిలో ఆయన తన ఆజ్ఞలను ఈ విధంగా తెలిపారు,*

"నీవు ఒకటి నుంచి ఐదుగా మారాలి.

పంచ పాండవులవలె నీవు ఐదు రకాల పనులు చేయవలసి ఉంటుంది.

* నీ శరీరాన్నుంచి ఐదు శరీరాలు ఏర్పర్చుకోవాలి.
  ఒకే చెట్టు మీద ఉన్న 5 పక్షుల వలె ఉండాలి.

-- దీనినే సూక్ష్మీకరణము అంటారు.

* నీవు చేయవలసిన పని సంపూర్ణ పృథ్వీ మండలానికి వ్యాపించాలి.

కనుక ఐదు శరీరాలు సూక్ష్మశరీరాలై, పరిపక్వమై స్వతంత్రంగా తమ తమ పనిని తాము చేసుకునే వరకు నీ స్థూల శరీరముతోనే వాటిని పోషించాలి.

దీనికి సుమారు ఒక సంవత్సరము లేక అంతకంటే ఎక్కువ కాలము పట్టవచ్చు.

* వాటికి సమర్థత వచ్చిన తరవాత అవి ఏ పనికి నిర్దేశింపబడినవో, ఆ దిశలో విడిచి పెట్టేయాలి.

-- కాలక్రమేణా నీ స్థూల శరీరము కూడా నీరసించి పోతుంది."

ఆ విధంగా నాకు ఆదేశం ఇవ్వబడింది. ఏమి చెయ్యాలి? ఎలా చెయ్యాలి? దీనిని ఆయన పరావాణిలో విపులంగా వివరించారు. ఆ వివరణ పాఠకులకు తెలుపమని నన్ను ఆజ్ఞాపించలేదు.

*కాని క్లుప్తముగా నేను చేయవలసిన ఐదు పనులు ఇవి -*

① పృథ్వి చుట్టూ వ్యాపించి ఉన్న వాయు మండలాన్ని పరిశోధించుట

② వాతావరణ కాలుష్య నివారణ

③ మహా వినాశనానికి తీసుకొని వెళ్ళే పరిస్థితుల్ని నివారించుట

④ నవయుగ నిర్మాణము

⑤ మానవులలోని దైవత్వాన్ని వికసింపజేసి, వారిని దేవ మానవులుగా పరిణతి నొందించుట

"ఈ పనులు ఏ విధంగా చేయాలో, నిన్ను ఐదు భాగాలుగా ఎలా విభజించుకోవాలో, దీని కొరకు ఎప్పుడూ ఎలా ఏమి చేయాలో చెపుతూ ఉంటాను.

భగీరథుడు, దధీచి లాంటి ఋషుల స్థితి పొందుటకు నీవు నీ లౌకిక క్రియాకలాపాల నుండి విశ్రాంతి తీసుకోవాలి. అనేక దిశలలో విస్తరించి ఉన్న నీ శక్తులను అంతర్ముఖం చేసుకోవాలి."

* "మా ప్రణాళికలను ధ్వంసం చేయుటకు, నీ శరీరమును సమాప్తము చేయుటకు అసురశక్తులు ప్రయత్నము చేస్తాయి.

-- ఇది వరకు జరిగిన అసుర ఆక్రమణ పునరావృతం ఎప్పుడైనా, ఏ రూపములోనైనా జరగవచ్చును.

-- కానీ, నీకు నీ పరిజనులకు నా సంరక్షణే కాక, అందరి ఋషుల సంరక్షణ ఎప్పుడూ ఉంటాయి.

ఇంతవరకు చేయుచున్న పనిని సమర్థులైన యోగ్యులైన పరిజనులకు వప్పజెప్పు. సంస్థలోని ఏ ఒక్క పని బాధ్యతా నీ మీద ఉండకూడదు. మహా పరివర్తన కొరకు నా మనస్సులో ఉన్న పూర్తి ప్రణాళికను సమయానుకూలముగా తెలుపుతూ ఉంటాను.

శ్రీ ఇలాంటి విషమ పరిస్థితులలో యుద్ధనీతిని ముందుగా చెప్పటం లక్ష్యానికే హాని కల్గిస్తుంది.

ఈసారి నన్ను ఎక్కువ కాలం పాటు ఆపలేదు.
బ్యాటరీ చార్జి చేసి అనేక దినాలు దానితో పని చేయించే కార్యక్రమంలేదుకదా!

✻ గురుదేవులు ఇలా అన్నారు, "నా శక్తి ఇప్పుడు నీతో పాటే అదృశ్యముగా వస్తుంది. ఇప్పటి నుంచి అవసరమైతే నీతో ఋషులు కూడా ఉండి సూక్ష్మ శరీరాలతో పనిచేయవలసి ఉంది."

తుదకు నాకు వీడ్కోలు ఇచ్చారు. శాంతికుంజ్ తిరిగి వచ్చాను.

నా కార్యక్రమాలను తెలిపే ఆజ్ఞ వేడుకొన్నాను. కనుక పంచకోశాలను వికసింపజేసి వాటిని "వీరభద్రులుగా" ఏ విధంగా పరిపక్వం చేయాలో వాటి ద్వారా ఏ విధంగా పని చేయించుకోగలమో దానిని నేను చెప్తూనే వున్నాను. భవిష్యత్తులో చెప్తాను కూడా.

✻ ప్రస్తుతము నేను ఏకాంతముగా ఉంటున్నాను.

-- శక్తి సముపార్జన చేసి ఒక కేంద్రముపై పూర్తిగా ప్రయోగించుట ఈ సాధన ఉద్దేశ్యము.

శ్రీ ఈ పరిస్థితులలో నేను ఒకసారి శాంతికుంజ్‌లో ఉంటే,
వేరొకసారి హిమాలయాలలో, అవసరమైనప్పుడు సరిహద్దులలో వుండవచ్చును.

-- నేను ఉండే స్థానాన్ని చెప్పుట అనవసరమే కాక యుద్ధనీతి సిద్ధాంతములకు విరుద్ధము.
అందువల్ల ఆ వివరాలన్నీ గుప్తంగా ఉంచుతున్నాను.

ఇప్పటికీ మోహవశమున అనేక మంది పరిజనులు నా స్థూల శరీరము గురించి అడుగుతూనే వున్నారు.

✻ ఈ శరీరము ఒక సంవత్సరములో భిన్న భిన్న రూపాలలో ఎచ్చట ఎప్పుడు ఏమి చేసినదో,
అది తెలుపగల స్థితిలో ఇప్పుడు నేను లేను.

-- సమయం వచ్చినపుడు అందరు వాస్తవికతను గుర్తిస్తారు.

✻ స్థూల శరీరపు విలువ ఏమున్నది,
అది ఇచ్చట ఉన్నప్పటికి సూక్ష్మ రూపము ఎచ్చటనైనా వుండవచ్చు.

-- స్థూలదృష్టి ఈ తేడాను కనిపెట్టలేదు.

※ ఈ కారణము వల్లనే నేను నా హృదయాన్ని దృఢపరుచుకొని,
కావాలని నేను ఏకాంత సాధనకు, పరిజనుల మధ్య ఒక అదృశ్యమైన తెరను వేశాను.

-- నా భౌతిక స్థూల శరీరంతో పరిచయం ఉన్న వ్యక్తులకు
దూరంగా వున్న నాకు ఎలా వుంటుందో ఊహించగలరు.

※ నేనూ మనిషినే!
నాకు కూడ భావసంవేదనలు వున్నాయి.

శ్రీ కానీ మానవ ధర్మం కంటె పెద్దది గురుదేవుల ఆజ్ఞ.

నా ఈ క్రిందటి సంవత్సర కార్యకలాపాలను గురించి, ఏకాంత వాసం గురించి వివరణ ఇచ్చాక నా పరిజనులకు ఒక మాట చెప్పదలుచుకున్నాను.

శ్రీ ఏ స్థితిలోను ఎవరికీ నేను దూరమవలేదు.
సూక్ష్మీకరణ వల్ల నేను వారికి ఇంకా దగ్గరగా వస్తున్నాను.

-- ఇప్పటికి ఈ స్థూలదేహం ఉన్నది. గురుదేవుల ఆజ్ఞ కూడా ఈ స్థూల శరీరాన్ని ఇంకా కొన్నాళ్ళు పరిపక్వమైన ఐదు వీరభద్రులతో సహా ఉండమనే.


శ్రీ మీరు మీ అంతఃకరణములో, సాధన సమయములో,
పగలు రాత్రి మెలుకువగా ఉన్నా, నిద్రపోయినా,
లోకకళ్యాణ కార్యాలను చేస్తున్నప్పుడు,
మీ విధి నిర్వహణలో ఉన్నప్పుడు,

ఎల్లప్పుడు నా సాన్నిధ్యము, సంరక్షణను అనుభవము లోనికి తెచ్చుకోవాలి.

నా స్థూలశరీర దర్శనము దుర్లభముగా ఉన్నదని నిరాశ చెందవద్దు.

19 వ అధ్యాయము

# వీరభద్రులు చేయు పనులు



✺❂✺❂✺

✺ ఈనాటి ప్రతిభావంతులు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ ఊహాలోకాలలో జీవిస్తూ తమ అహంకారాన్ని పుష్టి చేసుకొంటున్నారు.

-- తమ సామర్థ్యాన్ని, ఐశ్వర్యాన్ని పూర్తిగా విలాసాలకు మాత్రమే అంకితం చేస్తున్నారు.

-- వీరిలో ఎవరైనా తమ జీవిత విధానంలో విలాసాలకు కాక, ఆదర్శాలకు ప్రాముఖ్యతనిస్తే, వారి జీవితాలు అద్భుతమైన మార్పులు చెందుతాయి.

శ్రీ ఏ ప్రతిభను ఏ విధముగా మార్చి ఏ కార్యము చేయించాలో నా వీరభద్రులు నిర్ణయిస్తారు.

శ్రీ ఈనాడు నేను చేస్తున్న సూక్ష్మీకరణ సాధన వల్ల తయారైన అదృశ్య వీరభద్రులు నిశ్శబ్దంగా అనేకుల అంతఃకరణాలలో ప్రవేశించి, వారి అవినీతిని వదలగొట్టి,

-- వారు ధన్యులు అవటానికి ఉపయోగపడే మణి మాణిక్యాలను వదిలివేసి వస్తారు.

✺ నాశనము చేయడానికి వుపయోగించబడే బుద్ధి, శక్తి, ఐశ్వర్యము అభివృద్ధి పథకాలకు వినియోగింపబడతాయి.

✺ మానవుల స్వభావం మారిపోతే, సర్వనాశనం బదులు పృథ్వి మీద స్వర్గం వెలుస్తుంది.

✺❂✺❂✺

ఓం ........... ఓం ........... ఓం ...........

✷ నా అనుమానాలను గురుదేవులు నా అంతఃకరణంలో ఉండి తీరుస్తూవుంటారు.
ఆయన ఆత్మ నా సమీపంలోనే దృష్టిగోచరం అవుతూ ఉంటుంది.

ఆర్షగ్రంథముల అనువాదముల నుండి ప్రజ్ఞాపురాణ గ్రంథ రచన వరకు ఆయిన మార్గదర్శకత్వం నాకు అనుక్షణం లభిస్తూనే ఉన్నది. నా వాక్కు ఆయన పలుకులనే పలుకుతుంది.

గుఱ్ఱం ఏ విధంగా స్వారీ చేసే వాడి (రౌతు) సంకేతాలకు అనుగుణంగా దిశను, వేగాన్ని మార్చుకుంటుందో, అలాగే గురుదేవుల ఆజ్ఞానుసారము నేను చేసిన ప్రతి పనీ జరుగుతుంది.

బ్యాటరీ చార్జి చేయుటకు ఆయన నన్ను హిమాలయాలకు పిలిచినప్పుడు కూడా ఎక్కువ మాట్లాడరు. శానిటోరియమ్‌లో బలహీనుల ఆరోగ్యము బాగుపడినట్లే, హిమాలయాలలో నాకు అదే ఉపలబ్ధి లభిస్తుంది.

✷ గురుదేవులు, నేనూ పరస్పరం మాట్లాడే సంఘటనలు చాలా అరుదు.

ఈసారి సూక్ష్మీకరణ ప్రక్రియను, సాధనావిధిని పూర్తిగా అర్థం చేసుకున్నాను.

✷ ఏ విధంగా అయితే కుంతీదేవి తన శరీరం నుండి దేవ సంతానాలకు జన్మను ఇచ్చిందో,
సరిగ్గా అదే పద్ధతిని ఉపయోగించి నా పంచ కోశాల నుండి,

-- అనగా అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలను
5 స్వతంత్రమైన ఉనికి గల ఐదుగురు వీరభద్రుల రూపంలో వికసింపచేయాలి.

అందుకు చేయవలసిన విధి విధానాలను నేను పూర్తిగా అర్థం చేసుకున్నాను.

ఈ అయిదుగురు వీరభద్రులు పూర్తి సమర్థత పొందనంత వరకు నా వర్తమాన స్థూల శరీరాన్ని పక్షులకు గూడువలె ఉపయోగించుకొనమని ఆజ్ఞ ఇచ్చారు గురుదేవులు. నా ప్రత్యక్ష స్థూలశరీర బాధ్యతలు ఇతరులకు అప్పజెప్పే వరకు శాంతికుంజ్‌లోనే ఉండవలసి వస్తుంది.

విధానం స్పష్టమైన వెంటనే దాని కొరకు అవసరమైన సాధనను మొదలు పెట్టాను.

ఈ ఐదుగురు వీరభద్రులకు ఏ పని ఇవ్వబడుతుంది,
అవి ఏ విధంగా పని చేస్తాయి అనేది నాకు ఈ మధ్యనే తెలిసింది.

✷ ప్రపంచంలో ఈనాడు అనేకమంది విశిష్టమైన ప్రతిభా సంపన్నులు ఉన్నారు.

-- వారి ప్రతిభ ఇప్పుడు ఉపయోగపడుతున్న రీతిలోగాక, మంచి వైపు మళ్ళించగలిగితే,
అనేక మహిమాన్వితమైన పనులు తేలికగా జరిగిపోతాయి.

✷ విపరీత దిశలో వినియోగమవుతున్న ఈ ప్రతిభలను వెనక్కి మళ్ళించి,
సత్కార్యముల వైపు త్రిప్పుటకు ప్రచండమైన శక్తి అవసరమవుతుంది.

-- ఆ పని నా అంశలైన వీరభద్రులు చేస్తారు.

శ్రీ ప్రతిభా సంపన్నుల ఆలోచనా విధానాలను మార్చగలిగితే, అద్భుత ఫలితాలను సాధించవచ్చును.

నారదుడు - పార్వతి, ధ్రువుడు, ప్రహ్లాదుడు, వాల్మీకి మున్నగువారి ఆలోచనలను మార్చివేసినప్పుడు, వారు అప్పటి జీవిత విధానాన్ని మార్చుకొని సంపూర్ణ విశ్వానికే అనుసరణ యోగ్యమైన ఉదాహరణలుగా నిలిచారు.

బుద్ధ భగవానుడు - ఆనందుడు, అంగుళీ మాళుడు, ఆమ్రపాలి, అశోకుడు, హర్షవర్ధనుడు మొదలగువారి ఆలోచనా విధానాన్ని మార్చివేసినప్పుడు వారు సాధారణ స్థితి నుండి ఎదిగి విశ్వ విఖ్యాతిని పొందగలిగారు.

విశ్వామిత్రుడు సత్యయుగంలో హరిశ్చంద్రుడిని సామాన్య రాజుగా ఉండనివ్వకుండా ఎంత గొప్పగా తీర్చిదిద్దాడంటే, కలియుగంలో అతని నాటకాన్ని చూసి ఒక సాధారణ వ్యక్తి గాంధీజీగా మారి విశ్వ ఆదరణకి పాత్రుడయ్యాడు.

సంత్ వినోబా ప్రేరణ వల్ల మహాపిసినారి అయిన భామాషా తన మొత్తం ఖజానాను మహారాణా ప్రతాప్‌కు స్వతంత్రతా సంగ్రామానికి ఇచ్చి వేశాడు.

ఆదిశంకరుల ప్రేరణ వల్ల మాంధాత దేశం నలుమూలలా మఠాలు స్థాపించాడు.

సమర్థగురు రామదాసు ప్రేరణ లేకపోయి వుంటే, శివాజీ తన స్వశక్తితో ఎంత పని చేయగలిగి ఉండేవాడు?

నరేంద్రుని వెంటపడి రామకృష్ణ పరమహంస అతడిని వివేకానందునిగా మార్చివేశాడు.

గోపీ చందరాజు మనస్సును వైరాగ్యం వైపు త్రిప్పటానికి భర్తృహరి కారకుడు అయ్యాడు.

✷ ఇతిహాసంలో అధ్యాత్మికవేత్తల ప్రభావం వల్ల భౌతిక సుఖాల ఆకర్షణలను వదలి అనేక మంది ప్రతిభా సంపన్నులు, సాధారణ వ్యక్తులు మహామానవులుగా మారిపోయారు.

-- ఆత్మజ్ఞానుల అనుగ్రహం వారిని వరించి ఉండకపోతే,
వారి జీవితాలు సాధారణ స్థాయి కంటే ఎక్కువ సుఖ సౌభాగ్యాలతో గడచినా,

-- ప్రపంచ చరిత్రలో వారి పేరు సువర్ణాక్షరాలతో లిఖింపబడి ఉండేది కాదు.

నా స్వీయచరిత్ర కూడా అంతే.

✷ గురుదేవులు నా జీవితధారను పూర్తిగా మార్చివేసి ఉండకపోతే,
నేను నా కుటుంబ వృత్తి అయిన పౌరోహిత్యాన్ని చేసుకొంటూ జీవితాన్ని గడిపివేసి ఉండేవాడిని.

-- ఈనాడు నేను ఉన్న స్థితికి ఎదగగలిగి ఉండేవాడిని కాదు.

శ్రీ యుగపరివర్తన కొరకు అనేక రకాల ప్రతిభలు కావలసి ఉన్నది.

✺ తమ తర్క ప్రమాణాలతో ప్రజలలో క్రొత్త ఆలోచనా పద్ధతిని విస్తరింప చేయగలిగే <u>మేధావులు</u> కావాలి.

-- తమ భక్తి సంగీతధారలతో చైతన్య మహాప్రభువు, మీరా, సూరదాసులవలె భావనలను అతి ఉచ్ఛ రసాత్మక స్థితికి తీసుకొని వెళ్ళగలిగే <u>కళాకారులు</u> కావాలి.

-- విలాసాలలో ఖర్చు చేయకుండా చక్రవర్తి అశోకుని వలె తమ సర్వస్వాన్ని సమయానుసారంగా లోకహితం కొరకు వెచ్చించగలిగే <u>ధనవంతులు</u> కావాలి.

-- తమ ప్రభావంవల్ల ప్రజలను ఆదర్శ జీవితం వైపు మళ్ళించగలిగే గాంధీ, కార్ల్‌మార్క్స్, రూసోలాంటి <u>రాజనీతిజ్ఞులు</u> కావాలి.

-- ఇక <u>ఉత్తమ భావనలు</u> కలిగిన వ్యక్తుల ఉనికి వల్లనే అనేకుల స్వభావాలు ఆదర్శాల వైపు సునాయాసంగా మళ్ళిపోతాయి.

శ్రీ ఇన్నాళ్ళు నా జీవితంలో నేను చేసింది ఇదే.
లక్షల మంది వ్యక్తుల ఆలోచనా పద్ధతుల్లో మార్పు తీసుకొని వచ్చి లోక కళ్యాణ కార్యాల్లో తమ సర్వస్వాన్నీ అర్పించగలిగే మానసిక దక్షత వారిలో తీసుకొని వచ్చాను.

శ్రీ నా స్థూల శరీరమే ఇంత పెద్ద పని చేయగలిగినప్పుడు, నా ఆత్మ అంశములైన వీరభద్రులు ఇంత కంటే అనేక రెట్లు ఎక్కువ పనిని కచ్చితంగా సాధించగలుగుతారు.

✺ రాబోయే రోజుల్లో అనేక రకాల దుష్ప్రవృత్తులను సమూలంగా పెకిలించి ధ్వంసం చేయవలసి ఉంది. దీని కొరకు కౌరవుల అక్షౌహిణీ సేనలను సర్వనాశనం చేసిన గాండీవధారి <u>అర్జునులు</u> కావలసి ఉన్నారు.

-- తన తోకతో రాక్షసులకు కేంద్రమైన లంకను కాల్చివేయగలిగే <u>హనుమంతులు</u> కావలసి ఉన్నారు.

శ్రీ ఈ మార్పులు అంతఃకరణము మార్చుట వల్లనే సాధ్యం అవుతుంది.

✺ అబ్రహాం లింకను, జార్జి వాషింగ్టన్ అతి హీనస్థితిలో వున్న కుటుంబాలలో జన్మించారు. కాని తమ జీవన ప్రవాహదిశను పూర్తిగా మార్చివేసి తమ దేశపు రాష్ట్రపతి పదవిని అలంకరించారు.

ప్రతిభాహీనుల సంగతి వదలివేద్దాము. వారు తమ శక్తిని, బుద్ధిని చిన్న చిన్న కార్యాలకు వినియోగించుకుంటూ కాలం గడిపేస్తారు. కానీ భావనాశీలురు తమ పరాక్రమంతో కాలగతినే మార్చివేసి ఎంతో ప్రగతిని సాధించుకొనగలుగుతారు.

- ✷ స్వామి దయానంద, శ్రద్ధానంద, రామతీర్థులవంటివారు తమ జీవన దిశను మార్చుకొని తాము ఉచ్ఛస్థితిని పొందుటయేగాక, అనేకుల జీవితాలలో విలక్షణమైన మార్పుల్ని తీసుకొని రాగలిగారు.
- ✷ ఈనాటి ప్రతిభావంతులు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ ఊహాలోకాలలో జీవిస్తూ తమ అహంకారాన్ని పుష్టి చేసుకొంటున్నారు.

-- తమ సామర్థ్యాన్ని, ఐశ్వర్యాన్ని పూర్తిగా విలాసాలకు మాత్రమే అంకితం చేస్తున్నారు.

-- వీరిలో ఎవరైనా తమ జీవిత విధానంలో విలాసాలకు కాక, ఆదర్శాలకు ప్రాముఖ్యతనిస్తే, వారి జీవితాలు అద్భుతమైన మార్పులు చెందుతాయి.

శ్రీ ఏ ప్రతిభను ఏ విధముగా మార్చి ఏ కార్యము చేయించాలో నా వీరభద్రులు నిర్ణయిస్తారు.

ఈనాడు ప్రపంచ యుద్ధం ద్వారా ప్రపంచాన్ని సమూలంగా ధ్వంసం చేయాలని ఆలోచించే వారి మనస్సులు పూర్తిగా మారిపోతాయి.

- ✷ నాశనము చేయడానికి వుపయోగించబడే బుద్ధి, శక్తి, ఐశ్వర్యము అభివృద్ధి పథకాలకు వినియోగింపబడతాయి.
- ✷ మానవుల స్వభావం మారిపోతే, సర్వనాశనం బదులు పృథ్వి మీద స్వర్గం వెలుస్తుంది.

భ్రష్టమైన మానవుని బుద్ధి అతని పోకడలను కూడా భ్రష్టం కావిస్తున్నది.
వారు సంపాదించిన మొత్తము అవాంఛనీయ కార్యాలలో వినియోగిస్తున్నారు.

వీరి ఆలోచనా విధానాలు మారిపోతే వారి కార్యాచరణ పద్ధతి మారిపోవుటయే కాక, వీరిని అనుసరించే లక్షలాది వ్యక్తుల జీవితాలు ధన్యమౌతాయి.

యుగ పరివర్తన సునాయాసంగా జరుగుతుంది.

శ్రీ ఈనాడు నేను చేస్తున్న సూక్ష్మీకరణ సాధన వల్ల తయారైన అదృశ్య వీరభద్రులు నిశ్శబ్దంగా అనేకుల అంతఃకరణాలలో ప్రవేశించి, వారి అవినీతిని వదలగొట్టి,

-- వారు ధన్యులు అవటానికి ఉపయోగపడే మణి మాణిక్యాలను వదిలివేసి వస్తారు.

ఈనాడు అసంభవం అనిపించే యుగ పరివర్తన
ఆనాడు చాలా సులభంగా సాధ్యపడుతుంది.



20 వ అధ్యాయము

# ఈ భయానక పరిస్థితులు అంతరిస్తాయి



✿✿✿✿✿

- ప్రపంచంపై వ్యాపించిన వినాశకరమైన మబ్బులను చెల్లాచెదరు ఎలా చెయ్యాలన్నదే గురుదేవుల ముఖ్యమైన చింత. చింతించడమే కాక, దాని కొరకు ఆయన ప్రయత్నం కూడా చేశారు.
- ఆ ప్రయత్నాలలోనే ఒకటి, నా వ్యక్తిత్వాన్ని పవిత్రమైన ఆధ్యాత్మిక సామర్థ్యముతో నింపటం.
- ప్రపంచములోని అన్ని రకాల పండితులు,
  ప్రపంచ సర్వనాశనం చాలా దగ్గరలో ఉన్నదని భావిస్తున్నారు.

-- నేను ఒక్కడినే విపరీత ప్రవాహదిశ మళ్ళీ మంచి వైపు ప్రవహిస్తుందని కచ్చితంగా చెప్తున్నాను.

-- నా ఈ భవిష్యవాణిని చాలా గంభీరముగా తీసుకోవలెను.

- ఈనాడు ఆకాశంలో కనిపిస్తోన్న సర్వనాశనం కలిగించగలిగే మేఘాలు
  ప్రచండ వాయువు యొక్క తీవ్ర వేగాలతో ఎక్కడికో కొట్టుకుపోతాయి.

-- చీకటిని చీల్చి వెలుతురు వాతావరణమంతా నిలుస్తుంది.

ఇది ఋషుల పరాక్రమం వల్లనే సంభవం.

✿✿✿✿✿

ఓం ........... ఓం ........... ఓం ...........

- అనేక మంది భవిష్యవేత్తలు రాబోయే కాలం విపత్కరమైనదని వక్కాణిస్తున్నారు.
- క్రైస్తవుల ధర్మ గ్రంథమైన బైబిల్‌లో ప్రళయం ఆసన్నమయ్యే కాలవర్ణన ఈనాటి పరిస్థితులకు అతికించినట్టు సరిపోతుంది.
- ఇస్లామ్ ధర్మములో 14 వ శతాబ్దంలో చాలా కష్టాలు వస్తాయని చెప్పబడింది.
- భవిష్య పురాణంలో ఈ రోజులలోనే మహత్తరమైన ఆపదలు విరుచుకొని పడతాయని సూచించారు.
- సిక్కుల గురుగ్రంథ సాహెబ్‌లో కూడా ఈ విధమైన అనేక భవిష్యవాణులు ఉన్నాయి.
- కవి సూరదాసు కూడా ఈ రోజులలో రాబోయే విపత్తులు గురించి సూచనలు ఇచ్చారు.
- ఈజిప్టులో ఈ విధమైన సూచనలు గల శిలాశాసనాలు లభించాయి.
- అనేక భారతీయ భవిష్యవక్తలు కూడా ఈ మధ్య కాలంలో జరిగే భయంకరమైన మార్పులను దృశ్య, గణిత, జ్యోతిష ఆధారంగా తెలుపుతున్నారు.
- పాశ్చాత్య దేశాలలో అతి ప్రసిద్ధమైన భవిష్యవక్తలు - జీన్ డిక్సన్, ప్రొ. హరార్, ఏండర్సన్, జాన్ బవేరి, కీరో, ఆర్థర్‌క్లాక్, నోస్ట్రడేమస్, మదర్ షిప్‌టన్, ఆనందాచార్య మొదలగువారు ఈనాడు జరగబోయే పరిస్థితులను అతి భయంకరంగా వర్ణించారు.
- కొన్ని రోజుల క్రిందట కొరియాలో జరిగిన విశ్వ జ్యోతిష్యుల సమ్మేళనంలో 20 వ శతాబ్దపు అంత్యకాలంలో అతి భయంకర సంఘటనలు జరుగవచ్చునని తెలిపినారు.
- కెనడాలోని టొరెంటో నగరంలో ప్రపంచ భవిష్య విజ్ఞాన విశేషజ్ఞుల (ఫ్యూచరాలజిస్ట్స్) సమ్మేళన జరిగింది.
- వారు వర్తమాన పరిస్థితులను విశ్లేషించి అతి భయంకరమైన దుర్దినములు అతి దగ్గరలో ఉన్నాయని చెప్పారు.
- భూమి మీద గ్రహ నక్షత్రాల ప్రభావం అధ్యయనం చేసే శాస్త్రజ్ఞులు
  ఈనాడు సూర్యునిలో జరుగుతున్న మార్పులు,
  వరుసగా వచ్చే సూర్యగ్రహణాలు భూమివాసులకు చాలా హానికరమని తెలిపారు.

అంతేకాక 1980 ఉత్తరార్థంలో ఉదయించే హైలి అనే తోకచుక్క వల్ల వితరణ చెందే విష వాయువుల పరిణామం పృథ్వీవాసులకు హానికరమని తెలిపారు.

- పెరుగుతున్న జనసంఖ్య వల్ల రాబోయే రోజుల్లో అన్న పానీయాలకే కాక రోడ్డు మీద నడవటానికి కూడా స్థలం ఉండదు.

-- ఏ విధమైన ప్రణాళికలు లేక విస్తరింపబడే పరిశ్రమల వల్ల నీరు, గాలి విషపూరితమవుతున్నాయి.

-- ముఖ్యమైన ఇంధనాలైన పెట్రోలు, బొగ్గు
ఇంకొక 50 సంవత్సరాలలో సమాప్తమవుతాయి.

-- పరమాణు పరీక్షల వలన ఉత్పన్నమైన కిరణాల వలన రేపటి జన సముదాయానికి నివారించలేని రోగాలు వస్తాయి అనే భయం ఉంది.

-- అసలు అణుయుద్ధమే జరిగితే మనిషే కాక,
సమస్త జీవరాసులు ఈ పృథ్వి నుంచే అంతరిస్తాయి.

-- ఉష్ణోగ్రతలో వచ్చే మార్పులు వల్ల ధృవాలలో ఉండే మంచు కరిగి,
సముద్రం పొంగి, తిరిగి హిమయుగం రావచ్చునని శాస్త్రజ్ఞులు చెప్తున్నారు.

- ఈ విధంగా అనేక రకాల సాహిత్యాల నుంచి తథ్యాలను క్రోడీకరిస్తే,
క్రీ.శ. 1985 నుంచి క్రీ.శ. 2000 వరకు పృథ్విలో తీవ్రమైన మార్పులు సంభవించవచ్చు.

శ్రీ అంతేకాక క్రీ.శ. 2000 సంవత్సరం తర్వాత పరిస్థితులు
మంచి కొరకు మారతాయని భవిష్యవాణి చెప్తోంది.

-- ఈ వినాశనములు అంతా కూడా క్రొత్త మార్పుల కొరకు జరిగే సంఘటనలుగా గుర్తించవచ్చు.

రాజనీతిజ్ఞులు ఈనాటి మానవజాతి ముందు ఉన్న విపత్కర పరిస్థితులు సృష్టి ఆది నుంచి ఇంత వరకు రాలేదని చెప్తున్నారు.

ప్రపంచ శాంతి కొరకు అనేక సంస్థలు తమకు తోచిన ప్రయత్నాలు జరుపుతున్నాయి.
ఎక్కడో అక్కడ చిన్న యుద్ధాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి.

ఏదో ఒక రోజు ఇది ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చును.

- పూర్వకాలంలో దేవాసుర సంగ్రామాలు జరిగేవి.
అయినా సర్వనాశనానికి ఈనాడు ఉన్నన్ని అవకాశాలు లేవు.

శ్రీ ఈ విపత్తులన్నీ సూక్ష్మశరీరం కలిగివున్న ఋషులు జాగ్రత్తగా గమనిస్తున్నారు.

-- ఇలాంటి పరిస్థితులలో వారు మౌనంగా ఉండలేరు.

- ఋషుల తపస్సు స్వర్గం, ముక్తి, సిద్ధుల కోసం కాదు.

-- వీటిని ఆధ్యాత్మిక జీవితంలో ప్రవేశించిన స్థూల శరీరధారులు కూడా పొందగలరు.

- ఋషులు భగవంతుని కార్యభారాన్ని పంచుకుంటారు.
  వారి సాధన ప్రక్రియలన్నీ కూడా ఈ లక్ష్యం కొరకే.

నన్ను అనుగ్రహించిన గురుదేవులు నా ద్వారా చేయించిన ప్రతీ పనీ లోకకళ్యాణం కొరకే చేయించారు. మొట్టమొదట నాచే చేయించబడిన 24 గాయత్రీ పురశ్చరణలు కూడా లోక కళ్యాణం కొరకు అతి ముఖ్యమైన కార్యాలను నిర్వహించడానికి అవసరమయ్యే ఆత్మశక్తిని పెంపొందించటానికే చేయించారు.

- ప్రపంచంపై వ్యాపించిన వినాశకరమైన మబ్బులను చెల్లాచెదరు ఎలా చెయ్యాలన్నదే గురుదేవుల ముఖ్యమైన చింత.

-- చింతించడమే కాక, దాని కొరకు ఆయన ప్రయత్నం కూడా చేశారు.

శ్రీ ఆ ప్రయత్నాలలోనే ఒకటి, నా వ్యక్తిత్వాన్ని పవిత్రమైన ఆధ్యాత్మిక సామర్ధ్యముతో నింపటం.

- నా ఉపాసనలోని ప్రస్తుత చరణం సూక్ష్మీకరణ సాధన ప్రక్రియ
  ఒక వ్యక్తి ఖ్యాతి, ఐశ్వర్య పటిష్టతను పెంచడానికి కాదు.

-- దీనికి ఒకే ఒక ప్రయోజనం,
   మానవుడు తిరిగి ఒక ఉత్కృష్ట ఆదర్శమూర్తిగా నిలబడగలగటం.

-- గురుదేవులు ఐదుగురు వీరభద్రులను ఉపయోగించి తన ఉద్దేశ్యాన్ని పూర్తి చేయించుకుంటారు.

సాధారణ బుద్ధితో ఒక గాండీవ ధనుస్సు ఆధారంగా మహాభారత యుద్ధం గెలవడం అసంభవం. కానీ ఈశ్వరేచ్ఛ జరిగి తీరుతుంది. ఆయన వ్యక్తులను తన పనులు చేయడానికి ఒక వాహనముగా (మీడియమ్) ఉపయోగించుకుంటాడు.

మహా బలవంతుడైన హిరణ్యాక్షుడిని వరాహరూపంలో అవతరించిన ఈశ్వరుడు ఎవరి సహాయం లేకుండానే చీల్చి చెండాడినాడు.

శ్రీ ఈ మారు కూడా రాక్షసత్వం వలన ఉత్పన్నమైన విపత్కర పరిస్థితులు ఎక్కువ కాలం వుండ జాలవని నాకు అనిపిస్తోంది.

- పరివర్తన కావడానికి ఈ మహా వినాశకరమైన పనులకు ఉత్సాహం చూపించేవారు పూర్తిగా మారిపోతారు.

-- లేక వారిని మార్చగలిగే క్రొత్త శక్తులు మానవ రూపంలో ఉత్పన్నమవుతాయి.

- భవిష్యత్తులో విశ్వశాంతి కొరకు జరిపే ప్రయత్నాలలో భారతదేశపు పాత్ర చాలా ప్రముఖంగా ఉంటుంది.

ప్రపంచములోని అన్ని రకాల పండితులు,
ప్రపంచ సర్వనాశనం చాలా దగ్గరలో ఉన్నదని భావిస్తున్నారు.

-- నేను ఒక్కడినే విపరీత ప్రవాహదిశ మళ్ళీ మంచి వైపు ప్రవహిస్తుందని కచ్చితంగా చెప్తున్నాను.


-- నా ఈ భవిష్యవాణిని చాలా గంభీరముగా తీసుకోవలెను.

ఈనాడు అకాశంలో కనిపిస్తోన్న సర్వనాశనం కలిగించగలిగే మేఘాలు
ప్రచండ వాయువు యొక్క తీవ్ర వేగాలతో ఎక్కడికో కొట్టుకుపోతాయి.

-- చీకటిని చీల్చి వెలుతురు వాతావరణమంతా నిలుస్తుంది.

ఇది ఋషుల పరాక్రమం వల్లనే సంభవం.

ఇది జరగటానికి కొంత ప్రత్యక్ష పాత్ర నాది కూడా కావచ్చు.



21 వ అధ్యాయము

# నా జీవిత ఉత్తరార్థంలో కొన్ని మహత్వపూర్ణ నిర్ణయాలు



❁✳❁✳❁

శ్రీ ఈ జన్మ యొక్క పూర్ణాహుతిగా నేను 5 ఆహుతులను ఇవ్వవలసివుంది. అవి,

① ఒక లక్ష కుండముల గాయత్రీ యజ్ఞములు.

② ఒక లక్ష యుగశిల్పుల ప్రశిక్షణ.

③ ఒక లక్ష అశోక వృక్షాలను నాటుట.

④ ఒక లక్ష గ్రామ తీర్థముల స్థాపన.

⑤ ఒక లక్ష సంవత్సరముల సమయదాన సంచయము.

పైన చెప్పబడిన 5 కార్యక్రమాల ద్వారా కాలపురుషుడు నవ సృజన కార్యక్రమాలను రూపొందించడానికి ప్రయత్నిస్తున్నాడు. వీటికి తగిన సాధన సంపత్తి ఖచ్చితంగా లభించి తీరుతుంది.

శ్రీ ఈ కార్యక్రమంలో పాలు పంచుకొనే అవకాశం లభించిన వాళ్ళు
సునిశ్చితంగా యశస్సును, వైభవాన్ని పొందుతారు.

❁✳❁✳❁

ఓం ........... ఓం ........... ఓం ...........

- కష్టసాధ్యమైన పెద్ద పరీక్షలలో ఉత్తీర్ణులైతేనే వ్యక్తి గొప్పతనం రాణిస్తుంది.
-- సవాళ్ళను స్వీకరించినవాడే వీరుడు.
- యోగులు తపస్సులు, కష్టసాధ్య ప్రక్రియల్ని అనుసరించి సిద్ధి పొందుతారు.
-- మహా పురుషుల జీవితంలో అడుగడుగునా అవరోధాలే ఎదురవుతాయి.
-- వాటిని ఎదుర్కొని తమ సంకల్పబలంతో విజయాన్ని సాధిస్తారు.

శ్రీ ఈశ్వరుని ప్రేమ ఎవరి మీద ఉంటుందో,
వారిని అనేక కష్టాలకు గురిచేస్తాడు.

-- ఈశ్వరుని ప్రేమ గారడీవానివలె చమత్కారాలు చూపించటంలోనూ, చేయటంలోనూ కనిపించదు.
-- మనోకామనల పూర్తి కూడా అచట జరుగదు.

నా నిజ జీవితంలో భగవత్ కృప నాపై ఎప్పుడూ వర్షిస్తూనే వుంది.

24 లక్షల 24 మహాపురశ్చరణలు చేసే అత్యంత కఠోర సాధన నా కిశోరావస్థలోనే నాపై మోపబడింది. దీని తరువాత సంఘటన, సాహిత్య రచన, పరమార్థం వైపు ప్రజలను సమీకరించుటలాంటి కార్యాలు ఒకదాని వెంట మరొక పెద్ద బాధ్యతలు అప్పగించబడ్డాయి.

- అంతేకాక సాధనాకాలంలో దీని తర్వాత సంసారిక ఖ్యాతి ఆర్జించుకొనే అహంకారం ఉత్పన్నం అవుతుందేమోనని అడుగడుగునా పరీక్షిస్తూనే వున్నాను.

ఆదిశక్తి గాయత్రిని యుగశక్తి రూపంలో వికసింపచేయటానికి బాధ్యతను ఇచ్చి బీజము తాను కరిగిపోయి 24 లక్షల సమర్థులను ఏ విధంగా తయారుచేసుకున్నదో చూపారు గురుదేవులు. వారి ద్వారా 2400 ప్రజ్ఞా పీఠములు నిర్మించబడి సత్యయుగ వాతావరణాన్ని తీసుకురావడానికి అవసరమయ్యే ప్రయోగ పరీక్షల శృంఖల ఏర్పడటానికిగల కారణం నా యొక్క సమగ్ర ఆత్మ సమర్పణయే.

ఈ విధంగా 75 సంవత్సరాలు అన్ని పరీక్షలూ తట్టుకుంటూ గడపిన పిదప నా మీద పెద్ద బాధ్యత మోపబడింది.

- హీరక జయంతి, వసంతపంచమి నాడు అంతరిక్షం నుండి ఒక దివ్యసందేశం లభించింది.
-- ఐదువేళ్ళ సంకేతము కనిపించింది.
-- 'లక్ష' అనే శబ్దం వినిపించింది.

దీనిని అర్థము చేసుకొనుట ఒక సమస్య.

కానీ ధ్యానస్థితిలో త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం దొరికింది.

ఈ జన్మ యొక్క పూర్ణాహుతిగా నేను 5 ఆహుతులను ఇవ్వవలసివుంది. అవి,

① ఒక లక్ష కుండముల గాయత్రీ యజ్ఞములు.

② ఒక లక్ష యుగశిల్పుల ప్రశిక్షణ.

③ ఒక లక్ష అశోక వృక్షాలను నాటుట.

④ ఒక లక్ష గ్రామ తీర్థముల స్థాపన.

⑤ ఒక లక్ష సంవత్సరముల సమయదాన సంచయము.

ఈ 5 కార్యములు చాలా కష్టతరం అనిపిస్తాయి.
కానీ ఇవి చేయుట సంభవమూ, సులభమూ కూడా.

**① ఒక లక్ష గాయత్రీ యజ్ఞములు :**

- వరిష్ఠ ప్రజ్ఞాపుత్రులు ప్రతి ఒక్కరూ తన ఇంటిలో తమ జన్మదినోత్సవం జరుపుకోవాలి. ఆనాడు గాయత్రీ మంత్రంతో 108 ఆహుతులను అగ్నిహోత్రంలో అర్పించాలి.

-- అంతేకాక సమయదానము, అంశదానము ఖచ్చితంగా అమలు జరుపుతానని నిర్ణయించుకోవాలి.

-- ఒక దుర్గుణాన్ని విసర్జించి, ఒక సద్గుణాన్ని అలవరచుకొంటానని సంకల్పించుకోవాలి.

ఈ విధంగా ప్రతీ ఇంటి వాతావరణం, వాయు మండలం పరిశుద్ధమవుతాయి.

ఒకే చోట లక్ష యజ్ఞకుండాలను నిర్మించి యజ్ఞం చేస్తే దాని ప్రభావం ఆ క్షేత్రం వరకే పరిమితమయి ఉంటుంది. కానీ ఒక లక్ష ఇళ్ళలో ఈ విధంగా జన్మదినోత్సవం జరుపుకుంటే, ఒక లక్ష x 108 అంటే సుమారు ఒక కోటి ఆహుతుల యజ్ఞం పూర్తవుతుంది.

యజ్ఞం జరుపుకుంటున్నపుడు ఆతిథ్యానికై ఏ విధమైన ఖర్చు పెట్టకూడదు.

యుగసంధి కాలం క్రీ.శ. 2000 ల వరకూ ఉన్నది. అంటే ఇంకా 13 సంవత్సరాలు ఉన్నది.

- ప్రతీ సంవత్సరం ఒక లక్ష మంది ప్రజ్ఞాపరిజనులు తమ జన్మ దినోత్సవము జరుపుకుంటూవుంటే సంవత్సరానికి లక్ష యజ్ఞాలు అవుతాయి.

వీరిని చూచి ఇతరులు ఈ కార్యక్రమాన్ని చేపట్టితే ప్రతి సంవత్సరమూ అనేక లక్షల గాయత్రీ యజ్ఞములు, తద్వారా అనేక చోట్ల ఆహుతులు అర్పించబడతాయి.

- దీనివల్ల వాయుమండలము, వాతావరణము పరిశుద్ధమవడమేగాక తీసుకొన్న ప్రతీ సంకల్పముల ఆచరణల వల్ల జన సముదాయము కూడా పరిశుద్ధమౌతుంది.

### ② ఒక లక్షమందికి సంజీవనీ విద్యాశిక్షణ

శాంతికుంజ్‌లో 500 మందికి సులభముగా, 1000 మందిని ఇరికించి, శిక్షణను ఇవ్వటానికి ఏర్పాటు ఉన్నది.

- ఈ శిక్షణలో వ్యక్తిత్వ పరిష్కారము, ప్రతిభ వెలికితీయుట, కుటుంబంలో సంస్కారపూరిత వాతావరణము మరియు సమాజంలో సత్ప్రవృత్తుల అభివర్ధన లాంటి పాఠాలు నేర్పబడతాయి.

ఈ సంజీవనీ విద్యను నేర్చుకొని వచ్చిన వారు తమ తమ క్షేత్రాల్లో ఈ విద్యను ఇతరులకు నేర్పుతారని ఆశిస్తున్నాము

ప్రజ్ఞా పరివారం సంఖ్య 24,00,000.
వీరిలో ప్రతీ ఒక్కరిని ఈ శిక్షణా కార్యక్రమంలో పాలు పంచుకొమ్మని ఆహ్వానిస్తున్నాము.

- ప్రతి 24 మంది సభ్యులలో ఒక వ్యక్తి ఈ శిక్షణ కార్యక్రమము పొందినచో, సులభంగా 1 లక్ష మంది శిక్షణ పొందిన కార్యకర్తలు తయారవుతారు.

ఈ యుగసంధి కాలము పూర్తయ్యే లోపల ఈ లక్ష్యము సులభంగా సాధించగలుగుతాము.

ఈ శిక్షణ 1 మే 1986 నుంచి ప్రారంభించబడింది. శిక్షార్థులకు వసతి, శిక్షణ, భోజనము అన్నీ ఉచితము. ఎవరైనా స్వచ్ఛందంగా ఇస్తే స్వీకరిస్తాము. రానున్న 13 సంవత్సరాలలో లక్ష విద్యార్థులకు శిక్షణ ఇవ్వటానికి చాలా ఖర్చు అవుతుంది.

- కానీ ఈనాటి వరకూ ఇతరులను ఏమీ యాచించకుండా అన్ని పనులు ఎలా జరిగాయో, అదే విధంగా ఈ సంకల్పము కూడా పూర్తవుతుంది.

### ③ ఒక లక్ష అశోక వృక్షాలను నాటడం :

వృక్షారోపణ మహత్యం అందరికీ తెలిసినదే.

మేఘాల నుంచి వర్షం కురిపించుట, భూమి హరణాన్ని (సోయిల్ ఎరోజన్) ఆపుట, భూమి సారాన్ని పెంచుట, ప్రాణవాయువు విస్తరణ, వాయు ప్రదూషణ అరికట్టుట, నిర్మాణాత్మక పదార్థాల తయారి, నీడ, పక్షులూ ఇతర ప్రాణులకు ఆశ్రయము ఇచ్చుట, ఇంధనము లాంటి అనేక ఉపయోగాలు వృక్షాల వల్ల ఉన్నాయి.

వృక్షాలలో అశోక వృక్షానికి విశిష్టత ఉన్నది.
సీతాదేవికి అశోకవనంలోనే ఆశ్రయము లభించింది.
హనుమంతుడు అశోక వృక్షాలలోనే విశ్రమించాడు.

- ఆయుర్వేదంలో స్త్రీ రోగాలకు ఇది ముఖ్య ఔషధం.

-- పురుషులకు ఇది శక్తి వర్ధకమైనది.

-- సాధకులకు అశోక వృక్షము వలన మంచి ఫలితాలు లభిస్తాయి.

❁ 24 లక్షల కంటే ఎక్కువ పరిజనులు గల మన సంస్థ తలచుకుంటే 1 లక్ష అశోక వృక్షాలను నాటడం చాలా సులభము

**④ ఒక లక్ష గ్రామ తీర్థాల స్థాపన :**

❁ ఎక్కడ శ్రేష్ఠమైన కార్యములు జరుగుతాయో,
ఆధునికమైన లేక ప్రాచీన పోకడలను చూసి ఆదర్శాలకు ప్రేరణ లభిస్తుందో,
అట్టి స్థానాలను తీర్థాలు అంటారు.

-- ప్రతీ తీర్థస్థలికి ఉన్న ఇతిహాసమును పరిశీలిస్తే సంయమము, సేవ, ప్రేరణ కనిపిస్తుంది.

❁ ఈనాటి తీర్థాలు ఒకనాటి ఋషుల ఆశ్రమాలు, అరణ్యకాలు.

-- అక్కడ పరమార్థమునకు సంబంధించిన కార్యకలాపాలు,
నిత్య జీవితంలో వచ్చే సమస్యలకు పరిష్కార మార్గము చూపించబడేది.

శ్రీ ఈనాటి తీర్థాలలో పవిత్రత లోపించి,
అవి పర్యటనా కేంద్రాలుగా, వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి.

శ్రీ తీర్థాల ఆవశ్యకత ఈనాడు చాలా ఎక్కువ.

-- ఈనాటి పరిస్థితులకు అనుగుణ్యంగా తీర్థ స్థాపన జరగాలి.

మాతృభూమి యొక్క ప్రతి అణువూ ఒక దేవత.

"లక్ష గ్రామ తీర్థములను" స్థాపించుట యొక్క ఉద్దేశ్యము,
గ్రామోత్థానము, గ్రామ సేవా, గ్రామ వికాసం.

❁ వికాస దిశలో చేసే ప్రయత్నాలను, పరిశ్రమను గ్రామ దేవత పూజలాగ భావించాలి.

గ్రామాలకు తీర్థ స్వరూపం ఇవ్వడానికై పాదయాత్ర చేస్తారు లేక సైకిళ్ళ మీద జట్లు జట్లుగా బయలుదేరుతారు. పసుపు బట్టలు ధరించి మరియు భుజానికి పసుపు సంచి (ఝోలా పుస్తకాలయం) తగిలించుకొని పరివ్రాజకులు తీర్థయాత్రకు బయలు దేరుతారు.

❁ వారం రోజుల నుంచి, ఒక నెల వరకు ఈ యాత్ర కార్యక్రమము ఉంటుంది.

❁ ప్రొద్దున్న అల్పాహారం తీసుకొని ఈ జట్టు బయలుదేరుతుంది.

-- దారిలో గోడల మీద సద్వాక్య లేఖనము చేస్తూ వెళతారు.

అక్కడి పరిస్థితులకు అనుకూలమైన వాక్యాలు ముందే నిర్ణయించుకుంటారు.

- రాత్రి ఏ గ్రామంలో ఉండాలి అనేది నిర్ణయించుకొంటారు.

-- అచట శంఖాలతోను, గంటలతోను ఆ గ్రామాన్ని పరిభ్రమించి,
ఫలాన చోట గ్రామంలో భజన కార్యక్రమం జరుగుతుంది అని ప్రకటించాలి.

- అచట భజన కార్యక్రమంతో పాటు ప్రౌఢ శిక్షణ, బాల సంస్కారశాల, స్వచ్ఛత, కూరగాయల తోట, మిత వ్యయం, సహకారం, వృక్షారోపణ మహిమ చెప్పి,

-- అందరూ కలసి ఈ కార్యక్రమాలను ఎలా ఆచరించాలో తెల్పాలి.

- వీలయిన చోట ఉత్సాహవంతులైన వ్యక్తులను ఒక సమితిగా ఏర్పరచి, సమయదానము, అంశ దానము ఇచ్చి ఈ సత్ప్రవృత్తులను గ్రామంలో అభివృద్ధి చేయడానికి ప్రేరణను ఇవ్వాలి.

- రెండవ రోజు ప్రొద్దున్నే గ్రామం యొక్క ఏకత, పవిత్రత యొక్క ప్రతీకగా
అశోక వృక్షాలను నాటాలి.

- దేశంలో 7 లక్షల గ్రామాలు ఉన్నాయి.
వాటిలో లక్ష గ్రామాలను ఎన్నుకొని ఈ కార్యక్రమాన్ని సవ్యంగా చేపట్టగలిగితే,
వాటి సత్ఫలితాలు త్వరలోనే చూడవచ్చును.

### ⑤ ఒక లక్ష సంవత్సరాల సమయ దానము :

యుగపరివర్తనకై అనేక విధాల కార్యక్రమాల రూపకల్పన గావించబడ్డాయి.

- దానికి తగిన మానవశక్తి కూడా కావాలి. కేవలం సాధనల వలన పని జరుగదు.

మానవులలో సత్ప్రవృత్తులు పెంపొందింప చేసి,
వారి త్యాగభావన వల్ల ఇతరులకు ప్రేరణ ఇవ్వగల వ్యక్తులు ముందుకు రావాలి.

శ్రీ వెలిగిన జ్యోతే ఇంకొక జ్యోతిని వెలిగించగలదు.

-- వ్యక్తి సామాన్య జీవితం - ఉన్నత ఆదర్శాలకు తన జీవితంలో స్థానం ఇవ్వగలిగితే,
స్వార్థం వీడి స్వల్ప సమయం తన కుటుంబ అవసరములకు వినియోగించుకోగలిగితే,
మిగతా సమయాన్ని సమాజసేవకి వినియోగించగలడు.

ఈనాడు స్వార్థపరాయణత, సంకీర్ణత, క్షుద్రత మనిషిని పూర్తిగా ఆవరించాయి.

- 60 లక్షల మంది సన్యాస వేషధారులు ధర్మం పేరట ఇళ్ళు వదిలి నిరుద్దేశ్యంగా తిరుగుతూ ఉన్నప్పుడు, 24 లక్షల కంటె ఎక్కువ పరిజనులు గల మన సంస్థ నుండి ఒక లక్ష సంవత్సరముల సమయదానము ఇవ్వగలగటం అసంభవము కాదు.

ఒక వ్యక్తి 2 గంటలు సమయదానం రోజూ ఇస్తే సంవత్సరానికి 732 గంటలు అవుతాయి. 7 గంటలు ఒక రోజు అనుకుంటే ఇది 106 రోజుల ఒక సంవత్సరం అవుతుంది.

ఈ సంకల్పం 20 సంవత్సరముల వయస్సులో తీసుకుని 70 సంవత్సరముల వయస్సు వరకూ నిర్వహిస్తే, మొత్తం మీద 5,300 రోజులు అవుతుంది. అంటే 14 సంవత్సరాలు అన్నమాట.

- ఇలాగ ఒక లక్ష సంవత్సరాల సమయదానం పూర్తి కావటానికి 7143 మంది వ్యక్తులు ఇలాంటి సంకల్పం తీసుకుని లక్ష్యాన్ని పూర్తి చేసుకోవచ్చును.

ఇంతేకాక, ప్రజ్ఞా పరివారములోని అనేకమంది తమ పరిస్థితులలో వీలు చేసుకొని ఒక సంవత్సరం నుండి 5 సంవత్సరాల కాలం ఇవ్వడానికి నిర్ణయించుకొన్నారు. ఈ విధంగా లక్ష సంవత్సరాల సమయదానం కంటే చాలా ఎక్కువ సమయదానం వస్తుంది. పురుషుల వలె స్త్రీలు కూడా ఈ సమయదాన యజ్ఞంలో పాలుపంచుకొనవచ్చును.

- కార్యక్రమాలలో ప్రచారాత్మక, రచనాత్మక, సుధారాత్మకమైన అనేక కార్యక్రమాలు వీలును బట్టి చేయవచ్చును.

**ప్రచారాత్మక కార్యక్రమాలలో,**

① ఝోలా పుస్తకాల విక్రయములు,

② జ్ఞాన రథము,

③ స్లయిడ్ ప్రాజెక్టర్లు చూపించుట,

④ గోడలపై ఆదర్శ వాక్యాలు వ్రాయుట,

⑤ సైకిళ్ళపైన ధర్మ ప్రచార పాదయాత్రలో పాలుపంచుకొనుట,

-- ఇంతేగాక, సంగీత, సాహిత్య కళల ద్వారా చాలా పనులు చేయవచ్చును.

-- దానం చేయుట ద్వారా కూడా సహాయము చేయవచ్చును.

**రచనాత్మక కార్యక్రమాలలో**

① ప్రౌఢశిక్షః - పురుషులకు రాత్రి పాఠశాల, స్త్రీలకు మధ్యాహ్న పాఠశాల,

② బాల సంస్కారశాల,

③ వ్యాయామశాల,

④ స్వచ్ఛత సంవర్ధనము,

⑤ వృక్షారోపణ కార్యక్రమములు మొదలగునవి చేయవచ్చును.

సుధారాత్మక కార్యక్రమాలలో

అవినీతి, అవాంఛనీయత, అంధ విశ్వాసాల ఉన్మీలనము ప్రముఖమైనవి.

① జాతి పరమైన ద్వేషభావాలను తీసి వేయుట

② వరకట్నాలు నిషేధించుట,

③ మత్తు పదార్థాల నిషేదము,

④ పరదా పద్ధతి తీసివేయుట,

-- అంతేగాక అనేక విధాలైన శారీరక, మానసిక, సాహిత్య క్షేత్రాలలో కార్యక్రమాలు రూపొందించుకొనవచ్చును.

❁ వీటిని క్రియాన్వయం చేసుకొనుటకు ఈ లక్ష సంవత్సరాల సమయదానము ఉపయోగపడుతుంది.

పైన చెప్పబడిన 5 కార్యక్రమాల ద్వారా కాలపురుషుడు నవ సృజన కార్యక్రమాలను రూపొందించడానికి ప్రయత్నిస్తున్నాడు. వీటికి తగిన సాధన సంపత్తి ఖచ్చితంగా లభించి తీరుతుంది.

❁ ఈ గోవర్ధన పర్వతాన్ని అందరూ కలసి ఎత్తవలసి ఉంటుంది.

☝ ఈ యోజనలో పాలుపంచుకొన్న ప్రజ్ఞా పరిజనులు వాళ్ళు ఇచ్చిన దాని కంటె అనేక రెట్లు పొందుతారు.

-- ఈ కార్యక్రమంలో పాలు పంచుకొనే అవకాశం లభించిన వాళ్ళు సునిశ్చితంగా యశస్సును, వైభవాన్ని పొందుతారు.

☝ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోకుండా పోగొట్టుకున్న వాళ్ళు వాళ్ళ జీవితాలలో లభించే ఒక మహత్తర అవకాశాన్ని కోల్పోయినట్లే!

యుగసంధి క్రీ.శ. 2000 ల వరకూ ఉన్నది.

☝ అంత వరకూ నేను స్థూల లేక సూక్ష్మ శరీరంలో సక్రియంగానే ఉంటాను.

-- నాకు ఇవ్వబడిన పనులు పూర్తిచేసి పెడతాను.

పరిజనులందరూ ఈ మహత్వపూర్ణ కార్యక్రమాలలో నాతో కలిసి నడిచారు.

ఈ అగ్ని పరీక్షా సమయంలో వారు నన్ను వదిలివేసి వేరు అవరని నమ్ముతున్నాను.

22 వ అధ్యాయము

# నవయుగ ఆరంభము చాలా దగ్గరలో ఉన్నది



❋❋❋❋❋

- శక్తులలో రెండే ప్రధానమైనవి.
- -- వాటి ద్వారానే వినాశకర కార్యములు గాని,
  లేక శుభప్రదమైన కార్యములు గాని జరుపబడతాయి. అవి,

① శస్త్రబలము - ధనబలము,

② బుద్ధిబలము - సంఘటనాబలము.

❋ చాలా కాలము నుండి శస్త్రబలము - ధనబలము ఆధారముగా మానవత అణగద్రొక్కబడి అనుచిత మార్గాలలో ఇచ్ఛ వచ్చినట్లు ప్రవర్తన జరుగుచున్నది.

ఇది రాక్షసీశక్తి.

- రాబోయే రోజులలో దైవశక్తి అయిన బుద్ధిబలము- సంఘటనా బలము తమ ప్రభావాన్ని చూపిస్తాయి.
- -- దైవ సామర్థ్యము ఏమి చేయగలదో ప్రపంచము గుర్తిస్తుంది.

❋❋❋❋❋

ఓం ........... ఓం ........... ఓం ...........

ఈనాడు దృష్టిగోచరం అవుతున్న విపత్కర పరిస్థితులు,
విజ్ఞులు ఊహించే సంభావనలు కల్పనలు కావు.

వినాశనము జరిగి తీరుతుంది.

ශ්‍රී కానీ సమయము ఉండగానే కాలచక్రము మారి,
సత్యయుగ ధర్మాలు మళ్ళీ కనిపిస్తాయి.

❈ సాధారణ వ్యక్తుల ఇచ్ఛాశక్తి ప్రభావము (థాట్ ఫోర్స్ పవర్) చాలా బాగా పని చేస్తుంది.

-- ప్రజాభిప్రాయము చాలా ప్రభావము చూపించగలదు.

ශ්‍රී విశ్వపరిస్థితులను నాశనం చేయటానికి ఈ రోజులలో ఎవరి చేతిలో శక్తి ఉన్నదో,
వారు జాగృతమైన ప్రజాభిప్రాయానికి లొంగిపోవలసి వస్తుంది.

❈ ఈ ప్రజాభిప్రాయాన్ని మార్చుట కొరకే "ప్రజ్ఞా అభియానము" నడుపబడుచున్నది.
నిదానంగా ఇది శక్తిని పుంజుకుంటుంది.

❈ దీని ప్రభావము సమర్థులైన వ్యక్తుల మీద పడి వారి కౌశల్యము, దక్షత,
వినాశ ప్రణాళికలకు కాక, నవ నిర్మాణము కొరకు ఉపయోగించబడుతుంది.

ශ්‍රී ప్రతిభ ఒక మహత్తరమైన శక్తి.
అది ఎటు వైపు మళ్ళితే, అటు వైపు అద్భుతమైన ఫలితాలను సాధించగలుగుతుంది.

వర్ధమాన సమస్యలు - అది వాతావరణ కాలుష్యానికి సంబంధించినదైనా,
యుద్ధ సామాగ్రులను కూడ బెట్టుటైనా,
పెరుగుతున్న అవినీతియైనా లేక దుర్భిక్షము లాంటిదైనా,
ఇతర ఆపదలైనా, ఇవన్నీ వేరు వేరు సమస్యలు కావు.

❈ అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి.

❈ ఒక సమస్యను నివారించగలిగితే,
మిగతా సమస్యలకు కూడా సమాధానము దొరుకుతుంది.

ශ්‍රී శక్తులలో రెండే ప్రధానమైనవి.

-- వాటి ద్వారానే వినాశకర కార్యములు గాని,
లేక శుభప్రదమైన కార్యములు గాని జరుపబడతాయి. అవి,

① శస్త్రబలము - ధనబలము,

② బుద్ధిబలము - సంఘటనాబలము.

❋ చాలా కాలము నుండి శస్త్రబలము - ధనబలము ఆధారముగా మానవత అణగద్రొక్కబడి అనుచిత మార్గాలలో ఇచ్ఛ వచ్చినట్లు ప్రవర్తన జరుగుచున్నది.

ఇది రాక్షసీశక్తి.

శ్రీ రాబోయే రోజులలో దైవశక్తి అయిన బుద్ధిబలము- సంఘటనా బలము తమ ప్రభావాన్ని చూపిస్తాయి.

-- దైవ సామర్థ్యము ఏమి చేయగలదో ప్రపంచము గుర్తిస్తుంది.

❋ అందరూ కలసి మెలసి ఉండుట,

-- ఉన్నది పంచుకొని తినుట,

-- నైతిక జీవన విధానము,

-- న్యాయము పునఃస్థాపన మగుట,

వీటిని అతి త్వరలో చూడగలుగుతాము.

❋ క్రొత్త ప్రణాళికల వల్ల నేటి సమస్యలకు సమాధానము దొరుకుటయేగాక

-- మానవజాతి తమ చరమ లక్ష్యాన్ని గుర్తించగలుగుతుంది.

❋ "ఆత్మవత్ సర్వభూతాని"

"వసుధైక కుటుంబకమ్"

-- ఈ రెండు సిద్ధాంతాలను మానవజాతి అంగీకరించిన వెంటనే
నేటి అవాంఛనీయ పరిస్థితులను ఎదుర్కొని
తిరిగి సత్య ప్రతిష్ఠాపనకు ఏమి చేయవలెనో స్ఫురించగలదు.

శ్రీ మానవుని సామర్థ్యము అపారము.

-- చేసి తీరాలి అని నిర్ణయించుకుంటే ఏదీ అసంభవము కాదు.

-- ఈజిప్టులోని పిరమిడ్లు, గ్రేట్‌వాల్ ఆఫ్ చైనా,
తాజ్‌మహల్, సూయజ్, పనామా కాలువలలాంటివి ఎన్నో
మానవ ప్రయత్న సత్ ఫలితాలుగా గుర్తించవచ్చును.

-- స్థల, జల, వాయు మండలాలలో రవాణా సౌకర్యాలు అతని బుద్ధిబలమే కదా!

❋ నూతన యుగ నిర్మాణానికి ప్రతిభావంతులను ప్రజాభిప్రాయం ద్వారా మంచి వైపు త్రిప్పగలిగితే,

మానవునిలో దేవత్వము,

పృథ్వి మీద స్వర్గావతరణము

తప్పని సరిగా జరిగి తీరుతుంది.

శ్రీ వచ్చే రోజులలో

ఒకే భాష,

ఒకే సంస్కృతి,

ఒకే ధర్మము,

విశ్వమంతా వ్యాపిస్తుంది.

❋ జాతి, లింగము, వర్ణము, ఐశ్వర్యము ఆధారంగా మానవ విభజన జరుగదు.

ఇది జరగటానికి ఏమి చేయవలెనో తెలియుటయే గాక,
ఆలోచనాపరుల చేత పరాక్రమోపేతంగా నిర్వహింపబడుతుంది.

ఈ శుభ సమయము చాలా చాలా దగ్గరలో ఉన్నది.

దాని కొరకు మనమందరము
ఉత్సాహంతో ఎదురు చూడవచ్చును.



23 వ అధ్యాయము

# ఈ జీవనయాత్ర యొక్క గంభీరతా పూర్వక అధ్యయనం అవసరం



※⊕※⊕※

- మా జీవిత కథ జిజ్ఞాసువులు అందరికీ దీప స్తంభంగా పనిచేస్తుంది.
-- అది ఒక మేధావియైన యథార్థవాది చేపట్టిన కార్యపద్ధతి.
-- మోసం అనేది, దాచిపెట్టినదీ ఏమీ ఉండదు.
-- అసఫలత లాంఛనంగా కూడా కనిపించదు.

※ ప్రత్యక్ష సంఘటనలు కొన్ని తప్ప ఇతర విషయాల్లో మా జీవనక్రమంలో విచిత్రత, విలక్షణత పెద్దగా కనిపించవు.
-- అందువల్ల చమత్కారాలను చూడగోరే వారు నిరాశను పొందక తప్పదు.

- కానీ జరిగిన సంఘటనల వెనుక పనిచేసే తథ్యములపైన, రహస్యముల పైన ఆసక్తి కలుగుతుంది.
-- ఆధ్యాత్మిక సనాతన పరంపరాగత ప్రవాహం యొక్క పరిచయం కలుగుతుంది.

※⊕※⊕※

ఓం ........... ఓం ........... ఓం ...........

※ మంచిలోగాని, చెడులో గానీ ఒక వ్యక్తి గురించి అవగాహన ఏర్పరచుకొనేటప్పుడు,
అతని జీవితంతో జతపడివున్న ఘటనాక్రమం గురించి తెలుసుకోవాలి.

-- కుతూహలం మాత్రమేగాక, దాని తోడ్పాటు మనకు ప్రయోజనకరంగా కూడా ఉంటుంది.

※ కథతో, మా సాహిత్యంతో మా జీవన సరళికి ఘనిష్ట సంబంధం ఉంటుంది.

-- అవి అహ్లాదకరముగానూ, అనుభవ ప్రదానము చేసేవిగానూ కూడా ఉంటాయి.

మా విషయంలో బహుశా లోకుల ప్రస్తావనలో అసత్యాలు కూడా కలిసి ఉండవచ్చు.
ప్రత్యక్షంగా జరిగే కార్యకలాపాలన్నీ అందరికీ సామాన్యంగా అందుబాటులో ఉండేవే.

కానీ లోకులకు చమత్కారాలు కావాలి.

మేము సిద్ధపురుషులం కావటం వల్ల అనేకులకు సహజంగానే మా దగ్గర చేరి, మా అనుదానాలతో (వరాలతో) లాభాన్వితులై, ఆ రహస్య విషయాలను తెలుసుకోవాలనే ఉత్సుకత ఉన్నది.

నేను జీవించి ఉండటం వల్ల అవి కింవదంతులుగానే మిగులుతాయి.

*దానికి కారణం,*

శ్రీ నేను రహస్య విషయాల్ని ఎవరికీ తెలియనీయగూడదని ఆంక్ష విధించాను.

※ మా జీవన క్రమాన్ని తెలుసుకోదలచుకునేవారు,
ముందుగా మా జీవన చర్య యొక్క తత్వ దర్శనాన్ని అవగాహన చేసుకోవాలి.

శ్రీ కొంత అలౌకిక విలక్షణతను అన్వేషించే వారికి కూడా
మా జీవిత చరిత్రను చదివితే బహుశా నూతన దిశాధార లభించవచ్చు.

※ ఈ జీవిత చరిత్రలో కుతూహలం రేకెత్తించే విషయాలుగానీ,
అతిశయోక్తులుగానీ లేకపోయినప్పటికీ,

-- ఆధ్యాత్మిక విజ్ఞానం యొక్క వాస్తవ స్వరూపాన్ని,
దాని ప్రతిఫలాన్నీ అర్థం చేసుకునేందుకు తోడ్పతుతుంది.

శ్రీ వాస్తవ స్వరూపం తెలియకపోతే లోకులు భ్రాంతిలోపడి, భ్రమతో కూడిన నిరాశతో, శ్రద్ధను కోలుపోయి, ఇదంతా మోసంగా భావించవచ్చు.

-- ఈ రోజుల్లో అటువంటి ప్రచ్ఛన్న నాస్తికుల సంఖ్య చాలా ఎక్కువ.

☼ చాలా మంది పూజావ్రతాలు, చిహ్న పూజతో సరిపెట్టుకుంటారు.
అవి క్రమంగా అలవాటుగా మారిపోతుంది.
ఆనందోత్సాహాలన్నీ సమసిపోతాయి.

-- దానితో శుష్కప్రియతా, శూన్య హస్తాలూ మిగులుతాయి.

ఉపాసన వలన కలిగే శుభ పరిణామాలనూ, సత్ఫలితాలనూ ఫలశ్రుతి రూపంలో అందరూ వింటూవుంటారు.

☼ అవి తమ గీటురాయికి అందని సందర్భములో నిరాశ, నిస్పృహ కలుగుతున్నాయి.

శ్రీ మా జీవిత కథ జిజ్ఞాసువులు అందరికీ దీప స్థంభంగా పనిచేస్తుంది.

-- అది ఒక మేధావియైన యథార్థవాది చేపట్టిన కార్యపద్ధతి.

-- మోసం అనేది, దాచిపెట్టినదీ ఏమీ ఉండదు.

-- అసఫలత లాంఛనంగా కూడా కనిపించదు.

ఈ దిశలో లోతుగా అర్థం చేసుకునే ప్రయత్నము చేసేటట్లయితే,
లక్ష్యం వైపు పయనించేందుకు సరైన మార్గం దొరుకుతుంది.

శ్రీ దగ్గర దారి వెతుక్కునే వారికి నిరాశ మాత్రమే మిగులుతుంది.

☼ విసుగు, నిరాశ ఫలితాలను ఈయవు.

-- అమ్మో ఇంత ప్రయాస మావల్ల కాదు అనే వారికి,
బద్ధకస్తులకు ఉపయోగం లేదు.

శ్రీ దేనినైనా పొందాలి అంటే మూల్యము చెల్లించే తీరాలి అనేది ముందుగా అర్థం చేసుకోవాలి.

-- (అది గుర్తించకపోవడం అనేది దౌర్భాగ్యమే అనుకోవాలి.)

దానితో పాటు మొదటి నుండి చివరి వరకూ గుది గ్రుచ్చబడి ఉన్న ఆధ్యాత్మతత్వ దర్శనములను, కార్యపద్ధతినీ అర్థం చేసుకునేటట్లయితే,

☼ ఖచ్చితంగా, ఈ ప్రచ్ఛన్న భయగ్రస్తుల సంఖ్య యింత పెరిగి ఉండేది గాదు.

☼ మరో వర్గంవారు కూడా ఉన్నారు.

-- వారు వివేక దృష్టి కలిగిన యదార్థవాదులు. వారు ఋషి పరంపరలో విశ్వాసం కలవారు.

-- ఆత్మబల సంపన్నులై, తద్విభూతులతో వారితో పాటు సమస్త విశ్వ సంతతినీ కూడా చక్కదిద్దగలవారు.

-- వారి దృష్టిలో భౌతిక విజ్ఞానంతో పోలిస్తే, ఆధ్యాత్మిక విజ్ఞానం శ్రేష్టమైనది.

-- వారికి వాస్తవిక స్వరూపము, విధానము ఏమిటి అనే జిజ్ఞాస ఎక్కువ.

☝ ప్రతి పండ్లమ్మేవాడికీ, తమ రేగు పండ్లు తీపిగానే అగుపిస్తాయి.

-- కాని కట్టు కబుర్లు, కాకమ్మ కబుర్లు నమ్మని వారికి ఎవరు ఎంత పొందగలిగారు అనే అంచనా వేయడం సులభం.

✳ సరియైన రీతిలో, సరియైన వ్యక్తులు, సరియైన ప్రయోజనం కోసం కృషి చేస్తే,
దాని పరిణామం కూడా సహజంగా సరిగానే ఉంటుంది.

ఈ ఆధారంతో, ఋషి పరంపర యొక్క ఆధ్యాత్మికతను అర్ధం చేసుకుంటే, ఆ విధంగా ఆచరించే వారు వెనుదిరిగి తాము వేరుగా అనుసంధానం చేయవలసినదేమీ లేదు.

వారు మా జీవన చరిత్రను ఆద్యంతం పఠిస్తే ఇది గ్రహించగలుగుతారు.
గత 60 సంవత్సరాలలో ప్రతి ఒక్క సంవత్సరం ఈ ప్రయోజనం కొరకే వెచ్చించబడింది.

✳ గంభీరంగా ఆలోచిస్తే,
సత్పరిణామం కోరేవారు సన్మార్గాన్ని కూడా స్వంతం చేసుకోవాలని గ్రహిస్తారు.

-- అట్టి అద్భుత మార్గము ఇతరులు కూడా అనుసరింపదగినదే అయివుంటుంది.

☝ అత్మవిద్య, ఆధ్యాత్మిక విజ్ఞానముల గరిమతో ప్రభావితులైనవారు
దాని పునర్జీవనాన్ని చూడగోరుతారు.

ప్రతిపాదనల పరిణితిని గీటురాయిపై పరీక్షింపగోరుతారు.

☝ అట్టివారికి నా జీవిత చరిత్ర సంతోష ప్రదంగానూ,
సమాధాన కారకంగానూ కూడా ఉంటుంది.

✳ ప్రత్యక్ష సంఘటనలు కొన్ని తప్ప ఇతర విషయాల్లో మా జీవనక్రమంలో
విచిత్రత, విలక్షణత పెద్దగా కనిపించవు.

-- కుతూహలాన్నీ, కౌతుకాన్నీ రేకెత్తించే చమత్కారాల ప్రసక్తి వుండదు.

-- ఒక సువ్యవస్థిత, సునియోజిత రీతిలో నిష్ఠాపూర్వకంగా సమయము గడిచి పోతుంది.

-- అందువల్ల చమత్కారాలను చూడగోరే వారు నిరాశను పొందక తప్పదు.

☝ కానీ జరిగిన సంఘటనల వెనుక పనిచేసే తథ్యములపైన,
రహస్యముల పైన ఆసక్తి కలుగుతుంది.

-- ఆధ్యాత్మిక సనాతన పరంపరాగత ప్రవాహం యొక్క పరిచయం కలుగుతుంది.

-- సాఫల్య, వైఫల్యముల యొక్క కారణం ఏమిటి? అని ఆలోచిస్తారు.

❊ క్రియాకాండయే సర్వస్వం అని బిగుసుకు కూర్చునేవారు వ్యక్తిత్వ పరిష్కారం పైనా, పాత్రత పొందటంపైనా ధ్యానం ఉంచకపోవడానికి ఒక కారణం,

-- ఉపాసన చేసినా ఫలితం కనిపించక నిరాశ చెందటం,
ఆధ్యాత్మికత ఉపహాస్యాస్పదం కావటం.

శ్రీ మా క్రియాకృత్యములు అన్నీ అతి సామాన్యంగానే వున్నప్పటికీ,
దాని వెనుక గట్టి ప్రాతిపదిక వున్నది.

-- అది బ్రహ్మ తేజస్సును ఉద్భవింపజేస్తుంది.

-- దానిని మహత్వపూర్ణం చేసుకునే సమర్థత వరకూ తీసుకుపోతుంది.

❊ జీవనచర్యలోని పొరలను విస్తారంగా వొలవడం
కుతూహలం పెంచుతుందే గాని లాభంలేదు.

❊ మా క్రియాకలాపాలతో జోడింపబడియున్న అంతర్దృష్టి, ఆంతరిక తత్పరతల కలయిక,

-- నాటిన విత్తనానికి నీరు పోసి, ఎరువు వేసే ఆవశ్యకతను పూర్తి చేస్తుంది.
ఆ బీజం విశాల వృక్షంగా ఎదుగుతుంది.

❊ వస్తుతః సాధకుని వ్యక్తిత్వం సాధనాక్రమంలో ప్రాణం పోసుకుంటుంది.

-- అది లేని క్రియాకృత్యాలు క్రీడా మాత్రములుగా తయారవుతాయి.

❊ తులసీదాసుని రాముడు,
సూరదాసుని కృష్ణగోపాలుడు,
చైతన్యుని సంకీర్తన, మీరాగానము,
రామకృష్ణుని పూజ ఉత్తి క్రియాకృత్యాలతో సఫలం కాలేదు.

-- అటువంటి పూజార్చనలను, సంకీర్తనలను అనేక మంది చేస్తూవుంటారు.
కాని వారికి ప్రయోజనం ఉండదు.

రామనామము తిరగవేసి జపిస్తేనే వాల్మీకి మహర్షి కాగలిగాడు.

❊ అజామీళుడు, అంగులీమాలుడు, ఆమ్రపాలి ఏవో మంత్రాలను మాత్రమే ఉపదేశం పొందలేదు.

శ్రీ వారి జీవన సరళిని ఆధ్యాత్మిక సరళి లోనికి సరిదిద్దుకున్నారు.

❊ చాలా మంది ఏదో మంత్రోపదేశం పొంది, ఏవో కొంత పూజార్చనములు చేసి, స్తవనాలను చదివి కర్తవ్యం పూర్తయినట్లు భావిస్తున్నారు.

-- శీలము, చింతన, ప్రవర్తన, ఆ ఆదర్శ వాదము యొక్క అచ్చులో మూస పొందే ప్రయత్నం కనిపించటం లేదు.

శ్రీ కాని అది ఆత్మిక ప్రగతికి అనివార్యమని తెలుసుకోవాలి.

మా సాధనా పద్ధతిలో ఇటువంటి పొరపాటు జరగకుండా, జాగ్రత్త తీసుకోవటం జరిగింది. అది యథార్థ వాదమూ, సర్వులకూ ఉపయోగకరము కూడా.

ఈ దృష్టికోణాన్ని ధ్యానంలో వుంచుకొని
మా జీవిత చరిత్రను చదవండి.



24 వ అధ్యాయము

# ఆత్మీయులకు ముఖ్యమైన విజ్ఞప్తి వారికి నా వాగ్దానము



*****

- పిల్లల, ప్రజ్ఞాపరిజనుల విషయంలో నడవటానికి, నడిపించటానికీ, వారికి నా ఆశ్వాసన ఏమంటే,

-- వారందరూ వారి భావ సంవేదననా క్షేత్రం ఇంకా కొంత పరిష్కృతం చేసుకుంటే, వారికి ఇంతకన్న గంభీరమైన అనుభవాలు కలుగుతాయి.

- దానికి కారణం నా సూక్ష్మశరీరం క్రీ.శ. 2000 నాటికి, ఆ తరువాత కూడా అతి తీక్షణంగా ఉంటుంది.

-- ఎక్కడికి అవసరమైతే అక్కడికి క్షణంలో చేరుకోగలదు.

-- కష్టాలలో సహాయం అందుతుంది.

- మేము మా పిల్లల కొరకై ఏమి చేయాలనే కర్తవ్యాన్నీ, బాధ్యతనూ ఎన్నడూ విస్మరింపలేదు.

ఈ సంబంధంగా గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయం,

- ప్రతి ఒక్క పరిజనుడు సమయదానం, అంశదానం ఇవ్వాలని మేము కోరుకుంటున్నాము.

-- అది వీలైనదాని కంటే ఎక్కువగా కూడా కావాలని కోరిక.

*****

ఓం ........... ఓం ........... ఓం ...........

❋ సాధన వలన లభించిన మా అద్భుత సామర్థ్యంతో విశ్వమందలి మూర్ధన్య వర్గాల వారిని సన్మార్గం లోనికి మళ్ళించాలని నా ఆకాంక్ష.

సూదినీ, దారాన్నీ ఉపయోగించి సూత్రాన్ని తయారు చేయవచ్చు.
ఏ వర్గానికా వర్గం విడివిడిగా మడిగుట్టుకుని కూర్చుంటే చాలా కష్టం.

① మూర్ధన్యులలో పరిపాలకులు, ధనవంతులు, వైజ్ఞానికులు, మనీషులు ఉంటారు.

-- వారు అత్యున్నత స్థితిలోనూ ఉండవచ్చు, సామాన్య స్థితిలోనూ ఉండవచ్చు.

❋ సర్వోత్తమ స్థితిలో ఉన్నవారికి
బుద్ధి సూక్ష్మతతో పాటు అహంకారము, ఆగ్రహము ఎక్కువగా ఉంటుంది.

అందువలన ఉన్నతశ్రేణికి చెందిన వారిని మాత్రమేగాక, మధ్యమ శ్రేణికి చెందిన వారిని కూడా పరిధిలోనికి తీసుకుని, వారందరినీ పైకి తీసుకురావడానికి తగిన వ్యవస్థను రూపొందించాను.

② రెండవ వర్గం జాగృతాత్మలకు చెందినది.
వారు భారత భూమిలోనే ఎక్కువ జన్మిస్తారు.

-- మహామానవులు, మహర్షులు, మనీషులు, దేవతలు ఈ పుణ్యభూమిలో జన్మించినంతగా మరి ఎచ్చోటనూ జన్మించలేదు. వారు మనకు అతి చేరువనే ఉంటారు.

ప్రయత్నపూర్వకంగా అట్టి పూర్వపుణ్యం కలిగిన సంస్కారవంతులైనవారు దృష్టిగోచరమైనపుడు, మహాకాలుని సందేశం వారికి వినిపించి, యుగధర్మాన్ని తెలియజేసి, సమయ దుర్వినియోగాన్ని అరికట్టి, సద్వినియోగం చేసుకుని సంతోషించే ఉపదేశాన్ని వినిపిస్తాను.

❋ వారు నా హస్తగతమైతే, నీరు పోసి, నారు పోసి, సహస్రగుణం చేస్తాను.

❋ మనం ఒంటరిగా పుట్టి, పెరిగి, నశిస్తే అది గొప్ప దుర్ఘటన అవుతుంది.

-- ఒకరిని వేయి మందినిగా కలిపితే,
ప్రత్యక్ష పరిణతి గూడా సహస్ర గుణాధికంగా ఉంటుంది.

ప్రజ్ఞా పరివారం గొప్పది.
భరతభూమి అతి సారవంతమైనది.

శ్రీ అంతేగాక మా ప్రణాళిక విశ్వవ్యాప్తమైనది.
దాని పరిధిలో భారతదేశం ఒక్కటేగాక, విశ్వమంతా ఇమిడి ఉన్నది.

మేము చేసే ప్రయత్నము, విచార క్రాంతి కార్యక్రమాన్ని పరిస్థితులకు అనుగుణంగా వ్యాపింప జేసేటందుకు, ప్రతి క్షేత్రంలోనూ, ప్రతి దేశంలోనూ జాగృతాత్మల సముదాయానికి లోటు లేదు.

కార్యపద్ధతిని క్షేత్రీయ వాతావరణానికి అనుగుణంగా రూపొందించవలసి ఉన్నది.

శ్రీ కాని లక్ష్యం మాత్రం ఒకటే.
అది మస్తిష్క ప్రక్షాళన (బ్రెయిన్ వాషింగ్), విచార పరివర్తన, ప్రజ్ఞా అభియానం.

శ్రీ మనమందరం ఎక్కిడిన బాణాల వలె లక్ష్యం వైపుకు దూసుకుపోవాలి.

❀ వారిలో ఉన్న సాహస గుణము వల్ల కొందరిలో గ్రుచ్చటం, గీకడం, కుదిలించటం, ఈడవటం వంటి అనుభావాలు కలుగుతూ ఉంటాయి.

-- అటువంటి వ్యక్తులు కాలపురుషుని పిలుపుతో,
అంతరాత్మ ప్రేరణతో కూడా జాగృతులవుతారు.

-- బ్రహ్మముహూర్తంలో కోడిపుంజువలె కూత వేయటానికి ఉద్యుక్తులవుతారు.

వారిలో ప్రాణచేతన లేక కాదు.

శ్రీ మహాకాలుని పిలుపు, నా ప్రయత్నం ఏకమై
ఈ వర్గం వారిని నడుము కట్టి ముందుకు దూకేలా చేస్తాయి.

③ మూడవ వర్గం ప్రజ్ఞాపరివారం.
వీరితో నాకు వ్యక్తిగత సంబంధం ఉన్నది.

-- దీర్ఘకాలం నాతో చేదోడు వాదోడుగా పని చేయటం వల్ల
మా మధ్యగల ఆప్యాయత వారిని విడిపోనీయదు.

దీనికి కారణాలు ఉన్నాయి.

మొదటిది అనేక జన్మల స్మరణ.

అది వారికి తెలియకపోయినా, సందర్భవశాన గానీ, ప్రయత్న పూర్వకంగాగానీ పరిజనుల రూపంలో ఒక చోట చేరి నాతో కలిసిపోయారు.

శ్రీ దీనిలో 'అఖండ జ్యోతి' పాత్ర కూడా చాలా హెచ్చుగా ఉన్నది.

❀ సంఘటన పేరుతో జరిగే సృజనాత్మక కార్యక్రమం కూడా ఈ సందర్భంలో ఆకర్షణను కలుగ జేస్తున్నది.

-- తల్లిదండ్రులకూ బిడ్డలకూ ఉండే ప్రేమపూర్వక సంబంధం కూడా కలసి ఉన్నది.

పిల్లలు సహజంగా తల్లిదండ్రుల నుండి కొంత కోరుకుంటారు. మాటలు రాకపోతే ముఖ భంగిమలతో వారి కోర్కెలను వెళ్ళబుచ్చుతారు. పిల్లల కోరికలు విచిత్రంగా ఉంటాయి. అవి ఉపయోగ కరంగా ఉండవచ్చు, లేకపోవచ్చు. అవసరం ఉండవచ్చు, లేకపోవచ్చు.

ఇచ్చి పుచ్చుకోవటంతో అవి సమసి పోతాయి.

❀ ఎంత ఖర్చవుతుంది, ఎంత వ్యర్థమవుతుంది,
వస్తువు ఎందుకు పనికి వస్తుంది అనే తర్కం వారిలో ఉండదు.

వారిలో బుద్ధి పరిపక్వం కానంత వరకూ, ఉపయోగ, అనుపయోగాలు తెలియనంత వరకూ, పిల్లలకూ తల్లిదండ్రులకూ మధ్య ఈ ప్రేమ పూర్వక సంబంధం కొనసాగుతూ ఉంటుంది.

శ్రీ నాతో నా పరిజనులకు గల సంబంధం కూడా ఇటువంటిదే.

మాన్యతతో మాన్యత, అలవాటుతో అలవాటు ప్రత్యక్ష బాంధవ్యం సత్యం కాకపోవచ్చు. పూర్వజన్మ సంబంధం కావచ్చు.

❀ ఏదో అటువంటి ఘనిష్ఠ సూత్రం మాకూ, వారికీ మధ్య కనిపిస్తుంది.
అది భావ వినిమయాలు, సంపర్క సాన్నిధ్యాలకు పరిమితం కాదు.

కొందరు ప్రసన్నతకు సాధనాలు. కొందరు అవకాశం కోరుతుంటారు.
కొందరికి కష్టాలు ఎదురవుతూ ఉంటాయి. కొందరు భావగ్రస్త జంజాటంలో పడుతుంటారు.
కొందరు యింకా మంచి స్థితి కావాలని కోరుకుంటారు.

కారణం ఏదైనాగానీ ఏదో ఒక కోరికతో వస్తుంటారు.
నోటితోగానీ, చేతులతోగానీ వ్యక్తం చేస్తుంటారు.
వారి కోరిక నెరవేర్చుకోవటానికి ఆలోచిస్తారు.

❀ వారి విశ్వాసరాహిత్యం వారి ఉపలబ్ధిని సగంలోనే ఆపివేస్తుంది.

❀ యాచకునికి, దానం చేసేవానికీ గల సంబంధం విషయం వేరు.

-- తల్లిదండ్రులకూ, పిల్లలకూ మధ్యగల సంబంధం విషయం వేరు.

శ్రీ ఆవు, దూడకు మాత్రమే ఇవ్వదు. దూడ కూడా ఆవుకు కొంత ఇస్తుంది.

-- అది లేకపోతే తల్లిదండ్రులు బిడ్డల పాలన పోషణ విషయంలో శ్రద్ధ వహించరు.
వారి కోసం డబ్బు ఖర్చుపెట్టరు.

చెప్పుకోవటానికి గాయత్రీ పరివార్, ప్రజ్ఞాపరివార్ అని పేర్లు పెట్టబడ్డాయి. వాటిలో సభ్యత్వానికి రిజిష్టర్లు ఉన్నాయి. సమయదాన, అంశదానాలు ఉన్నాయి.

కాని వాస్తవిక విషయంవేరు.

అది మేమందరం బాగా అనుభవించి ఉన్నాము.

అది జన్మ జన్మాంతరముల నుండీ సంగ్రహింపబడిన ఆత్మీయత.

వారు దుఃఖభాజనులైన సంఘటనలు ఎన్నో నాకు గుర్తున్నాయి. వారు మరచిపోయి ఉండ వచ్చు. కాని వారి విశ్వాసం, పరస్పర ఆత్మీయతను అటువంటి సంఘటనలు కదిలించలేకపోయాయి. ఒకరికొకరు దగ్గర చేరటం, ఎక్కువ సమయం కలిసి ఉండటం కోసం ఆత్రుత పడుతుంటారు.

ఇది కల్పన కాదు, వాస్తవం.

ఈ అనుభూతి ఎల్లప్పుడూ కలుగుతూనే ఉంటుంది.

శ్రీ పిల్లల, ప్రజ్ఞాపరిజనుల విషయంలో నడవటానికి, నడిపించటానికీ, వారికి నా ఆశ్వాసన ఏమంటే,

-- వారందరూ వారి భావ సంవేదననా క్షేత్రం ఇంకా కొంత పరిష్కృతం చేసుకుంటే, వారికి ఇంతకన్న గంభీరమైన అనుభవాలు కలుగుతాయి.

శ్రీ దానికి కారణం నా సూక్ష్మశరీరం క్రీ.శ. 2000 నాటికి, ఆ తరువాత కూడా అతి తీక్షణంగా ఉంటుంది.

-- ఎక్కడికి అవసరమైతే అక్కడికి క్షణంలో చేరుకోగలదు.

-- అంతేకాక, స్నేహ, సహయోగములు పరామర్శ, మార్గదర్శనము వంటి ప్రయోజనములు కూడ జరుగుతాయి.

-- కష్టాలలో సహాయం అందుతుంది.

శ్రీ పిల్లలను పైకి తీసుకురావటం, ముందుకు తీసుకుపోవటంలో నా వంతు కర్తవ్యంలో యించుక కూడా తేడాగానీ, లోటుగానీ ఉండదు.

మా గురుదేవులు సూక్ష్మశరీరంతో హిమాలయాలలో నివశిస్తారు.

గత 61 సంవత్సరాలుగా వారి నిరంతర సాన్నిధ్య భాగ్యం మాకు కలుగుతూనే ఉన్నది.

వారిని చర్మ చక్షువులతో దర్శించే భాగ్యం మా జీవితంలో మూడు సార్లుగా మూడు మూడు రోజులు మాత్రమే కలిగింది.

భావసాన్నిధ్యంలో ఉత్కృష్టమైన శ్రద్ధ ఉండటం వలన దాని పరిణితి, ఏకలవ్యునికి ద్రోణా చార్యుని యందువలే, మీరాకు కృష్ణునందువలె, రామకృష్ణ పరమహంసకు కాళికామాతయందువలె ఉన్నది. మేము భవిష్యత్తులో వారి సాన్నిధ్యాన్ని యింకా ఎక్కువగా అనుభవింపగలుగుతాము.

❀ పిన్నలు పెద్దల నుండి ఎంతో కొంత కోరుకుంటారు.

-- కాని పెద్దలు కూడా పిల్లల నుండి కొంత కోరుకుంటారు.

-- నియమిత స్థానంలో మల మూత్రాలు విడవాలనీ, శిష్టాచారం తెలుసుకుని వుండాలనీ, నవ్వుతూ నవ్వించాలనీ, వస్తువును పాడుచేయరాదనీ కొన్ని కోరికలు ఉంటాయి.

☝ వీలైనంత వరకూ పిన్నలు ఆ విధంగా ప్రవర్తించాలి కూడా.

నా కోరిక కూడా అటువంటిదే.

గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన గోపాల కృష్ణుడు గోపబాలుర సహాయంతోనే ఆ పని చేసి చూపించాడు. హనుమంతుడు ఋక్ష వానరుల సహాయంతో ఎన్నో మహత్కార్యాలు చేసి చూపాడు.

నవనిర్మాణ కర్తవ్యాన్ని ఏకాకిగా నా భుజస్కంధాల పైకి ఎత్తుకోలేను.
అది అందరూ కలసి నెత్తికెత్తుకోవలసిన బాధ్యత.

☝ మేధావులు ఆ బాధ్యతను వహించకపోయినట్లయితే,
మాబాల పరివారంతోనే ఆ పని నిర్వహించక తప్పదు.

ఇంత వరకూ ఆ విధంగానే జరిగినది. ఇక ముందు రోజుల విషయం ఆలోచించాలి.

☝ మేము మా పిల్లల కొరకై ఏమి చేయాలనే కర్తవ్యాన్నీ, బాధ్యతనూ ఎన్నడూ విస్మరింపలేదు.

-- చేతన యొక్క అస్తిత్వం ఉన్నంత వరకూ విస్మరించేది లేదు.

ఈ సంబంధంగా గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయం,

☝ ప్రతి ఒక్క పరిజనుడు సమయదానం, అంశదానం ఇవ్వాలని మేము కోరుకుంటున్నాము.

-- అది వీలైనదాని కంటే ఎక్కువగా కూడా కావాలని కోరిక.

**ఎందుకంటే,**

ప్రస్తుత సమయము అంత విలువైనది.

పెద్ద పనులు చేయడానికి పెద్దవారు కావాలి.
గొప్ప పరికరాలు కూడా కావాలి.

మా పరివారంలో ప్రతివ్యక్తికి గొప్పతనం ఉన్నది. చిన్న పిల్లలవలె వారు అమాయకంగా కనిపిస్తారు. సమయం వచ్చినప్పుడు వారి గొప్పతనం కనిపిస్తుంది. గొర్రెల మందలో పెరిగిన సింహ కిశోరం కథ మా ప్రజ్ఞా పరిజనులందరికీ వర్తిస్తుంది. ముందు ముందు యింకా బాగా విశదమవుతుంది.

❀ మమ్మును మా మార్గదర్శక మహనీయులు ఒక్క క్షణంలో క్షుద్రత నుండి మహానతకు మళ్ళించారు. ఈ కాయ కల్పంలో, లోభ, మోహాల పంకం కడిగి వేయబడింది.

చిన్న చిన్న విషయాలను విస్మరించే పట్టుదల పెరిగింది.
ఆత్మ, పరమాత్మల సంయుక్త నిర్ణయం శిరోధార్యం చేసుకునే సాహసం కలిగింది.

-- ఏకాకిగా ముందుకు సాగడానికి తగిన ఆత్మవిశ్వాసం పెరిగింది.
ఆదర్శాలను భగవంతునిగా మన్నించాము.

-- తరువాత ఏకాకిగా ఉండవలసిన అవసరం లేకపోయింది.

-- సాధనా దీనస్థితి గడిచిపోయింది.
సత్యాన్ని గ్రహించి, అసత్యాన్ని అనాయాసంగా నిలువరించే శక్తి కలిగింది.

మా పరిజనులు మా జీవితయాత్రలోని ఘటనాక్రమాన్ని చదవడం మాత్రమేగాక, ఈ పర్యవేక్షణా దృష్టితో అధ్యయనంచేయాలి. అందులో దైవీ అనుగ్రహం యొక్క అవతరణ వలన, సాధన వలన సిద్ధి వంటి ప్రసంగాలు ఉండనీ, లేకపోనీ.

*అదే విధంగా గమనించవలసిన మరో విషయం,*

ఇతరులు కూడా అవలంభింపదగిన ఆధ్యాత్మికత యొక్క ప్రస్తుతీకరణ చేస్తూనే, మా ముందడుగు ఋషి పరంపరని అనుసరించి వేశామా? లేదా? అని కూడా.

❋ ఇందులో ఎక్కడ ఎంత వాస్తవముందో అంత అంచనా వేయడం,

-- ఆధ్యాత్మికత యొక్క వాస్తవ స్వరూపం,

-- ఆంతరిక పవిత్రత, బహిరంగ తీక్షణతలలో ఎంత ఆదర్శవాదాన్ని సమన్వయం చేయగలరో అంత గొప్పగా విభూతులను సంపాదింపగల ఆధ్యాత్మ తత్వ విజ్ఞానం, క్రియా విజ్ఞానం జోడింపబడి ఇవ్వబడింది.


ॐ మా అనన్య, ఆత్మీయ ప్రజ్ఞాపరిజనుల్లో నుండి ప్రతి ఒక్కరినీ మా ఈ వీలునామా వారసత్వంలో కోరేదేమంటే,

-- వారందరూ మా జీవితాన్నించి కొంత నేర్చుకోమనీ,
ప్రతి సంఘటన యొక్క యదార్థత అన్వేషించమనీ,
వీలైనంతగా అనుకరించమనీ.

అదే నా నిజమైన వారసత్వం.
అదే నేను అందించే వీలునామా.

అనుబంధము

# పూజ్య గురుదేవుల నామావళితో కుండలినీ జాగరణ విధానము




ఆత్మకథలోని పూజ్య గురుదేవుల నామావళితో జరుపబడే కుండలినీ జాగరణ విధానాన్ని మాస్టరుగారు 1997 దత్తజయంతి నాడు అందజేశారు.


ఈ సందర్భంగా ఆవిష్కరించిన "గురుసత్తా అనుగ్రహము" అనే పుస్తకములోని మాస్టరుగారి "ముందు మాట" నుండి ఈ దిగువ క్లుప్త వివరణ ఇవ్వబడుచున్నది.

❋✣❋✣❋


"రానున్న 200 సంవత్సరాల వరకూ కుండలినీ సాధనకు పాత్రత సంపాదించుకున్న సాధకులకు నేను స్వయంగా వచ్చి దిశా నిర్దేశం చేస్తాను" అని పూజ్య గురుదేవుల వాగ్దానము.

ఈ పుస్తకంలో వర్ణించిన నామావళిని ప్రతీ రోజు ఒక నిర్ణీత సంఖ్యతో సాధన చేస్తూ, దానికి తగిన ఆచరణాత్మక, భావనాత్మక మార్పులు తన జీవన సరళిలో తెచ్చుకున్న సాధకునకు కుండలినీ జాగరణ రూపములో గురుదేవుల అనుగ్రహము తప్పక లభిస్తుంది.

❋✣❋✣❋




## శరీరములో చక్రముల స్థానములు



# షట్చక్రములు - వాటి వివరణ

| చక్రము | దళములు | | అక్షరములు |
|---|---|---|---|
| మూలాధారము | 4 | వ-శ | వం,శం,షం,సం |
| స్వాధిష్ఠానము | 6 | బ-ల | బ,భ,మ, య,ర,ల |
| మణిపూరకము | 10 | డ-ఫ | డ,ఢ,ణ, త,థ, ద,ధ,న, ప,ఫ |
| అనాహతము | 12 | క-ఠ, | క,ఖ,గ,ఘ,ఙ, చ,ఛ,జ, ఝ,ఞ, ట,ఠ |
| విశుద్ధి | 16 | ప్రాణులు | అ,ఆ, ఇ,ఈ, ఉ,ఊ, ఋ,ౠ, ఎ,ఏ,ఐ, ఒ,ఓ,ఔ, అం,అః |
| ఆజ్ఞా | 2 | | హం, క్షం |
| మొత్తము | 50 | | |

| చక్రము | బీజము | తత్వము |
|---|---|---|
| మూలాధారము | లం | పృథ్వి |
| స్వాధిష్ఠానము | వం | జలము |
| మణిపూరకము | రం | అగ్ని |
| అనాహతము | యం | వాయువు |
| విశుద్ధి | హం | ఆకాశము |
| ఆజ్ఞా | ఓం | మనస్సు |

# షట్చక్రములు - వాటి వివరణ

| చక్రము | తత్వము | తన్మాత్ర | జ్ఞానేంద్రియము | కర్మేంద్రియము | వర్ణము |
|---|---|---|---|---|---|
| ఆజ్ఞా | మనస్సు | మనస్సు | మనస్సు | మనస్సు | ఇండిగో |
| విశుద్ధి | ఆకాశము | శబ్దము | చెవి | వాక్కు | నీలము |
| అనాహతము | వాయువు | స్పర్శ | చర్మము | చేతులు | ఆకుపచ్చ |
| మణిపూరకము | అగ్ని | రూపము | కన్ను | కాళ్ళు | పసుపు |
| స్వాధిష్ఠానము | జలము | రసము | నాలిక | జననేంద్రియం | కాషాయము |
| మూలాధారము | పృథ్వి | గంధము | ముక్కు | గుదము | ఎరుపు |


| చక్రము | బీజము | దళాలు | ప్రాణము | ఉపప్రాణము | కిరణాలు | గ్రహము |
|---|---|---|---|---|---|---|
| ఆజ్ఞా | ఓం | 2 | మనస్సు | మనస్సు | 64 | గురువు |
| విశుద్ధి | హం | 16 | ప్రాణము | దేవదత్తము | 72 | శుక్రుడు |
| అనాహతము | యం | 12 | ఉదానము | నాగము | 54 | సూర్యుడు |
| మణిపూరకము | రం | 10 | సమానము | కృకులము | 52 | బుధుడు |
| స్వాధిష్ఠానము | వం | 6 | వ్యానము | ధనుంజయము | 62 | చంద్రుడు |
| మూలాధారము | లం | 4 | అపానము | కూర్మము | 56 | శని |

# పంచ భూతములు - వాటి వివరణ

| తత్త్వము | ఆకాశము | వాయువు | అగ్ని | జలము | పృథ్వి |
|---|---|---|---|---|---|
| ఆకాశము | జీవాత్మ | మనస్సు | బుద్ధి | చిత్తము | అహంకారము |
| వాయువు | సమానము | వ్యానము | ఉదానము | ప్రాణము | అపానము |
| అగ్ని | చెవి | చర్మము | కన్ను | నాలుక | ముక్కు |
| జలము | శబ్దము | స్పర్శ | రూపము | రసము | గంధము |
| పృథ్వి | వాక్కు | చేతులు | కాళ్ళు | జననేంద్రియం | గుదము |
| ఆకాశము | దుఃఖము | కామము | క్రోధము | మోహము | భయము |
| వాయువు | దాటడం | పరుగు | తిరగడం | చలనం | సంకోచం |
| అగ్ని | నిద్ర | దప్పిక | ఆకలి | సంగమం | కోరిక |
| జలము | లాలాజలము | చెమట | మూత్రము | శుక్లము | రక్తము |
| పృథ్వి | గోళ్ళు, వెంట్రుకలు | చర్మము | నరాలు | మాంసము | ఎముకలు |

# ఆరోహణ క్రమము


## మూలాధార చక్రము



**1వ అధ్యాయము - సౌభాగ్య సూర్యోదయము**

1. వం - మదన మోహన మాలవ్యా ద్వారా గాయత్రీ దీక్ష పొందిన మహాత్మునికి నమస్కారము.
2. శం - గురు అనుగ్రహము వలన జన్మ జన్మల సంబంధము తెలుసుకున్న సర్వజ్ఞునకు నమస్కారము.
3. షం - స్వాదేంద్రియము, జననేంద్రియములను పూర్తిగా అదుపులో ఉంచుకున్న జితేంద్రియునకు నమస్కారము.
4. సం - స్వాధ్యాయమే వ్యసనముగా గల సాధనారతునకు నమస్కారము.

# స్వాధిష్ఠాన చక్రము



5. బం - కాలాన్ని గెలిచిన మహాకాలునికి నమస్కారము.

**<u>2 వ అధ్యాయము</u> - మూడు జన్మల సంబంధము - ఈ జన్మలో సమర్పణ**

6. భం - గురుసత్తాకు సంపూర్ణ సమర్పణ చేసుకున్న శ్రద్ధాపూరితునకు నమస్కారము.

**<u>3 వ అధ్యాయము</u> - మార్గదర్శకుని ఆదేశము - 4 సార్లు హిమాలయ యాత్రలు**


7. మం - "గురువులను వెదకకండి, గురువే పరుగు పరుగున వచ్చి మార్గము చూపిస్తారు" అన్న రహస్యాన్ని తెలిపిన శిష్య సులభునికి నమస్కారము.

8. యం - గురువు యొక్క ప్రథమ దర్శనములోనే అతి తీవ్ర సాధనలు ఇవ్వబడ్డ తితీక్ష కలవానికి నమస్కారము.

9. రం - ప్రథమ హిమాలయ యాత్రలో స్థూల జగత్తును వశము చేసుకున్న భూపతికి నమస్కారము.

10. లం - పూజ్య గురుదేవుల పిలుపు కొరకు నిరీక్షిస్తూ, బాధ్యతలను నిరంతరము నెరవేరుస్తున్న విఖ్యాతునకు నమస్కారము.

# మణిపూరక చక్రము



11. డం - స్థూలజగత్తులో ఉంటూనే, సూక్ష్మ జగత్తులోని క్రియాకలాపాలు అవలీలగా చేయగలిగే త్రిలోకాత్మునకు నమస్కారము.

12. ఢం - 24 గాయత్రీ మహామంత్ర పురశ్చరణలు, అఖండ దీప సముఖములో చేసిన విశ్వామిత్ర పరాయణునకు నమస్కారము.

**<u>4 వ అధ్యాయము</u> - మూడు కార్యక్రమాల వివరణ**

13. ణం - అఖండ దీపాన్ని స్థాపించిన అఖండునకు నమస్కారము.

14. తం - స్వాతంత్ర్యము వచ్చే వరకు కాంగ్రెసు కార్యకర్తగా, స్వయం సేవకునిగా సంపూర్ణ సమర్పణతో పనిచేసిన సంగ్రామ సేవకునకు నమస్కారము.

**<u>5 వ అధ్యాయము</u> - సాఫల్యము కొరకు రహస్య సూత్రాలు**

15. థం - యోగాభ్యాసమనగా నిత్యము చేసే పనులను ఉదాత్త భావనతో చేయుట అని తెల్పిన ప్రేరణాప్రదునకు నమస్కారము.

**<u>6 వ అధ్యాయము</u> - మొదటి పిలుపు - అడుగు అడుగునా ప్రమాదాలు**

**<u>7 వ అధ్యాయము</u> - హిమాలయ గుహలలో ఋషుల సాక్షాత్కారము**

16. ఢం - నందనవనములో, హిమాలయాలలో, పూర్ణిమరోజు రాత్రి గురుదేవుల సాక్షాత్కారము పొందిన అద్వితీయునకు నమస్కారము.

17. ణం - గురుదేవులతో పాటు ఆకాశగమనము చేసిన ఆకాశచరునకు నమస్కారము.


18. థం - హిమాలయ గుహలలో, ఋషుల సాక్షాత్కారము పొందిన మహర్షికి నమస్కారము.

**<u>8 వ అధ్యాయము</u> - నా భావి కార్యక్రమాల స్పష్టీకరణ,**

19. దం - నిరంతరము స్వాధ్యాయ కార్యక్రమమును కొనసాగిస్తున్న సచ్చిదానందునకు నమస్కారము.

20. ధం - అన్ని ఆర్ష గ్రంథములను అనువదించిన వేదాత్మునకు నమస్కారము.

## అనాహత చక్రము



21. కం - తద్వారా దేవ సంస్కృతి పటిష్ఠమై, ముందు ముందు ఒకే విశ్వ సంస్కృతిని స్థాపించటానికి కృషిచేసిన యుగసంస్కర్తకు నమస్కారము.

22. ఖం - స్వాధ్యాయ, సత్సంగ, మనన, నిధి ధ్యానము వలన పది ఇంద్రియములను, పదకొండవది అయిన మనస్సును నిగ్రహించి, ఆత్మ సంయమనము ద్వారా దివ్య విభూతిని పొంది, సత్యానుభూతిని పొందిన మహేంద్రునికి నమస్కారము.

23. గం - గంగోత్రి వద్ద గౌరీకుండ్, భగీరథ శిల మీద కూర్చుని, ఒక సంవత్సరం పాటు సాధన చేసిన తపోనిధికి నమస్కారము.

**<u>9 వ అధ్యాయము</u> - రెండు మనసుల మల్లయుద్ధములో ఉత్కృష్ట విజయము**

24. ఘం - పాత్రతను పెంచుకొనకపోతే, సూక్ష్మ శరీరధారులైన దివ్యాత్మల దర్శనము అసంభవము అని తెల్పిన జ్ఞానప్రదాతకు నమస్కారము.

**<u>10 వ అధ్యాయము</u> - దేవాత్మ హిమాలయాలు ఆధ్యాత్మిక ధృవకేంద్రము**

25. ఙం - దేవతలకు, మానవులకు మధ్య వారధిగా యున్న హిమాలయాలను ఉపాసన చేసిన హిమాలయోపాసకునకు నమస్కారము.

**<u>11 వ అధ్యాయము</u> - రెండవ హిమాలయ యాత్ర, మధురకు ప్రస్థానము**

26. చం - నిరంతరం గురుసత్తా ఉనికిని అనుభవించే గురుస్వర్శానుభవునకు నమస్కారము.

27. ఛం - గురుసత్తా, వ్యక్తిగత సత్తా పూర్తిగా సమ్మిళితము చేసుకొనగల్గిన అఖండసత్తా గల్గిన వ్యక్తికి నమస్కారము.

28. జం - గురుసత్తా సందేశ వాహకునితో కలిసి నడవగలిగే సుదర్శనునకు నమస్కారము.


29. ఝం - మౌనభాషతో, గురు అనుగ్రహాన్ని పొందగల్గిన మహామునికి నమస్కారము.

30. ఞం - హిమాలయాలలో ఉన్న ఋషులు నివసించే సిద్ధ క్షేత్రములు దర్శించిన సిద్ధపురుషునకు నమస్కారము.

31. టం - ఋషుల ఆవేదనను పంచుకున్న దయాసాగరునకు నమస్కారము.

32. ఠం - ఋషులను, "మీ కార్యక్రమాలను అన్నిటినీ కూడా బీజారోపణ చేస్తాను" అని అడగమనే గురువు గల శిష్యోత్తముడైన మహావ్యక్తికి నమస్కారము.

## విశుద్ధి చక్రము



33. అం - మధురలో జరిగిన సహస్రకుండీ గాయత్రీ యజ్ఞానికి, ఋషులందరినీ సూక్ష్మ శరీరాలతో రమ్మనమని దాదా గురుదేవుల ద్వారా ఆహ్వానాన్ని అందించిన మహితాన్మునికి నమస్కారము.

34. ఆం - సంపూర్ణ భవిష్య కార్యక్రమాలను దర్శించగల్గిన యుగద్రష్టకు నమస్కారము.

35. ఇం - మధురలో గాయత్రీ సంస్థానమును స్థాపించిన వ్యవస్థాపకునకు నమస్కారము.

36. ఈం - మూడు అంతస్థులు, 15 గదులున్న దయ్యాల కొంపలో నూతన సంస్థను స్థాపించిన భూతేంద్రియాత్మునకు నమస్కారము.

37. ఉం - దయ్యాలతో "పై 7 గదులలో మీరుండండి, క్రింద 8 గదులలో మేముంటాము. మీకు కష్టము వద్దు, మాకు బాధా వద్దు" అని రాజీ కుదుర్చుకున్న అభయ ప్రధాతకు నమస్కారము.

38. ఊం - అఖండ జ్యోతి మాసపత్రిక ప్రచురణ మొదలు పెట్టిన యుగారంభకునకు నమస్కారము.

**12 వ అధ్యాయము - మధురలో కొన్ని రహస్యమయ ప్రసంగాలు**

39. ఋం - శరీరాన్ని తోలుబొమ్మవలె గురుసత్తాకి సమర్పించిన సూత్రాత్మకునకు నమస్కారము.

40. ఋుం - నాలుగు వేదములను అనువదించిన వేదాత్మకునకు నమస్కారము.

41. ఎం - 108 ఉపనిషత్తులను అనువదించిన ఓంకారేశ్వరునకు నమస్కారము.

42. ఏం - 6 దర్శనాలను అనువదించిన సుదర్శకునకు నమస్కారము.

43. ఐం - సమస్త ఆర్ష గ్రంథాలను అనువదించిన ప్రజ్ఞావతారుడైన మహావ్యక్తికి నమస్కారము.

44. ఒం - ధర్మ వేదికను, ఆర్ష సాహిత్యాన్ని ఉపయోగించుకొని, లోకశిక్షణకు ఉపయోగపడే వందలాది పుస్తకములు వ్రాసిన సరస్వతీ పుత్రునకు నమస్కారము.

45. ఓం - ఒకే వ్యక్తి వ్రాసిన వ్యాసముల ద్వారా, ప్రకటనలు లేకుండా, నష్టము రాకుండా లక్షల సంఖ్యలో పాఠకులు గల పత్రికలను నడిపిన మహానిధునకు నమస్కారము.


46. ఔం - మధురలో జరిగిన అనేక రహస్యమయ ప్రసంగాలకు ప్రత్యక్ష సాక్షి అయిన మహావ్యక్తికి నమస్కారము.

13 వ అధ్యాయము - విచార క్రాంతి అభియాన్

47. అం - విచార క్రాంతి అభియానమును మొదలు పెట్టిన విశ్వకర్మకు నమస్కారము.

48. అః - తద్వారా మానవునిలో దైవత్వ అవతరణ జరుగుతుంది అని తెలియజెప్పిన సత్యధర్మపరాయణునకు నమస్కారము.

## ఆజ్ఞా చక్రము



49. ఠం - పృథ్వీపై స్వర్గావతరణ తథ్యము అని తెలియ చెప్పిన స్వర్గాధిపతికి నమస్కారము.

50. క్షం - గాయత్రీ యజ్ఞవిధానాన్ని దుష్ప్రవృత్తుల ఉన్మీలన కొరకు శపథ వేదికగా ఉపయోగించిన శ్రీరామునకు నమస్కారము.

# అవరోహణ క్రమము

## ఆజ్ఞా చక్రము

59. ఠం - మాతా భగవతీదేవికి తన సంపూర్ణ కార్యక్రమములు నిర్వహించగలిగే శక్తినిచ్చి, తీర్చిదిద్దిన విశ్వపరిపాలకునకు నమస్కారము.

**14 వ అధ్యాయము - మూడవ హిమాలయ యాత్ర - ఋషిపరంపర బీజారోపణము**

60. క్షం - ఋషి పరంపరలన్నింటినీ బీజారోపణము చేసిన బీజప్రదాయకునకు నమస్కారము.

## విశుద్ధి చక్రము

61. అం - సప్తసరోవరము వద్ద, గాయత్రీ మంత్ర ద్రష్ట, ఋషియైన విశ్వామిత్రుని తపఃస్థలిలో శాంతికుంజ్ నిర్మించిన కల్పవృక్షస్థాపకునకు నమస్కారము.

**15 వ అధ్యాయము - శాంతికుంజ్ - గాయత్రీ తీర్థము**

62. ఆం - శాంతికుంజ్ భూమిలో నిద్రాణమై యున్న సంస్కారాలను జాగృతము చేయుటకు 24 లక్షల పురశ్చరణలు 24 జరిపించిన ఋషియుగ్మానికి నమస్కారము.

63. ఇం - ప్రాణ ప్రత్యావర్తన శిబిరములను నిర్వహించిన ప్రాణనాథునకు నమస్కారము.

64. ఈం - యుగశిల్పి సాధనాశిబిరాలు నిర్వహించిన విశ్వకర్మకు నమస్కారము.

65. ఉం - వానప్రస్థ శిబిరములను నిర్వహించిన ప్రాణనాథునకు నమస్కారము.

66. ఊం - నవకుండీ యజ్ఞశాలలో నిరంతరము 2 గంటల పాటు యజ్ఞ కార్యక్రమాలు జరిపించిన స్వాహాపతికి నమస్కారము.

67. ఋం - శాంతికుంజ్‌లో నిత్యము 24 లక్షల గాయత్రీ మంత్రజపము జరుగునట్లు చూసిన అఖండజప ప్రియునకు నమస్కారము.

68. ౠం - జ్ఞానరథ పథకాన్ని, చల ప్రజ్ఞాపీఠ యోజనను అందించిన జ్ఞానాధీశునకు నమస్కారము.

**<u>16 వ అధ్యాయము</u> - ఋషుల పురాతన ప్రణాళికల శుభారంభం - క్రియాన్వయనము**

69. ఎం - గంగోత్రి సాధనాస్థలిగా గలిగిన, భగీరథుని యొక్క కార్యక్రమమును బీజారోపణము చేసిన జ్ఞానగంగావతారునకు నమస్కారము.

70. ఏం - యమునోత్రి వద్ద పరశురాముడు చేసిన తపస్సుకు బీజారోపణము చేసిన సప్తమావతారునకు నమస్కారము.

71. ఐం - కేధారనాథ్ క్షేత్రములో చరకఋషి సాధించిన మూలికా విజ్ఞానాన్ని అందజేసిన సంజీవవంతునకు నమస్కారము.

72. ఒం - బదరీ క్షేత్రములో వ్యాసమహర్షి చేసిన అన్ని కార్యక్రమాలకు బీజారోపణ చేసిన కృష్ణద్వైపాయునకు నమస్కారము.

73. ఓం - అలకనంద, మందాకినీ సంగమ స్థానములో రుద్రప్రయాగ వద్ద, పతంజలి మహర్షి చేసిన యోగవిజ్ఞానాన్ని తిరిగి అందించిన యోగవిజ్ఞానమూర్తికి నమస్కారము.

74. ఔం - "త్రియోగీ నారాయణ" క్షేత్రములో యాజ్ఞవల్క్యుడు అభివృద్ధి పరచిన యజ్ఞవిద్యను తిరిగి పునరుద్ధరించిన స్వ-అగ్నిస్వరూపునకు నమస్కారము.

75. అం - ఉత్తర కాశీలోని జమదగ్ని గురుకుల కార్యక్రమాలకు ప్రాణప్రతిష్ట చేసిన వ్యక్తికి నమస్కారము.

76. అః - గుప్తకాశీలోని దేవర్షి నారదుని సంగీత జ్ఞానాన్ని ఉపయోగించుకున్నటువంటి సంగీతజ్ఞునకు నమస్కారము.

## అనాహత చక్రము

77. కం - దేవప్రయాగ క్షేత్రములో వశిష్ఠుని యొక్క ధర్మతంత్రాన్ని, రాజతంత్రాన్ని సమన్వయపరచే కార్యక్రమాలు అందజేసిన బ్రహ్మమానసపుత్రునకు నమస్కారము.

78. ఖం - ఋషీకేశ్ క్షేత్ర సమీపములో పిప్పలాద ఋషి మనస్సు మీద, ఆహారము మీద చేసిన ప్రయోగాలను, బీజరూపములో అందజేసిన అధర్వవేద పరాయణునకు నమస్కారము.

79. గం - సూతశౌనకుల, జ్ఞాన యజ్ఞపరంపరలో, ప్రజ్ఞాపురాణ రచనలు సాగించిన అనంతజ్ఞాన సాగరునకు నమస్కారము.

80. ఘం - అధర్వవేద, శోధ పరంపరలో కణాద ఋషి పరంపరగా అణువిజ్ఞానానికి అధ్యాత్మిక వాదానికి మధ్య సమన్వయము చేసిన సమన్వయకర్తకు నమస్కారము.

81. ఙం - బుద్ధుని పరివ్రాజకుల వలె, దివ్య సంస్కృతీ సందేశవాహకులను తయారు చేసిన ధర్మప్రచారకునకు నమస్కారము.

82. చం - ఆర్యభట్టు వలె, సౌరమండలములోని గ్రహాలకు, భూమికి మధ్య శక్తిధారలను ఉపయోగించుకొనగలిగే, జ్యోతిర్విజ్ఞాన అనుసంధానకర్తలను తయారు చేసిన జ్యోతిర్విదునకు నమస్కారము.

83. ఛం - సకల సాధుజన సాధనా పరంపరలను తిరిగి పునరుజ్జీవింప చేసిన సర్వజనహితునకు నమస్కారము.

84. జం - ఆదిశంకరాచార్య పరంపరలో మూడు వేలకు పైగా శక్తిపీఠాలను స్థాపించిన శక్త్యోపాసకునకు నమస్కారము.

**<u>17 వ అధ్యాయము</u> - నేను జీవితమంతా విత్తినాను - కోశాను**

85. ఝం - ఆధ్యాత్మిక సాధనలో సంఘర్షణ మరియు సృజన యొక్క ఆవశ్యకత తెల్పిన విద్యావంతునకు నమస్కారము.

86. ఞం - సమస్త మానవజాతి భవిష్యత్తును సుఖశాంతులతో నింపే పరిస్థితులను నిర్మించిన భవిష్య బ్రహ్మకు నమస్కారము.

87. టం - జీవితమంతా 'నాటు - కోసుకో' అనే ఆధ్యాత్మిక సూత్రాన్ని ఎలా పాటించాలో తెలిపిన కర్మసిద్ధాంతబోధకునకు నమస్కారము.

88. ఠం - రాత్రి ఉపాసన, పగలు విశ్వమానవుని ఆరాధన కొరకు సమయాన్ని, శ్రమను వెచ్చించటము, శారీరక సాధనని తెలిపిన ప్రపంచ వనమాలికునకు నమస్కారము.

## మణిపూరక చక్రము

89. డం - బుద్ధిని భగవంతుని పొలములో ఎలా నాటాలో తెలిపిన సుయుక్తదాతునకు నమస్కారము.

90. ఛం - జీవితమంతా ప్రేమమయ భావనలను వెనుకబడిన వారికి సమర్పించిన జనకళ్యాణకారకునకు నమస్కారము.

**18 వ అధ్యాయము - నాల్గవ యాత్ర - అంతిమ సందేశము**

91. ఙం - పంచకోశ వీరభద్ర సాధన చేసిన విశ్వకుండలినీ జాగరణకర్తకు నమస్కారము.

92. తం - పృథ్వి చుట్టూ వ్యాపించియున్న వాయుమండలాన్ని పరిశోధించిన జగజ్జేతకు నమస్కారము.

93. థం - వాతావరణ కాలుష్య నివారణ చేసిన నివారణకర్తకు నమస్కారము.

94. దం - మహావినాశనమునకు తీసుకువెళ్ళే పరిస్థితులను నివారించిన దయామృతతరణ్యునకు నమస్కారము.

95. థం - నవయుగ నిర్మాణాన్ని చేసిన నవయుగకర్తకు నమస్కారము.

96. నం - మానవుల్లోని దైవత్వాన్ని వికసింపజేసి, వారిని దేవమానవులుగా మార్చిన సృష్టికర్తకు నమస్కారము.

97. ఠం - "ఉజ్వల భవిష్యత్తు, ఋషుల పరాక్రమముల వల్ల ఖచ్చితంగా వచ్చి తీరుతుంది" అని నొక్కి వక్కాణించిన ధర్మాధ్యక్షునకు నమస్కారము.

**21 వ అధ్యాయము - నా జీవిత ఉత్తరార్థములో కొన్ని మహత్వపూర్ణ నిర్ణయాలు**

98. ఫం - లక్ష కుండముల గాయత్రీ మహాయజ్ఞములను తన జీవిత పూర్ణాహుతిగా ఇవ్వదలచిన యజ్ఞశిరోమణునకు నమస్కారము.

## స్వాధిష్ఠాన చక్రము

99. బం - లక్ష యుగశిల్పులకు ప్రశిక్షణ ఇచ్చే దీక్షను స్వీకరించిన అనంతరూపునకు నమస్కారము.

100. భం - లక్ష అశోక వృక్షములను నాటాలని సంకల్పించిన సకలజీవ సంరక్షకునకు నమస్కారము.

101. మం - లక్ష గ్రామ తీర్థములను స్థాపించటానికి దీక్ష తీసుకున్న తీర్థప్రియునకు నమస్కారము.

102. యం - లక్ష సంవత్సరముల సమయదాన సంచయమును చేయ సంకల్పించిన అనంత కాలస్వరూపునకు నమస్కారము.

**22 వ అధ్యాయము - నవయుగ ఆరంభము చాలా దగ్గరలో ఉన్నది**

103. రం - "శస్త్ర బలము"ను సృజనాత్మక కార్యక్రమాలకు వినియోగించిన యుగద్రష్టకు నమస్కారము.

104. లం - "బుద్ధిబలము, సంఘటనా బలము"ను, "శస్త్రబలము - ధనబలము"ల యొక్క శృంఖల నుంచి విడదీసి దైవీ లక్ష్యము వైపు మళ్ళించిన సుమేధునకు నమస్కారము.

## మూలాధార చక్రము

105. వం - జాతి, లింగ, వర్ణ, ఐశ్వర్యమాధారముగా మానవ విభజన జరుగకుండ ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే ధర్మము స్థాపించటానికి బాటలేసిన సకలస్వీయ సమానతునకు నమస్కారము.


106. శం - ప్రచ్ఛన్న నాస్తికులను ఎత్తి చూపిన బ్రహ్మజ్ఞునకు నమస్కారము.

107. షం - సువ్యవస్థిత, సునియోజిత రీతిలో కుతూహలాన్ని, కౌతుకాన్ని రేకెత్తించే విచిత్రత, విలక్షణత లేకుండా నిష్ఠాపూర్వక అధ్యాత్మికతను చాటి చెప్పిన మహాబుద్ధికి నమస్కారము.

**24 వ అధ్యాయము - ఆత్మీయులకు ముఖ్యమైన విజ్ఞప్తి - వారికి వాగ్దానము**

108. సం - జన్మ జన్మల నుంచి అనన్య, ఆత్మీయ సంబంధము కలిగిన పరిజనులకు తన జీవితాన్నే వారసత్వంగా అందించి, అదే వీలునామాగా తెలిపిన కాలజ్ఞాన స్వరూపునకు నమస్కారము.

## సహస్రారము



# అంతః కరణములు

**(మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము)**

## ఆరోహణ

51. శ్రీం - గాయత్రీ యజ్ఞమును సర్వులకు అందుబాటులోకి తెచ్చిన విశ్వామిత్రునకు నమస్కారము.

52. శ్రీం - యుగనిర్మాణ యోజన స్థాపించిన యుగాధిపతికి నమస్కారము.

53. శ్రీం - యుగనిర్మాణ యోజన సమ్మేళనములను సర్వవ్యాపకముగావించిన సర్వవ్యాపనకునకు నమస్కారము.

54. శ్రీం - వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితంలో జన్మజన్మల సంబంధములను గుర్తించిన సర్వవిదితునకు నమస్కారము.

## అవరోహణ


55. శ్రీం - ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు పంచకోశ సాధనాశిబిరాలు నిర్వర్తించిన పంచకోశాధికారునకు నమస్కారము.

56. శ్రీం - ఆరోగ్యము కొరకు కాయకల్ప శిబిరములు నిర్వర్తించిన భాస్కరునకు నమస్కారము.

57. శ్రీం - సంస్థ విస్తరణ కొరకు జీవిత సాధనా శిబిరములు నిర్వహించిన జగత్ప్రభునకు నమస్కారము.

58. శ్రీం - ఆధ్యాత్మికతను తర్క తథ్య ప్రతిపాదనతో ఒక విజ్ఞానముగా రూపొందించిన మహాజ్ఞానికి నమస్కారము.

ఓం శాంతిః శాంతిః శాంతిః



☆✡☆

- భగవంతుడు తన పేరును జపము చేస్తేనే ప్రసన్నుడు కాడు.
- -- ఆయనకు పూజలు అవసరం లేదు.
- -- భగవంతుడు సృష్టించిన ఈ విశ్వోద్యానవనంలోగల ముళ్ళను పీకివేసి,
దానిని వికసింపజేసే ప్రయత్నాలు చేయగలిగిన వారి జపమే సార్థకమైనది.

❀✳❀

- సాధకులకు సిద్ధపురుషులను దర్శించుకొనుటకు ఎంత ఉత్సాహముగా ఉంటుందో,
దానికి ఎన్నో రెట్లు తపన, కోరిక, మహాత్ములకు పాత్రులైన సాధకుల కొరకు ఉంటుంది.
- తన ఆలోచనా సరళి, తన వ్యవహారము,
తన నడవడికను పూర్తిగా పరిష్కరించుకున్నవాడే నిజమైన సాధకుడు.
- వీరు గురువుల కొరకు వెతుక నవసరము లేదు.
- -- మహాత్ములే వీరి వద్దకు పరుగు పరుగున వచ్చి మార్గమును సూచించుటయే గాక,
వ్రేలు పట్టుకుని నడిపిస్తారు.
- -- అడుగులు తడబడితే ఎత్తుకొని తమ భుజముల మీద మోసుకొని ముందుకు తీసుకొని వెళతారు.

❂❁❂

- స్వాధ్యాయము, సత్సంగము, మనన, నిధిధ్యానము వలన పది ఇంద్రియాలను, పదకొండవది అయిన మనస్సును నిగ్రహించి, ఆత్మ సంయమనము చేయగలిగితే,
- -- మనిషిలోని బలహీనతలు సమసిపోవుటయేగాక,
అనేక దివ్యవిభూతులు ప్రస్ఫుటమగుననే సత్యము యొక్క అనుభూతి కలుగుతుంది.
- సశరీరముగా సిద్ధ పురుషులు అవడానికి ఇదే రాజమార్గము.
- ఇంద్రియ నిగ్రహము, ఆత్మ నిగ్రహము, సమయ నిగ్రహము, మనో (ఆలోచన) నిగ్రహము
ఈ నాలుగు నిగ్రహముల వలన మనిషి మహామానవుడిగా రూపొందుతాడు.
- కామ, క్రోధ, మోహ, లోభాలను గెలవగలిగితే,
అతనికి అనేక లౌకిక సిద్ధులు హస్తగతమవుతాయి.

❂❁❂

✿✱✿

- మనిషికి బాధలు మనోదౌర్బల్యము, లేక కొన్ని అలవాట్ల బానిసత్వం వలన వస్తాయి.
- -- మనిషి తన కాళ్ళ మీద తను నిలబడగలిగే అలవాటు చేసుకుంటే,
  నూటికి 75 పాళ్ళు కష్టాలు వాటంతట అవే నివారించే ఉపాయాలు వెదుక్కోవచ్చును.
- -- కొన్నిటితో సహజీవనం అభ్యసించవచ్చును.
- మనిషి అన్ని రకాల పరిస్థితులను అధిగమించగలడు.
- పరిస్థితులు, ఇతరులు తనకు అనుకూలంగా మారాలని కోరుకోవటమే
  కష్టాలకు మూలకారణం.
- -- తను స్వయంగా మారగలిగితే, అన్ని పరిస్థితులలోనూ ఆనందంగా ఉండవచ్చును.

✿✱✿

ఉపాసన, సాధన, ఆరాధన అనే త్రిపుటిలో సాధనదే ప్రాముఖ్యత.

- ఉపాసనా కర్మకాండను ఎవరైనా యాంత్రికంగా చెయ్యగలరు.
  పుణ్యము, పరమార్థము కలిగించే కార్యాలను ఆరాధన అంటారు.
  తనను తాను సాధన ద్వారా మలుచుకున్న వాడికి చేయవలసింది ఏదీ మిగలదు.
- ఉత్కృష్టతను సిద్ధించుకున్న మనస్సు ఆరాధన తప్ప వేరొకటి చేయలేదు.

✱✱✱

- భగవంతుడు నిరాకారుడు. ఆయన శరీరాన్ని ధరించలేడు.
- -- ఒకచోట జన్మించవలసివస్తే,
  వేరొక చోట తన ఉనికిని వెనుకకు తీసుకొనవలసి వస్తుంది.
  అందువల్ల తన పనిని తన అంశధారులకు అప్పగిస్తాడు.
- -- ఈ అంశావతారములే దేవాత్మలుగా, ఋషులుగా, అవతారాలుగా, మహా పురుషులుగా ఇవ్వబడిన
  బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉంటాయి.
- ప్రపంచములోని తాత్కాలిక సమస్యల సమాధానము కొరకు
  అవసరమైతే మానవ శరీరంతో అవతరిస్తారు.
- -- లక్ష్యము పూర్తి అయిన వెంటనే శరీరాన్ని త్యజిస్తారు.

✱✱✱

# పండిత శ్రీరామశర్మ ఆచార్య జీవిత విశేషాలు

పండిత శ్రీరామశర్మ ఆచార్య ఉత్తర ప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లా ఆవల్‌ఖేడా గ్రామంలో ఆశ్వియుజ కృష్ణ త్రయోదశి, 1911 సెప్టెంబరు 20 వ తేదీన ఒక జమిందారీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు.

10 వ యేట కాశీలో పండిత మదన మోహన మాలవ్యాగారి చేత గాయత్రీ మంత్ర దీక్ష, యజ్ఞోపవీతధారణ చేయించుకున్నారు.

15 వ యేట గురుసత్తా సాక్షాత్కారం పొంది, వారి ఆదేశంతో అఖండదీప సముఖంలో 24 సం॥లు, సంవత్సరానికి 24 లక్షల గాయత్రీ చొప్పున 24 మహా పురశ్చరణలు ప్రారంభించారు.

సాధనాకాలంలో ఆవుకు తినిపించి, ఆవు వేసిన గోమయంలో లభించిన బార్లీ గింజలతో రొట్టె, మజ్జిగ మాత్రమే ఆహారంగా తీసుకున్నారు.

కుండలిని మరియు పంచాగ్ని విద్య ఈ కాలంలో పూర్తి చేశారు.

1940 వసంత పంచమి నుండి "అఖండ జ్యోతి" మాసపత్రికను ఆగ్రాలోని ఫ్రీగంజ్ నుండి ప్రచురించటం ప్రారంభించి, ఆ తరువాత మధురలోని అఖండజ్యోతి సంస్థాన్ ద్వారా ప్రచురించారు.

అధ్యాత్మతత్వ దర్శనం, శాస్త్రోక్త విజ్ఞాన సమ్మత ప్రతిపాదనలతో "అఖండజ్యోతి" ఏ రకమైన అడ్వర్టయిజ్‌మెంట్ లేకుండా, పూర్తిగా గురుదేవులచే వ్రాయబడిన విషయాలతోనే ఉండేది.

గాయత్రీ మహావిద్య గురించి 'గాయత్రీ మహావిజ్ఞాన్' 3 భాగాలు ప్రచురించారు.

తన 3 వ సారి హిమాలయ యాత్ర (అజ్ఞాతవాస) అనంతరం 1960 లో 4 వేదాలు, 108 ఉపనిషత్తులు, 20 స్మృతులు, 18 పురాణాలు, షట్‌దర్శనాల భాష్యం హిందీలో వ్రాసి ప్రచురించారు.

20 జూన్, 1971 లో తన 60 వ యేట మధుర వదిలి హిమాలయాల్లో ఉగ్ర తపస్సుకై వెళ్ళారు. అప్పుడే 21 వ శతాబ్ది యొక్క ఉజ్జ్వల భవితవ్యత గురించి ప్రకటన చేశారు.

1990 వసంత పంచమికి "మహా కాలుని సందేశం" పేరుతో భవిష్యత్తు యొక్క రీతి - నీతి ఘోషణ చేసి, 1990 గాయత్రీ జయంతి (జూన్ 2 వ తేది) నాడు గాయత్రీ పరదేవతలో తన మహాప్రాణాన్ని కలిపివేశారు.

***

## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | ఆత్మకథ | 240.00 |
| 2. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 320.00 |
| 3. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు - 3 భాగాలు | 750.00 |
| 4. | పరివ్రాజకుల కరదీపిక | 180.00 |
| 5. | నవయుగ సాహిత్యము | 180.00 |
| 6. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 7. | రహస్య జ్యోతిర్విద్య | 60.00 |
| 8. | గహనా కర్మణో గతిః | 50.00 |
| 9. | ప్రాక్టికల్ థియాసఫీ | 50.00 |
| 10. | పథ్యములు - అపథ్యములు | 50.00 |
| 11. | ఆహారాన్ని అమృతంగా మార్చండి | 40.00 |
| 12. | టైమ్ మేనేజ్‌మెంట్ | 25.00 |
| 13. | విశిష్ట యోగసాధనలు - 1 | 25.00 |
| 14. | విశిష్ట యోగసాధనలు - 2 | 30.00 |
| 15. | కుబేర ముద్ర | 30.00 |
| | స్వర్ణయుగము మాసపత్రిక సంవత్సర చందా | 500.00 |

**ప్రతులకు :**

| | | |
|---|---|---|
| ✧ గురు సీతారామ్ | భీమవరం | 90106 47325 |
| | హైదరాబాద్ | 90106 47325 |
| ✧ శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె | 90309 80315 |
| ✧ శ్రీ జి. చెన్నకేశవరావు | విజయవాడ | 98485 82301 |
| ✧ శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం | 98858 74477 |